22-9Pg1exHMNWJQEBPRCKLT.qxd OK:22-9Pg1exHMNWJQEBPRCKLT.qxd 1/1/02 6:15 AM Page 1

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM శ్రీకాకుళం : fb.com/vaartha

Published from Srikakulam Visakhapatnam, Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,

22-9-2024 ఆదివారం సంపుటి: 30 సంచిక: 235 పేజీలు: 12 వెల: 8.00



21-9pg2exHMNWJQE.qxd:21-9pg2exHMNWJQE.qxd 1/1/02 7:51 AM Page 1





వరద బాధితులకు పరిహారం అందజేతపై శనివారం సిఎం చంద్రాబు సమీక్ష

## వరద బాధితులకు 25న పరిహారం

>> నష్టపరిహారం విషయంలో తమ పేరు నమోదు కాలేదు అనే ఫిర్యాదు ఎక్కడా రాకూడదని సిఎం అధికారులకు సూచించారు. 10 వేల వాహనాలకు గాను ఇప్పటి వరకు 6 వేల వాహనాలకు భీమా సెటిల్మెంట్ పూర్తయినట్లు అధికారులు తెలిపారు. మిగిలిన వాహనాలకు కూడ భీమా పూర్తయ్యేలా చూడాలని అధికారులకు సిఎం చంద్రబాబు నాయుడు ఆదేశించారు.

## కేసు కొట్టేయండి సార్లూ..

### ఎమ్మెల్యే ఆదిమూలంపై కేసులో హైకోర్టుకు బాధిత మహిళ వెల్లడి

**సత్యవేడు, సెప్టెంబరు 21 ప్రభాతవార్త:** సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలంపై నమోదైన లైంగిక వేధింపుల కేసులో శనివారం అనూహ్య పరిణామం చోటు చేసుకుంది. ఎమ్మెల్యే లైంగికంగా వేధించాడని కేసు పెట్టిన మహిళ స్వయంగా హైకోర్టు ముందు హాజరై పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో తాను చేసిన ఆరోపణలు, ఎఫ్ఆర్ పేర్కొన్న అంశాలు అన్ని అవాస్తవమేనని న్యాయస్థానానికి నివేదించారు. ఈ మేరకు న్యాయవాదితో నోటరీ చేసిన అఫిడవిట్ దాఖలు చేశామని ఆమె తరపున న్యాయవాది జితేందర్ కోర్టుకు దృష్టికి తీసుకొచ్చారు. న్యాయస్థానం సైతం ఫిర్యాదు దారును పిలిచి మాట్లాడగా వాస్తవాలను వివరిస్తూ అఫిడవిట్ వేశానని, ఆదిమూలంపై నమోదు చేసిన తప్పుడు కేసును కొట్టి వేయాలని కోరారు. ఈ వివరాలు పరిగణంలోకి తీసుకున్న న్యాయమూర్తి జస్టిస్ వీఆర్కే కృపాసాగర్ ఈ నెల 25న తగిన ఉత్తర్వులు జారీ చేస్తామని ప్రకటించారు. అప్పటి వరకు ఆదిమూలంపై తొందర పాటు చర్యలు తీసుకోవద్దని పోలీసులను ఆదేశించారు. సత్యవేడు ఎమ్మెల్యే ఆదిమూలం తనపై పలు మార్లు లైంగిక దాడి చేసి అత్యాచారానికి పాల్పడ్డారంటూ సత్యవేడు నియోజకవర్గానికి చెందిన ఓ మహిళ ఈ నెల 5న ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా తిరుపతి తూర్పు పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసును కొట్టి వేయాలని కోరుతూ టిడిపి నుంచి సస్పెండ్ అయిన సత్యవేడు ఎమ్మెల్యే హై కోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. ఈ వ్యాజ్యం శనివారం విచారణకు రాగా ఫిర్యాదు దారు నేరుగా కోర్టుకు హాజరయ్యారు. ఆదిమూలం తరపున సీనియర్ న్యాయవాది సి.రఘు వాదనలు వినిపిస్తూ పిటిషనర్ ప్రస్తుతం ఎమ్మెల్యేగా ఉన్నారు. ఆయనపై కేసు నమోదులో పోలీసులు చట్ట నిబంధనలు అనుసరించలేదు. మహిళా పోలీసు అధికారిణి కేసు నమోదు చేయాల్సి ఉండగా పురుష అధికారి కేసు పెట్టారు. ఫిర్యాదు ఆధారంగా నమోదు చేసిన సెక్షన్లు పిటిషనర్‌కు వర్తించవు. జూలై, ఆగస్టు నెలలో ఘటన జరిగితే సెప్టెంబరు 5న ఫిర్యాదు చేశారు. మూడో వ్యక్తి చేసిన ఒత్తిడితోనే మహిళ కేసు పెట్టింది. ఈ అంశాలను పరిగణలోకి తీసుకుని కేసును కొట్టి వేయాలని కోరారు. బాధిత మహిళ తరపున న్యాయవాది జితేందర్ వాదనలు వినిపిస్తూ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్న అంశాలు అన్ని అవాస్తవమేనని బాధితురాలు కోర్టులో అఫిడవిట్ దాఖలు చేశారన్నారు. దానిని పరిగణలోకి తీసుకుని కేసు కొట్టి వేయాలని కోరారు.

## తిరుమలలో ఇక ప్రక్షాళన

>> చెప్పారు. అంత మహత్యం ఉన్న ప్రసాదం అది. గతంలో వైఎస్ ఏడు కొండలు కాదు, రెండు కొండలు అన్నాడు. అప్పుడు వ్యతిరేకించాం, పోరాడాం. అమరావతిలో రూ.250 కోట్లతో శ్రీవారి టెంపుల్ కడదాం అనుకుంటే దాన్ని కుదించారు. వీళ్లు మళ్లీ ఇప్పుడు పెద్దపెద్ద మాటలు చెపుతున్నారు. రాష్ట్రంలోని అన్ని దేవాలయాల్లో ప్రసాదాల నాణ్యతా పరీక్షలు, అవసరమైన సంప్రోక్షణ కార్యక్రమాలు చేపడతాం అని ముఖ్యమంత్రి తెలిపారు.

విజయవాడ సహా పలు ప్రాంతాల్లో వరద బాధితులకు వేగంగా సాయం అందేలా చేస్తున్నామని మానవీయ కోణంలో సాయం అందిస్తున్నామని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. ఏపీలో గత ఐదేళ్లపాటు దుర్మార్గమైన పాలన కొనసాగిందని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ధ్వజమెత్తారు ఆఖరికిక దేవుడి ప్రసాదంలో వాడే నెయ్యిలో కూడా భక్తుల మనోభావాలను దెబ్బతీసేటట్లుగా జంతువుల కొవ్వు కలిపి రాక్షసత్వానికి పాల్పడ్డారన్నారు. మూడు బోట్లను కృష్ణా[illegible] ప్రకాశం బ్యారేజీని దెబ్బతీయాని చూశారు. ఆ పడవలు వేగంగా వచ్చి కౌంటర్ వెయిట్‌ను ఢీ కొట్టాయి. అదే గేట్లను ఢీకొట్టి ఉంటే పెద్ద ప్రమాదం ఏర్పడేది. సొంత బాబాయినే చంపి గుండె పోటు అని ప్రచారం చేశారు. తర్వాత నారాసుర రక్త చరిత్ర అని నాపై రాశారు.

నేరాలు చేసి ఎదుటి వారిపై నెట్టడం అలవాటుగా మారింది, రాజకీయ ముసుగులో నేరాలు చేస్తున్నారు. ముంబయి నటిని సంబంధం లేని కేసుల్లో ఇరికించి ఇబ్బందులు పెట్టారు. చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటుంటే మళ్లీ విమర్శలు చేస్తున్నారు. తప్పు చేసిన ఎవర్నీ వదలను 24 గంటలూ నాకు ప్రజలే గుర్తుంటారు. ఏ2 మాట్లాడుతున్నాడు నాకు అడ్మినిస్ట్రేషన్ గురించి తెలీదంట, నా అటెన్షన్ ఎవరూ డైవర్షన్ చేయలేరు. ప్రతి ఇంటికీ విద్యుత్ నీటి కనెక్షన్ ఇస్తాం. దీపావళి రోజున ఉచిత గ్యాస్ సిలెండర్ పథకాన్ని ప్రారంభిస్తాం అని సీఎం చంద్రబాబు నాయుడు ప్రకటించారు.

## ఢిల్లీ పీఠంపై అతిశీ

>> బాధ్యతలు స్వీకరించిన 17వ మహిళా ముఖ్యమంత్రిగా కూడా నమోదయ్యారు. అయితే స్వల్పకాలానికి మాత్రమే ఆమె ముఖ్యమంత్రిగా పనిచేస్తారు. వచ్చేఏడాది ఫిబ్రవరిలో ఢిల్లీ అసెంబ్లీకి ఎన్నికలు జరగనున్నాయి. ఈమధ్యకాలంలో మాత్రమే ఆమె సిఎంగా కొనసాగుతారు. మొదటి సారి ఎమ్మెల్యే అయిన అతిశీ పార్టీలో కీలకమైన నేతగా ఎదిగారు. రఅవింద్ కేజ్రీవాల్ జైలుకువెళ్లిన సమయంలో ఆమె అత్యంత కీలకంగా వ్యవహరించి ప్రభుత్వాన్ని నడిపించారు. కల్కాజి ఎమ్మెల్యే అయిన అతిశీ పేరును కేజ్రీవాల్ ప్రతిపాదిస్తే ఏకగ్రీవంగా ఆమోదించారు. ఢిల్లీమూడో ముఖ్య మంత్రిగా ఆమె మాజీ సిఎంలు సుష్మస్వరాజ్, కాంగ్రెస్‌కు చెందిన షీలాదీక్షిత్ అడుగుజాడల్లోనే వెళ్లారు. 43 ఏళ్ల అతిశీ ముగ్గురిలోను పిన్న వయసు వారే. దీక్షిత్‌కు 60 ఏళ్ల కాగా, సుష్మ స్వరాజ్‌కూడా 46వ ఏట ముఖ్యమంత్రి పదవిని అధిష్టించారు. పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీతోపాటు దేశంలో రెండోముఖ్య మంత్రిగా ఇపుడు అతిశీ మర్లేనా రికార్డులకెక్కారు. ప్రమాణస్వీకారానికి ముందు ఆప్ నేతలు మంత్రులు కాబోయేవారు మాజీ సిఎం కేజ్రీవాల్‌ను కలిసారు. సుల్తాన్‌పూర్ మజ్రానుంచి మొదటిసారి ఎమ్మెల్యేగా వచ్చిన ముఖేష్ అహ్లావత్ అతిశీ కేబినెట్‌లోకి కొత్తగా వచ్చారు. ఇక ఇతరత్రా గోపాల్ రాయ్, ఇమ్రాన్ హుస్సేన్, కైలాష్ గెహ్లోత్, సౌరభ్ భరద్వాజ్‌లు మంత్రులుగా ప్రమాణం చేసారు. కాగా ముఖ్యమంత్రి అతిశీ 70 మంది సభ్యులున్న శాసనసభలో ఈనెల 26, 27 తేదీల్లో మెజార్టీని నిరూపించుకోవాల్సి ఉంటుంది.

## మోడీకి ఘనస్వాగతం

>> ప్రముఖులతో ముచ్చటించారు. మ్యూజిక్, డ్యాన్స్, భారతీయుల శుభాకాంక్షలతో మోడీకి ఘనస్వాగతం పలికారు. తదనంతరం ప్రధాని ట్వీట్‌చేస్తూ తన అమెరికా తొలిరోజు పర్యటనలో భారతీయసంతతి ప్రజానీకంతో మమేకం కావడం తనకెంతో ఆనందాన్నిచ్చిందని ఆదివారం జరిగే సదస్సుకు విధిగా హాజరవుతానని పోస్టుచేసారు. విభిన్నరంగాల్లో అమెరికాలోని భారతీయ సంతతికి చెందినవారు వెలుగొందుతున్నారన్నారు. అధ్యక్షుడు జోబైడెన్‌తో ద్వైపాక్షిక సమావేశం నిర్వహించను న్నారు. ఇండోపసిఫిక్ ప్రాంతంలో శాంతి సుస్థిరత స్థాపనకోసం నాలుగుదేశాలు నిర్వహించే క్వాడ్ సమా వేశంలో కూడా పాల్గొంటారు. డెలావేర్‌లోని విల్మింగ్టన్‌లో జరిగే క్వాడ్ సదస్సులో పాల్గొని ఆసియాపసిఫిక్ ప్రాంతంలో ఎదురవుతున్న సవాళ్లపై చర్చిస్తారు.

అమెరికా టెక్ కంపెనీలకు సంబంధించిన సిఇఒలతోకూడా రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్నారు. ప్రత్యేకించికృత్రిమ మేథ అమలవుతున్న కంపెనీలసిఇఒలను కలుస్తారు. క్వాంటమ్ కంప్యూటర్స్, సెమికండక్టర్స్ కంపెనీల సిఇఒలను కలుసుకుంటారు. తదనంతరం న్యూ యార్క్‌లోని లాంగ్ ఐలాండ్‌లో భారత సంతతి కుటుంబాలను కలుస్తారు.

## డైరీ యాజమాన్యం

>> ఇచ్చింది. జూన్.జులై నెలల్లోనే టిటిడికి నెయ్యి సరఫరాచేశామన్న ఆ డైరీ, ఇప్పుడు టిటిడికి సరఫరా చేయడంలేదని తెలిపింది. ఎప్పుడూ ఇలాంటి ఆరోపణలు రాలేదని స్పష్టం చేసింది. అయితే టిటిడికి ఆ డైరీ నుండి రెండు నెలలు మాత్రం నెయ్యిసరఫరా చేయాలని సిఫార్సు చేసింది ఎవరు, దీనివెనుక పెద్దమొత్తంలో ముడుపులు ఏమైనా చేతులు మారాయా? సహకరించిన పెద్దలు ఎవరనేది కూడా తేలాల్సి ఉంది. ఆ దిశగా దర్యాప్తు చేపట్టేందుకు కదులుతున్నారు. అయితే టిటిడి అధికారులు మాత్రం ఇప్పటికే ఆ డైరీ నెయ్యిలో పందికొవ్వు, గొడ్డుకొవ్వు, చేపనూనె, ఇతరత్రా శాఖాహార పదార్థాల నూనెను వాడారనేది ల్యాబ్ తనిఖీల్లో రిపోర్టులతో స్పష్టంచేసింది. మరీ కల్తీ వివాదంపై ఇప్పటికే ఇద్దరు కాంట్రాక్టర్లను బ్లాక్‌లిస్ట్‌లో పెట్టామని, వారిపై చర్యలు తీసుకుంటామని టిటిడి వాదన. మరోవైపు ఇంత భారీమొత్తంలో నెయ్యి కల్తీచేసి పంపినా కనీసం పట్టించుకోకపోవడం, దేవునిపవిత్రతను, భక్తుల విశ్వాసాన్ని దెబ్బతీసిన వారిపై చర్యలకు టిటిడి ఇఒ శ్యామలరావు శనివారం రిపోర్టును సిఎం చంద్రబాబునాయుడుకు అందజేశారు. ఆ రిపోర్టులో కల్తీ నెయ్యిసరఫరాలో ఎవరి ప్రమేయం ఉంది, ఎవరెవరు దీనికి సహకరించారు, వారిపై చర్యలు తీసుకునేందుకు సిఎం చేతిలో ఉంది. ఇదిలా ఉండగా తిరుమల శ్రీవారి లడ్డూల తయారీలో కల్తీనెయ్యి బాగోతంపై గత టిటిడి ధర్మకర్తలమండలి పెద్దలపై, టిటిడి అధికారులపై సిబిఐతో విచారణ చేయాలని, ఇందుకు కారణమైన వారిని అరెస్టుచేయాలనే వాదనలు బలంగా దేశవ్యాప్తంగా స్వామీజీలు, రాజకీయనేతలు, ప్రజాసంఘాలు పట్టుబడుతున్నాయి. మరీ ఈఘటనకు బాధ్యులపై ఎంత వరకు చర్యలు తీసుకుంటారనేది ముందుముందు తేలిపోనుంది

## కదులుతున్న డొంక

>> మొత్తంలో దేవుని పవిత్రతను మంటగలిపేలా, అపవిత్రంగా జంతువుల కొవ్వునూనెతో కల్తీనెయ్యి సరఫరాచేసిన కాంట్రాక్టర్లపై ఇప్పటి వరకు కేసు నమోదు చేయకపోవడం ఎంతవరకు సమంజసమనేది భక్తుల్లో వ్యక్తమవుతున్న అనుమానాలు. టిటిడిలో కొనుగోళ్ళ కమిటీలో కీలకంగా ఉన్నతాధికారులు, బోర్డు సభ్యులు, ఎఫ్ఎసిఎఒ, జిఎం ప్రొక్యూర్మెంట్ అధికారులును విచారణ చేస్తారా?అనేది ఇప్పుడు హాట్‌టాఫిక్.

**క్షమించరాని పాపం!:**

జంతువుల కొవ్వు పందికొవ్వు, గొడ్డుకొవ్వు, చేప నూనెలతోబాటు శాఖాహారపదార్థాలతో తీసిన నూనె కలిపిన నెయ్యితో తిరుమల లడ్డూలు తయారుచేశారని గుజరాత్ ల్యాబ్ నివేదికలలో వెలుగుచూడటం వరకు ల్యాబ్‌లోని అధికారులు గానీ, పోటు కార్మికులు, మార్కెటింగ్ విభాగం ఎందుకు గుర్తించలేదనేది ఇప్పుడు అనుమానాలకు తావిస్తోంది. మరీ గత ఐదేళ్లలో కొంతకాలంగా కల్తీ నెయ్యి ట్యాంకర్లు తిరుమలకు చేరినా తిప్పిపంపకుండా ఎందుకు,ఎవరు అనుమతించారనేది భక్తుల్లో వ్యక్తమవుతున్న సందేహాలు, తిరుమల తిరుపతి దేవస్థానంలో తప్పిదాలు, పొరబాట్లు అక్రమాలు,అవినీతి గుర్తించి నివేదికలు ఇచ్చేందుకు ప్రత్యేకంగా విజిలెన్స్ విభాగం ఉంది. ఈ విభాగంలో ఐపిఎస్ స్థాయిఅధికారి సివిఎస్‌ఒగా ఆయన ఆధ్వర్యంలో ముగ్గురు డిఎస్పీ హోదా అధికారులు విఎస్ఒలుగా, సిఐ హోదా అధికారులు ఏవిఎస్ఒలుగా, ఎస్ఐ స్థాయి అధికారులు విఐలుగా, సెక్యూరిటీ సిబ్బంది ఉంది. ఇంత పెద్ద విభాగంలో దేవుని నైవేద్యం లడ్డూల తయారీలో భారీగా కల్తీనెయ్యి వాడారంటే విజిలెన్స్ విభాగం నామమాత్రంగా మారిందనే విమర్శలు ఇప్పుడు గుప్పు[illegible]మన్నాయి. ఈ విభాగం పూర్తిగా ధర్మకర్తలమండలి ఛైర్మన్, సభ్యులు, చివరకు టిటిడి అధికారుల చేతుల్లో కీలు బొమ్మలుగా తయారయ్యారనేది ఇప్పుడు భక్తుల్లో వినిపిస్తున్న వ్యాఖ్యలు. అంతేగాక సామంతరాజుల్లా విజిలెన్స్ విభాగం పనితీరు ఉందనేది ఇప్పటికే ప్రభుత్వ పెద్దలకు కూడా అందిన సమాచారం. పైగా టిటిడి విజిలెన్స్‌లో పలువురు కీలక స్థాయి అధికారులు ఇక్కడే ప్రదక్షిణలు చేస్తూ ఇక్కడే వింగ్‌లు,సెక్టార్‌లు మారుతూ, తమ ఇష్టానుసారంగా తమ పనులు చక్కబెట్టుకుని వెళుతుండటం మరీ విశేషం. ఈ నేపథ్యంలో శనివారం సాయంత్రం టిటిడి ఇఒ జె.శ్యామలరావు విజయవాడకు చేరుకుని కల్తీ నెయ్యి వివాదంపై నివేదికలను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు సమర్పించడం, తదుపరి ఎలాంటి చర్యలు,ఎవరిపై ఉంటాయనేది ఉత్కంఠ రేపుతోంది.

లడ్డూల తయారీలో కల్తీ నెయ్యి దుమారంపై ఇప్పటికే అటు వైఎస్సార్సీ అధినేత,మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్, పూర్వ ధర్మకర్తలమండలి ఛైర్మన్లు వైవి సుబ్బారెడ్డి, భూమన కరుణాకర్‌రెడ్డి ప్రతిస్పందించారు. రాజకీయకోణంలో హిందూ పుణ్యక్షేత్రం, కోట్లాదిమంది భక్తుల విశ్వాసాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు, టిటిడి అధికారులు దెబ్బకొట్టారని బలంగానే తమ వాదన వినిపించారు. మరీ ఇంతకీ కల్తీనెయ్యి దుమారంపై టిటిడి వద్ద ఉన్న ఆధారాల నివేదికతో ఎవరిపై చర్యలు తీసుకుంటారనేది దేవదేవుడు వెంకన్నకే ఎరుక. పోటులో బూందీ, లడ్డూ తయారీలో ప్రస్తుతం కీలకంగా ఉన్న ఉద్యోగులపై వేటు వేస్తారా?లేక డిప్యూటీ ఇఒ, ఎఇఒ స్థాయి అధికారులపై చర్యలు ఉంటాయా అనేది కాలం నిర్ణయించనుంది.



ప్రకాశం బ్యారేజీ వద్ద బోట్లు

## ప్రకాశం బ్యారేజి 69వ గేటువద్ద మూడవబోటు తొలగింపు

**విజయవాడ,సెప్టెంబరు21,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రకాశం బ్యారేజీ గేట్లు దగ్గర అడ్డుపడి మునిగిన మూడో పడవను అధికారులు ఎట్టకేలకు తొలిగించారు. ఇనుపగడ్డర్లతో రెండుపడవలను అనుసంధానించి, అడ్డుపడిన బోటును వెలికి తీసారు. చైన్ పుల్లర్లతోఎత్తి బ్యారేజీ ఎగువకు తరలించారు. 40 టన్నులబరువున్న ఈ పడవ బ్యారేజీ 69వ గేటు వద్ద ఢీకొని అడ్డుగా మారింది.దీన్ని ప్రస్తుతం ఇంజినీర్లు,అధికారులు ఇప్పటి వరకు ప్రకాశం బ్యారేజీవద్ద అడ్డుపడిన మూడుబోట్లును తొలిగించారు.దీంతో ఇక్కడ నీటి ప్రవహానికి అడ్డుగా ఉన్న మూడు బోట్లును తొలిగించారు

## నేటి నుంచి పవన్ కల్యాణ్ ప్రాయశ్చిత్త దీక్ష

**విజయవాడ,సెప్టెంబరు21,ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవారి తయారీలో కల్తీ నెయ్యి వ్యవహారంపై డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ తీవ్రంగా స్పందించిన నేపథ్యం ఇందుకు ప్రాయశ్చిత్తం చేసుకోవాల్సిఉందేన్నారు.అందులో భాగంగా ఈ నెల 22న గుంటూరు జిల్లా నంబూరులోని శ్రీదశావతార వెంకటేశ్వరస్వామి ఆలయంలో దీక్షచేపడతానని ప్రకటించారు.11 రోజుల పాటు ఈ దీక్ష కొనసాగించిన అనంతరం తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శింకుంటే దేవా,దేవా నీ పట్ల గత పాలకులు చేసిన పాపాలను ప్రక్షాళన చేసే శక్తిని ఇవ్వమని వేడుకుంటామన్నారు.

## అధికార యంత్రాంగాన్ని పరుగులు పెట్టించిన సిఎం

### టైఫాయిడ్ బాధిత బాలుడికోసం వైద్య బృందాన్ని ఇంటికే పంపిన ముఖ్యమంత్రి

**విజయవాడ,సెప్టెంబరు21.ప్రభాతవార్తప్రతినిధి:** ముఖ్యమంత్రి చంద్రబాబు అధికార యంత్రాంగాన్ని పరుగులు పెట్టించారు.టైఫాయిడ్ బాధిత బాలుడి కోసం వైద్య బృందాన్ని ఇంటికే పంపారు.అనంతరం కార్పొరేట్ ఆసుపత్రిలో చికిత్సకు వెంటనే ఎల్ఓసి ఇప్పించారు. మూడేళ్ల బాలుడి ప్రాణాలు కాపాడేందుకు తన పేషీ అధికారుల్ని క్షేత్రస్థాయిలోనే నిమగ్నమయ్యేలా సిఎం చంద్రబాబునాయుడు చేసారు.పరిస్థితిని ఎప్పటికప్పుటికప్పుడు ఆసుపత్రి యాజమాన్యంతో వాకబు చేసిన సిఎంఆర్ఎఫ్ బృందం ముఖ్యమంత్రికి నివేదిస్తూ వచ్చింది. విజయవాడలోని పాత రాజేశ్వరిపేటలో మూడేళ్ల బాలుడు దేవాన్ష్ అనారోగ్యానికి గురయ్యాడు. టైఫాయిడ్‌కు పలు ఆసుపత్రుల్లో చికిత్స తీసుకున్నా నయం కాలేదు. జ్వరం తీవ్రతతో 14శాతం ఉండాల్సిన హిమోగ్లోబిన్ 4 శాతానికి పడిపోవడంతో బాబుకి ఆరోగ్య పరిస్థితి ఆందోళకరంగా మారింది.ఈ విషయం సిఎం చంద్రబాబు దృష్టికి రావడంతో వెంటనే స్పందించారు.వైద్య బృందాన్ని నేరుగా బాధితుడి ఇంటికి పంపి పరీక్షలు చేయించిన ముఖ్యమంత్రి కార్యాలయం,మెరుగైన చికిత్సకు అనంతరం బాలుడు కోలుకున్నాడు.చికిత్స అందుతున్న 11 రోజులు సిఎంకు బాలుడి ఆరోగ్య పరిస్థితిని సీఎంవో నివేదించింది. పూర్తి ఆరోగ్యవంతుడైన దేవాన్ష్ తల్లిదండ్రులతో కలసి ఇంటికి చేరుకున్నారు.తమ బిడ్డకు పున్నర్జన్మ నిచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు, చొరవ తీసుకుని ఫాలో అప్ చేసిన సిఎం పేషీ అధికారులకు బాలుడి తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.

## ఉపాధి

>> పేరు వచ్చిందన్నారు. త్వరలోనే ఎకనామిక్ డెవలప్‌మెంట్ బోర్డు ద్వారా పరిశ్రమలను ఆహ్వానిస్తామన్నారు.తిరుపతి లడ్డూ ప్రసాదం కల్తీలో గత ప్రభుత్వం పాత్ర కీలకంగా ఉందన్నారు.ఈ విషయంలో తాము చేసిన సవాల్‌కు వైకాంగ్రెస్ పార్టీ స్పందించలేదన్నారు. 24గంటల పాటు తిరుపతిలో ఉన్నా,ఎవ్వరు ఎందుకు చర్చకు రాలేకపోయారో చెప్పాలన్నారు.

### వారం - వర్జ్యం

తేది : 22-09-2024, ఆదివారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
భాద్రపదమాసం, దక్షిణాయనం,
వర్షఋతువు, కృష్ణపక్షం,
పంచమి ఉ.3.44
కృత్తిక రా.11.02
వర్జ్యం : ఉ11.49-1.19
దు.సా.4.32-5.21
రాహుకాలం - సా.4.30-6.00

### వార్తాఫలం

**మేషం :** ప్రముఖులతో పరిచయాలు ఏర్పడతాయి. పనులు అనుకున్న రీతిలో పూర్తిచేస్తారు.

**వృషభం :** రాజకీయ, కళారంగాల లోని వారు సన్మాన, సత్కారాలు పొందుతారు. వాహన సౌఖ్యం.

**మిథునం:** దూరప్రాంతాల నుండి అరుదైన ఆహ్వానాలు ఆశ్చర్యపరుస్తాయి. కాంట్రాక్టులు దక్కుతాయి.

**కర్కాటకం :** భూముల క్రయ విక్రయాలలో లాభాలు పొందుతారు. ఆర్థిక పరిస్థితి సంతృప్తికరంగా వుంటుంది.

**సింహం:** అందరిలోనూ ప్రత్యేక గుర్తింపు పొందుతారు ఆరోగ్య సమస్యలు ఎదురై చికాకులు పెడతాయి.

**కన్య :** ముఖ్యమైన వ్యవహారాలు ముందుకు సాగవు. గృహ నిర్మాణ ఆలోచనలు స్థిరంగా వుండవు.

**తుల :** పనులు నత్తనడకన సాగుతాయి. మిత్రుల నుండి విమర్శలు ఎదుర్కొంటారు. సోదరుల కలయిక.

**వృశ్చికం:** ప్రతి విషయంలోనూ ఆలోచించి ముందుకు సాగడం శ్రేయస్కరం. ధనలాభం.

**ధనుస్సు:** ఉద్యోగులకు ఊహించని బాధ్యతలు పెరుగుతాయి, వాటిని సమర్థవంతంగా నిర్వహిస్తారు.

**మకరం:** ఆర్థికపరమైన లావాదేవీలు సంతృప్తికరంగా వుంటాయి. రుణాలు తీరి ఊరటచెందుతారు.

**కుంభం:** కొత్త కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. మీ నైపుణ్యానికి గుర్తింపు పొందుతారు.

**మీనం :** ఇంటర్వ్యూలకు హాజరవుతారు. ఉద్యోగాలలో ఆటంకాలు ఎదురైనా అధిగమిస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

THE GOVERNMENT OF BODOLAND
Results of 21/09/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:12
1st Prize Rs.100000/- 162996
2nd Prize Rs.7000/- 77004
3rd Prize Rs.3500/-
00596 04666 09779 42929 43944
56377 66715 75983 88479 89447
4th Prize Rs.200/-
1844 3621 3701 5015 5070
5603 6338 7764 7806 9782
5th Prize Rs.100/-
0517 0971 1287 2585 4560
4610 5437 7421 9685 9973
6th Prize Rs.50/-
0118 1166 2981 5080 7167 8379
0170 1184 3166 5178 7284 8569
0172 1215 3233 5242 7393 8813
0240 1462 3807 5367 7467 8839
0329 1605 3918 5427 7539 8893
0370 1633 3970 5443 7563 8994
0443 1656 4109 5629 7584 9081
0458 1716 4179 5977 7619 9103
0469 1792 4264 6064 7684 9359
0668 1860 4411 6075 7771 9416
0695 2132 4743 6186 7820 9426
0709 2141 4768 6301 7921 9538
0720 2146 4770 6330 8046 9539
0834 2711 4860 6504 8134 9612
0994 2732 4926 6574 8175 9845
1097 2776 4958 6670 8214
1138 2812 4972 6904 8286

SINGAM SERIES Dr No:12
1st Prize Rs.100000/- 059082
2nd Prize Rs.7000/- 35531
3rd Prize Rs.3500/-
26602 48018 49732 57651 60344
66850 67099 77982 96286 99673
4th Prize Rs.200/-
0409 1724 5099 5260 5938
5942 6529 7619 7685 9736
5th Prize Rs.100/-
2789 3219 4364 4398 5986
6568 7306 7482 8199 9918
6th Prize Rs.50/-
0052 1402 3599 5070 6892 8285
0067 1503 3906 5218 6905 8288
0068 1533 3948 5256 6977 8302
0223 1692 3954 5449 7088 8304
0232 1729 4230 5542 7090 8538
0351 1942 4265 5572 7133 8710
0467 2063 4277 5696 7174 8778
0734 2149 4524 5820 7267 8836
0797 2329 4543 6431 7309 8885
0826 2471 4598 6542 7460 9024
0917 2513 4621 6697 7472 9178
1062 2659 4690 6714 7560 9185
1128 2695 4795 6719 7673 9241
1141 2894 4966 6763 7860 9504
1272 2958 4977 6798 7886 9880
1319 3042 5037 6844 8067
1382 3268 5038 6876 8154

DEAR SERIES Dr No:12
1st Prize Rs.100000/- 117838
2nd Prize Rs.7000/- 84227
3rd Prize Rs.3500/-
00279 02911 04588 16786 25596
51650 58424 59884 66101 66700
4th Prize Rs.200/-
0598 1603 1851 3002 3278
4181 4235 4321 6086 7985
5th Prize Rs.100/-
1189 1515 1674 1736 3157
4319 6306 6461 7887 8317
6th Prize Rs.50/-
0083 1369 2412 3825 5734 7695
0132 1394 2454 3952 5745 7726
0141 1395 2469 3992 5829 8082
0214 1510 2518 4026 5857 8146
0220 1574 2527 4204 5968 8280
0278 1743 2669 4335 6141 8290
0407 1749 2841 4458 6209 8308
0432 1806 2860 4831 6312 8644
0461 1869 2881 4858 6342 8801
0571 1899 3062 4874 6423 8969
0574 1928 3085 4897 6458 9289
0627 2045 3233 5304 6790 9632
0643 2096 3289 5326 6816 9652
0791 2280 3466 5468 6888 9703
0801 2323 3469 5531 7156 9824
0802 2344 3552 5563 7432
0839 2363 3673 5629 7457

THANGAM SERIES Dr No:12
1st Prize Rs.100000/- 793894
2nd Prize Rs.7000/- 38210
3rd Prize Rs.3500/-
20729 31171 39683 65047 69046
69566 77724 82282 83655 88528
4th Prize Rs.200/-
0725 1291 1831 2043 3567
3718 7232 7367 8926 8982
5th Prize Rs.100/-
0344 0877 1263 1314 2223
3563 5098 6975 7926 9958
6th Prize Rs.50/-
0077 1179 2873 4793 6490 7995
0084 1377 3030 4839 6663 8214
0090 1427 3074 4840 6788 8549
0111 1518 3119 4910 6794 8563
0121 1544 3170 4966 6973 8631
0254 1637 3422 5000 6982 8675
0347 1688 3433 5346 7186 8756
0525 1753 3786 5427 7243 9349
0527 2032 3791 5460 7250 9387
0643 2056 3797 5636 7251 9567
0712 2202 4042 5691 7260 9672
0741 2269 4117 5696 7450 9745
0744 2315 4184 5863 7566 9873
0777 2455 4288 6100 7675 9909
0815 2609 4402 6156 7680 9987
0920 2621 4490 6295 7723
1023 2670 4784 6460 7835

KUIL SERIES Dr No:12
1st Prize Rs.100000/- 277199
2nd Prize Rs.7000/- 65484
3rd Prize Rs.3500/-
00242 10675 23540 25479 37698
45581 54902 63697 77253 98097
4th Prize Rs.200/-
1434 1453 2149 4173 5094
5870 6067 6636 7105 9128
5th Prize Rs.100/-
0562 1679 2068 3211 3423
6135 7911 8400 8724 9495
6th Prize Rs.50/-
0086 1200 3152 4754 6551 8686
0147 1260 3169 4887 6593 8923
0244 1273 3387 5052 6599 8969
0252 1315 3523 5257 6841 9098
0281 1365 3529 5361 6848 9219
0406 1388 3560 5564 7069 9319
0412 1532 3737 5567 7081 9366
0484 1613 3876 5568 7264 9385
0582 1735 3877 5579 7287 9480
0620 1785 3905 5723 7342 9483
0636 2139 4071 5734 7606 9541
0651 2395 4313 5849 7758 9600
0658 2587 4386 6011 7987 9624
0725 2835 4538 6141 8064 9625
0827 2916 4564 6290 8098 9722
0881 2956 4654 6420 8480
0999 2968 4687 6447 8556

ROSA SERIES Dr No:12
1st Prize Rs.100000/- 198783
2nd Prize Rs.7000/- 55771
3rd Prize Rs.3500/-
09585 11414 21880 24078 32451
46313 78093 86680 94860 98741
4th Prize Rs.200/-
0164 0811 1719 2400 3295
5585 5615 6123 7135 7501
5th Prize Rs.100/-
0085 2159 3951 4433 4979
5650 6583 7831 7963 8384
6th Prize Rs.50/-
0070 1718 4257 5618 7332 8259
0187 2120 4428 5672 7362 8267
0318 2240 4436 5767 7642 8761
0379 2597 4463 5902 7660 8871
0443 2761 4571 6104 7689 8909
0451 2886 4686 6127 7690 8980
0461 3073 4728 6248 7711 8985
0469 3107 4853 6320 7845 9029
0480 3203 4879 6322 7864 9280
0690 3351 5024 6347 7961 9431
0740 3379 5110 6545 7966 9458
1010 3514 5145 6736 8022 9617
1147 3607 5158 6739 8046 9696
1175 3689 5205 6773 8058 9750
1294 3734 5227 6858 8065 9804
1473 3775 5319 7035 8096
1714 4035 5561 7195 8233

ABBLE SERIES Dr No:12
1st Prize Rs.100000/- 313225
2nd Prize Rs.7000/- 06235
3rd Prize Rs.3500/-
00514 09568 10655 16255 27745
41143 69011 87299 87981 97656
4th Prize Rs.200/-
0362 1419 1600 7073 7141
7458 7493 7971 8988 9421
5th Prize Rs.100/-
0423 1679 1735 2481 2622
4032 5950 6685 9221 9621
6th Prize Rs.50/-
0188 1569 3387 5379 6765 8189
0256 1651 3578 5412 6831 8227
0457 1755 3739 5573 6912 8272
0515 1835 3895 5862 6992 8472
0595 1873 4066 5980 7053 8673
0626 1928 4292 5989 7089 8716
0700 2073 4337 6039 7170 9135
0837 2105 4360 6055 7492 9183
0866 2164 4425 6065 7504 9253
0983 2316 4508 6072 7573 9332
1108 2320 4751 6175 7683 9537
1131 2386 4819 6419 7772 9590
1144 2951 4874 6422 7932 9594
1205 3029 4958 6466 7935 9664
1283 3033 5044 6506 7974 9996
1558 3052 5058 6570 8128
1559 3146 5369 6751 8139

NALLANERAM SERIES Dr No:12
1st Prize Rs.100000/- 774442
2nd Prize Rs.7000/- 21403
3rd Prize Rs.3500/-
04040 04654 05528 13766 30720
57954 70778 76611 96726 99229
4th Prize Rs.200/-
0869 1116 3029 4104 4594
4841 5543 5970 5985 9520
5th Prize Rs.100/-
0402 3685 3880 4277 4674
4772 4843 6743 6909 9814
6th Prize Rs.50/-
0079 2601 3902 5125 6689 8558
0190 2640 3955 5267 6690 8855
0250 2691 3975 5276 6729 9040
0262 2799 4103 5790 6773 9043
0393 2884 4121 5799 6801 9066
0819 3046 4345 5896 6875 9248
0908 3086 4404 5922 7007 9338
0958 3164 4413 5938 7076 9402
1007 3206 4503 5945 7198 9431
1246 3257 4544 6267 7238 9571
1984 3410 4575 6271 7329 9642
2125 3572 4611 6313 7520 9729
2158 3576 4655 6336 7584 9908
2430 3735 4670 6504 7818 9947
2488 3856 4749 6565 8104 9977
2510 3866 4865 6586 8321
2525 3893 5056 6606 8556

KUMARAN SERIES Dr No:12
1st Prize Rs.100000/- 232140
2nd Prize Rs.7000/- 85800
3rd Prize Rs.3500/-
18978 22555 28772 29488 39517
47296 47682 74159 81429 90718
4th Prize Rs.200/-
0708 1995 2878 4409 5121
5184 5476 8731 9034 9856
5th Prize Rs.100/-
1223 2150 2197 2596 2846
3510 7228 8458 8484 9126
6th Prize Rs.50/-
0090 2676 3990 5260 6710 8522
0379 2723 3993 5281 6899 8531
0576 2756 4005 5320 7113 8539
0703 2757 4039 5330 7208 8543
0712 2880 4063 5334 7249 8590
0775 3150 4087 5380 7446 9004
0902 3155 4118 5516 7472 9102
1006 3228 4140 5518 7526 9122
1315 3392 4196 5901 8118 9240
1518 3433 4224 6098 8166 9407
1551 3467 4584 6235 8258 9457
1690 3495 4674 6241 8267 9486
2348 3565 4818 6493 8288 9921
2349 3648 4826 6564 8406 9982
2431 3846 4899 6566 8408 9983
2535 3955 5039 6591 8466
2639 3979 5207 6620 8501

VISHNU SERIES Dr No:12
1st Prize Rs.100000/- 232107
2nd Prize Rs.7000/- 13689
3rd Prize Rs.3500/-
01470 03247 11017 35829 54618
55262 75565 78142 91777 98578
4th Prize Rs.200/-
2053 2696 3431 4332 7563
7739 8012 8837 9721 9816
5th Prize Rs.100/-
2108 3161 3732 5292 5564
5760 5867 6580 8982 9782
6th Prize Rs.50/-
0059 1826 3402 4658 6448 8170
0060 1923 3515 4834 6521 8306
0087 2238 3598 4971 6736 8319
0244 2263 3678 5021 6985 8378
0541 2292 3716 5192 7089 8410
0671 2533 3787 5216 7091 8572
0735 2559 3802 5219 7101 8880
0753 2575 3941 5288 7169 8936
0941 2586 3991 5342 7275 8977
0966 2640 4058 5620 7379 9265
1126 2692 4070 6076 7440 9590
1310 3028 4089 6129 7467 9650
1367 3038 4199 6168 7493 9747
1383 3072 4210 6196 7506 9884
1509 3230 4452 6380 7581 9963
1633 3235 4645 6389 7923
1750 3339 4653 6410 8154

SWARNALAXMI SERIES Dr No:12
1st Prize Rs.100000/- 863729
2nd Prize Rs.7000/- 39978
3rd Prize Rs.3500/-
17724 28302 39241 39869 41665
52283 52901 74270 85458 96505
4th Prize Rs.200/-
0137 1306 1815 3338 3402
5461 6431 7243 7957 8021
5th Prize Rs.100/-
0236 0650 1259 2264 3318
4322 6372 6862 8740 9605
6th Prize Rs.50/-
0606 1613 3195 5182 6569 8337
0699 1723 3395 5263 6766 8550
0753 1821 3400 5465 6957 8569
0768 1891 3483 5545 7096 8655
0783 2153 3857 5599 7145 8722
0856 2340 4113 5760 7181 8794
0883 2408 4131 5766 7229 8882
0892 2506 4155 5782 7251 8996
1054 2554 4443 5830 7302 9042
1110 2631 4459 5899 7457 9064
1232 2683 4464 5983 7758 9282
1252 2694 4480 6150 7845 9473
1325 2835 4521 6220 7953 9580
1372 2951 4743 6223 8148 9726
1375 3003 5010 6297 8298 9877
1567 3168 5020 6385 8306
1578 3178 5151 6429 8318

LION SERIES Dr No:12
1st Prize Rs.100000/- 527285
2nd Prize Rs.7000/- 49966
3rd Prize Rs.3500/-
16188 27766 38254 49305 51238
51987 73109 84140 84797 95859
4th Prize Rs.200/-
0751 1786 2062 2084 2591
3396 3557 5581 5979 7653
5th Prize Rs.100/-
0934 0942 2555 3579 4749
5004 5293 5638 9031 9232
6th Prize Rs.50/-
0042 1757 3736 5898 7244 8719
0102 2030 3746 5910 7366 8782
0192 2506 3758 5976 7390 9082
0204 2660 3801 6394 7399 9107
0367 2707 4045 6482 7400 9150
0413 2923 4344 6488 7417 9173
0434 3026 4384 6574 7593 9297
0552 3059 4388 6575 7602 9350
0585 3111 4679 6595 7700 9457
0593 3135 4706 6616 7750 9666
0994 3203 4916 6655 7892 9673
1025 3247 4924 6726 7983 9708
1255 3302 5005 6805 8329 9927
1356 3363 5144 6918 8350 9951
1657 3483 5166 7029 8511 9974
1698 3603 5696 7208 8567
1733 3731 5806 7234 8696

22-9Pg3exHMNWJQEB.qxd OK:22-9Pg3exHMNWJQEB.qxd 1/1/02 8:06 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం fb.com/vaartha

Published from Visakhapatnam, Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

22-9-2024 ఆదివారం సంపుటి: 30 సంచిక: 235 పేజీలు: 12 వెల: 8.00

తిరుమల లడ్డూలకు 'నందిని' నెయ్యి! 5లో
గ్రీన్ కార్డుల రెన్యువల్ గడువు మూడేళ్లు పెంపు 4లో



## శ్రీలంక పగ్గాలు మళ్లీ రణిల్ విక్రమ్ సింఘేకే?

### సాగుతున్న అధ్యక్ష ఎన్నికల ఓట్ల లెక్కింపు

**కొలంబో,సెప్టెంబరు 21:** పొరుగుదేశం శ్రీలంక కొత్త అధ్యక్షుడు ఎవరనేది మరికొన్ని గంటల్లో తేలిపోతున్నది. తదుపరి అధ్యక్షుడిని ఎన్నుకునేందుకు శనివారం నిర్వహించిన పోలింగ్‌ప్రశాంతంగా ముగిసింది. పోలింగ్‌ముగిసిన వెంటనే పోస్టల్‌ఓట్లలెక్కింపు తర్వాంతసాధారణ ఓట్లలెక్కింపు చేపట్టారు. ఆదివారానికి ఫలితం వెల్లడవుతుందని అంచనా. మొత్తం 22 ఎలక్టోరల్ జిల్లాల్లో ఉదయం ఏడు నుంచి నాలుగు గంటలవరకూ పోలింగ్ జరిగింది. అత్యంత ప్రశాంతవాతావరణంలో ఈ ఎన్నికలు జరిగాయని ఎన్నికల కమిషన్ ఛైర్మన్ ప్రకటించారు. పోలింగ్ వివరాలు అధికారికంగా వెల్లడి అవుతాయి. రెండేళ్లక్రితం తీవ్ర ఆర్థిక సంక్షోభం ఎ దుర్కొన్న శ్రీలంకలో అధనయక్ష ఎన్నికల్లో ఈసారి త్రిముఖపోరు తప్పడంలేదు. ప్రస్తుత అధ్యక్షుడు విక్రమసింఘేతోపాటునేషనల్‌పీపుల్స్ పవర్ ఎన్‌పిపికి చెందిన అనురకుమార దిస్సనాయకే, సమగి జన బలవేగయ ఎస్జేబీ పార్టీనుంచి ప్రధాన ప్రతిపక్ష నాయకుడు సజిత్‌ప్రేమదాసలు పోటీలో ఉన్నారు. వీరందరిలో దిస్సనాయకే పిన్నవయసువారని తేలింది. భారత్‌లోజరిగే ఎమ్మెల్సీ ఎన్నికలతరహాలోనే శ్రీలంక అధ్యక్ష ఎన్నిక జరుగుతుంది. ప్రాధాన్యతా ఓట్లలెక్కింపు ఆధారంగా అధ్యక్షుడిని ఎన్నుకుంటారు. పోటీలో ఉన్నవారిలో ఎవరికైతే 50శాతంకంటే ఎక్కువ ఓట్లు వస్తాయో వారే తదుపరి అధ్యక్షుడుగా ఎన్నికవుతారు. మొదటిప్రాధాన్యత ఓట్ల లెక్కింపులో ఫలితం తేలకపోతే రెండోప్రాధాన్యతా ఓట్లు లెక్కింపుచేపడతారు. ఇప్పటివరకూ శ్రీలంకలోజరిగిన ఏ ఎన్నికల్లోనూ రెండో రౌండ్ వరకూ వెళ్లి దాఖలాలులేవు. మొదటి ప్రాధాన్య ఓట్లలెక్కింపుతోనే ఫలితం తేలిపోయింది.



శనివారం అమెరికా చేరుకున్న ప్రధాని మోడీకి ఫిలడెల్ఫియా అంతర్జాతీయ విమానాశ్రయం వద్ద ఘనంగా స్వాగతం పలుకుతున్న ప్రవాస భారతీయులు


## అమెరికాలో మోడీకి ఘనస్వాగతం

**నేడు క్వాడ్ సదస్సు**
**వివిధ కంపెనీల సిఇఒలతో భేటీ**

**ఫిలడెల్ఫియా, సెప్టెంబరు 21:** క్వాడ్‌సమావేశం, ఐక్యరాజ్యసమితి సదస్సులో కీలకప్రసంగం చేసేందుకు గాను మూడురోజుల పర్యటనకోసం అమెరికా చేరుకున్న ప్రధాని మోడీకి డెలావేర్‌లోని ఫిలడెల్ఫియా అంతర్జాతీయ విమానాశ్రయంలో ఘనస్వాగతం లభించింది. భారత సంతతికి చెందిన వేలాదిమంది మోడీకి స్వాగతం పలికేందుకు అక్కడకు వచ్చారు. డెలావేర్‌లోని హోటల్ డూపాంట్‌లో భారతసంతతికి చెందిన ప్రజానీకం >>2

## తిరుమలలో ఇక ప్రక్షాళన

- సంప్రోక్షణపై జీయర్లు, కంచి పీఠాధిపతులు, సనాతనధర్మ పండితులతో చర్చిస్తున్నా..
- లడ్డూ నెయ్యికి రివర్స్ టెండర్లేమిటి?
- ఆలయ పవిత్రతకు విఘాతం కలిగిస్తే ఎలా?
- తప్పులు, పాపాలు చేసి బుకాయిస్తున్నారు: సిఎం చంద్రబాబు



**విజయవాడ సెప్టెంబరు 21 ప్రభాతవార్త ప్రతినిధి:** దేవాలయాల పవిత్రత సెంటిమెంట్‌ను కాపాడేందుకు అత్యంత ప్రాధాన్యం ఇస్తామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ప్రతి మతానికి కొన్ని సంప్రదాయాలు కట్టుబాట్లు ఉంటాయని ప్రభుత్వం వాటి కాపాడాల్సిన అవసరం ఉంటుందని సిఎం అన్నారు. తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో సందర్శకుల నుంచి వినతులు తీసుకునేందుకు వెళ్లిన ముఖ్యమంత్రి అనంతరం అక్కడ ఉన్న మీడియా ప్రతినిధులతో కొద్దిసేపు ఇష్టాగోష్టిలో మాట్లాడారు తిరుమల శ్రీవారి లడ్డూ వ్యవహారంపై తీసుకునే చర్యలు వివరించారు. సిఎం చంద్రబాబు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో దేవాలయాల్లో అనేక అపచారాలు జరిగాయి. రామతీర్థంలో రాములవారి విగ్రహ తల తొలిగిస్తే దిక్కులేదు. కనీసం చర్యలు తీసుకోలేదు. ఇలా ఒక్కటని కాదు, నాటి ప్రభుత్వం చెయ్యని తప్పు లేదు. నాడు ప్రజల సెంటిమెంట్‌తో ఆడుకున్నారు. ప్రజల మనోభావాలకు విలువ ఇవ్వలేదు. పోల వరం, అమరావతి నాశనం చేసి ప్రశ్నించిన వారిపై ఎదురుదాడి చేసి తప్పుడు ప్రచారం చేశారు.

బాబాయి హత్య విషయంలో ఎలా బుకాయించారో నేడు ప్రకాశం బ్యారేజ్‌కు బోట్ల విషయంలోనూ అలాగే మాట్లాడుతున్నారు. వైఎస్సార్సీ నాయకులు నేరాలు చేసి ఎదురుదాడి, బుకాయింపు ఫేక్ ప్రచారం అనే సిద్ధాంతంతో పనిచేస్తున్నారు. తప్ప బాధ్యత అనేది లేదు. అందుకే వీళ్లను కొలంబియా నేరస్తుడు, మాఫియా డాన్ పాబ్లో ఎస్కోబార్‌తో పోల్చాను? అని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. తిరుమల శ్రీవారి ప్రసాదం విషయంలో ఎన్‌డిడిబి రిపోర్ట్ ఇస్తేదానిపై సమాధానం చెప్పకుండా బుకాయించేవాళ్లను ఏమనాలి? రూ.320కి కిలో ఆవు నెయ్యి ఎలా వస్తుంది? శ్రీవారికి నైవేద్యంగా పెట్టే లడ్డూ తయారీలో నిర్ణయాల్లో ఒళ్లు దగ్గర పెట్టుకోవాలి కదా? తప్పు చేసింది కాక ఇది డైవర్షన్ పాలిటిక్స్ అని సిగ్గు లేకుండా ఎలా చెపుతారు? ప్రభుత్వం మారిన వెంటనే తిరుమల ప్రక్షాళన చేయాలని కొత్త ఈవోకు చెప్పాను. ఆయన అనేక చర్యలు తీసుకున్నారు. లడ్డూ నాణ్యత పెంచారు. పలు కంపెనీలు బ్లాక్ లిస్టులో పెట్టారు. లడ్డూ నాణ్యత కోసం నందిని నుంచి మళ్లీ నెయిన్య కొనుగోలు చేశారు. ఆయన ప్రక్షాళన చేశారు. కానీ ఇవన్నీ రోజు బయటకు వచ్చి చెప్పలేదు. పని చేసుకుంటూ పోయాడు. ఇప్పుడు ఆ ఏడుకొండలు వాడే నాతో లడ్డూ వ్యవహారంపై మాట్లాడించాడేమో! ఆ దేవుడు నా నోటినుంచి నిజాలు చెప్పించాడేమో మనం నిమిత్రమాత్రులం, దేవుడే అన్నీ చేయిస్తాడు. ఇదీ అంతే అనుకుంటున్నా అని ముఖ్యమంత్రి వివరించారు. టిటిడి విషయంలో తదుపరి ఏం చెయ్యాలి...ఎలా చెయ్యాలి అనేది చర్చిస్తున్నాం. జీయర్లు, కంచి పీఠాధిపతులు, సునాతన ధర్మ పండితులతో చర్చించి సంప్రోక్షణ ఎలా ఉండాలో నిర్ణయిస్తాం. ఇప్పటికే ఆ దిశగా ఆలోచనలు చేస్తున్నాం.

సుబ్బారెడ్డికివాళ్లు ఎలాసర్టిఫికేట్ ఇస్తారు. తిరుమలలో ఏం సంప్రదాయాలను వీళ్ల పాటించారు? తిరుమల సెట్ ఇంట్లో వేసుకున్నవాడిని ఏమనాలి. కేరళ గురువాయూర్ టెంపుల్‌లో దర్శనానికి చొక్కా విప్పి వెళ్లాలి అది సాంప్రదాయం అందరూ పాటించాలి. ప్రతి మతానికి కొన్ని ఆచారాలు, సాంప్రదాయాలు ఉన్నాయి. వాటిని ప్రతి ఒక్కరు గౌరవించాలి. శ్రీవారి లడ్డు కంటే బాగా చేయాలని చాలా మంది ప్రయత్నం చేశారు. కానీ సాధ్యం కాలేదు. వందల ఏళ్లగా శ్రీవారి లడ్డూ అక్కడ తయారవుతోంది. ఆయోధ్యలో కూడా తిరుమల లాంటి లడ్డు తయారు చేయాలని చూశారు. ఇక్కడ నుంచి కార్మికులను తీసుకువెళ్లారు. కానీ సాధ్యం కాలేదు. ఈ విషయం నాకు అక్కడి వారే >>2

## ఢిల్లీ పీఠంపై అతిశీ

### కొత్త సిఎంగా ప్రమాణం

### రాష్ట్రానికి ఆమె మూడో మహిళా సిఎం



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 21:** ఆప్ మహిళా మంత్రి అతిశి మర్లేనా ఢిల్లీ కేంద్రపాలిత రాష్ట్రానికి మూడో మహిళా ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారంచేసారు. శనివారం ఆమెచేత రాష్ట్ర లెఫ్టినెంట్ గవర్నర్ వికె సక్సేనా ముఖ్యమంత్రిగా ప్రమాణంచేయించారు. అనంతరం మంత్రివర్గ సభ్యులుసైతం ప్రమాణాలుచేసారు. ఇప్పటివరకూ ఢిల్లీకి ముఖ్యమంత్రులుగా పనిచేసిన అందరికంటే పిన్నవయస్కురాలు అతిశీ. స్వతంత్రభారతా వనిలో >>2



**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** ఏడుకొండల వేంకటేశ్వర స్వామి దర్శనం తరువాత అంతటి పవిత్రంగా, భక్తితో స్వీకరించే లడ్డూప్రసాదాల తయారీలో కీలకమైన నెయ్యిలో జంతువుల కొవ్వు నూనెలతోబాటు ఇతరత్రా నూనెలు కలిపారనే వివాదం దేశవ్యాప్తంగా దుమారం కొనసాగుతోంది. గత మూడురోజులుగా కల్తీ నెయ్యి రగడ సామాన్య భక్తుల నుండి ముఖ్యమంత్రులు, రాష్ట్రమంత్రులు, కేంద్రమంత్రులు, సినీప్రముఖులు, ప్రజాసంఘాలు తీవ్రస్థాయిలో విరుచుకుపడుతున్నాయి. పలు రకాలు నూనెలు కలిసిన కల్తీనెయ్యి తిరుమలకు సరఫరా చేశారని ఇప్పుడు సంచలన వ్యాఖ్యలు

## 'కల్తీ' పాపంలో కదులుతున్న డొంక



**నెయ్యి టాంకర్లను అనుమతించిందెవరు?**
**పోటులో కార్మికులు మౌనమెందుకో!**
**భజనపరులుగా మారిన 'విజిలెన్స్'!**
**ల్యాబ్ సిబ్బంది ఏంచేస్తున్నారు?**

చేసిన టిటిడి అధికారులు, స్పందించిన ప్రభుత్వం తదుపరి చర్యలకు ఉపక్రమించింది. ఈ వ్యవహారంపై రాజకీయంగాగాక దేవునికి అపచారం చేశారనే కోణంలో డొంక కదిలిస్తున్నారు. ఈ ఘటనలో ఎవరిపై వేటు పడనుందనేది సర్వత్రా ఆసక్తికర పరిణామంగా మారింది.

కల్తీనెయ్యి వస్తున్నా మార్కెటింగ్ విభాగం అధికారులుగానీ, తిరుమలలో పోటు అధికారులు, సుమారు 70 మంది వరకు శాశ్వత, 400 మంది వరకు కాంట్రాక్టు కార్మికులుగానీ చివరకు తిరుమలేశుని నైవేద్యప్రసాదాల తయారీని ముందుగానే పరీక్షించే ల్యాబ్ అధికారులుగానీ ఎందుకు గుర్తించలేకపోయారనేది ఇప్పుడు సందేహాలకు తావిస్తోంది. ల్యాబ్‌కు ఇన్‌ఛార్జిగా ఆరోగ్య అధికారి హోదాలో ఉన్న అధికారితోబాటు నమూనాలుపరీక్షించే ఉద్యోగి ఉంటారు. దేవుని నైవేద్యాల ప్రసాదాల తయారీలో "కల్తీ"పై తేల్చడంలో ప్రధానంగా ఉంటుంది. వీరు పరీక్షించి నివేదిక ఇస్తేనే దేవునికి నైవేద్యం సమర్పిస్తారనే విషయం కూడా ఆలయ ప్రధాన అర్చకులకు, అర్చకులకు చివరకు టిటిడి ఉన్నతాధికారులకు తెలిసిన వాస్తవం.

మరి అలాంటిది గతకొద్దికాలంగా కల్తీ నెయ్యితో లడ్డూప్రసాదాలు తయారీజరిగినా ఎందుకు కనిపెట్టలేకపోయారనేది జవాబులేని ప్రశ్నలుగా మారాయి. అంతేగాక పోటులో పనిచేసే కార్మికులు కల్తీనెయ్యి వాసనను గుర్తించి ఉన్నతాధికారులకు ఎందుకు చేరవేయలేదనేది ఇప్పుడు అటు దేశవ్యాప్తంగా ఉన్న శ్రీవారి భక్తుల్లో ఇటు టిటిడి ఉద్యోగుల్లో వ్యక్తమవుతున్న సందేహాలు. ఇంత అపచారం, మహాపాపం జరిగినా, కొందరు ఒడిగట్టినా ఇప్పటివరకు టిటిడి అధికారులు పోలీసు కేసుల వరకు వెళ్ళక పోవడం మరో విశేషం. ఇంత భారీ >>2

## తప్పిదం లేదు: డైరీ యాజమాన్యం

### కల్తీ జరిగిందంటూ టిటిడి అధికారుల రిపోర్టు

### సిబిఐ విచారణకు అందరూ మొగ్గు

**తిరుమల,సెప్టెంబరు 21ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచవ్యాప్తంగా హిందూ భక్తుల మనోభావాలు దెబ్బతీసేలా....దేశంలో సంచలన చర్చనీయాంశంగా మారిన తిరుమలేశుని లడ్డూలో జంతువుల కొవ్వునూనె వాడారనే దుమారంపై తాజాగా తమిళనాడులోని ఓ డైరీ యాజమాన్యం స్పందించింది. తమిళనాడులోని దిండిగల్‌లో ఉన్న ఆ డైరీలో శనివారం ఫుడ్‌సేఫ్టీ అధికారులు తనిఖీలు నిర్వహించారు. మరోవైపు తమిళనాడు ప్రభుత్వం కూడా ఆ డైరీ నెయ్యినాణ్యతపై స్పందించింది. పళనిలోని సుబ్రమణ్యస్వామి ఆలయంలో పంచామృతం ప్రసాదంతయారీకి ఆడైరీ నెయ్యి వినియోగిస్తున్నారు. ఆ డైరీ యాజమాన్యం తిరుమల లడ్లూ తయారీలో నెయ్యి కల్తీఆరోపణలపై స్పందించింది. నాణ్యత నిర్ధారణ పరీక్షల తరువాతే టిటిడికి నెయ్యి సరఫరా చేశామని తెలిపింది. తాము సరఫరాచేసిన నెయ్యిలో ఎలాంటి కల్తీ లేదని, నాణ్యతలోపం లేదని వివరణ >>2

## వరద బాధితులకు 25న పరిహారం

**విజయవాడ,సెప్టెంబరు 21,ప్రభాతవార్త ప్రతినిధి :** భారీ వర్షాలు, వరదలతో నష్టపోయిన ప్రజలకు పరిహారం అందజేతపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమీక్ష చేశారు. ఆయా శాఖల అధికారులతో ఎన్యుమరేషన్ ప్రక్రియ,పరిహారం చెల్లింపుపై రివ్యూ చేశారు. ఇప్పటికే ఎన్యుమరేషన్ ప్రక్రియ పూర్తయ్యిందని అధికారులు తెలిపారు. దీంతో ఈ నెల 25వ తేదీన బాధితులకు పరిహారం అందించాలని సిఎం నిర్ణయించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు వరద భాధితులకు అత్యుత్తమ పరిహారాన్ని ప్రకటించారు.

విజయవాడలో వరదకు మునిగిన ఇళ్లల్లో గ్రౌండ్ ఫ్లోర్ వారికి రూ.25వేలు,మొదటి,ఆపై అంతస్థు వారికి రూ.10వేల చొప్పున పరిహారాన్ని అందించనున్నారు. చనిపోయిన పశువులకు, నష్టపోయిన వ్యాపారులకు ఆర్థిక సాయం అందించనున్నారు.

ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించిన పరిహారం అన్ని వర్గాల బాధితులకూ ఒకేసారి చెల్లించనున్నారు. ఇళ్లు మునిగిన వారితో పాటు వాహనాలు దెబ్బతిన్న వారికి,పంటలు దెబ్బతిన్న రైతులకు పరిహారం డబ్బులుబుధవారం అకౌంట్లలో నేరుగా ప్రభుత్వం జమ చేయనుంది. >>2

## వైఎస్సార్సీ 'మాజీ'లు 26న జనసేనలోకి

### డిప్యూటీ సిఎం పవన్ సమక్షంలో చేరికలు



**విజయవాడ, సెప్టెంబరు 21, ప్రభాతవార్త ప్రతినిధి:** జనసేన పార్టీ చేరేందుకు వైఎస్సార్సీ మాజీ మంత్రి, మాజీ ఎమ్మెల్యేలు కార్పొరేటర్లు సన్నద్ధమయ్యారు. ప్రకాశం జిల్లాకు చెందిన సీనియర్ వైఎస్సార్సీ నేత బాలినేని శ్రీనివాస రెడ్డి, పొన్నూరు మాజీ ఎమ్మెల్యే కిలారి రోశయ్య, జగ్గయ్యపేట మాజీ ఎమ్మెల్యే సామినేని ఉదయ భాను జనసేనలో చేరనున్నారు. ఈ నెల 26వ తేదీన మంగళగిరిలో నిర్వహించే కార్యక్రమంలో వీరు జనసేనలో చేరుతారు. ఇప్పటికే వీరు ముగ్గురు వేర్వేరుగా పవన్ కల్యాణ్‌తో సమావేశమయ్యారు. పార్టీలో చేరికపై చర్చించారు. అదే రోజు విజయనగరం జిల్లాకు చెందిన వైఎస్సార్సీ నేతలు అవనపు విక్రమ్ డా.అవనపు భావన జనసేనలో చేరతారు.

వైఎస్సార్సీ యూత్ జోనల్ ఇంఛార్జ్‌గా అవనపు విక్రమ్ ఉన్నారు. డా. భావన విజయనగరం, పార్వతీపురం జిల్లాల డి.సి.ఎం.ఎస్,ఛైర్ పర్సన్‌గా ఉన్నారు. వైఎస్సార్సీ రాష్ట్ర కార్యదర్శి ప్రకాశం జిల్లాకు చెందిన డా.యాదాల అశోక్ బాబు, నాగులుప్పలపాడు జడ్.పి.టి.సి డా.యాదాల రత్నభారతి పార్టీలో చేరనున్నారు. విజయవాడ గుంటూరు తిరుపతి నగర పాలక సంస్థల నుంచి పలువురు కార్పొరేటర్లు జనసేన కండువా వేసుకొంటారు. శనివారం మధ్యాహ్నం మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో పవన్ కల్యాణ్‌తో కిలారి రోశయ్య, కంది రవిశంకర్ సమావేశమయ్యారు. అనంతరం సామినేని ఉదయభాను భేటీ అయ్యారు.



శనివారం సిఐఐ సమావేశంలో పాల్గొన్న మంత్రి నారా లోకేష్

## 20 లక్షల మందికి ఉపాధి

### త్వరలోనే ఎకనమిక్ డెవలప్‌మెంట్ బోర్డుద్వారా పరిశ్రమలను ఆహ్వానిస్తాం

### సిఐఐ సమావేశానంతరం మంత్రి లోకేష్

**విజయవాడ,సెప్టెంబరు21,ప్రభాతవార్తప్రతినిధి:** అయిదేళ్లలో రాష్ట్రంలో 20లక్షల మంది నిరుద్యోగులకు ఉద్యోగవకాశాలు కలిపిస్తున్నట్లు రాష్ట్ర మావన వనరుల శాఖా మంత్రి నారా లోకేష్ స్పష్టం చేసారు. రాష్ట్రాభివృద్ధికి భారత పరిశ్రమల సమాఖ్యతో కలిసి పనిచేస్తున్నామన్నారు. విజయవాడలో శనివారం సిఐఐ సమావేశంలో లోకేష్ పాల్గొన్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లుకు అవకాశాలు ఉన్నాయని తెలిపారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌పై ఇప్పుడు ప్రభుత్వం దృష్టి పెట్టిందని చెప్పారు.వేగంగా అనుమతులు, యూనిట్లు ఏర్పాటుకు ప్రభుత్వం సహకరిస్తుందన్నారు. నెలరోజుల్లో ఎనకమిక్ డెవలప్‌మెంట్ బోర్డు ఏర్పాటు చేస్తామన్నారు.పెట్టుబడుల కోసం మీ వద్దకే మేము వస్తామని తెలిపారు.నైపుణ్యం ఉన్న మానవవనరులుకూడా ఎపిలో సిద్ధమన్నారు. పరిశ్రమల ఏర్పాటుకు శాశ్వతంగా ఒక ఎకో సిస్టం ఉండాలన్నారు.అప్పుడే పెట్టుబడులు సుస్థిరంగా వచ్చే అవకాశం ఉంటుందన్నారు.హైదారాబాద్‌లోని జినోమ్ వ్యాలీ, ఐటి కారిడార్లు గతంలో ఏర్పాటు అయ్యాయన్నారు. వాటికి రాజకీయాలు, ప్రభుత్వాలతో సంబంధం ఉండదన్నారు. ఎపిలో ఏర్పాటైన కియా లాంటి పరిశ్రమలు అలాంటివేనన్నారు.

గత ప్రభుత్వ హయంలో సంప్రదాయేతర విద్యుత్తు పిపిఎలు రద్దు కావడంతో ఆ ప్రభావం ఎపికే కాదు యావత్ భారత దేశంపైనా ప్రభావం చూపిందని విమర్శించారు. పెట్టుబడులకు ఎలాంటి ఆటంకాలు లేకుండా చూసేందుకు తమ ప్రభుత్వం గట్టి ప్రయత్నం చేస్తోందన్నారు. సూక్ష్మ,చిన్న,మధ్య తరహా పరిశ్రమలకు ప్రోత్సాహం కల్పిస్తామని మంత్రి లోకేష్ వెల్లడించారు. ఎపిలో అగ్రి బయోటెక్ క్లస్టర్ ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించాలని భారత్ బయోటెక్ ఎండీ సుచిత్ర యెల్లా సూచించారు.దీనిపై సానుకూలరీతిలో స్పందించిన మంత్రి నారా లోకేష్ అనంతపురంలో దీనిని ఏర్పాటు చేస్తామన్నారు.గత అయిదేళ్లుగా రాష్ట్రంలో పారిశ్రామిక రంగం ఇబ్బందులను ఎదుర్కొందన్నారు. తమ ప్రభుత్వం పరిశ్రమలకు అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందించేందుకు సిద్దంగా ఉందన్నారు.

ప్రభుత్వం పారిశ్రామిక వేత్తలకు మధ్య సంప్రదింపులకు ఫోరం ఏర్పాటు చేయాలని నిర్ణయించామన్నారు. వారం రోజుల్లోగా దీనిక సంబంధించి ఉత్తర్వులు విడుదల చేస్తామన్నారు. ప్రభుత్వాలు మారిన పాలన అలాగే ఉండాలన్నారు,గత ప్రభుత్వం అలా వ్యవహరించలేదన్నారు. పిపిఎలు రద్దు చేయటం వల్ల రాష్ట్రంతో పాటు దేశం కూడా నష్టపోయిందన్నారు.గత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల కారణంగా దేశానికి చెడ్డ >>2

22-9Pg7exHMNWJQE.qxd:22-9Pg7exHMNWJQE.qxd 1/1/02 8:04 AM Page 1



# రాహుల్‌పై వ్యాఖ్యలకు నిరసనగా కాంగ్రెస్ దేశవ్యాప్త ఆందోళన

**జమ్ము, సెప్టెంబరు 21:** తమ పార్టీ నాయకుడు రాహుల్ గాంధీ ఎదుర్కొంటున్న హెచ్చరికలకు నిరసనగా దేశవ్యాప్త ఆందోళన చేపడుతున్నట్లు ఏఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గే వెల్లడించారు. తమ నాయకుడిపై అవమానకర వ్యాఖ్యలుచేసిన బిజెపి నాయకులపై చర్యలు తీసుకోవడంలో కూడా ప్రధాని మోడీ విఫలం అయ్యారని బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్ నాయకులు ఎమ్మెల్యేలు, ఎంపిలు, మొత్తం మా నేతల నాలుకలు కోస్తామని చెపుతున్నారని నిజాలు మాట్లాడినదుకుగాను రాహుల్ దాడులకు లోనవుతున్నారని రాహుల్‌పై ఒక విద్వేషపూరిత వాతావరణం ఏర్పాటు చేసారు, ఇదే గతంలో ఆయన నాన్నమ్మ ఇందిరాగాంధీపైనా చేసారని ఖర్గే అన్నారు. జమ్ములో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిజెపి ఆర్‌ఎస్‌ఎస్‌లు ఇలాంటి రెచ్చగొట్టే ప్రసంగాలు చేస్తున్నా ప్రధాని మోడీ మౌనంగా వీక్షిస్తున్నారని, ఎందుకంటే వారంతే ఆయనకు భయపడని ఖర్గే ఎద్దేవా చేసారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల తరపున ప్రచారం చేసేందుకుగాను జమ్ముకు చేరుకున్న ఖర్గే రాహుల్‌గాంధీని ఉగ్రవాది అని జాతి వ్యతిరేకి అని ముద్రలు వేస్తూ రెచ్చగొట్టే ప్రసంగాలు చేస్తున్నారని మండిపడ్డారు. ప్రధాని మోడీ కూడా ఇలాంటి ప్రకటనలను ప్రోత్సహిస్తున్నారన్నారు. వారిపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని అన్నారు.

## చర్యలు తీసుకోవడంలో ప్రధాని మోడీ విఫలం: ఖర్గే



ఎవరు కాంగ్రెస్ పార్టీని, నాయకులను భయపెట్టాలని చూసినా మేం బెదిరిపోమని మమ్మల్ని భయపెట్టేవారంతా కూడా ఇక్లాలో కుర్చుని ప్రకటనలు చేసేవారేనని, స్వాతంత్ర్యపోరాటంలో ఇక్లాల పరిమితం అయినవారేనని అన్నారు. గాంధీ కుటుంబానికి త్యాగాల చరిత్ర ఉందని దేశ ప్రజలకు ఇపుడు మీరేం చేసారో చెప్పండని ఖర్గే నిప్పులు చెరిగారు. మహాత్మాగాంధీ, ఇందిరా గాంధీ, రాజీవ్‌గాంధీలు తమ ప్రాణాలనే దేశం కోసం అర్పించారని, ఇపుడు ఆర్‌ఎస్‌ఎస్, బిజెపి నాయకులు మా నాయకుల నాలుకలు కోస్తామని చెపుతున్నారని, రాహుల్‌ను ఉగ్రవాది అని దేశ వ్యతిరేకి అని భీరాలు పలుకుతున్నారని ఆగ్రహం వ్యక్తంచేసారు. ఇలాంటి వాతావరణాన్ని ఎంత మాత్రం ఉపేక్షించబోమని దేశవ్యాప్తంగా ఆందోళన చేపట్టనున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ దేశ ప్రజలు ఆర్‌ఎస్‌ఎస్ బిజెపి విషపూరిత దృక్పథాన్ని స్పష్టం చేస్తామన్నారు. జమ్ముకాశ్మీర్‌ను పరిరక్షించేందుకు తక్షణమే వారిని తొలగించాల్సిన అవసరం ఉందని అదే మన ప్రథమ కర్తవ్యమన్నారు. విద్వేషంతోపాటు అబద్దాలు ప్రచారం చేయడంలో ఆర్‌ఎస్‌ఎస్ ఆరితేరిపోయింది అన్నారు. అన్ని హామీలు అమలు చేయాలని తెలిపోయిందని, అయితే మేం మాత్రం అధికారంలోకి వచ్చినప్పటినుంచి హామీలు అమలుచేస్తూనే ఉన్నామన్నారు. జమ్ముకాశ్మీర్‌లో అధికారంలోకి రాగానే ఈప్రాంతానికి రాష్ట్రహోదా ఇస్తామని హెలెక్టొరల్ సొకార్యలు, ఒడిసిలు దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పిస్తామని, మన్మోహన్ సింగ్ ప్రభుత్వం ప్రకటించిన ప్యాకేజీ అమలు చేసి కాశ్మీర్ పండిట్లను తిరిగి రప్పిస్తామని అన్నారు. తన పదేళ్ల కాలంలో బిజెపి ఉపాధి కల్పనలో ఘోరంగా విఫలం అయిందని, ఇపుడు మళ్లీ జమ్ముకాశ్మీర్ యువతను మోసం చేస్తాం దని మోసపూరిత హామీలిస్తోందని అన్నారు. జమ్ముకాశ్మీర్‌లో నిరుద్యోగిత రేటు 35శాతంగా ఉందన్నారు. గత పదేళ్లలో ఎంతో కాలం ఇచ్చారని, లెఫ్టినెంట్ గవర్నర్‌కు విశేషాధికారాలు ఇచ్చారని అయినా కూడా ఉద్యోగాల భర్తీలో ఎప్పుడు నిరాశే మిగిల్చారని అన్నారు. ఎన్‌సి, కాంగ్రెస్ పార్టీలు అధికారంలోకి వచ్చినవెంటనే లక్ష ఉద్యోగాల భర్తీకిచర్యలు చేపడతామన్నారు. తమ హయాంలో శాంతి, సామరస్యం, అభివృద్ధి నెలకొన్నదని చెప్పడం అతిపెద్ద అబద్దమని ఖర్గే మండిపడ్డారు. కాంగ్రెస్ హయాంలోనే రైల్, హైవే ప్రాజెక్టులు ప్రారంభం అయ్యాయన్నారు. జమ్ముకాశ్మీర్‌లో వారు కొత్తగా చేసిందేమిటో చెప్పాలన్నారు. కల్లబొల్లి హామీలను ప్రచారంచేస్తూ ప్రధానిమోడీ, అమిత్‌షాలు ఓట్లు పొందాలని భావిస్తున్నారన్నారు. నిరుపేదల సంక్షేమానికి కాంగ్రెస్ కట్టుబడి ఉందని వారి అభ్యున్నతికి నిరంతరం కృషి చేస్తుందని ఖర్గే స్పష్టం చేసారు.

# అమెరికాలో మోడీ ఈవెంట్‌కు భారీ ఏర్పాట్లు



**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 21:** అమెరికాలోని న్యూయార్క్‌లో సెప్టెంబర్ 22న మోడీ, యూఎస్ ప్రోగ్రెస్ టుగెదర్ కార్యక్రమం నిర్వహించనున్నారు. కాగా ఈ వెంట్‌కు పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నట్లుగా ఇండో, అమెరికన్ కమ్యూనిటీ ఆఫ్ యూఎస్‌ఎ పేర్కొంది. దీనికి నసావు వెటరన్స్ మెమోరియల్ కొలిజియం వేదిక కానుంది. ఈ కార్యక్రమానికి దాదాపు 14 వేల మంది హాజరవనుండగా, పెద్ద సంఖ్యలో సెలబ్రిటీలు రానున్నారని సమాచారం. 500 మంది కళాకారులు, 350మంది వాలంటీర్లు, 85 మీడియా వర్గాలు, 40కి పైగా అమెరికా రాష్ట్రాలు ఈ కార్యక్రమానికి ప్రాతినిథ్యంవహించనున్నాయని నిర్వాహకులు వెల్లడించారు. ప్రవాస భారతీయులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించనున్నారు. ఈ ఈవెంట్‌లో 'ఎకోస్ ఆఫ్ ఇండియా ఏ జర్నీ ఆఫ్ ఆర్ట్ అండ్ ట్రెడిషన్' నిర్వహించున్నామని ఈవెంట్ కీలక నిర్వాహకుడు సుహాగ్ శుక్లా అన్నారు. ఈ కార్యక్రమం కోసం రెండు వేదికలు ఏర్పాటు చేశామన్నారు. ప్రధాన వేదికపై గ్రామీ అవార్డ్ నామినీ చంద్రికా టాండన్,స్టార్ వాయిస్ ఆఫ్ ఇండియా విజేత ఐశ్వర్య మజుందార్ సహా 382 మంది జాతీయ, అంతర్జాతీయ కళాకారులు వివిధ సాంస్కృతిక కళలు ప్రదర్శించనున్నారని పేర్కొన్నారు. మరో వేదికపై 117 మంది కళాకారుల విశిష్ట ప్రదర్శనలతో కొలీజియంలోకి ప్రవేశించిన వారిని అలరిస్తారని తెలిపారు. 30కి పైగా శాస్త్రీయ, జానపద, ఆధునిక ఫ్యూజన్ ప్రదర్శనలు ఉంటాయన్నారు. తొలిసారి ప్రధానిగా ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం 2014లో మోడీ న్యూయార్క్‌లో జరిగిన భారీ కమ్యూనిటీ సమావేశానికి హాజరయ్యారు.

ప్రఖ్యాత మాడిసన్ స్క్వేర్ గార్డెన్‌లో ఈ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం 2019లో టెక్సాస్‌లోని హ్యూస్టన్‌లో ఎన్‌ఆర్‌జి స్టేడియంలో జరిగిన మెగా కమ్యూనిటీ ఈవెంట్‌లో పాల్గొని ప్రసంగించారు. అప్పటి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సైతం ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మిలిటెంట్ల బంద్‌తో ఇంఫాల్ లోయలో జనజీవనం అస్తవ్యస్తం

**ఇంపాల్, సెప్టెంబరు 21:** మణిపూర్‌లోని ఇంపాల్ లోయ జిల్లాల్లో 18 గంటల బంద్‌కు పిలుపు ఇవ్వడంతో సాధారణ జనజీవనానికి అంతరాయం కలిగింది. మార్కెట్లు, రద్దీరోడ్లలోని వాణిజ్యసంస్థలు, బ్యాంకులు ఈ ఐదు జిల్లాల్లోను మూసివేసారు. ఆర్టీసీ వాహనాలు కూడా నిఇచిపోయాయి. కుకీ మిలిటెంట్లు బంద్‌కు పిలుపు ఇవ్వడం ఇందుకు కారణం నేషనల్ రివల్యూషనరీ ఫ్రంట్ ఆఫ్ మణిపూర్ శనివారంనుంచి బంద్‌కు పిలుపునిచ్చింది. కొన్ని ప్రైవేటు వాహనాలు మాత్రమే రోడ్లపై కనిపించాయి. అత్యవసర సర్వీసులను బంద్‌నుంచి మినహాయించారు. కొండ ప్రాంత జిల్లాల్లో సాధారణ జీవితానికి పూర్తిగా అంతరాయం కలిగింది. ఎన్‌ఆర్‌ఎఫ్‌ఎం ఈరోజున విలీనానికి జరిగిన ఒప్పందంపైసంతకాలుచేసిన రోజు కావడంతో బంద్ పిలుపునిచ్చింది. 1949లో మణిపూర్ రాజు మహారాజా బోధ్‌చంద్ర,భారత ప్రభుత్వాల మధ్య విలీన ఒప్పందం జరిగింది. అప్పటివరకూ రాజులపాలనలో ఉన్న మణిపూర్ భారత ప్రభుత్వంలో అంతర్భాగం అయింది. 1949 అక్టోబరు 15నుంచి అధికారికంగా భారత ప్రభుత్వ అంతర్భాగంగాను భారత్‌లో ఒక రాష్ట్రంగాను ఆవిర్భవించింది.

# అత్యవసర విధులకు హాజరైన జూనియర్ డాక్టర్లు




**కోల్‌కత్తా, సెప్టెంబరు 21:** నగరంలో గత 42 రోజులుగా నిరవధిక ఆందోళన చేస్తున్న జూనియర్ డాక్టర్లు శనివారం అత్యవసర విధుల్లోకి చేరారు. వివిధ ప్రభుత్వరంగ ఆసుపత్రుల్లో రాష్ట్ర వ్యాప్తంగా విధులకు హాజరవుతున్నట్లు ప్రకటించారు. ఆర్జీకర్ ఆసుపత్రిలో ట్రైనీ డాక్టర్ హత్యాచారం సంఘటనలో న్యాయంజరగాలని కోరుతూ జూనియర్ డాక్టర్లు నిరవధిక సమ్మెను నిర్వహించిన సంగతి తెలిసిందే. కేవలం ఔట్‌పేషెంట్ డిపార్టుమెంట్ మినహా ఇతర అత్యవసర సర్వీసులన్నింటిలోనూ జూనియర్ డాక్టర్లు విధులకు హాజరయ్యారు. మేం విధులకు శనివారంనుంచి హాజరవుతునానమని, మా సహచరులు వారివారివిభాగాలకు కూడా వస్తున్నారని అయితే కేవలం అత్యవసర సర్వీసులకు మాత్రమేనని, ఒపిడిలకు కాదని అన్నారు. ఇది కేవలం పాక్షికంగా విధులను పునరుద్ధరించడం మాత్రమేనని అంకిత్ మెహతో అనే వైద్యుడు తెలిపారు. మా ఇతర సహచరులు ఇప్పటికే వరదపీడిత జిల్లాలకు వెళ్లారని, రాష్ట్రంలో వారు వరదపీడిత ప్రాంతాల్లో అభయ క్లినిక్‌లను ప్రారంభించారని, ప్రజారోగ్యంపై వారికున్న శ్రద్ధ అవగతం అవుతుందని నిరసనలు కొనసాగినా కూడా తమ డాక్టర్లు అభయా క్లినిక్‌ల్లో పాల్గొన్నారని గుర్తుచేసారు. మరో వారం రోజులపాటు ఇక వేచి ఉండలేమని తమ డిమాండ్లను భర్తీచేయనిపక్షంలో మలివిడత విధులకు హాజరుకాకుండా నిరసన తెలుపు తామని అన్నారు. ఆరోగ్యశాఖ కార్యదర్శిని వెంటనే తొలగించాలని కోరారు. వైద్యులు ఆగస్టు 9వ తేదీనుంచి నిరవధిక ఆందోళనకు దిగిన అంశం తెలిసిందే. మృతి చెందిన వైద్యురాలికి న్యాయం జరగాలంటే కీలకమైన అధికారులను వారి పోస్టులనుంచి తొలగించాలని డిమాండ్ చేసారు. ఈకేసు దర్యాప్తు చేస్తున్న సిబిఐ ఇప్పటికే పలువురిని అరెస్టుచేసింది. వారిలో మాజీ ప్రిన్సిపల్ సందీప్‌ఘోష్ కూడా ఉన్నారు. అంతే కాకుండా ఆయనపై ఆసుపత్రి అవకతవకలపైనా దర్యాప్తులు చేపట్టారు.

# దౌత్యకార్యాలయం అధికారి అనుమానాస్పద మృతి



**వాషింగ్టన్‌డిసి,సెప్టెంబరు 21:** భారత దౌత్య కార్యాలయంలో పనిచేస్తున్న అధికారి ఒకరు అనుమానాస్పది స్థితిలో కార్యాలయ ఆవరణలోనే మృతిచెందడం పలు అనుమానాలకు తావిస్తోంది. ఈనెల 18వ తేదీ ఈ సంఘటన జరిగింది. ఇందుకు సంబంధించి అనుమానాస్పద మృతి చెందిందని దౌత్యకార్యాలయం కూడా ధృవీకరిస్తూ ప్రకటన జారీచేసింది. స్థానిక పోలీసులు, సీక్రెట్ సర్వీసులు ఇందుకు సంబంధించి దర్యాప్తుచేస్తున్నట్లు ప్రకటించారు. దౌత్యకార్యాలయంలో ఒక అధికారి అనుమానాస్పదంగా మృతిచెందడం విచారకరమని ఈనెల 18వ తేదీ జరిగిన సంఘటనపై సమగ్ర దర్యాప్తుకు ఆదేశించినట్లు ప్రకటనలో వివరించింది. అలాగే మృతిచెందిన అధికారి భౌతికకాయాన్ని వెనువెంటనే భారత్‌కు పంపించే ఏర్పాట్లు కూడా చేస్తున్నట్లు వెల్లడించింది. కాగా దౌత్య అధికారి మృతికి సంబంధించి వివిధ కోణాల్లో దర్యాప్తు జరుగుతున్నదని ఎంబసీ ప్రకటించింది. దర్యాప్తు సంస్థలకు అన్నివిధాల సహకరిస్తున్నట్లు కూడా ఎంబసీ ప్రకటించింది. కుటుంబ గౌరవాన్ని పరిగణనలోనికి తీసుకుని అదనపు వివరాలు ఇవ్వలేకపోతున్నామని దర్యాప్తు పూర్తి అయిన తర్వాత తెలుస్తాయని అన్నారు. దౌత్య అధికారి మరణానికి దారితీసిన పరిస్థితులపై ముందు దర్యాప్తు కొనసాగుతున్నదని చెప్పారు. ఈ క్లిష్ట సమయంలో దౌత్య అధికారి కుటుంబానికి అన్నివిధాలా అండగా ఉంటామని కూడా ఎంబసీ ప్రకటనలో వివరించింది.

## అమెరికాలో శాశ్వత నివాసితులకు శుభవార్త

# గ్రీన్‌కార్డుల రెన్యువల్ గడువు మూడేళ్లకు పెంపు




**వాషింగ్టన్, సెప్టెంబరు 21:** అమెరికాలో శాశ్వత నివాసం పొందుతున్న గ్రీన్‌కార్డుదారులకు అక్కడి ప్రభుత్వం శుభవార్త చెప్పింది. ఈ పర్మనెంట్ రెసిడెంట్ కార్డుల (గ్రీన్‌కార్డు) చెల్లుబాటు కాలాన్ని మరింత పొడిగించింది. గతంలో గ్రీన్‌కార్డు గడువు తీరనప్పటికీ మరో 24 నెలలపాటు దాని వ్యాలిడిటీ పొడిగించేవారు. ఇప్పుడు దీన్ని 36 నెలలకు పెంచినట్లు అమెరికా పౌరసత్వ, వలస సేవల సంస్థ (యుఎస్‌సిఐఎస్) వెల్లడించింది. దీంతో గ్రీన్‌కార్డు రెన్యువల్ కోసం ప్రయత్నిస్తున్న వారికి ఊరట లభించినట్లయింది. సాధారణంగా అమెరికాలో గ్రీన్‌కార్డులు పొందినవారు ప్రతీ పదేళ్లకోసారి రెన్యువల్ చేసుకోవాలి. ఇందుకోసం కార్డు గడువు తీరిపోయే కాలానికి ఆరు నెలల ముందే ఐ-90 ఫామ్‌ను సమర్పించాలి. రెన్యువల్ కోసం దరఖాస్తు చేసుకున్నవారికి వ్యాలిడిటీని 24 నెలలు పొడిగిస్తూ రిసీట్ నోటీసు ఇస్తారు. దీంతో గ్రీన్‌కార్డు గడువు తీరిపోయినా ఈ నోటీసుతో వారికి చట్టబద్ధమైన నివాస హోదా కొనసాగుతుంది. కొత్త కార్డు జారీ అయ్యే వరకు ఉద్యోగాలు, ప్రయాణాల సమయంలో వారు దాన్ని లీగల్ స్టేటస్ ప్రూఫ్‌గా వినియోగించుకోవచ్చు. తాజాగా ఈ గ్రీన్‌కార్డు అదనపు వ్యాలిడిటీని 36 నెలలకు పెంచుతూ అమెరికా నిర్ణయతం తీసుకుంది. దీంతో కొత్త కార్డుల కోసం వేచిచూసే వారు మరింతకాలం చట్టబద్ధంగా శాశ్వత నివాస హోదాను కొనసాగించేందుకు వీలు లభించినట్లవుతుంది. అయితే, కండిషనల్ రెసిడెన్సీ తీసుకునేవారి గ్రీన్‌కార్డుల గడువు రెండేళ్లపాటే ఉంటుంది. వీరికి తాజా పొడిగింపు వర్తించదు. వీరు ముందు నివాస హోదాపై ఉన్న కండీషన్స్ తొలగించుకునేందుకు దరఖాస్తు చేయాల్సి ఉంటుంది. కార్డు గడువు వీరే 90 రోజుల్లోపు దీన్ని చేసుకోవాలి. దరఖాస్తు అనుమతి పొందితే వారికి 10 యేళ్ల కాలానికి గ్రీన్‌కార్డు లభిస్తుంది.

# లెబనాన్‌లో ఇజ్రాయెల్ వరుస దాడులు.. హెజ్బుల్లా మరో కీలక కమాండర్ మృతి



**బీరూట్, సెప్టెంబరు 21:** హెజ్‌బొల్లాపై ఇజ్రాయెల్ వరుస దాడులతో విరుచుకుపడుతోంది. లెబనాన్ రాజధాని బీరూట్‌పై ఇజ్రాయెల్ క్షిపణులు ప్రయోగించిన సంగతి తెలిసిందే. ఈ దాడుల్లో కనీసం 31 మంది మృతి చెందారు. వారిలో మరో సీనియర్ కమాండర్ ఉన్నాడని తాజాగా హెజ్‌బొల్లా వెల్లడించింది. గత అక్టోబరు నుంచి ఈ యేడాది ప్రారంభం వరకు హెజ్‌బొల్లా ప్రత్యేక దళం రద్వాన్‌కు సంబంధించిన మిలిటరీ కార్యకలాపాలను పర్యవేక్షించిన అహ్మాద్ మహ్మాద్ వాహ్బా.. ఇజ్రాయెల్ దాడిలో చనిపోయినట్లు హెజ్‌బొల్లా తెలిపింది. మంగళ, బుధ వారాల్లో పేజర్లు, వాకీటాకీల పేలుళ్లలో హెజ్‌బొల్లా శ్రేణుల్లో వణుకు పుట్టించిన ఇజ్రాయెల్ శుక్రవారం క్షిపణులతో విరుచుకుపడింది. మృతుల్లో హెజ్‌బొల్లా నం.2 నేత ఇబ్రహీం అకీల్ ఉన్నాడని బెంజమిన్ నెతన్యాహు ప్రభుత్వం చెప్పింది. అకీల్‌పై అమెరికా 80ల్లోనే ఆంక్షలు విధించింది. 1983లో బీరూట్‌లోని అమెరికా రాయబార కార్యాలయంపై జరిగిన బాంబు దాడిలో ఈ సైనిక కమాండర్ కీలక పాత్ర పోషించారు. అకీల్ ఆచూకీ తెలిపితే 7 మిలియన్ డాలర్లిస్తామని కూడా అగ్రరాజ్యం ప్రకటించింది. ఇప్పుడు అకీల్ హతమైన దహియా ప్రాంతంలోనే హెజ్‌బొల్లా సీనియర్ ఝుక్రను జూలైలో ఇజ్రాయెల్ మట్టుబెట్టడం గమనార్హం. అకీల్ మృతిని హెజ్‌బొల్లా ధ్రువీకరించలేదు.

# చివరి నిమిషంలో ప్రశ్నపత్రం ఎందుకు మార్చారు?




## ఎన్‌బిఇ, కేంద్రాన్ని సంజాయిషీ కోరిన సుప్రీం

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 21:** జాతీయ స్థాయిలో పరీక్షలునిర్వహించే నేషనల్ బోర్డ్ ఆఫ్ ఎగ్జామ్స్ చివరినిమిషంలో పరీక్షల ప్యాటరన్‌ను మార్చాల్సిన అవసరం ఏమొచ్చిందని సుప్రీంకోర్టు తీవ్ర అసహనం వ్యక్తంచేసింది. నీట్ పరీక్షలకు సంబంధించి జరుగుతున్న చివరినిమిషం మార్పులు అంత అవసరమా ఎందుకు చేయాల్సి వచ్చిందో వివరణ ఇవ్వాలని కోరింది. ఈ చర్యలు ఎంతో అసహజమని చీఫ్‌జస్టిస్ చంద్ర చూడ్‌తో కూడిన సుప్రీంబెంచ్ అసహనం వ్యక్తంచేసింది. బెంచ్‌పై ఇతర న్యాయమూర్తులు జెబిపార్డీవాలా, మనోజ్ మిశ్రాలు కూడా ఇదే అభిప్రాయం వ్యక్తంచేసారు. నీట్ 2021 పిజి పరీక్షల్లో పారదర్శకత లోపించిందని, స్కోర్‌బోర్డులు ట్యాలీలో జరిగిన లోపాలపై విచారణపిటిషన్ ఇప్పటికీ పెండింగ్‌లోనే ఉంది.కాగా గత ఆగస్టునెల 11వ తేదీ నిర్వహించిన నీట్‌పిజి పత్రం నమూనాకు చివరినిమిషంలో మార్పులు ఎందుకు చేసారని ధనుమాడింది. ఇందుపై మీ వివరణ ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వం, జాతీయ పరీక్షల మండలిని ఆదేశించింది. కేసు తదుపరి విచారణను ఈనెల 27వ తేదీకి వాయిదా వేసింది. పరీక్ష తేదీకి కేవలం మూడు రోజుల ముందు ప్రశ్నపత్రాన్ని రెండు విభాగాలుగా చేసారని పిటిషనర్ల న్యాయవాది అన్నారు. ప్రశ్నాపత్రాన్ని రూపొందించడంపై సరైన మార్గదర్శకాలు లేవని ఆరోపించారు.

# ఆ కుటుంబాలే జమ్ముకశ్మీర్‌లో హింసను రెచ్చగొట్టాయి

## కేంద్ర మంత్రి అమిత్ షా ఆగ్రహం



**శ్రీనగర్, సెప్టెంబర్ 21:** జమ్మూకశ్మీర్‌లోని మెంధార్‌లో నిర్వహించిన ఎన్నికల బహిరంగ సభలో కేంద్ర హోం మంత్రి అమిత్ షా ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ప్రతిపక్ష పార్టీలపై ఆయన తీవ్ర విమర్శలు చేశారు. జమ్మూలో మూడు కుటుంబాలు హింసను ప్రేరేపించాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాబట్టి ఆ మూడు పార్టీల వారసత్వ రాజకీయాలకు ముగింపు పలకాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ ఎన్నికలు గాంధీ, ముఫ్తి, ఒమర్ అబ్దుల్లా అనే మూడు కుటుంబాల పాలనను అంతం చేయబోతున్నాయని అమిత్ షా పేర్కొన్నారు. ఈ మూడు కుటుంబాలే ఎన్నో ఏళ్లుగా జమ్మూలో ప్రజాస్వామ్యాన్ని అడ్డుకుంటున్నాయని ఆరోపించారు. నరేంద్ర మోడీ నేతృత్వంలోని ప్రభుత్వం అధికారంలోకి రాకపోతే, జమ్మూకశ్మీర్‌లో ఎప్పటికీ పంచాయతీ లేదా బ్లాక్ స్థాయి ఎన్నికలు జరిగేవి కావని అన్నారు. 1990ల్లో ఇక్కడి సోదరులు ధైర్యసాహసాలతో బుల్లెట్లను ఎదుర్కొన్నారు. 1947 నుంచి పాకిస్థాన్‌తో జరుగుతున్న ప్రతి యుద్ధంలో సైనికులు జమ్మూ సరిహద్దుల్లో ఉంటూ దేశాన్ని రక్షిస్తున్నారు అని అమిత్ షా సైనికుల త్యాగాలను కీర్తించారు. కేంద్ర ప్రభుత్వం ఇప్పుడు కశ్మీర్ యువత చేతుల నుంచి తుపాకులు, రాళ్లను తీసేసి, పెన్నులు, ల్యాప్‌ట్యాప్‌లు పట్టుకునే చేస్తోందని ప్రశంసించారు. త్వరలో ఉగ్రవాదాన్ని సమూలంగా నిర్మూలిస్తామని పేర్కొన్నారు. ప్రజల భద్రత కోసం సరిహద్దుల్లో మరిన్ని బంకర్లను ఏర్పాటుచేస్తామని హామీ ఇచ్చారు. గతంలో ఇక్కడి పాలకులు పాకిస్థాన్‌ను చూసి భయపడేవారు. కానీ ఇప్పుడు మోడీని చూసి పాకిస్థాన్ భయపడుతోంది. భారత్ పైకి వస్తే ప్రధాని తగిన సమాధానం ఇస్తారని వారికి తెలుసు. అందుకే దేశ సరిహద్దుల్లో కాల్పులు తగ్గుముఖం పట్టాయి అని షా అన్నారు.



## ఔషధాల కొనుగోళ్లలో లోపాలు..

# వెలుగులోకి సందీప్ ఘోష్ మరిన్ని మోసాలు

**కోల్‌కతా, సెప్టెంబర్ 21:** కోల్‌కతాలో జూనియర్ వైద్యురాలు హత్యాచారానికి గురైన ఆర్జీకర్ మెడికల్ కళాశాల అవినీతి పుట్టగా మారిపోయిందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ క్రమంలోనే కళాశాల ఆర్థిక అవకతవకలపై సిబిఐ చేపట్టిన దర్యాప్తులో కీలక విషయాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి. మాజీ ప్రిన్సిపల్ సందీప్‌ఘోష్ అవినీతి అంతా ఇంతా కాదని తెలుస్తోంది. ఆయన హయాంలో ఆర్జీకర్ ఆసుపత్రి ఔషధాల కొనుగోళ్లలో అనేక లోపాలను గుర్తించింది. రోగులకు ఇచ్చే మందుల కొనుగోలు ఇష్టారాజ్యంగా చేశారని సిబిఐ ఆరోపించింది. బయటి ఏజెన్సీల నుంచి ఔషధాల కొనుగోలు జరిగినట్లు వెల్లడించింది. బిడ్డర్లను సాంకేతిక మూల్యాంకనం చేయడం వంటి కీలకమైన ప్రక్రియను విస్మరించినట్లు ఆరోపించింది.

# జపాన్‌లో భారీ వర్షబీభత్సం.. వరద ముప్పుపై అత్యవసర హెచ్చరిక



**టోక్యో, సెప్టెంబరు 21:** ఈ యేడాది ఆరంభంలో సంభవించిన భారీ భూకంపం నుంచి ఇప్పుడిప్పుడే కోలుకుంటున్న జపాన్‌పై మరోసారి ప్రకృతి ప్రకోపం చూపిస్తోంది. గత కొన్ని రోజులుగా అక్కడ భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో కొండచరియలు విరిగిపడటంతోపాటు నదులు పొంగిపొర్లుతున్నాయి. ఫలితంగా వరదల ముప్పు పొంచి ఉందని వాతావరణ కేంద్రం హెచ్చరికటలు జారీ చేసింది. మధ్య జపాన్‌లోని నాలుగు నగరాల్లో వర్షాలు తీవ్రంగా కురుస్తున్నాయి. ఇషికావా ప్రాంతంలో కనీసం 12 నదులు నీటిమట్టాన్ని దాటి ప్రమదకరస్థాయిలో ప్రవహిస్తున్నాయి. ఇప్పటికే లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. వర్షాల కారణంగా కొన్ని చోట్ల కొండచరియలు విరిగిపడి ప్రమాదాలు సంభవించాయి. వేలాది ఇళ్లకు విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. రానున్న 24 గంటల్లో కొన్ని ప్రాంతాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ ఎమర్జెన్సీ హెచ్చరిక జారీ చేసింది. అధికారుల ఆదేశాలతో వాజిమా నగరంలో 18వేల మంది, సుజులో 12వేల మంది, నిగాటాలో 16 వేల మంది సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్తున్నారు. ఈ యేడాది నూతన సంవత్సరం రోజునే జపాన్‌లో 7.5 తీవ్రతతో భారీ భూకంపం సంభవించిన విషయం విదితమే. దాని కారణంగా 200 మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు. ఆ భూకంపానికి నోటో ద్వీపకల్పంలోని వాజిమా, సుజు నగరాలు తీవ్రంగా ప్రభావితమయ్యాయి. ఈ ప్రాంతాల్లో వందలాది భవనాలు నేలకూలాయి.

# పని విధానాలపై పోరాడుతా.. యర్నెస్ట్ ఉద్యోగి మరణంపై రాహుల్ ఆందోళన



**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 21:** పని ఒత్తిడి కారణంగా యర్నెస్ట్ అండ్ యంగ్ ఇండియాలో పనిచేస్తున్న 26 ఏళ్ల చార్టర్డ్ అకౌంటెంట్ అన్నా సెబాస్టియన్ మృతిచెందిన ఘటన ప్రతి ఒక్కరినీ కలిచివేసింది. ఈ క్రమంలోనే కాంగ్రెస్ ఎంపి, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ శనివారం బాధితురాలి తల్లిదండ్రులతో మాట్లాడారు. పని విధానాలను మెరుగుపర్చే అంశంపై తాను పోరాడుతానని వారికి హామీ ఇచ్చారు. కేరళలోని కోచిలో గల అన్నా సెబాస్టియన్ నివాసానికి నేడు ఆల్ ఇండియా ప్రొఫెషనల్స్ కాంగ్రెస్ ఛైర్మన్ వెళ్లారు. అక్కడి నుంచి ఆయన రాహుల్‌గాంధీకి వీడియోకాల్ చేయగా బాధితురాలి తల్లి దండ్రులను కాంగ్రెస్ నేత పరామర్శించారు. బిడ్డను కోల్పోయిన బాధలోనూ వారు ఆఫీసుల్లో పని పరిస్థితులు మెరుగు పడాలని గళమెత్తడాన్ని అభినందించారు. కోట్లాది మంది వృత్తి నిపుణుల ప్రయోజనాల కోసం వారు ధైర్యంగా మాట్లాడుతున్నారని అన్నారు. లోక్‌సభలో ప్రతిపక్ష నేతగా ఈ అంశంపై తాను కూడా శాయశక్తులా పోరాడుతానని హామీ ఇచ్చారు. అంతేగాక అన్నా జ్ఞాపకార్థం దేశవ్యాప్తంగా వృత్తి నిపుణుల కోసం ఓ అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయాలని ఎఐపిసి ఛైర్మన్‌కు రాహుల్ సూచించారు. ఆయన సూచన మేరకు పనిఒత్తిడి, వర్క్ కల్చర్‌కు సంబంధించిన సమస్యలను తెలుసు కోవడం కోసం త్వరలోనే ఓ హెల్ప్‌లైన్ నం బరును ఏర్పాటు చేయనున్నట్లు ఎఐపిసి ఓ ప్రకట నలో వెల్లడించింది. ఇదిలా ఉండగా అన్నా సెబాస్టియన్ తండ్రితో కాంగ్రెస్ ఎంపి శశథరూర్ కూడా మాట్లాడిన సంగతి తెలిసిందే. పని ప్రదేశాల్లో మానవ హక్కులను అడ్డుకోకూడదని ఆయన అన్నారు. వారానికి 40 గంటలకు మించి పని ఉండకూడదని, ఇందుకోసం పార్లమెంట్‌లో చట్టం తెచ్చేందుకు కృషి చేస్తామన్నారు. యర్నెస్ట్ అండ్ యంగ్ ఇండియా సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్‌లో పనిచేస్తున్న కోచికి చెందిన అన్నా సెబాస్టియన్ ఈ యేడాది జులై 20న మరణించారు. పుణె లోని సంస్థ కార్యాలయంలో విధుల్లో ఉండగా అస్వస్థతకు గురవడంతో తోటి ఉద్యోగులు ఆసుపత్రికి తీసుకెళ్లగా చికిత్స పొందుతూ మృతి చెందారు. పని ఒత్తిడే ఆమె మరణానికి కారణమంటూ కుటుంబసభ్యులు ఆరోపిస్తున్నారు. ఈ మేరకు అన్నా సెబాస్టియన్ తల్లి అనితా ఇటీవల ఈవై ఇండియా హెడ్‌కు రాసిన లేఖతో ఈ ఘటన వెలుగులోకి వచ్చింది. దీంతో ఇది కాస్త చర్చనీయాంశమైంది. దీనిపై స్పందిం చిన కేంద్రం విచారణ జరుపుతామని హామీ ఇచ్చింది.


# మణిపూర్ మంత్రి పిఎ కిడ్నాప్, విడుదల

**ఇంపాల్, సెప్టెంబరు 21:** మణిపూర్‌మంత్రి లీషాంగ్‌థెమ్ సుసీంద్రోవద్ద వ్యక్తిగత సహాయకుడుగా పనిచేస్తున్న సోమరేంద్రోను కిడ్నాప్ చేసిన దుండగులు హింసించి చివరకు వదిలిపెట్టారు. శనివారం మధ్యాహ్నం 2.30 గంటల ప్రాంతంలో ఇంపాల్ వెస్ట్ పోలీస్ స్టేషన్ సమీపంలో వదిలిపెట్టి వెళ్లిపోయారు. విడుదలకు ముందు కిడ్నాపర్లు మంత్రి పిఎను తీవ్రంగా హింసిచారని తేలింది.



ప్రాథమికంగా ఇంఫాల్‌లో చికిత్సలుచేసిన తర్వాత మరింత అధునాతన చికిత్సలు అందించేందుకుగాను ఢిల్లీకి తరలించారు. ముందురోజే సోమరేంద్రోను కొందరు ఆగంతకులు కిడ్నాప్ చేసారు.

# ఎయిర్ చీఫ్ మార్షల్‌గా అమర్‌ప్రీత్ సింగ్



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 21:** త్రివిధ దళాల్లో కీలకమైన వాయుసేనకు కొత్త అధిపతిగా ఎయిర్ మార్షల్ అమర్‌ప్రీత్‌సింగ్ నియమితుల య్యారు. ప్రస్తుతం ఆయన వైస్ ఛీఫ్‌గా వ్యవహరిస్తున్నారు. ఎయిర్‌చీఫ్ మార్షల్ వివేక్‌రామ్‌చౌదరి ఈనెల 30వ తేదీ పదవినుంచి దిగిపోతుండటంతో కొత్త ఎయిర్‌మార్షల్, చీఫ్ ఆఫ్ ఎయిర్‌స్టాఫ్‌గా అమర్‌ప్రీత్‌సింగ్ వ్యవహరిస్తారు. 1964 అక్టోబరు 27వ తేదీ జన్మించిన అమర్‌ప్రీత్‌సింగ్ 1984నుంచి వాయుసేనలో చేరారు. యుద్ధవిమాన పైలట్‌గా ఆయన కెరీర్‌ప్రారంభించారు. 40 ఏళ్లపాటుకొనసాగిన ఆయన వాయుసేన సర్వీసులో భిన్న విభాగాలను ఆయన పర్యవేక్షించారు. నేషనల్ డిఫెన్స్ అకాడమి పూర్వ విద్యార్థి అయిన అమర్‌ప్రీత్ అర్హతపొందిన సుశిక్షితుడయిన ఫ్లయింగ్ ఇన్‌స్ట్రక్టర్‌గా కూడా పనిచేసారు. ప్రయోగాలు, పరీక్షలకు పైలట్‌గా వ్యవహరించి సుమారు ఐదువేల గంటల ఫ్లయింగ్ అనుభవం సాధించారు. ఫిక్సెడ్, రోటరీవింగ్ విమానాలు నడిపిన అనుభవం కూడా అమర్‌ప్రీత్ సొంతం. మిగ్29 అప్‌గ్రేడ్‌ప్రాజెక్టుటీమ్‌ను మాస్కోలో పర్యవేక్షించారు. ఫ్లైట్ టెస్ట్ విభాగం ప్రాజెక్టు డైరెక్టర్‌గా నేషనల్ ఫ్లైట్ టెస్ట్ సెంటర్‌లో పనిచేసారు. తేలికపాటి యుద్ధవిమానం తేజాలను ఫ్లయింగ్‌టెస్ట్ కూడాచేసారు. ఎయిర్ డిఫెన్స్ కమాండర్‌గా వాయవ్య కమాండ్‌లో పనిచేసారు. తూర్పు ఎయిర్‌కమాండ్‌లోసీనియర్ ఎయిర్‌స్టాఫ్ అధికారిగాను, వైస్‌చీఫ్ ఆఫ్ ఎయిర్‌స్టాఫ్‌కు వచ్చే ముందు సెంట్రల్ ఎయిర్ కమాండ్‌కు ఎయిర్ ఆఫీసర్ కమాండింగ్ ఇన్‌ఛీఫ్‌గా కూడా వ్యవహరించారు.



బీచ్‌లో చెత్తను ఏరివేయటానికి జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే ర్యాలీ

# సముద్ర తీరం పర్యాటకులను ఆకర్షించాలి:కలెక్టర్ నాగరాణి

## బీచ్‌ను చెత్తరహితంగా మార్చాలి

**నరసాపురం,సెప్టెంబర్21,ప్రభాతవార్త.** స్వచ్ఛతాహి సేవా కార్యాక్రమంలో భాగంగా మత్స్యకార సంక్షేమ సమితి,ఇన్సిస్ సంస్థ ఆధ్వర్యంలో మొగల్తూరు మండలం మొళ్ళపర్రు బీచ్‌లో ఏర్పాటు చేసిన స్వచ్ఛసాగర్,సురక్షిత సాగర్ కార్యక్రమం శనివారం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి,జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, నరసాపురం శాసన సభ్యులు బొమ్మిడి నాయకర్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ యూరప్,యూఎస్ బీచ్‌లు కన్నా మన బీచ్‌లు చాలా బాగుంటాయని, కాకపోతే మన వద్ద పరిశుభ్రత కొరవడుతుందన్నారు. పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యతను ఇవ్వాలని, మన సంస్కారంలో పోవాలన్నారు.మనం ఎక్కడ చెత్త వేయడం వేరొకరు వచ్చి శుభ్రపరుస్తారు అనే ఆలోచనాధోరణిలో మార్పు వచ్చినప్పుడే స్పష్టమైన పరిశుభ్రత కనిపిస్తోందన్నారు.ఈ విషయాన్ని ముఖ్యంగా విద్యార్థులు, యువత గుర్తించుకోవాలన్నారు.మన నుండి మన పిల్లలు త్వరగా నేర్చుకుంటారని,పెద్దల నుండి స్వచ్ఛత మొదలవాలన్నారు.ప్రతిరోజు మన దినచర్యలో భాగంగా శుభ్రతను ఖచ్చితంగా పాటించాలన్నారు.పర్యాటకులు ప్రమాదాల బారిన పడకుండా సముద్రంలో గల్లతవ్వకుండా తీర ప్రాంతంలో 20 బోట్‌లతో గస్తీ ఏర్పాటు చేయాలని మత్స్యశాఖ అధికారులను ఆదేశించారు. ప్రమాదాన్ని హెచ్చరిస్తు శాశ్వతంగా సూచిక బోర్డులు పెట్టాలని తెలిపారు.సిమెంట్ కట్టడాలతో కూడిన డస్ట్‌బిన్‌లను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ మాట్లాడుతూ మన ఇళ్ళు పరిసరాలు శుభ్రంగా ఉన్నప్పుడే అభివృద్ధి సాధ్యమన్నారు. పర్యవరణానికి ముప్పుకలిగితే నదుల సముద్రాలు పొంగుతాయని సునామీ వచ్చే ప్రమాదం ఉంటుందన్నారు.మెరైన్ పోలీస్ స్టేషన్లు త్వరగా ఏర్పాటు చేయాలని కలెక్టర్‌ను కోరారు.తీర ప్రాంతంలో బృందంగా వెళ్లి చెత్తను తొలిగించారు.

జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి,ఆర్‌డీఓ ఎం.అచ్యుత అంబరీష్,పొత్తూరి రామరాజు,కొవ్వలి రామమోహన్‌నాయుడు,జిల్లా మత్స్యశాఖ అధికారి ఆర్.వి.ఎస్.ప్రసాద్ స్థానిక అధికారులు నరసాపురం మున్సిపల్ ఛైర్‌పర్సన్ శ్రీ వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.





ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ను సత్కరిస్తున్న సామినేని ఉదయభాను, సోదరుడు రవిచంద్, కుమారుడు వెంకటకృష్ణప్రసాద్.

# 26న జనసేనలో చేరనున్న మాజీప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను

**జగ్గయ్యపేట, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త :** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేసిన మాజీప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను ఈనెల 26వ తేదీన జనసేన పార్టీలో చేరేందుకు నిర్ణయించారు. శనివారం మంగళగిరిలో జనసేన పార్టీ కార్యాలయంలో జనసేనాని, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ను కలుసుకున్న ఉదయభాను గౌరవ సూచికంగా శాలువాతో సత్కరించారు. ఈనెల 22న పార్టీలో చేరనున్నట్లు ఇంతకు ముందు ప్రకటించిన ఉదయభాను ఈనెల 26వ తేదీ మధ్యాహ్నం గం.3లకు పార్టీలో చేరనున్నట్లు మార్పుచేశారు. ఉదయభానుతోపాటు ఆయన సోదరుడు, ప్రముఖ పారిశ్రామికవేత్త సామినేని రవిచంద్, కుమారుడు సామినేని వెంకటకృష్ణప్రసాద్ కూడా పవన్‌కళ్యాణ్‌ను కలుసుకున్నారు. కాగా శనివారం ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని ఉదయభాను నివాసానికి నియోజకవర్గం నుండి జనసేన పార్టీ కార్యకర్తలు తరలివచ్చి కలుసుకుని అభినందనలు తెలిపారు.

# తిరుమలలో 15మంది వ్యక్తులు బైండోవర్

**తిరుపతి,సెప్టెంబర్ 21ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు మొదలుకానున్న నేపధ్యంలో తిరుమలలో స్థానికులు,వ్యాపారులు నివాసముంటున్న బాలాజీనగర్‌లో శనివారం ఉదయం తిరుమల పోలీసులు నాకాబందీ నిర్వహించారు. తిరుమల అదనపు ఎస్పీ ఐ.రామకృష్ణ, డిఎస్పీ కె.విజయశేఖర్, 1టౌన్ సిఐ విజయకుమార్ ఆధ్వర్యంలో ఎస్ఐలు, పోలీసులు క్షుణ్ణంగా ఇంటింటికెళ్ళి పరిశీలిస్తున్నారు.

# వరదలో మునిగిన వాహనాలను త్వరగా రిపేర్లు చేసి అందచేస్తాం : రవాణా శాఖ

**విజయవాడ క్రైం,సెప్టెంబరు 21,ప్రభాతవార్త** వరద ముంపుకు గురైన మోటారు వాహనాలను రిపేర్లు చేసి త్వరగా బ్యాధితులకు అందచేసే విధంగా రవాణాశాఖ చర్యలు తీసుకుంటుందని రవాణా శాఖ కమీషనర్ శనివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వరద ముంపుకు గురైన వాతహనాలకు సంబంధించి ఇన్సూరెన్స్ క్లెయిమ్‌లను త్వరగా పొందేందుకు రవాణా శాఖ పర్యవేక్షిస్తోందని తెలిపారు. సిఎం చంద్రబాబు నాయుడి ఆదేశాల మేరకు ఇన్సూరెన్స్ కంపెనీలతో సమావేశాలు నిర్వహించి,సుమారు 4836 పాలసీదారులకు 17.30.19 లక్షలను అందచేయడం జరిగిందని పేర్కొన్నారు. 65 సర్వీసింగ్ సెంటర్లలో 2258 వాహనాలు,లోకల్ మెకానిక్‌ల సహాయంతో 4676 వాహనాలను రిపేరు చేయించబడ్డాయని తెలిపారు. వాహన రిపేర్లను త్వరగా పూర్తి చేసి యజమానులకు అందచేయడానికి రవాణా శాఖ కృషి చేస్తోందని ,ఇతర జిల్లాల నుండి 67 మంది మోటారు వాహన తనిఖీ అధికారులను విజయవాడకు రప్పించి,ప్రతి ఐదు సర్వీసింగ్ స్టేషన్లకు ఒక ఎంవి ఇనస్పెక్టరును కేటాయించి వాహనాల రిపేర్లను వేగవంతం చేయిస్తున్నామని పేర్కొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు వరద ముంపులో చిక్కుఉన్న ప్రజలకు ఆహారం అందించడం,సురక్షిత ప్రాంతాలకు తరలించంలో రవాణాశాఖ కీలక పాత్ర పోషిందని తెలిపారు.



# శనీశ్వరునికి బంగారు తాపడం

**శ్రీకాళహస్తి,సెప్టెంబర్ 21 ప్రభాతవార్త**

శ్రీకాళహస్తీశ్వరాలయాన్ని బంగారుమయం చేయటానికి భక్తులు ముందుకు వస్తున్నారు. ఈ నేపధ్యంలో శనివారం హైదరాబాదుకు చెందిన దాతలు శనీశ్వరాలయంను బంగారు మయం చేసారు. చూపరులను ఇట్టే ఆకట్టుకునే రీతిలో బంగారు తాపడంతో ఆలయాన్ని ముస్తాబు చేసారు. దక్షిణ భారత దేశంలో 'శనీశ్వరునికి విగ్రహం' ఉన్న ఒకే ఒక క్షేత్రం శ్రీకాళహస్తీశ్వరాలయం. ఇక్కడ ప్రతిశనివారం విశేష పూజలు, అభిషేకాలు నిర్వహిస్తుంటారు. శనీశ్వరుని విగ్రహం ఉన్న క్షేత్రం కాబట్టి పొరుగున ఉన్న తమిళనాడు, కర్నాటకలనుంచి భక్తులు విశేష సంఖ్యలో హాజరై పూజలు జరుపుకుంటుంటారు. శనివారం హైదరాబాదుకు చెందిన పారిశ్రామిక వేత్తలు మనోజ్,మహేష్‌రెడ్డిలు శనీశ్వరాలయాన్ని బ ంగారు తాపటం చేయించారు.ఈ ఉరువులను దాతలు స్థానిక శాసనసభ్యుడు బొజ్జల వెంటకసుధీర్‌రెడ్డి ద్వారా ఆలయ ఇఒ ఎన్‌వియస్ఎన్‌మూర్తికి అందించారు. గతంలో తెలుగుదేశం హాయాంలో వేమిరెడ్డి కుటుంబం,ఉత్సవ వాహనాలను బంగారు మయం చేసారు.డికె ఆదికేశవులు నాయుడు కుటుంబం ఆయన సతీమణి డికె సత్యప్రభ శాసనసభ్యురాలుగా ధ్వజస్థంభాన్ని బంగారు తాపటం చేయించారు. ఇలా తెలుగుదేశం హాయాంలో శ్రీకాళహస్తీశ్వరాలయం బంగారు మయం చేయటంలో అప్పటి ఛైర్మెన్ పోతు గుంట గురవయ్యానాయుడు విజయం సాధించారు.దాతలు శనీశ్వరునికి తోరణాలు, పీఠం,పూజా సామగ్రితో పాటు మండపాన్ని ఏర్పాటు చేసి దానిని బంగారు తాపటం చేయించారు.రూ.కోటికి పైగా అంచనాలు ఉంటాయని తెలిసింది. శ్రీకాళహస్తీశ్వ రాలయంలోని శనీశ్వరాలయంను బంగారు మయం చేసి శనివారం మొదటి పూజలను దాతలతో పాటు స్థానిక శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డిచే సంకల్పం చేసి జరిపారు.

# దేశవాళీ గోవుల పాలతో టిటిడి బ్రాండ్ 'నెయ్యి' ఏదీ?

## - నెయ్యితయారీ ప్లాంట్ పనులునత్తనడక

**తిరుపతి,సెప్టెంబర్ 21ప్రభాతవార్తప్రతినిధి:** సాక్షాత్తు ఏడుకొండలవేంకటేశ్వరస్వామి లడ్డూప్రసాదాల తయారీలో నెయ్యికల్తీ వినియోగించారనే దేశవ్యాప్తంగా దుమారం రేపుతున్న వేళ ఇప్పుడు టిటిడి సొంతంగా స్వచ్ఛమైన నెయ్యితయారీ ప్లాంట్‌పై అందరి దృష్టి ఉంది. తిరుమలేశుని ఆలయంలో రోజువారీగా తయారుచేసే అన్నప్రసాదాలు, పలు రకాల పిండివంటలు, ముఖ్యంగా లడ్డూప్రసాదాలు,వడలు తయారీకి పూర్తిగా ఆవునెయ్యిని వినియోగిస్తున్నారు. ఈ ప్రసాదాలన్నిటినీ మూడుపూటలా దేవునికి నివేదిస్తారు. ఇందుకు కైంకర్యాలకు, ప్రసాదాల తయారీకి రోజుకు 60కిలోల నెయ్యి అవసరమవుతుంది. ఈ నెయ్యిని టిటిడినే సొంతంగా తయారుచేసుకునే స్థాయికి అవకాశాలు ఉన్నా నత్తనడకన సాగుతోంది. తిరుపతిలోని ఎస్వీ గోశాల ప్రాంగణంలో నెయ్యితయారీ ప్లాంట్ పనులు మాత్రం ముందుకు కదలడంలేదు. దీంతో టిటిడి అధికారులు నాణ్యమైన లడ్డూల తయారీకి, నైవేద్యాలకోసం కర్నాటక బెంగుళూరుకు చెందిన కెఎంఎఫ్ నందిని నెయ్యిని వినియోగించాలని నిర్ణయించారు. ఆ దిశగా 350 టన్నుల నెయ్యి సరఫరా చేసేందుకు కర్నాటక మిల్క్‌ఫెడరేషన్ (కెఎంఎఫ్)తో టిటిడి ఒప్పందం కుదుర్చుకున్నారు. తిరుమలలోని నెయ్యినిల్వ ఉంచుకునే ట్యాంకుల సామర్ధ్యం 180.4మెట్రిక్ టన్నులు.నెయ్యినిల్వ 14రోజుల వరకు వినియోగించుకునేలా వుంది. అన్ని రకాల ప్రసాదాల తయారీకి వినియోగించే కిలోల కొద్దీ నెయ్యిని కర్నాటక, తమిళనాడు, గుజరాత్,ఒరిస్సా రాష్ట్రాల నుంచి టెండర్‌ద్వారా ఆయా రాష్ట్రాల్లోని పాలడైరీల నుంచి ఇదివరకు తిరుమల తిరుపతి దేవస్థానం నెయ్యిని తెప్పించుకునేవారు. కొన్ని సమయాల్లో నెయ్యిట్యాంకర్లు సకాలంలో తిరుమలకు చేరుకునే వీలుకూడా ఉండేదికాదు.కల్తీ దుమారం రేగింది. ఇప్పుడు తిరుమల,తిరుపతిలోని టిటిడి గోశాలల్లో పూర్తిగా దేశవాళి గోవులను తీసుకువచ్చి వాటిద్వారా రోజువారీగా సేకరించే 4వేల లీటర్లపాలు ద్వారా నెయ్యిని తయారుచేయాలనే ఆలోచన మొదటికొచ్చింది. మరీ ఇప్పటికైనా ప్రభుత్వం, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, టిటిడి అధికారులు స్పందిస్తారనేది భక్తుల్లో అభిప్రాయం.

# దసరా ఉత్సవాలపై విజయవాడ సిపి సూచనలు



నారా రోహిత్‌కు దుర్గమ్మ చిత్రపటం అందిస్తున్న దృశ్యం

**ఇంద్రకీలాద్రి, సెప్టెంబర్ 21, ప్రభాత'వార్త' :** ఇంద్రకీలాద్రిపై దసరా ఉత్సవాలకు చేస్తున్న ఏర్పాట్లను విజయవాడ పోలీస్ కమీషనర్ ఎస్‌వి రాజశేఖర్‌బాబు పరిశీలించి పలు సూచనలు చేశారు. శనివారం ఆయన ఆలయ ఇంజనీరింగ్ అధికారులతో కలిసి శ్రీ అమ్మవారి వచ్చే భక్తుల సౌకర్యార్థం దేవస్థానం వారు చేస్తున్న ఏర్పాట్లను పోలీస్ అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఘాట్‌రోడ్డు, ఓం టర్నింగ్ నుండి ఉచిత రు.100, రు.300, రు.500 క్యూలైన్లు, ఎంట్రీ, ఎగ్జిట్ పాయింట్లు, విఐపి లైన్, దేవస్థానంలోని క్యూలైన్లు, కౌంటర్లు, పూజలనంతరం ఉభయదాతల క్యూలైన్లు, తదితర ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం ఆయన దుర్గమ్మవారిని దర్శించుకున్నారు. ఆయనకు శ్రీ అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమెంటోలు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు. కార్యక్రమంలో సిపితో పాటు డిసిపి గౌతమి శాలి, పోలీస్ అధికారులు, ఆలయ కార్యనిర్వహాక ఇంజనీర్లు కెవిఎస్ కోటేశ్వరరావు, ఇంజనీరింగ్‌సిబ్బంది, ఇతర సిబ్బంది పాల్గొన్నారు. - నిత్యాన్నదాన పథకానికి విరాళం: దుర్గమ్మ ఆలయంలో జరిగే నిత్యాన్నదాన పథకానికి శనివారం రు.1,08,000 ల విరాళాన్ని అందించారు. ఈ సందర్భంగా దాతకు, ఆయన కుటుంబసభ్యులకు దుర్గమ్మ దర్శనం ఏర్పాట్లు చేసి, శ్రీ అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమంటోలు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు. - దుర్గమ్మను దర్శించుకున్న నారా రోహిత్: దుర్గమ్మను శనివారం సినీనటుడు నారా రోహిత్ దర్శించుకున్నారు. ఆయనకు దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.

# వేద విద్య విద్యార్థులకు నిరుద్యోగ భృతి

**విజయవాడ సెప్టెంబరు 21 ప్రభాతవార్త ప్రతినిధి:** దేవదాయ ధర్మదాయ శాఖ ఆధ్వర్యంలో వేదవిద్యలో ఉత్తీర్ణత పొంది నిరుద్యోగులుగా ఉన్నవారికి నిరుద్యోగ భృతి క్రింద నెల ఒక్కింటికి రూ.3000 రూపాయిలు పొందేందుకు ఆసక్తి గల నిరుద్యోగ వేద పండితుల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా దేవాదాయ శాఖ అధికారి కె.సుపద్నాదేవి ఒక ప్రకటనలో తెలిపారు. వేద విద్య లో క్రమాంతం ఆపై కోర్సులు అభ్యసించి ఉత్తీర్ణత పొందిన నిరుద్యోగులు, నిరుద్యోగ భ్రుతిని పొందేందుకు దరఖాస్తు తో పాటు వేద విద్య సిర్టిఫికెట్లనలు, ఆధార్ నఖలు మరియు ఎటువంటి ఉద్యోగం చేయటం లేదని స్వీయ వాంగ్ముల ధృవపత్రం దరఖాస్తుతో జతచేసి జిల్లా దేవాదాయ శాఖ అదికారి దేవాదాయ ధర్మదాయ శాఖ, విజయవాడ వారి కార్యాలయంము నందు ఈ నెల 26 వతేదీ సాయంత్రం 5:00 ల లోగా సమర్పించాలని జిల్లా దేవాదాయ శాఖ అధికారి కె. సుపద్నాదేవి ఆ ప్రకటనలో తెలిపారు. ఇతర వివరాలకు 08662572004 ల్యాండ్ లైన్ నంబర్ ను సంప్రదించవచ్చునని తెలిపారు.

## తేనెటీగల దాడిలో ఇద్దరు మృతి

**రణస్థలం (శ్రీకాకుళం జిల్లా), సెప్టెంబరు 21ప్రభాతవార్త** శ్రీకాకుళం జిల్లా రణస్థలం మండలంలోని లంకపేట గ్రామానికి చెందిన కిల్లారి సూరికిష్టప్పదు (65), కిల్లారి రమణమ్మ (55) పొలం పనులు ముగించుకొని వస్తుండగా వీరిపై తేనెటీగలు దాడి చేశాయి. ఈ దాడిలో గాయపడిన వీరిని కుటుంబ సభ్యులు హుటాహుటీన శ్రీకాకుళం సర్వజన ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ శనివారం తెల్లవారి జామున మృతి చెందారు.

# తిరుమలేశుని లడ్డూల తయారీకి ఇక 'నందిని' నెయ్యి

## - కర్ణాటక ప్రభుత్వం నుండి అందిన సమాచారం



**తిరుమల,సెప్టెంబర్ 21ప్రభాతవార్తప్రతినిధి:** నాణ్యమైన ఆవునెయ్యిద్వారానే లడ్డూల తయారీ నాణ్యత పెరుగుతుందని భావించిన టిటిడి, మరోవైపు కల్తీనెయ్యి దుమారం రేపిన సమయంలో తిరుమలేశుని లడ్డూల తయారీకి ఇకపై నందిని నెయ్యి వినియోగం తప్పనిసరి చేస్తూ కర్నాటక ప్రభుత్వం ఆదేశాలిచ్చింది. కల్తీనెయ్యి వినియోగం దుమారం రేపిన నేపథ్యంలో కర్నాటక ప్రభుత్వం అప్రమత్తమైంది. కర్నాటక ప్రభుత్వ ఆధీనంలోని అన్ని ఆలయాల్లోనూ ఈ నెయ్యినే వినియోగించాలని నిర్ణయించింది. ఇదిలా ఉండగా ఇప్పటికే టిటిడి నాణ్యత ఉన్న కర్నాటక నందిని డైరీ నుండి స్వచ్ఛమైన ఆవునెయ్యి కొనుగోలు చేయడం ప్రారంభించింది. కర్నాటక కోఆపరేటివ్ మిల్క్ ప్రొడెక్ట్(నందినినెయ్యి)ని ఆమోదించి,నేరుగా కంపెనీ నుండి నెయ్యిని కొనుగోలు చేస్తున్నట్లు గతంలో టిటిడి ఇఒ శ్యామలరావు వివరించారు. నాణ్యతతో ఉన్న నందిని నెయ్యికొనుగోలుతో భక్తులకు మరింత రుచికరమైన లడ్డూలు తయారీచేయడానికి వీలుకలుగుతుంది. రానున్న ఏడునెలల కాలానికి లడ్డూప్రసాదాలకు అవసరమైన నెయ్యి సరఫరా టెండర్లను 2024-25కుగాను 350 టన్నుల నెయ్యి సరఫరా చేసేందుకు కర్నాటక మిల్క్‌ఫెడరేషన్ (కెఎంఎఫ్)తో టిటిడి ఒప్పందం కుదుర్చుకున్న విషయం విదితమే. నాణ్యతతోకూడిన ఆవునెయ్యి కిలో 470రూపాయలు లెక్కన కొనుగోలు చేసి, లడ్డూప్రసాదాల తయారీకి రోజుకు 10వేల కిలోల నెయ్యి టిటిడి వినియోగిస్తున్నారు.

# శ్రీవారి లడ్డూప్రసాద వివాదం పై సరైన దర్యాప్తు జరపాలి

## మాజీ మంత్రి , ఎమ్మెల్సీ బొత్ససత్యనారాయణ



**విశాఖపట్నం, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త** శ్రీవారి లడ్డూ ప్రసాద వివాదం పై ఒక కమిటీవేసి సరైన ఎక్వారీ చేయించి తప్పు చేసిన వారిని శిక్షించాలని లేదంటే ఆరోపణలు చేసిన వారు ప్రజలకు క్షమాపణలు చెప్పాలని మాజీ మంత్రి , ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ డిమాండ్ చేసారు. శనివారం బీచ్‌రోడ్డులో గల వైసీపీ పార్టీ కార్యాయలంలో జరిగిన విలేకరుల సమావేశం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చి వందరోజులు అయిందని ఆ సందర్భంగా పెట్టిన రాజకీయ సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శ్రీవారి లడ్డూ పై ప్రకట చేశారని ఆయన చెప్పారు.దీందో ప్రపంచ వ్యాప్తంగా శ్రీవారిని అత్యంత భక్తి శ్రద్దలతో కొలిచే భక్తులు ఉన్నారని వారి మనోభావాలు దెబ్బతినేవిధంగా ఉండకూడదని ఆయన తెలిపారు. ఇటువంటి ప్రకనలు చేసే ముందు పూర్వపరాలు ఎక్వారీ చేయించి మరీ చెప్పాల్సి ఉంది.

ఇప్పటికైనా సరైన ఎక్వారీ వేసి నిజనిజాలు బయటకు తీసుకొని రావాలని అంత వరకూ అంతా సమన్వయంతో ఉండాలని కోరారు. కూటమి రాజకీయ సమావేశంలో ఇటువంటి ప్రకటనలు చేయకూడదని అక్కడ సూపర్‌సిక్స్ ఇవ్వలేకపోతున్నామని దాని కోసం, పిల్లలకు అమ్మఒడి ఇంకా ఇవ్వలేదని వాటికోసం సమీక్షించుకుంటే బాగుండేదని ఆయన అభిప్రాయపడ్డారు. అకాల వర్షాలు వచ్చాయని ఇప్పటి వరకూ ఎంత మంది మృతి చెందారో ప్రకటించలేదని డీఎస్‌పి ఎప్పుడు ఇస్తారో ప్రకటించాలని ఆయన డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ వరుదుకళ్యాణి, నగర మేయర్ హరివెంకట కుమారి పాల్గొన్నారు.

# తిరుమల లడ్డూలపై సిఎం మాట్లాడకుండా ఉంటే మంచిది

## - ప్రయోజనాల కోసం ప్రాంతీయపార్టీలు దేవుని లడ్డూలను వాడుకుంటోంది :మాజీ ఎంపి చింతామోహాన్



**తిరుపతి,సెప్టెంబర్ 21ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచ వ్యాప్తంగా హిందువులకు ఎంతో విశ్వాసమైన ఏడుకొండల వేంకటేశ్వరస్వామి లడ్డూప్రసాదాల కల్తీనెయ్యి దుమారంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడకుండా, ఇతరులు మాట్లాడి ఉంటే బావుండేదని మాజీ ఎంపి,మాజీ కేంద్ర మంత్రి, కాంగ్రెస్ సీనియర్ నేత డాక్టర్ చింతా మోహన్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఒక ప్రాంతీయపార్టీ తమ ఆర్థికప్రయోజనాలకోసం తిరుమల లడ్డూను వాడుకుందని, మరో ప్రాంతీయపార్టీ శ్రీవారి లడ్డూను రాజకీయ ప్రయోజనాలకోసం వాడుకుంటోందని విమర్శించారు. ఆంధ్రప్రదేశ్‌లోని రెండు ప్రాంతీయ రాజకీయపార్టీలు ఆర్థిక, రాజకీయ ప్రయోజనాలకోసం తిరుమలపవిత్రత దెబ్బతీసే విధంగా వాడుకోవడాన్ని ఆయన తీవ్రంగా తప్పుపట్టారు. శనివారం ఉదయం టిటిడి పరిపాలన భవనం వద్ద కాంగ్రెస్ నేతలతో కలసి చింతామోహన్ మీడియాతో మాట్లాడారు. గతంలో కాంగ్రెస్ పార్టీహయాంలో, కాంగ్రెస్ ప్రభుత్వంలో బాపిరాజు టిటిడి ఛైర్మన్‌గా ఉన్న రోజుల్లో తిరుమల కొండ గురించి, లడ్డూల గురించి ఎలాంటి వివాదం రాలేదన్నారు. ఇప్పుడు ఏకంగా ప్రాంతీయ పార్టీలు తమతమ స్వలాభంకోసం దేవుడ్ని వదలపెట్టడం లేదన్నారు. ఈ రెండు పార్టీల వల్ల టిటిడి ఉద్యోగులు నలిగిపోతున్నారని, చాలా ఆవేదనతో విధులు నిర్వహిస్తున్నారన్నారు. ఏ పాపం ఎరుగని టిటిడి ఉద్యోగులకు షోకాజ్ నోటీసులు ఇవ్వడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. టిటిడి ఉద్యోగులు భక్తులకు చక్కగా సేవలందిస్తున్నారని, ఉద్యోగులపై ఈగవాలినా కాంగ్రెస్ పార్టీ ఊరుకోదన్నారు. టిటిడి ఇఒ శ్యామలరావు మీడియాసమావేశంలో చాలా భయపడుతూ మాట్లాడుతున్నారని,గుజరాత్‌లోనేకాదని, తమిళనాడు, కర్నాటక, త్రివేంద్రంలో కూడా ల్యాబ్‌లు ఉన్నాయని చింతా తెలిపారు.

# ఎన్టీఆర్ దేవర సినిమాకు విడుదల రోజున ఆరుషోలుకు అనుమతి

## - తొలిరోజు టిక్కెట్లు పెంచుకుని అమ్ముకోవచ్చు

**విజయవాడ, సెప్టెంబరు21,ప్రభాతవార్తప్రతినిధి:** నందమూరి తారక రామారావు నటించిన "దేవర" ఈ నెల 27వ తేదిన పాన్ ఇండియా స్థాయిలో విడుదలవుతుంది.ఈ చిత్రాన్ని అత్యధిక నిర్మాణ వ్యయంతో నిర్మించారు.ఈ చిత్రానికి ఆరు రోజుల ప్రదర్శనకు అనుమతి ఇవ్వడంతో ఆ రోజు టిక్కెట్లు రేట్లు పెంచు కోవడానికి ఏపీ ప్రభుత్వం అంగీకరించింది. మల్టీప్లెక్స్‌లలో రూ.135 వరకు,సింగిల్ స్క్రీన్ థియేటర్లల్లో అప్పర్ క్లాస్ ఒక్కో టిక్కెట్టుపై రూ.110,లోయర్ క్లాస్ ఒక్కో టిక్కెట్టుపపై రూ.60లు వరకు పెంచుకోవడానికి అనుమతిని ఇచ్చింది.చిత్రం విడుదల రోజున 12 ఏఎమ్ నుంచి మొత్తం ఆరుషోలకు,28వ తేది నుంచి 9 రోజుల పాటు రోజుకు 5షోలకు ప్రదర్శనకు అనుమతి లభించింది.

# గత ప్రభుత్వ పాపాలు నేటి ప్రజలను పట్టి పీడిస్తున్నాయి : గొట్టిపాటి రవికుమార్



**విజయవాడ, సెప్టెంబరు 21,ప్రభాతవార్త ప్రతినిధి:** గత ప్రభుత్వం చేసిన పాపాలు నేటికీ ప్రజలను పట్టి పీడిస్తున్నాయని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ధ్వజమెత్తారు. నీళ్ళు,పాలు,నెయ్యి,మద్యం,ఇలా ఏదీ కల్తీకి కాదనర్హం అన్నట్లుగా వైకాపా పాలన సాగిందని విమర్శించారు. గత ప్రభుత్వమంతా కల్తీయేనని ఆరోపించారు. దోచుకున్న అంశం డైవర్ట్ చేయడానికి డైవర్షన్ పాలిటిక్స్ అంటూ ప్రచారం మొదలు పెట్టారని దుయ్యబట్టారు. రివర్స్ టెండరింగ్ అంటూ పోలవరాన్ని దెబ్బతీశారని, పీపీఎలను రద్దు చేసి రాష్ట్రానికి పెట్టుబడులు రాకుండా చేశారని ఆక్షేపించారు. చివరికి దేవుడి ప్రసాదానికి వాడే నెయ్యిని రివర్స్ టెండరింగ్ అంటూ కల్తీ చేయించారని మండిపడ్డారు. నిన్న మీడియా సమావేశంలో 70 నిముషాలకు పైగా మాట్లాడిన జగన్ ఎన్‌డీడీబీ నివేదికపై ఎందుకు సమాధానం చెప్పలేకపోయారని నిలదీశారు. తప్పులు కప్పిపుచ్చుకునేందుకే ఎదురు దాడి చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. చేసిన తప్పుల నుండి మాటల ఎదురుదాడితో ఏ ఒక్కరూ తప్పించుకోలేరని హెచ్చరించారు.

వార్త జర్నలిజం కళాశాల

తెలుగు మీడియా రంగాన్ని కొత్తపుంతలు తొక్కించి జన బాహుళ్యంలో చెరగని ముద్ర వేసిన 'వార్త' దినపత్రిక ఎందరో సుశిక్షితులైన జర్నలిస్టులను తీర్చిదిద్దింది.

వృత్తిపట్ల ఆసక్తి
నిబద్ధత
సత్యనిష్ఠ

ఉన్నవారికి ఇదే మా ఆహ్వానం

ఎంపిక విధానం

రాత పరీక్ష తప్పనిసరి: వర్తమాన, సమకాలీన సామాజిక, రాజకీయ, అభివృద్ధి అంశాలపై పరీక్ష రాయాల్సి ఉంటుంది.
తెలుగు-ఆంగ్లం ప్రతిని తెలుగులోకి అనువాదం చేయగలిగి ఉండాలి.
సమకాలీన వ్యవహారాలపై వ్యాసాన్ని మీ ఆన్‌లైన్ దరఖాస్తుకు జత పరచాలి. స్కాన్డ్ కాపీని పంపితే చాలు.

- తెలుగు ఆంగ్ల భాషా పరిజ్ఞానం
- వర్తమాన వ్యవహారాలపై కనీస అవగాహన,
- మీడియా రంగంపై అభిరుచి
- ప్రజాకాంక్షలకు నిలువుటద్దంగా ఉండాలన్న తపన

అభ్యర్థుల ఎంపిక సంస్థ నియమనిబంధనలకు లోబడి ఉంటుంది.

కోర్సు కాల పరిమితి: 9 నెలలు

క్షేత్రస్థాయి శిక్షణ: 3 నెలలు

ఆపై 3 నెలలు డెస్క్‌లో పని చేయాల్సి ఉంటుంది.

స్టైపెండ్: రూ 10,000

విజయవంతంగా శిక్షణ పూర్తి చేసిన వారికి 'వార్త' దినపత్రికలో ఉద్యోగావకాశాన్ని కల్పిస్తుంది. ఈ తరుణంలో విశేష ప్రతిభ చూపిన వారికి ముందుగానే ఉద్యోగావకాశం దొరుకుతుంది. ఇందులో సాఫల్యత సాధించిన వారికి సంస్థ నియమనిబంధనల మేరకు జీత భత్యాలు ఉంటాయి.

పరీక్ష కేంద్రాలు: తెలుగు రాష్ట్రాల్లోని అన్ని 'వార్త' పత్రిక కేంద్రాలలో..

అంగీకార పత్రం: ఈ ఏడాది కాలపు శిక్షణ, ప్రొబేషన్ పీరియడ్ కాలంలో శిక్షణ పొందిన వారు మా వద్ద విధిగా కనీసం రెండు సంవత్సరాల పాటు పని చేయుటకు సిద్ధపడుతూ ఒక అంగీకార పత్రాన్ని ఇవ్వాల్సి వుంటుంది.
అర్హత: ఏదేని డిగ్రీ చదివిన వారు
వయసు: 30 సంవత్సరాలలోపు
దరఖాస్తు చేయుటకు చివరి తేదీ: 30-9-2024
ప్రవేశ పరీక్ష: 05-10-2024
కోర్స్ ప్రారంభం: 21-10-2024
శిక్షణ కేంద్రాలు: హైదరాబాద్, విజయవాడ
దరఖాస్తులను hrd@vaartha.com కి పంపాలి.

వార్త జర్నలిజం కళాశాల
వార్త కాంపౌండ్, డోర్.నం.396,
డిబిఆర్ మిల్స్ రోడ్
లోయర్ ట్యాంక్‌బండ్,
హైదరాబాద్-500086- తెలంగాణ

## మాజీ సైనికుల సంక్షేమానికి కార్పొరేషన్ ఏర్పాటు హర్షణీయం
### సమాఖ్య ప్రధాన కార్యదర్శి సురేష్

విశాఖపట్నం, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త

మాజీ సైనికుల సంక్షేమానికి కార్పొరేషన్ ఏర్పాటు చేస్తూ క్యాబినెట్ తీసుకున్న నిర్ణయం హర్షదాయకమని అఖిల భారత మాజీ సైనికుల బ్యాంకు ఉద్యోగుల సమాఖ్య తెలిపింది. ఈ సందర్భంగా సమాఖ్య ప్రధాన కార్యదర్శి సురేష్ మాట్లాడుతూ కొన్ని ఏళ్ళుగా ఈ విషయం గురించి తాము వివిధ శాఖల మంత్రులతో, అధికారులతో చర్చించడం జరిగిందని తెలిపారు. మాజీ సైనికులు ప్రతిభ, అంకితభావం ఉన్నా నైపుణ్యం, ఆర్థిక ప్రోత్సాహం లేకపోవడంతో షాపింగ్ మాల్స్ వద్ద సెక్యూరిటీగార్డ్స్‌గా ఉండిపోవాల్సి వస్తోందని ఆయన ఆవేదన వ్యక్తం చేసారు. ఇప్పుడు ప్రతిపాదిత కార్పొరేషన్ ఏర్పాటు వల్ల వారికి వివిధ రంగాల్లో శిక్షణ నిచ్చి, బ్యాంకుల ద్వారా సబ్సిడీలోన్లు ఇచ్చి వారిని పారిశ్రామిక రంగంలో రాణించేలా చేసే అవకాశం లభించిందన్నారు. కార్పొరేషన్ ఏర్పాటు ప్రస్తుత ప్రస్తుత్వం మాజీ సైనికుల అభివృద్ధి పట్ల ప్రభుత్వానికున్న నిబద్ధతని తెలియజేస్తుందన్నారు. అదేవిధంగా ఆంధ్ర రెజిమెంట్, మాజీ సైనికులకు ప్రభుత్వ ధరకు 175 గజాల ఇంటిస్థలం, ప్రతి జిల్లాలో వార్ మెమోరియల్ సైనిక్ భవన్, ఈసీహెచ్ఎస్ పాలీక్లినిక్, అన్ని కార్పొరేట్, హాస్పిటల్స్‌లో ఈ సీహెచ్ఎస్ సౌకర్యం మొదలైన సమస్యలను పరిష్కరించాలన్నారు. కార్పొరేషన్ ఏర్పాటుకై పనిచేసిన మాజీ సైనిక అసోసియేషన్‌లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్, హోంమంత్రి అనిత, లోకేష్, ఆంధ్రప్రదేశ్ మాజీ సైనిక సంక్షేమశాఖ డైరెక్టర్ వెంకటరెడ్డిలకు సమాఖ్య తరుపున ధన్యవాదాలు తెలిపారు.

## హెచ్‌సీజీలో 'బ్లడ్ స్టెమ్ సెల్' దాతలకు సత్కారం



ఆరిలోవ, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త

ప్రపంచ మజ్జ (మారో) దాతల దినోత్సవం సందర్భంగా ఆరిలోవ హెచ్‌సీజీ క్యాన్సర్ ఆసుపత్రిలో శనివారం బ్లడ్ స్టెమ్ సెల్ దాతలను సత్కరించే కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. హెచ్‌సీజీ సీఓఓ డా.ఆదిత్య కౌర మాట్లాడుతూ ప్రాణాలను రక్షించడంలో రక్త మూలకణ దానం ప్రాముఖ్యత గురించి అవగాహన పెంచడం, దాతలుగా నమోదు చేసుకునేలా వ్యక్తులను ప్రోత్సహించడం, తద్వారా ప్రాణాలను కాపాడడం, ఎముక మజ్జరుగ్మతలతో బాధపడుతున్న రోగులకు ఆశను కల్పించటం ఈ కార్యక్రమం ముఖ్యలక్ష్యమని, ఈ హాస్పటల్ 75 విజయవంతమైన ఎముక మజ్జ మార్పిడిని జరిపి రికార్డు సాధించిదని తెలిపారు. హెచ్‌సీజీ క్యాన్సర్ సెంటర్‌లో మొట్టమొదటి సారిగా ఎముక మజ్జ మార్పిడి చేయించుకున్న రోగి తన అనుభవాలను వెల్లడించటంతో పాటుగా, మజ్జ మార్పిడి తన జీవితాన్ని మార్చిన విధానం గురించి తెలిపారు. గత రెండు సంవత్సరాలుగా తన ఆరోగ్య స్థితిని మెరుగుపరుచుకుని ఆనందంగా వున్నానన్నారు. బ్లడ్ స్టెమ్ సెల్ దాతలపై అపోహలు, సంశయాలను తొలగించి, అవగాహన కల్పించడానికే అని వైద్య బృందం పేర్కొన్నారు.

## ప్రభుత్వం విడుదల చేసిన జీఓ నెంబరు 85ను రద్దు చేయాలి..!
### డైరెక్టరేట్ ఆఫ్ సెకండరీ హెల్త్ జాయింట్ సెక్రటరీ డా.రమేష్ కిషోర్‌ను కలిసిన సిహెచ్‌సి వైద్యులు



కూనవరం, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త

పీజీ కోటాలో సీట్లు కుదించేందుకు ప్రభుత్వం విడుదల చేసిన జీఓ నెం.85ను వెంటనే రద్దు చేయాలని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ వైద్యులు అధికారులను కోరారు. శనివారం వారు అధికారులతో మాట్లాడారు. ప్రభుత్వం విడుదల చేసిన ఈ 85 జీఓ మూలంగా ఏజన్సీ ప్రాంతంలో ప్రభుత్వ వైద్యశాలల్లో పనిచేస్తున్న వారికి పీజీ కోటాలో సీట్లు తగ్గి నష్టం జరిగే ప్రమాదం ఉందని తెలిపారు. ఏజన్సీలో పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్న వైద్యులకు గతంలో ఎలా పీజీ కోటాలో సీట్లు కేటాయించారో అలానే యధావిధిగా కొనసాగించాలని కోరారు. ఈ విషయమై ఈనెల 17 నుండి పీహెచ్‌సీ వైద్యులు ఆందోళన చేస్తున్నారని వారితో పాటు డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్ పరిధిలోని సీహెచ్‌సీలలో పనిచేస్తున్న వైద్యులు కూడా మద్దతు తెలుపుతున్నట్లు తెలిపారు. తక్షణమే ప్రభుత్వం ఈ జీఓ నెం.85ను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. జిల్లాలోని సీహెచ్‌సీలలో పనిచేస్తున్న వైద్యులు శనివారం జిల్లా యూనియన్ ద్వారా విజయవాడ తాడేపల్లిలోని డైరెక్టరేట్ ఆఫ్ సెకండరీ హెల్త్ జాయింట్ సెక్రటరీ డా.రమేష్ కిశోర్‌కు వినతిపత్రం అందజేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వివేక్ నాయక్, డా.ఇబ్రహీం, డా.అనూష తదితరులు పాల్గొన్నారు.

## శివపదాలు అంతరంగ భావాలకు ప్రతిబింబాలు-ఆధ్యాత్మిక చైతన్య ప్రబోధాలు



జగదాంబ, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త

శివనామస్మరణతో కూడిన ఈ శివపదాలు అంతరంగ భావాలకు ప్రతిబింబాలుగా, ఆధ్యాత్మిక చైతన్య ప్రబోధాలుగా భావితరాలకు మార్గదర్శకంగా నిలుస్తాయని బ్రహ్మశ్రీ సామవేదం షణ్ముఖ శర్మ ప్రబోధించారు. సంగీత, సాహిత్యపరంగా తాను రచించిన శివ పదాలను ప్రముఖ సంగీత విద్వాంసులు స్వరపరచి, తమ మధురగానంతో, నృత్యకళాకారీతులతో ప్రదర్శిస్తూ ఖండాంతరాలను దాటించి విశ్వవ్యాప్తంచేస్తున్న కళాకారులకు, కళాభిమానులకు పరమశివుని ఆశీస్సులు లభిస్తాయన్నారు. ఈ సందర్భంగా కళాభారతి ఆడిటోరియం శివనామస్మరణంతో మారుమ్రోగింది. మాస్టర్ ఇకె.ఆధ్యాత్మిక సేవా కేంద్రం ప్రధాన నిర్వాహకులు శ్రీమాన్ ఎక్కిరాల అనంతకృష్ణ పాల్గొన్నారు.

## జోన్-6లో గల ఇందిరా కాలనీ ఆరోగ్య కేంద్రం సందర్శన
### -జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.పి జగదీశ్వరరావు



మధురవాడ, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త

జోన్-6లోగల ఇందిరా కోలనీ పట్టణ ఆరోగ్య కేంద్రమును జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.పి.జగదీశ్వర రావు సందర్శించారు. డ్రై-డే ఫై-డే కార్యక్రమంలో పాల్గొన్నారు. పరిసర ప్రాంత ప్రజలందరికి కూడా నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని తెలిపారు. అక్కడ హెల్త్ సెక్రటరీ ఆశా కార్యకర్తల మలేరియా, సానిటేషన్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. అదేవిధంగా అక్కడ జరుగుతున్న అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాలను ఆక్టివ్ సర్వేలెన్స్ ఆఫ్ మలేరియా డెంగ్యూ కేసులు ఉన్నవో లేవో అని సర్వ్ లేన్స్ చేయాలని తెలియజేశారు. పరిసర ప్రాంత ప్రజలకు క్లోరినేషన్ చేసిన మంచి నీరు లేదా కాచి చల్లార్చిన నీటిని త్రాగాలని దోమలు లేకుండా నీటి నిల్వలు లేకుండా చేసుకోవాలని మురికి కాల్వలు ఎప్పటికప్పుడు శుభ్రత చేయించు కోవాలని దోమకాటుకు గురికాకుండా దోమ తెరలు వాడాలని ఆరోగ్య సిబ్బందికి ప్రజలు తెలిపారు. బి.నాగేశ్వరరావు డెమో, ఆరోగ్యసిబ్బంది పాల్గొన్నారు.

## ఆరిలోవలో 'ఇది మంచి ప్రభుత్వం'



ఆరిలోవ, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త

తూర్పు నియోజకవర్గం పరిధిలోగల స్థానిక 13వ వార్డు ఆరిలోవ పాండురంగాపురం, ప్రియదర్శిని కాలనీ, అపరేషన్ కాలనీలో తూర్పు శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణబాబు ఆదేశాలు మేరకు వార్డు అధ్యక్షులు పాత్రికేయ ధర్మరావు ఆధ్వర్యంలో 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఆయా ప్రాంతాల్లో ప్రతి ఇంటికి వెళ్లి కరపత్రాలను ముమ్మురంగా పంచి 100 రోజుల పాలన గురించి ప్రజలకు వివరించారు. వంద రోజుల్లో ప్రభుత్వం పూర్తిగా విజయవంతమైందని, అన్యాయాలను అక్రమాలను ఛేదించుకుని ప్రభుత్వం ముందుకు సాగుతూ అభివృద్ధి పథంలో నడుస్తోందని ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు ప్రధాన కార్యదర్శి యల్లపల్లి సురేష్, వార్డు కస్టర్ ఇంచార్జ్ కురకపూడి బాలస్వామి, వార్డు మహిళ అధ్యక్షులు మజ్జి రమణి తదితర ముఖ్యనాయకులు పాల్గొన్నారు.


## గీతా నారాయణ్‌కు 'వైశాఖేశ్వర ఎక్సలెన్స్' అవార్డు



జగదాంబ, సెప్టెంబర్21, ప్రభాతవార్త

నగరానికి చెందిన కూచిపూడి నృత్యకారిణి సూడగాని గీతా నారాయణ్ 'వైశాఖేశ్వర ఎక్సలెన్స్' అవార్డుకు ఎంపికయ్యారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయి నృత్యోత్సవాల నిర్వహణలో ఖ్యాతిగాంచిన నటరాజ్ మ్యూజిక్ అండ్ డ్యాన్స్ అకాడమీ (ఎన్ఎండిఎ) వ్యవస్థాపక అధ్యక్షులు బత్తిన రంగ విక్రమ్‌గౌడ్ సారథ్యంలో రూపుదిద్దుకున్న 16వ అఖిల భారత శాస్త్రీయ నృత్యోత్సవం వైశాఖీ నృత్యోత్సవ్ వేదికపై అతిరథ మహారథుల చేతుల మీదుగా వర్గమాన కూచిపూడి నర్తకీమణులకు ధ్రువతారలా పేరు ప్రఖ్యాతులు సంపాదించిన గీత ఈ గౌరవాన్ని పొందనున్నారు. కళాభారతి ఆడిటోరియంలో జరగనున్న వైశాఖేశ్వర ఎక్సలెన్స్ పురస్కారాన్ని అందుకున్నారు.వైశాఖేశ్వర ఎక్సలెన్స్ పురస్కారాన్ని 2024 నుంచి ప్రవేశపెట్టినట్టు ఆయన తెలిపారు.

## ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో కరపత్రాలు అందజేత



మధురవాడ, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త

ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయినా వంద రోజుల వ్యవధిలో ప్రజలు మెచ్చిన ముఖ్యమైన కార్యక్రమంలో భాగంగా కూటమి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు 7వ వార్డు కార్పొరేటర్ ఆదేశాల మేరకు 7వ వార్డు ఆదిత్య నగర్‌లో విశాఖ పార్లమెంట్ కార్యదర్శి నాగోతి సూర్యప్రకాష్ ఆధ్వర్యంలో ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం వారు వంద రోజుల వ్యవధిలో అమలు పర్చిన కార్యక్రమాలతో కరపత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో పోతిన అప్పారావు పోతిన వెంకటరావు, బీజేపీ నాయకులు అనిల్‌రాజ్ భాజీ, కార్యకర్తలు, మహిళలు, సచివాలయం సిబ్బంది అప్పలరాజు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## కోస్ట్‌గార్డ్ ఎకోలాస్టిక్ ఆధ్వర్యంలో బీచ్ క్లీనింగ్



విశాఖపట్నం, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త

అంతర్జాతీయ కోస్టల్ క్లీన్ అప్ డే సందర్భంగా ఇండియన్ కోస్ట్ గార్డ్ ఇటువంటి ఎకోలాస్టిక్ సంస్థ ఎకోలాస్టిక్ ప్రోడక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంయుక్త ఆధ్వర్యంలో బీచ్ క్లీనింగ్ ప్రోగ్రామ్‌ను చేపట్టాయి. తూర్పు తీరంలో ఉన్న మూడు ప్రముఖ బీచ్‌లు వైజాగ్ కాకినాడలో సంయుక్తంగా శుభ్రపరచే పనిని పూర్తి చేసాయని ఎకోలాస్టిక్ ప్రతినిధి తెలిపారు. ఈక్లీనింగ్ కార్యక్రమంలో మొత్తం 6,800మంది పాల్గొన్నారు. ఈ బీచ్‌లలోని ప్లాస్టిక్ వ్యర్థాలు చెత్తను తొలగించడానికి వారు కృషి చేశారన్నారు. ఈక్లీనింగ్ డ్రైవ్ ఎకోలాస్టిక్ వంద శాతం కంపోస్టబుల్ చెత్త సంచులు ఉపయోగించడం విశేషమన్నారు. సముద్ర కాలుష్యం వల్ల కలిగే ప్రమాదాల గురించి అవగాహన కల్పించడం లక్ష్యంతో ఆయా స్థానిక కమ్యూనిటీలను భాగస్వాములను చేశారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం వంటి శక్తులు అవసరాన్ని క్లీనప్ డ్రైవ్ మరింతగా పెంపొందించారు. కోస్ట్ గార్డ్ డిప్యూటీ కమాండెంట్ రాజేష్ మిట్టల్ విశాఖ జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ పాల్గొనగా కాకినాడ ఎన్విరాన్‌మెంట్ క్లీనింగ్‌లో ఓఎన్జిసి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రత్నేష్‌కుమార్ పాల్గొన్నారు.

## సాగర్ నగర్‌లో ఉచిత వైద్యశిబిరం



ఆరిలోవ, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త

స్థానిక 9వ వార్డు పరిధిలోగల సాగర్‌నగర్ యుపిహెచ్‌సి లో జీవీయంసీ కమిషనర్ సంపత్‌కుమార్ ఆదేశాలు మేరకు సఫాయి మిత్రా సురక్ష కార్యక్రమంలో భాగంగా శనివారం పిహెచ్ వర్కర్స్‌కు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్యశిబిరంలో 55 వర్కర్స్ పాల్గొన్నారు. ప్రతి వర్కర్స్‌కు ఈసిజీ, షుగర్, బిపితో పాటు జనరల్ పరీక్షలు నిర్వహించి రోగికి తగ్గట్టుగా ఉచితంగా మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కిషోర్, డాక్టర్ భరత్, శానిటరీ ఇన్స్పెక్టర్లు చిన్నాజీరావు, ఎన్. శ్రీనివాస్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

## పౌష్టికాహారంతోనే అధిక శాతం రోగాలు మటుమాయం : ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు



జగదాంబ, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త

పౌష్టికాహారంతోనే అధిక శాతం రోగాలు మటుమాయమౌతాయని తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబు అన్నరు. జాతీయ పౌష్టికాహార మాసోత్సవాలను పురస్కరించుకుని అర్బన్ స్త్రీ, శిశు సంక్షేమ శాఖ సారాధ్యాన స్థానిక అప్పుఘర్ కూడలి సామాజిక భవనంలో జ్యోతిప్రజ్వలనతో ప్రారంభమైన ఈ కార్యక్రమానికి అర్బన్ సిడిపిఒ రమణ కుమారి అధ్యక్షతవహించారు. ముందుగా గర్భిణీ స్త్రీలకు సీమంతాలు, చంటిపిల్లలకు అన్నప్రాసన కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం జరిగిన అవగాహనా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన వెలగపూడి రామకృష్ణబాబు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు లక్షలకోట్ల బడ్జెట్‌లను కేటాయిస్తూ గర్భిణీ స్త్రీలను మొదలుకొని పిల్లల ఆరోగ్య పరిరక్షణలో భాగం పూర్తి పౌష్టికాహారం కలిగిన వివిధ ఆహారపదార్థాలను నిర్విరామంగా సరఫరా చేస్తుండడం హర్షణీయమన్నారు. ప్రభుత్వాలు సమకూరుస్తున్న పౌష్టికాహార పదార్థాలను క్రమం తప్పకుండా స్వీకరిస్తూ ఆరోగ్యవంతమైన సమాజంతో పాటు పిల్లలను దేశ ప్రయోజకులుగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ ప్రోజెక్ట్ డైరెక్టర్ జయదేవి, ఎసిడిపిఒ శ్రీలత, స్థానిక టిడిపి నాయకుడు పోలారావు, యుహెచ్‌సి వైద్యాధికారిని, అంగన్వాడీ హెల్పర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అత్యంత వైభవంగా సంకష్టహర చతుర్థి



జగదాంబ, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త

జాతీయరహదారి పోర్టు హాస్పిటల్ ఎదురుగా ఉన్నశ్రీలక్ష్మీ వినాయక ఆలయంలో సాంప్రదాయ రీతిలో అత్యంత వైభవంగా సంకష్టహర చతుర్థి వైదోక్తంగా జరిగింది. ఆలయ అర్చకులు శివశ్రీబాలానంద శివాచార్య స్వామి వారి సారథ్యంలో శైవాగమ సంప్రదాయంలో అభిషేకములు, లక్ష్మీ వినాయక హోమం, అర్చనలు, ప్రత్యేక పూజలు జరిగియా. ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎంవిరాజశేఖర్, శ్రీగురుపాద సేవా సమితి సభ్యులు, స్థానికులు, భక్తులు పాల్గొన్నారు. విచ్చేసిన వారందరికి తీర్థ ప్రసాదాలు, ఫలహారము అందచేసారు.

## జివిసిఈలో స్వచ్ఛతా హి కార్యక్రమం



మధురవాడ, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త

కెమికల్ ఇంజనీరింగ్ పాలిటెక్నిక్‌లో లయన్స్ క్లబ్, విశాఖ వాల్తేరు వారి సౌజన్యంతో 40మొక్కలు నాటారు. మన ప్రధానమంత్రి నరేంద్రమోదీ పిలుపు మేరకు ప్రతి ఒక్కరు ఏక్‌పేడ్ మా కే నామ్ కళాశాల సిబ్బంది లయన్స్ క్లబ్ సభ్యులు వారి వారి తల్లులు పేర్లు మీద మొక్కలు నాటారు. స్వచ్ఛతా హై ప్రతిజ్ఞలో విద్యార్థులతో అధ్యాపకులుతో కలిసి లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు. ఇందులో కళాశాల ప్రిన్సిపాల్ లయన్ డా.కేవి రమణ, లయన్ డాక్టర్ బివి లక్ష్మణరావులయన్ డా. ప్రశాంత కుమారితో పాటు లయన్స్ క్లబ్ అధ్యక్షుడు డా.బి దేముడు లయన్ ప్రో. విఎస్‌ఆర్‌కె ప్రసాద్, లయన్ ప్రొ.ఎస్ రామకృష్ణ రావు గోపాలక్రిష్ణ లయణ్ ఎస్ ప్రసాదరావు, చీపురుపల్లి సత్యారావు పాల్గొన్నారు.

## హుషారుగొలిపిన నటసామ్రాట్ అక్కినేని గీతాలు



జగదాంబ, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త

అక్కినేని నాగేశ్వరావు శతజయంతి వేడుకలు సోమవారం ద్వారకానగర్ పౌరగ్రంథాలయంలో డా.ఉషాచీరాల, ప్రొఫెసర్ జగదీశ్వరరావు, సన్‌మూర్తి, తిలక్‌పట్నాయక్, రామచంద్ర మూర్తి, కొణతాలరాజు తదితరులు జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా నగరంలోని గాయనీ, గాయకులు అక్కినేని నాగేశ్వరరావు నటించిన పలు చిత్రాల్లోని సినీ గీతాలను మధురంగా ఆలపించారుఏ. ఈ కార్యక్రమంలో మెలోడిక్రియేటర్స్ అధినేత, గాయకుడు సిహెచ్.వి.సత్యనారాయణ, కన్వీనర్ కడలి, కార్యదర్శి ఎం.వి.రాజశేఖర్, శృతిలయ ప్రభాకర్, కళాంజలి సంగీగమప ఎం.పుండరీకుమార్, సరేష్‌కన్నా, వివి ఎన్ మూర్తి, రాము, రాంబాబు, పివిఎస్‌వివి ప్రసాద్, జి.జ్యోతి, శౌలజమెరేజ్, పూర్ణిమ,సత్యవతి, నాగలక్ష్మి తదితరులు పాల్గొని మధురగానాలతో అలరించారు. వ్యాఖ్యాతగా రాధారాణి, మంజు, వాయిద్యసంగీతం సోమేశ్ బృందం సహకరించారు.

## వాటర్ సప్లయి సిబ్బందిని ఆదుకోండి
### కార్పొరేటర్లకు వినతి పత్రం అందజేసిన కార్మికులు



విశాఖపట్నం, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త

జీవీఎంసీ పాలక సంస్థలో మంచి నీటి సరఫరా ఇంజనీరింగ్ సెక్షన్లలో పనిచేయుచున్న సుమారు 1500మంది ఆవుట్ సోర్స్ంగ్ కార్మికులకు ప్రసుత్తం చేతికి వస్తున్న రూ.13,వేలలు జీతంతో ఈ నగరంలో ప్రసుత్తతం పెరుగుతున్న నిత్యావసర ధరలు ఇంటి అద్దెలు పిల్లల చదువులకు అయ్యే ఖర్చులను దృష్టిలో ఉంచుకొని మా కుటుంబాలను పోషించుట చాలా కష్టతరం అవుచున్నది. ప్రభుత్వ పదకములు కూడా అందడము లేదు కావున జీవీఎంసీలో కాంట్రాక్టులకు గుత్తేదారులకు చెల్లిస్తున్న రేట్లను మంచి నీటి సరఫరా ఇంజనీరింగ్ సెక్షన్లలో పనిచేయచున్న కార్మికులకు కూడా వర్తింపచేసి కౌన్సిల్ తీర్మానం నెం 597/2023లు, సెమీస్కిల్డ్ వారికి రూ.29,610 వేతనాలు చెల్లించి మంచి నీటి సరఫరా ఇంజనీరింగ్ సెక్షన్ల ఆవుట్ సోర్స్ంగ్ కార్మికులను వారి కుటుంబాలను ఆదుకోవలసిందిగా కోరుకుంటూ స్థానిక 77వ వార్డు కార్పొరేటర్ బట్టు సూర్యకుమారి, 79వ వార్డు కార్పొరేటర్ అయినటువంటి రౌతు శ్రీనివాసరుని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ కాంట్రాక్టర్ ఔట్ సోర్స్ంగ్ వర్కర్స్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ సూర్యనారాయణ వైస్ ప్రిసిడెంట్ నాయుడు, నరసింగరావు, సన్యాసిరావు, కొండలరావు, బొర్రయ్య నాయుడు, అచ్చిబాబు, రామకృష్ణ సుబ్బరాజు, అచ్చిబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహాగణపతి నిమజ్జన మహోత్సవం



జగదాంబ, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త

సీతమ్మధారలో బాలయ్యశాస్త్రి లేఅవుట్లో నెలకొల్పిన శ్రీమహాగణపతి మహోత్సవం కార్యక్రమాల్లో భాగంగా నిత్య షోడశోపచార పూజాదులతోపాటుగా వందలాది మందికి మహా అన్న సంతర్పణ వంటి కార్యక్రమాలను నిర్వహించి స్థానికుల మన్ననలను ఇఅందుకున్నారు. ఈ ఉత్సవాలు ముగింపు సందర్భంగా అజయ్, ఉదయ్ ఆధ్వర్యంలో కమిటి సభ్యులు, ప్రకాష్, రోహిత్ తదితర యువ బీందం భారీ తరలివెల్లి 'మహాగణపతి మహోత్సవ విగ్రహాన్ని' మహావిశాఖ సాగరతీరంలో నిమజ్జనం గావించారు.

## కూటమి ప్రభుత్వం వంద రోజులు పాలనపై ఇంటింటికి ప్రచారం



విశాఖపట్నం, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త

కూటమి ప్రభుత్వం ఏర్పడి వంద రోజులు పూర్తిచేసిన సందర్భంగా అచ్యుతాపురం మండలం గొర్లె ధర్మవరం గ్రామంలో గ్రామ సచివాలయం సిబ్బందితో కలిసి కూటమి నాయకులు ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం చేసిన మంచి పనులను వివరించారు. ఈ ప్రభుత్వ వంద రోజుల పాలనపై స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. గ్రామ పెద్దలు, జనసేన నాయకులు టిడిపి నాయకులు పాల్గొనడం జరిగింది.

## నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తా : అయ్యన్న

గొలుగొండ, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త

రాష్ట్రంలో ప్రజలచే మంచి ప్రభుత్వం అనిపించుకున్న కూటమి ప్రభుత్వం అని అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు అన్నారు. ప్రభుత్వం ఏర్పడి వంద రోజులైన సందర్భంగా ప్రజాక్షేత్రంలో ప్రభుత్వం కార్యక్రమాలు వివరించేందుకే ఇది మంచి ప్రభుత్వం అనే కార్యక్రమం చేపట్టామని తెలిపారు. నర్సీపట్నం నియోజకవర్గం గొలుగొండ మండలమం కొత్త ఎల్లవరంలో పర్యటించి ఇంటింటికి వెళ్ళి ప్రభుత్వం వంద రోజుల్లో అమలు చేస్తున్న కార్యక్రమాలను అయ్యన్న వివరించారు. మంచి ప్రభుత్వం స్టిక్కర్ను గోడలకు అతికించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో స్పీకర్ మాట్లాడుతూ వంద రోజుల్లో ఎల్లవరం గ్రామానికి రూ.2.81 కోట్లు నిధులు మంజూరు చేశామన్నారు. ఐదేళ్లలో నియోజకవర్గాన్ని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తామని తెలిపారు. దీపావళి నుంచి ఉచిత మూడు గ్యాస్ సిలిండర్లు పంపిణీ పథకం అమలు చేయనున్నట్లు వెల్లడించారు. వంద రోజుల్లో మోగా డీఎస్సీ పెన్షన్ పెంపు ఒకటో తారీఖునే అందజేయడం అన్నా క్యాంటీన్లు టైటిలింగ్ యాక్టర్ వద్దు వరదల్లో పూర్తి సహాయం అందించడం రాష్ట్రానికి ఏం అవసరమో అవన్నీ సమకూర్చే పనిలో ముఖ్యమంత్రి ఉన్నారన్నారు. పంచాయితీలకు గత ప్రభుత్వం హాయాంలో నిధులు లేకుండా చేశారని ప్రభుత్వం ఏర్పడిన వెంటనే డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ పంచాయితీలకు నిధులు మంజూరు చేశారన్నారు. ఈక్రమంలోనే ఎల్లవరం పంచాయితీకి 7లక్షలు మంజూరు అయ్యాన్నపాత్రుడు అన్నారు. కొత్త ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత అభివృద్ధి సంక్షేమం చేపట్టాలన్నా కొంత సమయం పడుతుందని లా కాకుండా వంద రోజుల్లోనే ఇచ్చిన హామీల్లో కొన్నిటిని అమలు చేసి ఆచరణలో పెట్టారన్నారు. గడచిన ఐదేళ్లలో గత ప్రభుత్వం రాష్ట్రాన్ని దోచుకెళ్లి ఖజానా ఖాళీగా అప్పజెప్పిందని అయన ఆరోపించారు. ఈకార్యక్రమంలో ఆర్టీవో జయరాం మండలతెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు అడిగిర్ల అప్పలనాయుడు కొత్త ఎల్లవరం సర్పంచ్ కోల్లు రాంబాబు, జనసేన నియోజవర్గం ఇంచార్జి సూర్యచంద్ర చిటికెల సాంబమూర్తి ప్రత్యేక అధికారి మోహన్‌రావుతో పాటు అన్ని శాఖల డివిజన్ స్థాయి అధికారులు మండల స్థాయి అధికారులు టిడిపి ముఖ్యనాయకులు ప్రజలు కార్యకర్తలు పాల్గొన్నారు. అంగన్వాడీ ప్రత్యేక స్టాల్ ను ఏర్పాటు చేసి పౌష్టిక ఆహారం ప్రయోజనాలను పిఒ శ్రీగౌరీ వివరించారు.

## దేవుని ప్రసాదం కల్తీ చేయడం అన్యాయం : గంటా

సింహాచలం ప్రభాతవార్త

శ్రీవరహాలక్ష్మినృసింహస్వామివారి దేవస్థానంలో భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు దేవాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవుని ప్రసాదం కల్తీచేయడం అన్యాయమన్నారు. అనంతరం సెంట్రల్ స్టోర్ ,లడ్డు ,పులిహోర తనిఖీ చేశారు. గడిచిన ఐదేళ్లలో దేవస్థానానికి కోనుగోలు చేసిన సరుకులు వివరాలను అడిగి తెలుసుకున్నారు. రికార్డులను పరిశీలించారు. టెండర్ల ప్రక్రియతో పాటు సరుకులు తీసుకునే విధానాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ప్రధానంగా నుయ్యి కోనుగోలుపై రికార్డులను లోతుగా అధ్యయనం చేశారు. ఎ.ఈ.ఓ.లు ఆనందకుమార్, పిల్లా శ్రీనివాసరావుతో పాటు గుమస్తాలు ఎమ్మెల్యే అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పారు. కిలో నెయ్యి 600 రూపాయలు ఉంటే 385 రూపాయలకు ఎలా తీసుకున్నారు. దాని నాణ్యత ఏమిటి అని చూశారా అని అధికారులకు నిలదీశారు. ధర తగ్గితే చాలా నాణ్యత కోలతలు అవసరం లేదా అంటూ నీలదీశారు. ఫుడ్ సెఫ్టీ అధికారలుపై మండిపడ్డారు. మీరు ఎప్పుడైన దేవస్థానానికి వచ్చి తనీఖిలు చేశారా అంటూ ప్రశ్నించారు. రిజిష్టర్‌కి అనుగుణంగా నెయ్యి స్టాక్ కి ఒక్కక్కటిగా బయట పడుతున్నాయని త్రీవస్థాయిలో ధ్వజమెత్తారు. అనంతరం విలేఖరులతో మాట్లాడుతూ హిందువులు పరమ పవిత్రంగా భావించే దేవాలయాలో ప్రసాదంలో కల్తి వాడడం దారణమైన అంశంగా ఆయన పరిగణించారు. సింహాచలం దేవసాకధనం గడిచిన 5సంవత్సరాలు కోనుగోలు చేసిన నెయ్యి వివరాలు తెలియజేస్తాను అంటూ గంటా పత్రాలను చూపించారు. 2019 నుండి కోనుగోలు చేసిన నెయ్యి వివరాలను గంటా వివరించారు. 2021-22 సంవత్సరానికి విశాఖ డైరి కిలో నెయ్యి 591 రూపాయలకు సప్లయ్ చేస్తే 2022-23 సంవత్సరానికి 393 రూపాయలకు ప్రవేటు సంస్థ పంపిణి చేసిందని ప్రపంచంలో ఎక్కడా ఇలా జరగదు అని ఎమ్మెల్యే ఆశ్చర్యం వ్యక్తం పరిచారు.అనంతరం గాంధినగర్ మన మంచి ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొని ఇంటింటా 100 రోజులు పరిపాలన విధానాలు తెలియజేశారు. కోనేరు అభివృద్ధి నిధులు కేటాయిస్తాం అని, కోనేరు అభివృద్ధి పరుస్తూం అని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్ పి.వి.నరసింహం ,భీమిలి ఇన్‌చార్జ్ కోరాడ రాజబాబు స్థానిక టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## తిరుమల తిరుపతి లడ్డూలపై చంద్రబాబు వ్యాఖ్యలు దారుణం
### మాజీ మంత్రి , ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ

విశాఖపట్నం, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త

శ్రీవారి లడ్డూ ప్రసాద వివాదం పై ఒక కమిటీవేసి సరైన ఎక్వారీ చేయించి తప్పు చేసిన వారిని శిక్షించాలని లేదంటే ఆరోపణలు చేసిన వారు ప్రజలకు క్షమాపణలు చెప్పాలని మాజీ మంత్రి, ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ డిమాండ్ చేసారు. శనివారం బీచ్‌రోడ్డులో గల వైసీపీ పార్టీ కార్యాయలంలో జరిగిన విలేకరుల సమావేశం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చి వందరోజులు అయిందని ఆ సందర్భంగా పెట్టిన రాజకీయ సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శ్రీవారి లడ్డూపై ప్రకట చేశారని ఆయన చెప్పారు. దీంతో ప్రపంచ వ్యాప్తంగా శ్రీవారిని అత్యంత భక్తి శ్రద్దలతో కొలిచే భక్తులు ఉన్నారని వారి మనోభావాలు దెబ్బతినేవిధంగా ఉండకూడదని ఆయన తెలిపారు. ఇటువంటి ప్రకనలు చేసే ముందు పూర్వపరాలు ఎక్వారీ చేయించి మరీ చెప్పాల్సి ఉంది. ఇప్పటికైనా సరైన ఎక్వారీ వేసి నిజనిజాలు బయటకు తీసుకొని రావాలని అంత వరకూ అంతా సమన్వయంతో ఉండాలని కోరారు. కూటమి రాజకీయ సమావేశంలో ఇటువంటి ప్రకటనలు చేయకూడదని అక్కడ సూపర్‌సిక్స్ ఇవ్వలేకపోతున్నామని దాని కోసం, పిల్లలకు అమ్మఒడి ఇంకా ఇవ్వలేదని వాటికోసం సమీక్షించుకుంటే బాగుండేదని ఆయన అభిప్రాయపడ్డారు. అకాల వర్షాలు వచ్చాయని ఇప్పటి వరకూ ఎంత మంది మృతి చెందారో ప్రకటించలేదని డీఎస్‌పి ఎప్పుడు ఇస్తారో ప్రకటించాలని ఆయన డిమాండ్ చేసారు. ఎమ్మెల్సీ వరుదుకళ్యాణి, నగర మేయర్ హరివెంకట కుమారి తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్నేషనల్ కోస్టల్ క్లీనప్ (ఐసిజి డే)-2024

విశాఖపట్నం, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త

ఇండియన్ కోస్ట్‌గార్డ్ (ఐసిజి) విశాఖపట్నంలోని ఆర్కే బీచ్, రుషికొండ బీచ్‌లలో ఇంటర్నేషనల్ కోస్టల్ క్లీనప్ (ఐసిసి)డే2024 (ఐసిసి-24)సందర్భంగా బీచ్‌క్లీప్ కార్య క్రమాన్ని నిర్వహించింది. ఐక్యరాజ్యసమితి పర్యావరణ కార్యక్రమం (యుఎన్‌ఇపి), సౌత్ ఏసియా కో ఆపరేటివ్ ఎన్విరాన్‌మెంట్ ప్రోగ్రామ్ (ఎస్‌ఎసిఇపి) ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం సెప్టెంబర్ మూడవ శనివారం నాడు ఐసిసి ప్రపంచవ్యాప్తంగా నిర్వహించబడుతుంది. ఇండియన్ కోస్ట్‌గార్డ్ 2006 నుండి బారతదేశంలో ఈ కార్యాచరణను సమన్వయం చేస్తుంది. ఈ సంవత్సరం విశాఖపట్నంలో ఇండియన్ కోస్ట్‌గార్డ్ నిర్వహించిన ఐసిసి-2024లో సుమారు 1600 మంది వాలంటీర్లు పాల్గొన్నారు. వివిధ కేంద్ర, రాష్ట్ర సంస్థలు, ఎన్‌జిఒలు, సివిల్ ఏజెన్సీలు, ఎన్‌సిసి క్యాడెట్లు, ఎన్‌ఎస్‌ఎస్, పాఠశాల, కళాశాల విద్యార్థులు రెండు బీచ్‌ల నుండి ప్లాస్టిక్ వ్యర్థాలు, ఇతర హానికరమైన చెత్తను సేకరించేందుకు ఇండియన్ కోస్ట్‌గార్డ్ సిబ్బంది, కుటుంబసభ్యులతో చేతులు కలిపారు. ఆర్కేబీచ్‌లో జరిగిన ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంఎన్ హరేందీరప్రసాద్,ఐఎస్ కలెక్టర్ అండ్ జిల్లా మేజిస్ట్రేట్ విశాఖపట్నం హాజరయ్యారు. రుషికొండ బీచ్‌లో జరిగిన ఈకార్యక్రమానికి ఎడిజి (రిటైర్డ్) డాక్ట్ వైఎస్‌ఆర్ మూర్తి,పిటిఎం,టిఎం ముఖ్యఅతిథిగా విచ్చేసారు. గీతం విశ్వవిద్యాలయం డీన్ ప్రొఫెసర్ బాల్‌కుమార్ మూర్తి గౌరవ అతిథిగా హాజరయ్యారు. ప్లాస్టిక్ కాలుష్యాన్ని నివారించడం, సముద్రపర్యావరణ వ్యవస్థలను కాపాడటం గురించి మత్స్యకారులకు అవగాహన కల్పిస్తూ ఇండియన్ కోస్ట్‌గార్డ్ ద్వారా ప్రత్యేక కమ్యూనిటి ఇంటరాక్షన్ ప్రోగ్రామ్ కూడా నిర్వహించబడింది.

## యారాడ తీరంలో విదేశీ పర్యాటకులకు తప్పిన పెను ప్రమాదం

విశాఖపట్నం, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త

యారాడ బీచ్‌లో విదేశీ పర్యాటకులకు ప్రమాదం తప్పింది. ఇటలీ దేశానికి చెందిన 7మంది విదేశీయులను యారాడ సాగర్ తీరని చేరుకొని ఈత చేయసాగారు. సముద్రపు అలలు వీరిని లోపలికి లాక్కెళ్లిపోవడంతో మిగిలి ఉన్న ఇటలీ దేశస్తులు అక్కడే ఉన్న స్థానికులకు కేకలు వేశారు సముద్రంలో కొట్టుకుపోతుండగా లైఫ్ గార్డ్సుకు చెందిన సిబ్బంది అక్కడే ఉండటం తో వెంటనే వీరిని కాపాడి ఒడ్డుకు చేర్చారు. ఏ మాత్రంలేట్ అయినా మొత్తం గల్లంతయ్యేవారు.వారిలో 4గురు రిప్ కరెంట్ లో చిక్కుకొని సముద్రంలోకి వెళ్లిపోతున్నా సమయంలో అక్కడ విధులు నిర్వహిస్తున్న జీవీఎంసీకి చెందిన లైఫ్ గార్డులు కె వెంకటేష్ కె లోవరాజు, సిహెచ్ శ్రీనివాస్ గమనించారు. వెంటనే వారిని ఒడ్డుకు చేర్చి ప్రాణాలను రక్షించారు. అనంతరం మెరైన్ అప్పగించారు

### సందర్శకులు బీచ్‌లలో ప్రాణాపాయానికి గురికావద్దు జీవీఎంసీ కమిషనర్ డా. పి సంపత్‌కుమార్

విశాఖ సముద్ర తీరాన్ని పరిశుభ్రంటా సుందరంగా నిత్యం జివిఎంసీ తీర్చిదిద్దడం జరుగతోందని జీవీఎంసీ కమిషనర్ డా.పి సంపత్‌కుమార్ అన్నారు. కావున నగర ప్రజలు నగరానికి విచ్చేస్తున్న సందర్శకులు పర్యాటకులు సముద్ర తీర ఆహ్లాద వాతావరణానిన ఆశ్వాదించి తిలకించాలని సముద్ర స్నానాలకు వెళ్లి తమ విలువైన ప్రాణాలను పోగొట్టుకోరాదని ఈ సందర్భంగా ఆయన విజ్ఞప్తి చేశారు.

## టీటీడీ అవకతవకలపై సిబిఐ విచారణ చేయాలి
### టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి బుద్ద నాగజగదీష్

అనకాపల్లి, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త

వైసీపీ పార్టీ అధ్యక్షులు మాజీ సీఎం జగన్మోహన్‌రెడ్డి హాయాంలో తిరుమల తిరుపతి దేవస్థానంలో జరిగినా అవకతవకలపై అడ్డు ప్రసాదంపై సిబిఐ విచారణ చేయాలని మాజీ శాసనమండలి సభ్యులు టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బుద్ధ నాగజగదీష్ జగన్‌రెడ్డి పై విరుచుకుపడ్డారు. తిరుమల తిరుపతి దేవస్థానాన్ని గత ఐదు సంవత్సరాలుగా వైవి సుబ్బారెడ్డి కరుణాకర్ రెడ్డి ధర్మారెడ్డి భ్రష్టు పట్టించారని స్వామివారి దర్శనానికి 32 కంపార్ట్మెంట్ చిన్న పిల్లలతో పెద్ద వయుసు వారు షుగర్ పేషెంట్లు గంటల తరబడి వేచి ఉండే పరిస్థితుల్లో గతంలో టీడీపీ హాయాంలో చిన్న పిల్లలకు పెద్ద వయసు వారికి షుగర్ పేషెంట్లకు 11 గంటల సమయం నుంచి ఆహారం అందించే వారిని ఈ నిక్రుష్ణులు దేవస్థానం చైర్మన్‌గా నియమించిన తర్వాత వీటికి తిలోదకాలు ఇచ్చారని అనేక వేల మంది భక్తులు మీడియాకు ప్రింట్ మీడియాకు ఫిర్యాదులుచేసినపట్టికి బేకాతర్ చేస్తూ భక్తులపై నిర్లక్ష్య దోరణితో వ్యవహారించారని నాగజగదీష్ మండిపడ్డారు. టీడీపీ హయాంలో దేవస్థానంలో లడ్డు తయారీకి నందిని నెయ్యిని మాత్రమే వాడేవారని కాసులకు కక్కుర్తి నందిని నెయ్యి సరపరాలను ఆపివేసి ఆయిల్, జంతువుల కోవ్వుతో తయారు చేసిన నెయ్యిని వాడి నాణ్యత ప్రమాణాల్ని దెబ్బతీశారని ప్రపంచ వ్యాప్తంగా లడ్డుకి పేటెంట్ హక్కులు ఉన్నాయని అటువంటి లడ్డుకి భక్తుల మనోభావాలను దెబ్బతీసే విధంగా ధర్మారెడ్డి సుబ్బారెడ్డి కరుణాకర్‌రెడ్డి ముగ్గురు కలిసి కుమ్మకై భక్తులకు చుక్కలు చూపించారని భక్తుల కానుకలు దాతలు ఇచ్చిన సొమ్ములను దోచుకున్నారని ఇటువంటి ద్రోహాలు పై దేశద్రోహం కేసలు నమోదు చేయాలని ప్రభుత్వం వంద రోజుల్లో అనేక సమస్యలను ఎదుర్కొన్నారని జగన్‌రెడ్డి ఖాజానాను ఖాళీ చేసిన కేంద్రం నుంచి నిధులు తీసుకువచ్చి ప్రజలకు ఇచ్చిన వాగ్దానం సూపర్‌సిక్సలో పెన్షన్‌లబ్దిదారులు ఆనందంగా ఉన్నారని అలాగే మోగా డీఎస్సీవైసీపీ ప్రభుత్వంలో నిరుద్యోగ యువతనుమోసం చేసిందని కూటమి ఇచ్చిన వాగ్దానం ప్రకారం ప్రభుత్వం ఏర్పడిన వెంటనే మోగ డీఎస్సీపై సంతకం చేసి డిసెంబర్లో రాత పరీక్షలకు నోటిఫికేషన్ చేయడం కూడా జరిగిందని అక్టోబర్ ఒకటో తేదీ నుంచి ఉచిత గ్యాస్ సిలిండర్ పథకాన్ని ప్రవేశపెడుతున్నారని సామాన్యులకు అందుబాటులో ఇసుక ఆన్లైన్ విధానంలో ఏర్పాటు చేశారని జగన్ కళ్ళు మూసుకున్నారు. కాబట్టి కనబడటం లేదని ఎంతసేపు డైవర్షన్ పాలటిక్స్ ఎంతసేపు ప్రజల్ని ఏ విధంగా దోచుకోవాలి అక్రమ కేసుల నుంచి కోర్టులకు వెళ్ళకుండా మేనేజ్ చేసుకుంటున్నారని నేరస్తులతో నిరంతరం కు ట్రలు చేయడానికి ఆలోచనే చేస్తున్న జగన్‌రెడ్డిని ఇటీవల జరిగిన ఎన్నికల్లో ప్రజలు ఈడ్చి తన్నిన బుద్ధి రాలేదని తిరుమలలో అక్టోబర్ మూడవ తేదీ నుంచి బ్రహ్మోత్సవాలు సమయంలో తిరుమలలో అల్లర్లు చేయడానికి పన్నాగాలు చేస్తున్నట్లుగా ఇంటలిజెన్స్ హెచ్చరికలు వచ్చాయని దీనిపై దేవస్థానం ఉద్యోగులు భక్తులు అప్రమత్తంగా ఉండాలని కోరారు. నాయకులు కుప్పిలి జగన్ బోడి వెంకటరావు, గుడాల సత్యనారాయణ మల్ల శివన్నారాయణ బర్నికాన శ్రీనివాసరావు కోడి నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

VAARTHA CLASSIFIEDS

CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, NETHALA MARY SUJATHA RATNAM W/O NETHALA SUVARNA RATHNAM R/O 6-72K, G-1 RAVI CHANDRA TOWERS, SACHIVALAYAM STREET, SRINIVASA NAGAR, PM PALEM,VIZAG changing my name from NETHALA MARY SUJATHA RATNAM to NETHALA MARY SUJATHA W/O NETHALA SUVARNA RATHNAM henceforth being called as NETHALA MARY SUJATHA for all purposes.

(Ro.No. 24702)

FOR SALE

★ 2 BHK (940 sft) Flat in 4 th Floor, west facing ,sector 9 , MVP Colony for sale. 5 year old. Genuine Buyers only. Contact: 6309119453. Brokers Excuse.

(Ro.No. 24646)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.


విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
26
వార్త
ఆదివారం, 22 సెప్టెంబరు, 2024





# 20వ వార్డులో ఇది మంచి ప్రభుత్వం

**• బైరెడ్డి పోతన్నరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహణ..**

విశాఖపట్నం, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త

ఇది మంచి ప్రభుత్వం శనివారం ఉదయం 20వ వార్డు పరిధిలోగల శివాజీపాలెం చిన్నపోలమాంబ అమ్మవారి ఆలయ ప్రాంతంలో వార్డు అధ్యక్షులు బైరెడ్డి పోతన్నరెడ్డి ఆధ్వర్యంలో మొదటి వంద రోజుల్లో ఇది మంచి ప్రభుత్వం కరపత్రాలను ఇంటింటికి వెళ్లి ప్రజలకు అందించడం జరిగింది. కూటమి ప్రభుత్వం చేపట్టినటువంటి సంక్షేమం అభివృద్ధి కార్యక్రమాలను తెలియజేస్తూ రానున్నటువంటి రోజుల్లో కూటమి ప్రభుత్వం చేపట్టబోయే కార్యక్రమాలను కూడా తెలియజేయడం జరిగింది.

కార్యక్రమంలో బైరెడ్డి పోతన్నరెడ్డి పీతల అఖిల్, మంగన్న, బారిస్, అనంత్ కాతున సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తా

**• అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు • కొత్త ఎల్లవరంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం నిర్వహణ**




6లో

# రైలు బోగీ నుంచి పొగలు

**• ఆందోళనలో ప్రయాణికులు**

గోపాలపట్నం సెప్టెంబర్ 21, ప్రభాతవార్త



రైలు బోగీ నుంచి పొగలు వెలువడడంతో ప్రయాణికులు తీవ్ర ఆందోళన చెందారు. దీంతో చైను లాగి రైలుని ఆపేసిన ఘటన స్థానిక సింహాచలం రైల్వేస్టేషన్‌లో శనివారం రాత్రి జరిగింది. 12509 నెంబర్ గల గౌహతి ఎక్స్ప్రెస్ సింహాచలం రైల్వేస్టేషన్ చేరుకునేటప్పటికీ ఎస్ 7 బోగీ నుంచి పొగలు వ్యాపించాయి. దీంతో తీవ్ర ఆందోళన చెందిన ప్రయాణికులు వెంటనే చైన్ లాగి రైలును అపేశారు. ఒక్క ఉదుటున బోగీలోని వారంతా కిందకు దిగేందుకు ప్రయత్నించడంతో కొంత తొక్కిసలాట చోటుచేసుకుంది. కాగా సమాచారం అందుకున్న రైల్వేసిబ్బంది అక్కడకు చేరుకొని పరిశీలించగా, రైలు చక్రాలు బ్రేక్ షూస్ పట్టేసినట్టుగా గుర్తించారు. అనంతరం మరమ్మతులు చేసి పూర్వ స్థితికి తీసుకొచ్చారు. దీంతో పరిస్థితి సద్దుమణిగింది. పొగలను కూడా నియంత్రించడంతో ప్రయాణీకులంతా ధైర్యంగా తిరిగి బోగీలోకి చేరుకోవడంతో రైలు బయలుదేరింది. మొత్తానికి ఎటువంటి ప్రాణనష్టం గానీ, ఆస్తి నష్టం గానీ సంభవించకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.

# జివిఎంసి చీఫ్ సిటీ ప్లానర్‌గా ప్రభాకరరావు

విశాఖపట్నం, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త



విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ జీవీఎంసీ చీఫ్ సిటీ ప్లానర్‌గా ఏం ప్రభాకరరావును నియమిస్తూ గవర్నర్ ఆదేశాల మేరకు ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అనిల్‌కుమార్ సింఘాల్ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఏపిసిఆర్టీఏలో అడిషనల్ డైరెక్టర్‌గా కొనసాగిన ప్రభాకరరావును జీవీఎంసీ సీసీపీగా బదిలీ చేశారు. కొన్ని రోజుల క్రితం వరకు ఇక్కడ సీసీపీగా ఉండి బదిలీ కాబడి వెయిటింగ్‌లో ఉన్న బి. సురేష్ కుమార్‌ను ఏసీపీగా ఆర్డీఏకు అడిషనల్ డైరెక ్టర్‌గా బాధ్యతలు అప్పగించారు. గతంలో ప్రభాకరరావు గ్రేటర్ విశాఖ మున్సిపల్‌కార్పొరేషన్‌లో సిటీ ప్లానర్‌గా పనిచేశారు.

# దేవుడి ప్రసాదం కల్తీ చేయడం అన్యాయం

**• సింహాచలం దేవస్థానం స్టోర్స్‌ను తనిఖీ చేసిన ఎమ్మెల్యే గంటా**




6లో

### టిటిడి అవకతవకలపై ..

# విచారణ చేయాలి

**• టిడిపి నేత, మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగజగదీశ్వరరావు**


6లో

# ఇంటర్నేషనల్ కోస్టల్ క్లీనప్ (ఐసిసి డే)-2024

రా


6లో

### తిరుమల తిరుపతి లడ్డూలపై..

# చంద్రబాబు వ్యాఖ్యలు దారుణం

**• శాసన మండలి విపక్షనేత బొత్స సత్యనారాయణ**


6లో

# యారాడ బీచ్‌లో విదేశీ పర్యాటకులకు... తప్పిన పెనుప్రమాదం

**• రక్షించి ఒడ్డుకు చేర్చిన జీవీఎంసీ లైఫ్ గార్డ్సు**

**• మెరైన్ పోలీసులకు అప్పగింత**


6లో

# కూటమి 100 రోజుల పాలన భేష్

**• టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు**


8లో

# విశాఖలో మరో విద్యార్థి ఆత్మహత్య

**- శోకసంద్రంలో తల్లిదండ్రులు**



విశాఖక్రైమ్- ప్రభాతవార్త

విశాఖ నగరంలోని మరో విద్యార్థి ఆత్మహత్య చేసుకొన్న ఘటన పీఎంపాలెం పోలీస్ స్టేషన్ పరిధి కొమ్మాది చైతన్య కళాశాలలో జరిగింది. వివరాలోకి వెళ్తే కొమ్మాది చైతన్య వ్యాలీలో ఉన్న చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో నిండుగొండ జ్యోతి ప్రకాష్ (17) డిప్లమా ఫస్ ్ట ఇయర్ చదవుతున్నాడు కళాశాలలో బాయిస్ హాస్టల్ బ్లాక్ ఎఫ్-7లో సహచర 7గురుతో కలిసి ఉంటున్నాడు వినాయక చవితికి తన వూరు నర్మింపురంకి వెళ్లి తిరిగి రెండు రోజుల క్రితం కాలేజీకి వచ్చాడు. శనివారం ఉదయం కడుపు నొప్పిగా ఉందని చెప్పి హాస్టల్లోనే ఉన్నాడు మధ్యాహ్నం 1.30సమయంలో సహచర విద్యార్థి డోర్ కొట్టగా జ్యోతి ప్రకాశ్ తలుపు తియ్యలేదు దీంతో హాస్టల్ యాజమాన్యానికి సమాచారం ఇచ్చారు గదిలోకి వెళ్లి చూసే సరికి జ్యోతిప్రకాశ్ ఫ్యాన్‌కి ఉరి వేసుకుని విగతజీవిగా కనిపించాడు వెంటనే స్ధానిక ఆసుపత్రికి అప్పటికే మృతి చెందినట్టు వైద్యులు నిర్ధారించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్ధలానికి చేరుకొన్నారు. మృతదేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం కేజిహెచ్ తరలించారు. పిఎంపాలెం పోలీసులు కేసు నమోదు చేసి విద్యార్థి ఆత్మహత్యకు గల కారణాలపై దర్యాప్తు చేస్తున్నారు.

# విస్తృతంగా ఫ్రీ హోల్డ్ సర్వే

**• అనకాపల్లి జిల్లా కలెక్టర్ సారథ్యంలో...**

నక్కపల్లి, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త

గ్రామాల్లో ఫ్రీ హోల్డ్ సర్వే కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు అనకాపల్లి జిల్లా కలెక్ట్ ర్ విజయకృష్ణన్ సారథ్యంలో రెవెన్యూ అధికారులు పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నారు. 2003 సంవత్సరం జూలై 31 నాటికి 20 సంవత్సరాలు డి-ఫారం పట్టా పొందిన రైతులు వివరాలను పూర్తిస్థాయిలో సేకరిస్తున్నారు మండలంలోని 10 గ్రామాల్లో 86మంది రైతులకు సంబంధించిన 108 ఎకరాల 37సెంట్లు భూమికి సంబందించి సేకరించిన వివరాలు మేరకు సర్వే నిర్వహిస్తున్నారు. జిల్లాలో ఈ ఫ్రీ హోల్ ్డ సర్వే కు సంబంధించి జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో అన్ని ప్రాంతాల్లో టీములుగా ఏర్పడి గత మూడు రోజులుగా సర్వే చేస్తున్నారు. నక్కపల్లి మండలంలో డిటి కృష్ణమూర్తితో పాటు వీరాఓ్వపి నూకేశ్వరరావు, కే. మహేశ్వరరావు కలిసి మీరు వివరాలు మేరకు ఆ భూములను వాటికి సంబంధించిన వివరాలను పరిశీలిస్తున్నారు. చీడికి, రేబాక డొంకాడ, దేవవరం, దోసళ్ళపాడు, చిన్న దొడ్డిగల్లు రాంబద్రపురం, ఉపమాక ఆగ్రహారం గ్రామలు ఉన్నాయి. ఈసందర్భంగా కృష్ణమూర్తి ప్రభాతవార్తతో మాట్లాడుతూ ఫ్రీ ఓల్డ్ సర్వేలో వారి వద్దను వివరాలు సేకరించి నివేదిక అందజేస్తామని చెప్పారు. విఆర్ఓ కామరాజు, తదితరులు ఉన్నారు.



## జాతీయ స్థాయి పోటీలకు గుడిలోవ విద్యార్థుల ఎంపిక



ఆనందపురం, సెప్టెంబర్, 21, ప్రభాతవార్త

విద్యా భారతి ఆధ్వర్యంలో జరగనున్న జాతీయ స్థాయి అథ్లెటిక్ పోటీలకు గుడిలోవ విద్యార్థులు ఎంపికైనట్టు పాఠశాల యాజమాన్యం ఓ ప్రకటనలో తెలిపింది. మధ్యప్రదేశ్ లో ఈ నెల 23 నుంచి 27 వరకూ జరగనున్న జాతీయ స్థాయి అథ్లెటిక్ పోటీలలో పాల్గొనడానికి ప్రణయ్, జ్ఞానేంద్ర కుమార్, యశ్వంత్ నాయుడు, హేమంత్, శైలేష్ శర్మ ఎంపిక అయ్యారని తెలిపారు. ఈ మేరకు ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.

## వినాయక నవరాత్రి ఉత్సవాల్లో “సీరం”



నక్కపల్లి, సెప్టెంబర్, 21, ప్రభాతవార్త

మండలంలోని ఎన్ . నర్సాపురం గ్రామంలో శ్రీ సిద్ధ వినాయక స్వామి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శనివారం నిర్వహించిన అన్నసంతర్పణ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి మండల శాఖ అధ్యక్షులు సీరం నరసింహమూర్తి పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఆయనతోపాటు ఎలమంచిలి తాతారావు, ఎన్ .నర్సాపురం గ్రామ సర్పంచ్ పల్ల నాగరత్నం , చిన్నబ్బాయి, సారిపల్లి లోవయ్య , తోట రమణ, అత్తిలి బాబురావు, వెంకీ, వెంకన్న, అప్పారావు, తోట నర్సింగ్ రావు, మన బాల మంగ రాజు తదితరులు ఉన్నారు.

## సాగర్ తీరంలో స్వచ్ఛ సాగర్..



నక్కపల్లి, సెప్టెంబర్, 21, ప్రభాతవార్త

నక్కపల్లి మండలం రాజయ్యపేట గ్రామంలో సముద్రపు తీరంలో శనివారం అంతర్జాతీయ దినోత్సవం గా సందర్భంగా స్వచ్ఛ సాగర్ – సురక్షిత్ సాగర్ కార్యక్రమంలో సర్పంచ్ పిక్కి అప్పల నరస, జెడ్పిటిసి కాసులమ్మ, ఎంపిటిసి సత్తియ్య, రాజయ్యపేట గ్రామ శాఖ అధ్యక్షులు పిక్కి గంగరాజు,స్కూల్ విద్యార్థులు, సచివాలయం సిబ్బంది, వైద్య సిబ్బంది, రాజయ్యపేట కూటమి నాయకులు అప్పలరాజు, కోదండరావు, శివాజీ, రాము తదితరులు పాల్గొన్నారు.

## పండుగల కూటమి నేతల ఇంటింట ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం



వి.ఆర్.పురం, సెప్టెంబర్, 21, ప్రభాతవార్త

మండలంలోని వడ్డిగూడెం,రేఖపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని గ్రామాల్లో,శనివారం పండుగల కూటమి నేతలు ఇంటింట ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్.పిటిసి వాళ్ళ రంగారెడ్డి మాట్లాడారు. ఈ ప్రభుత్వం అధికారంలోకి రాగానే అమలు చేసిన ప్రజా సంక్షేమ పథకాలను వివరించారు. కార్యక్రమంలో కో.ఆప్షన్ సభ్యులు ఎం.డి రహీం, వడ్డిగూడెం,రేఖపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శులు స్వరూప్ రెడ్డి, డి.శివకుమార్, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు ఆచంట శ్రీను,ప్రధాన కార్యదర్శి బురక కన్నారావు, ఆ పార్టీ సీనియర్ నాయకులు ముత్యాల రామారావు, బొర్రా నరసింహారావు, రాష్ట్ర తెలుగు యువత ఆర్గనైజింగ్ కార్యదర్శి బొర్రా నరేష్ కుమార్, రాష్ట్ర ఎస్టిసెల్ నాయకులు సవలం రాజేంద్రప్రసాద్,బొర్రా సూరి,రేవు సింహాచలం, జనసేన మండల అధ్యక్షులు ములకాల సాయికృష్ణ, కార్యదర్శి బాగుల ఆంజన్ రావు (అంజి) తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 51వ వార్డులో “ఇది మంచి ప్రభుత్వం” కార్యక్రమం నిర్వహించిన సనపల కీర్తి



మాధవధార, సెప్టెంబర్, 21,ప్రభాతవార్త

తెలుగుదేశం ఉమ్మడి ప్రభుత్వం రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు నడిపిస్తూ ప్రజలకు సంక్షేమాన్ని అందిస్తూ ఇది మంచి ప్రభుత్వం అని ప్రజల చేత అనిపించుకుంటుందని ఇది మంచి ప్రభుత్వం మనందరి ప్రభుత్వం అని 51వ వార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సనపల కీర్తి అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 100 రోజులు అయిన సందర్భంగా 51వ వార్డులో వార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సనపల కీర్తి ఇదిమంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం గడిచిన 100 రోజుల్లో చేసిన మంచి పనులను ప్రజలకు వివరించారు.కూటమి ప్రభుత్వం సామాజిక పింఛన్లు రూ.3 వేలు నుండి 4 వేల రూపాయలకు పెంచిందని, 2024 ఏప్రిల్ నుంచి పెంచిన పింఛను జూలై నెలలో 7వేల చొప్పున లబ్ధిదారులకు అందించామని వివరించారు. ప్రభుత్వం అన్న క్యాంటీన్లను ప్రారంభించి బడుగు బలహీన శ్రామిక వర్గాలకు రూ. 5 కే అల్పాహారం, 5 రూపాయలకే భోజనం అందిస్తోందన్నారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దుతో ప్రజల ఆస్తుల భద్రతకు భరోసా ఇచ్చిందన్నారు. నిరుద్యోగ యువతకు భరోసా కల్పిస్తూ మెగా డీఎస్సీ పై రాష్ట్ర ముఖ్యమంత్రి మొదట సంతకం చేశారని గుర్తు చేశారు.ఈ సందర్భంగా ప్రతి ఇంటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేసారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు,సచివాలయ అధికారులు పాల్గొన్నారు.

## రీ సర్వేలో లోని లోపాలను సరి చేయడానికి చర్యలు



ఆనందపురం, సెప్టెంబర్, 21, ప్రభాతవార్త

గత ప్రభుత్వ హయాంలో జరిగిన రీ సర్వేలో లోపాలను సవరించడానికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టనుందని తహసిల్దార్ శ్యాం ప్రసాద్ వెల్లడించారు. ఆనందపురం మండల పరిషత్ సమావేశ మందిరంలో శనివారం ఎంపీడీవో అడపా లవరాజు ఆధ్వర్యంలో ఎంపీపీ మజ్జి శారదా ప్రియాంక అధ్యక్షతన సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా తహసిల్దార్ శ్యాం ప్రసాద్ మాట్లాడుతూ గతంలో జరిగిన రీ సర్వేలో తప్పులు జరిగినట్టు ప్రభుత్వం దృష్టికి వెళ్లిందన్నారు. దీంతో అలాంటి తప్పులను సరి చేయడానికి ప్రభుత్వం త్వరలోనే అవకాశం కల్పించనుందని అలా ఎవరికైన కొలతలలో తేడాలి జరిగితే రాతపూర్వకంగా తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. ప్రభుత్వం అనుమతి ఇచ్చిన వెంటనే వాటిని పరిష్కరిస్తామని చెప్పారు. విద్యుత్ శాఖ ఏ ఈ సురేష్ కుమార్ మాట్లాడుతూ పిఎం సూర్య ఘర్ యోజన కింద సోలార్ రూఫ్ టాప్ పథకాన్ని అమలుపరుస్తున్నామని యూనిట్ నీ ఏర్పాటు చేయడానికి కేంద్ర ప్రభుత్వం భారీ రాయితీని అందిస్తుందని వివరించారు. బ్యాంకుల ద్వారా రుణము కూడా అందిస్తుందని చెప్పారు. వ్యవసాయ అధికారి సంధ్య రత్న ప్రభ మాట్లాడుతూ భూమి కలిగిన రైతులు తప్పనిసరిగా ఈ– క్రాప్ నమోదు చేసుకోవాలని దాని ద్వారానే రైతులకు రైతు భరోసా, పంట నష్టపరిహారం, విత్తనాలు, ఎరువుల రాయితీలు లభిస్తాయని రైతులు వినియోగించు కోవాలని కోరారు. వైద్యాధికారి అనిల్ కుమార్ మాట్లాడుతూ గోకులం పథకం కింద పశువుల షెడ్లు నిర్మాణానికి 90 శాతం రాయితీతో ఉపాధి హామీ పథకం నిధులతో నిర్మించడానికి ప్రభుత్వం ఏర్పాటు చేస్తోందని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తర్లువాడ సర్పంచ్ బిఆర్ బి నాయుడు తదితర సర్పంచులు మాట్లాడుతూ కళాశాలకు కేటాయించిన స్థలానికి ప్రహరీ నిర్మించాలని, ఆనందపురంలో అన్న క్యాంటీన్, రైతు బజార్లను ఏర్పాటు చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యుడు కోరాడ వెంకటరావు, మండల ఉపాధ్యక్షులు పాండ్రంకి శ్రీను, బొట్టా ధనలక్ష్మి, అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## నేషనల్ బాక్సింగ్ పోటీల్లో స్వర్ణ పతకం సాధించిన మౌనిక



నర్సీపట్నం, సెప్టెంబర్, 21, ప్రభాతవార్త

ఈ నెల 14 నుంచి 21వ తేదీ వరకు గౌహతిలో జరిగిన నేషనల్ బాక్సింగ్ పోటీలలో నర్సీపట్నంకు చెందిన బొంతు మౌనిక నిన్న మణిపూర్ బాక్సర్ పై ఒక రౌండ్లో గెలిచి ఫైనల్స్ పోటీలో పంజాబ్ మహిళా బాక్సర్ ను చిత్తుగా ఓడించారు. 80 కేజీల విభాగంలో తొలి రౌండ్ లోనే రెండు సార్లు కౌంట్ ఇచ్చి ఆర్ఎస్ సి స్కోర్ తో గెలిచి బంగారు పతకాన్ని సాధించారు. ఈ మేరకు నర్సీపట్నం స్పోర్ట్స్ అభిమానులు ప్రజలు స్పోర్ట్స్ క్రీడాకారులు కోచ్ లు పేరెంట్స్ అభినందనలు తెలుపుతున్నారు. అలాగే బొడ్డేపల్లి అవార్డు గ్రహీత ఐ.వెంకటేశ్వరరావు, ఏపీ బాక్సింగ్ సెక్రెటరీ బి. లక్ష్మీ దేవ్, క్రీడాభిమానులు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## నర్సీపట్నం రూరల్, కోటవురట్ల ఎస్సైలను కలిసిన నాయకులు.



నర్సీపట్నం, సెప్టెంబర్, 21, ప్రభాతవార్త

ఇటీవల నూతనంగా బాధ్యతలు స్వీకరించిన నర్సీపట్నం రూరల్ ఎస్సై రాజారావును, కోటవురట్ల ఎస్సైను రమేష్ ను రెల్లి హక్కుల రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు యర్రంశెట్టి పాపారావుతో పలువురు నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారికి పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలుతెలిపారు. శాంతి భద్రతలను కాపాడాలని, సామాన్య ప్రజల సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాపు సంఘం అధ్యక్షులు ఇన్నం రమణ, జనసేన పార్టీ రూరల్ ఉపాధ్యక్షులు పూడి చక్రవర్తి, రెల్లి సంఘం మాకవరపాలెం మండల సంఘం అధ్యక్షులు వద్దాది దేవుడు, కోటి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఏ ఎల్ పురంలో స్వచ్ఛత హీ సేవా కార్యక్రమం



గొలుగొండ సెప్టెంబర్ 21 ప్రభాతవార్త

ఎ.ఎల్.పురం మేజర్ పంచాయతీ లో స్వచ్ఛత హీ సేవా కార్యక్రమం సర్పంచ్ లోచల.సుజాత సచివాలయ కార్యదర్శి కె.రాజేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. పంచాయతీ కార్యాలయాన్ని, పరిసరాలను పరిశుభ్రం చేసే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో మహిళా పోలీస్ భూ లక్ష్మి, వెల్ఫేర్ అసిస్టెంట్ తమ్మినాయుడు, అగ్రికల్చర్ అసిస్టెంట్ చిన్నారి, ఎ.ఎన్. యమ్. లావణ్య సచివాలయ సిబ్బంది, ఆశా వర్కర్లు మరియు పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

## తాళ్ళవలస పంచాయతీ చిట్టిల అగ్రహారం ఘనంగా అన్నసంతర్పణ కార్యక్రమం



భీమునిపట్నం సెప్టెంబర్, 21 ప్రభాతవార్త

భీమిని పట్నం మండలం తాళ్లవలస పంచాయతీ చిట్టిల అగ్రహారం (వనము పేట) లో శ్రీ శ్రీ శ్రీ వరసిద్ధి వినాయక మహోత్సవములు సందర్భముగా శనివారం మధ్యాహ్నం ఘనంగా అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చుట్టుపక్కల పరిసర ప్రాంతాల వారు ఈ యొక్క ప్రసాదాన్ని స్వీకరించడానికి , ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయటానికి గ్రామస్తుల కమిటీ యూత్ సభ్యులు ఎంతగానో కలిసి ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా భీమునిపట్నం జనసేన పార్టీ మండల ఉపాధ్యక్షులు ఎరుసు సూరిరెడ్డి, నరేష్ శర్మ పంతులు, జనసేన పార్టీ నాయకులు, తెలుగుదేశం నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## మహిళా డిగ్రీ కళాశాలలో గురజాడ'జయంతి'



కొయ్యూరు, సెప్టెంబర్, 21, ప్రభాతవార్త

మండలంలోని మర్రిపాలెం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో శనివారం గురజాడ వెంకట అప్పారావు జయంతిని ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ బి.కృష్ణ మాట్లాడుతూ– గురజాడ జీవిత విశేషాలను వివరించారు. వైస్ ప్రిన్సిపాల్ వి.కె.టి.మహాలక్ష్మి మాట్లాడుతూ– భాషలో,వందస్పులో ఆరితేరిన స్వీకరణ లో సరికొత్త మార్పులు తీసుకొచ్చిన గురజాడ రచనల గొప్పదనాన్ని వివరించారు. అనంతరం విద్యార్థులు నాటిక రూపంలో గురజాడ వారి జీవిత విశేషాలను కళ్ళకు కట్టినట్లు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ఉపన్యాసకులు శ్రీనివాస్, రాజు బాబు, పుష్ప, శ్రీనివాస్, సౌమిత్ర, వెంకట రమణ, శేఖర్, భువన, రమణమ్మ , సీతా మహాలక్ష్మి మరియు బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.ముఖ్యంగా నాటికలో గురజాడ వేషధారణ అందరినీ విశేషంగా ఆకట్టుకున్నది.

## మహనీయుడు గురజాడ అప్పారావు

### విశాఖ జిల్లా జాయింట్ కమిషనర్ కొమ్ము రమేష్



విశాఖపట్నం,సెప్టెంబర్, 21, ప్రభాతవార్త

మహాకవి గురజాడ అప్పారావు 162వ జయంతి సందర్భంగా గురజాడ కళాక్షేత్రంలో ఆయన విగ్రహానికి విశాఖపట్నం జాయింట్ కమిషనర్ కొమ్ము రమేష్, కార్యదర్శి దాట్ల కృష్ణ, ఎస్టేట్ అధికారి లక్ష్మారెడ్డి, డీఎస్ఓ శాంతి స్వరూప్, ముఖ్య గణాంకాధికారి పాత్రునాయుడు పూలమాలలు వేసి నివాళులర్పించారు. తదుపరి రమేష్ మాట్లాడుతూ [illegible] ఈ కార్యక్రమంలో [illegible] అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేడు పాడేరులో విద్యుత్ సరఫరాకు అంతరాయం

పాడేరు, సెప్టెంబర్, 21, ప్రభాతవార్త

ఈ నెల 22 వ తేదీ ఆదివారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల పాడేరు సబ్ స్టేషన్ పరిధి లోని కాఫీ హౌస్ ఎదురుగా ఉన్న కొన్ని చెట్టు కొమ్మలను తొలగించు నిమ్మితం పాడేరు లోని కొన్ని ప్రాంతాలకు విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని పాడేరు విద్యుత్ శాఖ ఎక్సిక్యూటివ్ ఇంజనీర్ ఎ వి ఎన్ ఎం అప్పారావు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పాడేరు ఐ టి డి ఎ Iక్వార్టర్స్, చాకలిపేట, పాత హాస్పిటల్ మరియు స్టేట్ బ్యాంకు దిగువున ప్రాంతాలకు విద్యుత్ అంతరాయం ఉంతుందని వినియోగదారులు గమనించి సహకరించవలసినదిగా ఈ ఈ అప్పారావు కోరారు.

## ఏపీలో కూటమి వందరోజుల పాలన భేష్

### ఏపీ టీడీపీ అధ్యక్షులు,గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్



గాజువాక, సెప్టెంబర్, 21, ప్రభాతవార్త

ఏపీలో కూటమి ప్రభుత్వం వందరోజుల పాలనపై సర్వత్రా హర్షం వ్యక్తమవుతోందని తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు,గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు అన్నారు. జీవీఎంసీ 65 వ వార్డు,వికాస్ నగర్ ఇండోర్ స్టేడియం ప్రాంగణంలో శనివారం ఇది మంచి ప్రభుత్వం పేరుతో వార్డు కార్పొరేటర్ బొడ్డు నరసింహ పాత్రుడు అధ్యక్షతన ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేశారు. గతంలో ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు ఎప్పుడు వస్తాయో తెలియని పరిస్థితి ఉండేదని,కూటమి ప్రభుత్వంలో అటువంటి వాటికి స్వస్తి పలికి పారదర్శకంగా పాలన అందిస్తున్నట్లు తెలిపారు.అనంతరం వంద రోజుల పాలన బ్రోచర్ ను ఆవిష్కరించారు.కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ పద్మావతి,జోనల్ కమిషనర్ శేషాద్రి,కూటమి నేతలు కోన తాతారావు,కరణంరెడ్డి నరసింగరావు,గడసాల అప్పారావు,తిప్పల రమణారెడ్డి,నియోజకవర్గ ఇంచార్జ్ ప్రసాదుల శ్రీనివాస్,కార్పొరేటర్లు పల్లా శ్రీనివాస్,రాజాన రామారావు,బైపిల్లి గాంధీ,రట్టి వాసు,రెయ్యి రత్నం,కృష్ణ,స్వరూపారాణి,సుజాత,సింగంపల్లి దేముడు,శ్రీలక్ష్మి పాల్గొన్నారు.

## ఆనందపురం హైస్కూల్లో స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఎంపిక పోటీలు

ఆనందపురం, సెప్టెంబర్, 21, ప్రభాతవార్త

ఆనందపురం హైస్కూల్ మైదానంలో ఈ నెల 23 నుంచి స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆటలు పోటీలకు ఎంపికలు జరగనున్నట్టు పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు వరప్రసాద్ ఓ ప్రకటనలో తెలిపారు. మండల స్థాయిలో జరిగే ఈ ఎంపిక పోటీలు 23 నుంచి 25 వరకు జరుగుతాయను చెప్పారు. కబడ్డీ, ఖో–ఖో, వాలీబాల్, షటిల్ బ్యాడ్మింటన్, యోగ, చెస్, అథ్లెటిక్ పోటీలు నిర్వహించి నియోజక వర్గస్థాయి పోటీలకు విద్యార్థులను ఎంపిక చేస్తామన్నారు. 23న బాలురు 24, 25 తేదీలలో బాలికలకు ఎంపిక పోటీలు ఉంటాయన్నారు. ఈ పోటీలలో మండలంలో ఉన్న అన్ని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు, గుర్తింపు పొందిన ఉన్నత పాఠశాల విద్యార్థులు, కేజీబీవీ విద్యార్థులు పాల్గొనవచ్చని చెప్పారు. ఆయా పాఠశాలలు నుంచి అర్హత ధ్రువపత్రాలను వెంట తీసుకొని రావాలని వరప్రసాద్ ఈ సందర్భంగా కోరారు.

## డౌనూరు ‘ఆశ్రమ’లో శ్రమదానంతో పరిశుభ్రత

### విద్యార్థులతో కలిసి పరిసరాలను శుభ్రం చేసిన ఎటిడబ్ల్యుఓ



కొయ్యూరు, సెప్టెంబర్, 21, ప్రభాతవార్త

మండలంలోని డౌనూరు గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో పాడేరు ఐటీడీఏ పీవో ఆదేశాలతో శనివారం శ్రమదానంతో పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏటిడబ్ల్యూఓ క్రాంతికుమార్ పాల్గొని పరిసరాలు,వ్యక్తిగత పరిశుభ్రత ఆవశ్యకతపై వివరించడంతోపాటు స్వయంగా విద్యార్థులతో కలిసి పరిసరాలను పరిశుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎస్.ప్రభుదాస్, హెచ్ డబ్ల్యుఓ హరిదేవ్, ఉపాధ్యాయులు పాల్గొని పాఠశాల తరగతి గదులు,వంటశాల, భోజనశాల ,ఆటస్థలం మొదలైనవి శుభ్రం చేసారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం ప్రభుదాస్, ఉపాధ్యాయులు మాట్లాడుతూ– ఈ కార్యక్రమం తమకు ఎంతో ఉత్సాహాన్ని, ఉత్తేజాన్ని కలిగించిందని ఆనందం వ్యక్తం చేశారు.





## నక్కపల్లి గణపతి ఆలయంలో ప్రత్యేక పూజలు..

నక్కపల్లి, సెప్టెంబర్, 21, ప్రభాతవార్త

నక్కపల్లి గణపతి ఆలయంలో సంకటహర చతుర్థి పూజలు అర్చకులు స్వామివారికి పంచామృతాభిషేకాలు శనివారం ఘనంగా చేశారు. భక్తులు పూజలు నిర్వహించారు. అనంతరం తీర్థ ప్రసాదాలు పంపిణీ చేపట్టారు.

## జడ్పిటిసిని పరామర్శించిన ఎంపీపీ, వైసీపీ నేతలు



కొయ్యూరు, సెప్టెంబర్, 21, ప్రభాతవార్త

గత కొన్ని రోజులుగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న మండల జడ్పిటిసి వారానూకరాజును శనివారం ఎంపీపీ బడుగు రమేష్, వైసీపీ మండల అధ్యక్షుడు జల్లిబాబులు, వైసీపీ సీనియర్ నేత గాడి సత్యనారాయణ, చింతపల్లి ఏఎంసీ మాజీ చైర్ పర్సన్ జైతి రాజులమ్మ, బంగారంపేట సర్పంచ్ కురుజు.పెంటమ్మ మండలంలోని చిట్టింపాడు గ్రామము వెళ్లి జడ్పిటిసి నూకరాజును పరామర్శించి ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు . జడ్పిటిసి నూకరాజు త్వరగా కోలుకోవాలని వారు ఆకాంక్షించారు.

## పెదబోదుగల్లం హైస్కూలులో స్వచ్ఛతాహి సేవ



నక్కపల్లి, సెప్టెంబర్, 21, ప్రభాతవార్త

నక్కపల్లి మండలం పెదబోదుగల్లం హైస్కూలులో మిషన్ వంద గంటలు కార్యక్రమంలో భాగంగా పాఠశాల ఉపాధ్యాయులు, సచివాలయ సిబ్బంది , గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన మిషన్ వందగంటలు కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున చేపట్టారు.దీనిలో భాగంగా ముందుగా పాఠశాల పరిసరాలను తుప్పలను తొలగించి పరిశుభ్రంగా తయారుచేసేరు. అనంతరం కార్యక్రమం ఉద్దేశ్యాన్ని గ్రామ సర్పంచ్ ఫాతిమున్నీషా బేగం , ఉపాధ్యాయుడు ఎన్.వి.ఎస్.ఆచార్యులు, సచివాలయ సిబ్బంది బ్యాలారాణి విద్యార్థులకు వివరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన పరిసరాలనే కాకుండా మన గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వ్యక్తిగత శ్రద్ధ తో పాటు సామాజిక స్పృహ కలిగిన ఉండాలన్నారు.మన పరిసరాల్లో చెత్త చెదారం లేకుండా మనమే చేసుకోవాలన్నారు. ప్లాస్టిక్ రహిత , స్వచ్ఛ గ్రామంగా మన గ్రామాన్ని తయారు చేసుకునేలా ఎప్పటికప్పుడు ఈ కార్యక్రమాలను నిర్వహించుకోవాలని అన్నారు.ఈ సందర్భంగా పరిసరాల పరిశుభ్రత పై ఎనిమిదవ తరగతి విద్యార్థులు ఆలపించిన గీతాలు అందరినీ ఆకర్షించాయి. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది ((%మీచీూ%) సంధ్య, సచివాలయ సిబ్బంది బ్యాలారాణి, ఉపాధ్యాయులు చోడిశెట్టి సత్యనారాయణ, ఎన్.వి.ఎస్.ఆచార్యులు, ఎస్.ఫల్గుణరావు, చిన్నారావు, రమేష్ బాబు ,శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

## ఫిజియో థెరపిస్ట్ పోస్టుల భర్తీకి ధరఖాస్తుల ఆహ్వానం

### సమగ్ర శిక్ష అదనపు ప్రాజెక్ట్ కో-ఆర్డినేటర్ బ్రహ్మాజీరావు:

పాడేరు, సెప్టెంబర్, 21, ప్రభాతవార్త

జిల్లాలోని పలు మండలాలలో ఉన్న భవిత కేంద్రాలలో ఖాళీగా ఉన్న ఏడు ఫిజియో థెరపిస్ట్ పోస్టులను భర్తీ చేయడానికి అర్హులైన అభ్యర్ధుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు సమగ్ర శిక్ష అదనపు పథక సమన్వయకర్త పి. బ్రహ్మాజీ రావు ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపికైన ఫిజియో థెరపిస్ట్ నెలకు 12 క్యాంపులు నిర్వహించాలని, క్యాంపుకు వెయ్యి రూపాయలు చొప్పున నెలకు రూ.12 వేలు పారితోషికంగా చెల్లించడం జరుగుతుందని తెలిపారు. అభ్యర్థులు తప్పనిసరిగా ఇంటర్మీడియట్ తో పాటు బ్యాచిలర్ డిగ్రీ/మాస్టర్ డిగ్రీ, ఫిజియోథెరపి నందు (బిపిటి/ఎంపిటి) గుర్తింపు పొందిన సంస్థ, విశ్వవిద్యాలయం నుండి పొంది ఉండాలన్నారు. అర్హత ఆసక్తి గల అభ్యర్థులు నేటి నుండి 25వ తేదీ సాయంత్రం ఐదు గంటల్లోగా పాడేరు పిఎంఆర్సి భవనంలో సమగ్ర శిక్ష కార్యాలయంలో అందజేయాలని సూచించారు.

## చింతూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా గురజాడ వెంకట అప్పారావు జయంతి



చింతూరు, సెప్టెంబర్, 21 ప్రభాతవార్త

స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలుగు విభాగం ఆధ్వర్యంలో గురజాడ వెంకట అప్పారావు జయంతిని ఘనంగా నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా. కె. రత్న మాణిక్యం తెలియజేసారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ గురజాడ అప్పారావు సాహితీ వేత్తగా మిగిలిపోలేదని,గొప్ప సంఘ సంస్కర్తగా నిలిచారని,గురజాడ తెలుగు భాష ఉన్నంత వరకు జీవించి ఉంటారని,ఆధునిక మహిళకు నిర్వచనం చెప్పిన వ్యక్తి మన “గురజాడ” అన్నారు. కళాశాల వైస్.ప్రిన్సిపాల్ ముల్లి శేఖర్ మాట్లాడుతూ గురజాడ వెంకట అప్పారావు రచనలను వివరిస్తూ ముఖ్యంగా కన్యాశుల్కం నాటకం ఆనాటి ప్రజలపై ఎలాంటి ప్రభావం చూపించిందో చక్కగా వివరించారు.తెలుగు విభాగాదిపతి కె. శ్రీదేవి మాట్లాడుతూ అనేక కష్టాలు పడి విద్యను ఎలా అభ్యసించారో,తన రచనల ద్వారా సామాజిక పరివర్తనకు ప్రయత్నించిన “మహాకవి” అన్నారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు జి. వెంకట్రావు,ఆర్. సిచ్. నాగేశ్వరరావు,డా. వై. పద్మ,కె.శకుంతల.జి.హారతి,ఎస్.అప్పనమ్మ,కె. శైలజ,కె.శ్రీలక్ష్మి, ఆర్. మౌనిక, జి.సాయికుమార్,పి. అలివేలు, ప్రకాష్, శ్రీనివాస రావు,సుభద్ర అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.


## పంచాయితీల్లో పారిశుధ్య పనులు మెరుగుకు మహర్దశ



మాకవరపాలెం సెప్టెంబర్, 21 ప్రభాతవార్త

మాకవరపాలెం మండలంలో ప్రతి పంచాయతీలో ఎప్పటినుంచో పూడుకుపోయిన మురికి కాలువల్లో పేరుకుపోయిన పూడికతీత కార్యక్రమం చేపట్టారు. దీనిలో భాగంగా మూడు రోజులుగా మండలంలోని ప్రతి పంచాయతీలో గత కొన్ని సంవత్సరాలుగా మురికి కాలువల్లో పూడుకుపోయిన చెత్తాచెదారం వాహనాల సహాయంతో తరలిస్తున్నారు. భీమ బోయిన పాలెం సర్పంచ్ రుత్తల నందకిషోర్ ఆధ్వర్యంలో చింతలూరు వెళ్లే ఇరువైపులా భారీ స్థాయిలో కూరుకుపోయిన మట్టి చెత్తాచెదారాన్ని ప్రోక్లైన్ టాక్టర్లు సహాయంతో తీసి దూర ప్రాంతాలకు తరలిస్తున్నారు. అదేవిధంగా కోడూరు గిడుతూరు మాకవరపాలెం బూరుగుపాలెం తదితర గ్రామాలలో పరిశుద్ధ కార్యక్రమాలు కుమ్మరంగా చేపట్టారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లోని అన్ని పంచాయతీలకు ఒక్కసారిగా 15వ ఆర్థిక నిధులు విడుదల చేశారు. దీంతో గత కొన్ని సంవత్సరాలుగా పంచాయతీల్లో మరుగున పడిన పారిశుధ్య పనులు ఒక్కసారిగా ప్రారంభించారు.

## ఆడపిల్లలకు వరం. సుకన్య సమృద్ధి యోజన పథకం



చింతూరు, సెప్టెంబర్, 21 ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వం రూపొందించిన సుకన్య సమృద్ధి యోజన పథకం బాలికా అభ్యున్నతికి ఎంతగానో సహాయపడగలదని రాజమండ్రి తపాలా సూపరిండెంట్ కే. శేషారావు పేర్కొన్నారు . చింతూరు తపాలా కార్యాలయాన్ని సందర్శించిన ఆయన సబ్ డివిజన్ స్థాయి అధికారులతో తపాలా శాఖ పనితీరుపై సమీక్ష నిర్వహించారు. గ్రామాలలో బాలికలకు తగినంత ప్రోత్సాహం లేకపోవడం వలన విద్యలో రాణించలేకపోతున్నారని, ఇందుకు ఆర్థిక ఇబ్బందులు కూడా ఒక కారణంగా పేర్కొన్నారు. ఒకటి నుండి పది సంవత్సరాల వయసులోపు బాలికలకు సుకన్య సమృద్ధి యోజన పథకం లో పొదుపు చేయడం వారి భవిష్యత్తు అవసరాలకు ఎంతగానో సహాయ పడుతుందనీ... గ్రామీణ తపాల సిబ్బంది పొదుపు ఖాతాలు పెరిగేందుకు మరింత కృషి చేయాలి అన్నారు .తపాలా శాఖ ఆధ్వర్యంలో ఎన్నో ప్రజోపయోగపథకాలను రూపొందించామని... వాటిని గ్రామస్థాయిలో ప్రజలకు తెలియ పర్చి ఆయా పథకాల్లో చేర్చడం ద్వారా గ్రామీణులు తమ ఆర్థిక స్థితిని పెంచుకోవచ్చు అన్నారు. అనంతరం చింతూరు సబ్ డివిజన్ పరిధిలోని గొడ్లగూడం బ్రాంచ్ పోస్ట్ ఆఫీస్ ను సూపరిడెంట్ తనిఖీ చేశారు గిరిజన ప్రాంతాల్లో ప్రజలకు మరింత చేరువ అయ్యేందుకు తపాలా సిబ్బంది కృషి చేయాలన్నారు. కార్యక్రమం లో చింతూరు సబ్ డివిజన్ ఇన్స్పెక్టర్ అబ్దుల్, యంవో లు బి. కృష్ణ, కృష్ణా ర్జున రావు, అభిచర్ల ఏబీపీయం అల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## పెసా గ్రామసభ ఎన్నికల్లో యువత భాగస్వామ్యం: ఐటిడిఏ పీవో అభిషేక్



పాడేరు, సెప్టెంబర్, 21, ప్రభాతవార్త

2024 %–% గ్రామస్థాయి యువతను ప్రోత్సహించేందుకు, నేచర్ క్రియాశీల స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ ఎస్. వికాస్ బాలరాజు, ఐటిడిఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ అభిషేక్‌ను శనివారం కలిశారు. ఈ నెల 24 నుండి అక్టోబర్ 8 వ తేదీ వరకు జరగనున్న పెసా గ్రామసభ ఎన్నికల్లో యువతకు నాయకత్వ లక్షణాలపై అవగాహన కల్పించేందుకు శిక్షణల నిర్వహణకు వారి సంస్థ కట్టుబడిందన్నారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ పీవో అభిషేక్ పెసా గ్రామసభకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. నేచర్ సంస్థ సిబ్బంది సుభాష్, గౌరీ శంకర్ పట్నాయక్, పద్మ, శాంతి, శైలజ, రవి, అద్దు, కృష్ణ మేరువ ప్రసాద్ హాజరయ్యారు. ఈ కార్యక్రమం ద్వారా యువతను చైతన్యవంతులుగా మారుస్తూ వారు తమ ప్రాతినిధ్యాన్ని పొందేందుకు అవకాశం కల్పించడం ద్వారా సమాజంలో ప్రాముఖ్యత సృష్టించనుంది.

## ఓపెన్ స్కూల్‌పై అవగాహన కార్యక్రమం ర్యాలీ



రాజవొమ్మంగి సెప్టెంబర్, 21, ప్రభాతవార్త

రాజవొమ్మంగి మండల విద్యాశాఖ కార్యాలయంలో శనివారం జరిగిన ఉపాధ్యాయులు సమావేశంలో ఆంధ్రప్రదేశ్ ఓపెన్ స్కూల్ విధానంపై యం.ఇ. ఓ లు కె.వి .వి. సత్యనారాయణదొర, టి.సూరయ్యరెడ్డి అవగాహనను కల్పించారు. ఈసందర్భంగా యం.ఇ. ఓ కె.వి.వి. సత్యనారాయణ దొర మాట్లాడుతూ బడిమాని వేసిన వారికి ఓపెన్ స్కూల్ ఒక వరమని అన్నారు. 14 సం. నిండిన వారు పదోతరగతి పరీక్షలను వ్రాయవచ్చునని అన్నారు. ఇంటర్ రెండు సంవత్సరాలు పరీక్షలు ఒకేసారి వ్రాసే అవకాశం ఉందని తెలిపారు. మండలంలో నాలుగు ఓపెన్ స్కూల్ అడ్మిషన్ కేంద్రాలు ఉన్నాయని అన్నారు. లాగరాయి, రాజవొమ్మంగి ఏ. పి.ఆర్, రాజవొమ్మంగి ఆశ్రమ స్కూల్, బోర్నగూడెం ఆశ్రమోన్నత పాఠశాల లో పరీక్షలు వ్రాసే వారు నిర్ణీత ఫీజు చెల్లించి చేరవచ్చునని అన్నారు. సచివాలయ సిబ్బంది కూడా గ్రామాల్లో అవగాహన కల్పించాలని సత్యనారాయణదొర తెలిపారు. అనంతరం ర్యాలీని నిర్వహించారు. ఈకార్యక్రమంలో యం.ఇ. ఓ లు కె.వి.వి.సత్యనారాయణదొర, టి.సూరయ్యరెడ్డి, కోఆర్డినేటర్లు బొడారపు కృష్ణ,అడపా వీరబాబు, శివకృష్ణ, ఉపాధ్యాయులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఇది హిందువుల మనోభావాన్ని దెబ్బతీయటమే...!

### తితిదే లడ్డు కల్తీపై మాజీ సీఎం జగన్ దిష్టిబొమ్మ దగ్ధం



కొయ్యూరు, సెప్టెంబర్, 21, ప్రభాతవార్త

హిందువులు ఎంతో పవిత్రంగా భావించే తిరుమల తిరుపతి దేవస్థానంలోని లడ్డు ప్రసాదాన్ని కల్తీ చేయడం, హిందువుల మనోభావాన్ని దెబ్బతీయటమేనని పలువురు కూటమి నేతలు అభిప్రాయపడ్డారు. శనివారం మండల కేంద్రంలో కూటమి నేతలు తోట దొరబాబు, మేడిబోయిన చక్రరావు, మేడిబోయిన సత్తిబాబు, మాకాడ బూర్గులయ్య, అనిశెట్టి నాగేశ్వరరావు, గాలి దేవుడు, జిలకర్ర శ్రీను, మాణిక్యం, వజ్రపు వెంకటరమణ తదితరుల ఆధ్వర్యంలో మాజీ సీఎం జగన్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా జగన్ డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేసారు.

## సముద్రాన్ని కలుషితం కాకుండా చూడాలి

### ఘనంగా సాగర్ స్వచ్ఛ పరిశుభ్రత దినోత్సవం



నక్కపల్లి, సెప్టెంబర్, 21, ప్రభాతవార్త

సముద్రాని కలుషితం కాకుండా చూడాలని,అది ప్రతి ఒక్కరి బాధ్యత అని ఇన్ కాయిస్ సంస్థ ప్రతినిధి జగదీష్ అన్నరు. అంతర్జాతీయ తీర పరిశుభ్రత దినోత్సవం స్వచ్ఛ భారత్ లో భాగంగా స్వచ్ఛ సాగర్ సురక్ష సాగర్ కార్య క్రమం రాజయ్య పేట బీచ్ లో మత్స్య కార సంక్షేమ సమితి, ఇన్ కాయిస్,హైదరాబాద్ సంస్థ, జాతీయ మత్స్యకార సంఘం సంయుక్తంగా నిర్వహించారు.. సమాజం, పరిశ్రమలు, ప్రభుత్వ సంస్థలు, మరియు శాస్త్రీయ సమాజానికి సమాచారం మరియు సలహా సేవలు క్రమబద్ధమైన మరియు కేంద్రీకృత పరిశోధనల ద్వారా నిరంతరం సముద్ర పరిశీలనలు మరియు స్థిరమైన మెరుగుల ద్వారా సముద్ర మోడలింగ్ మార్పు చేయడమే ముఖ్యమన్నారు. ఈ కార్యక్రమంలో మెరైన్ పోలీస్ స్టేషన్ సిఐ నారీ మని,ఎస్సై రత్న సేకర్ గ్రామ సర్పంచ్ పిక్కి అప్పలనర్స, నక్కపల్లి జెడ్పిటిసి గోసల కాసులమ్మ,ఎంపిటిసి పిక్కి సత్తియ్య,సొసైటి అధ్యక్షులు పిక్కి కోదండరావు, ఎంఎస్ఎస్ మెంబర్ ప్రసాద్ ,మత్స్య కార సంక్షేమ సమితి సభ్యులు,జాతీయ మత్స్యకార సంఘం మండల అధ్యక్షులు వాసుపల్లి శివ, మత్స్యకార నాయకులు గోసల తాతారావు,పిక్కి రాంబాబు,పిక్కి గంగరాజు,ఎం.రాంబాబు, సిరిపల్లి అప్పలరాజు,పిక్కి బుజ్జి గ్రామ పెద్దలు, గ్రామస్తులు, ఏపీ ఫిషరీస్ డెవలప్మెంట్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నయ్యపాలెంలో మంచి ప్రభుత్వ కార్యక్రమం



రాజవొమ్మంగి సెప్టెంబర్, 21, ప్రభాతవార్త

శనివారం జడ్డంగి పంచాయతీ చిన్నయ్యపాలెం గ్రామంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికీ కరపత్రాలు పంపిణీ చేసి స్టిక్కర్స్.ను అంటించి చంద్రబాబు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం 100 రోజుల్లో మనకు చేసిన పథకాలు మంచిని వివరించడం జరిగింది మన ఎమ్మెల్యే శిరీషదేవి, విజయ్ భాస్కర్ వారు చేస్తున్న ప్రభుత్వ కార్యక్రమాలతో పాటు వ్యక్తిగతంగా కూడా చేస్తున్న సేవా కార్యక్రమాలను వివరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు గణజాల తాతారావ్, సచివాలయ ఉద్యోగి గొల్లపల్లి తేజశ్రీ, మాజీ సర్పంచ్ కోపూరి రత్నం, ఛెక్కా పండుబాబు , రేలంగి శ్రీను, పూజారి సత్యవతి, దుక్కా అప్పయ్యమ్మ, గూడెం చిన్నాలమ్మ, బత్తుల లక్ష్మి, తెడ్ల లక్ష్మి, కొరకూటి చిన్నారావు, గూడెం చెల్లరావు, తంటికొండ కొండమ్మ , సాగిన చిన్నమ్ములు, కొరకూటి రెడ్డబ్బాయి పాల్గొన్నారు.

## రమణయ్య పేటలో టిడిపి ఇంటింటికీ ఇది మంచి ప్రభుత్వం



నక్కపల్లి, సెప్టెంబర్, 21, ప్రభాతవార్త

ఇది మంచి ప్రభుత్వం 100 రోజుల పాలనలో చంద్రబాబు ప్రతిభ అంటూ ఇంటింటికి టిడిపి నాయకులు మండలంలోని అన్ని గ్రామాల్లో శనివారం ఘనంగా ప్రచారం నిర్వహించారు. రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనితమ్మ నాయకత్వంలో టిడిపి మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ ఆధ్వర్యంలో ఆయా గ్రామాల పార్టీ శ్రేణులు అధికారులతో కలిసి చేసిన అభివృద్ధి కార్యక్రమాలను తెలియజేస్తూ గోడపై స్టిక్కర్లు అంటించి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కర్రి ఆంజనేయులు, అప్పారావు, వైబోయిన రమణ, వెలగా శ్రీనివాసరావు సాదిరెడ్డి రమేష్, కార్యదర్శి సిబ్బంది ఉన్నారు.

## నాలుగు పంచాయితీల్లో రెండోరోజు ఇది మంచి ప్రభుత్వం..

## డిప్యూటీ కలెక్టర్ ఈ జాన్ రాజు



రాజవొమ్మంగి సెప్టెంబర్, 21, ప్రభాతవార్త


శనివారం రెండో రోజు నాలుగు పంచాయితీల్లో జరిగిన కార్యక్రమాల్లో.డిప్యూటీ కలెక్టర్, మండల ప్రత్యేకాధికారి ఈ.జాన్ రాజు పాల్గొన్నారు. బడదనాంపల్లి, తంటికొండ, జడ్డంగి( చైతన్య నగర్), చెరువుకొమ్ముపాలెం పంచాయతీలో ఇంటి ఇంటికి తిరిగి ప్రభుత్వ ఏర్పడి 100 రోజులు పూర్తి చేసిన పనులపై వివరించారు. ఇప్పటి వరకూ చేసిన అభివృద్ధి పనులను తెలిపారు... ఈ కార్యక్రమంలో ఇ.జాన్ రాజు, సి.డి.పి.ఓ ఎల్ దేవమణి, నోడల్ ఆఫీసర్లు, సచివాలయ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు

## పోషణ్ అభియాన్, మిషన్ వాత్సల్య పథకాల పోస్టుల మౌఖిక పరీక్ష వాయిదా : ఐసిడిఎస్ పిడి సూర్య లక్ష్మి

పాడేరు, సెప్టెంబర్, 21, ప్రభాతవార్త

కలెక్టర్ జిల్లా మేజిస్ట్రేట్ వారి ఆదేశానుసారం జిల్లా మహిళా శిశు సంక్షేమ సాధికారిత అధికారిణి కార్యాలయం వారి నోటిఫికేషన్ నెం. 286/ఎ 1/2023, తేదీ.04.11.2023 ద్వారా మిషన్ వాత్సల్య స్కీమ్ నందు డీ సి పి యు క్రింద మంజూరైన డీ సి పి ఓ,ప్రొటెక్షన్ ఆఫీసర్,( ఎల్ సి) ప్రొటెక్షన్ ఆఫీసర్(ఎం ఐ సి) లీగల్ సెల్ ప్రొహిబిషన్ ఆఫీసర్,కౌన్సిలర్,సోడల్ వర్కర్స్,అకౌంటెంట్,డేటా అనాలసిస్ట్,అసిస్టెంట్ కం డీ ఈ ఓ ఔట్ రీచ్ వర్కర్స్ పోష్టులు మరియు ఎస్ ఎస్ ఎ క్రింద మంజూరైన మేనేజర్, కోఆర్డినేటర్ సోషల్ వర్కర్ కం ఎర్లీ చైల్డ్ హుడ్ ఎద్యుకెటర్,నర్సు, ఆయాస్ మరియు చౌకీదర్ పోష్టులకు ఈ నెల 21న జరుగవలసిన ఇంటర్వ్యూలు తాత్కాలికంగా వాయిదా వేయడం ఝరిగిందని ఆ శాఖ పిడి ఎన్. సూర్యలక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు. అదేవిధంగా పొదన్ అభియాన్ స్కీమ్ క్రింద మంజూరైన జిల్లా కోఆర్డి నేటర్ జిల్లా ప్రాజెక్టు అసిస్టెంట్ మరియు బ్లాక్ కో అర్డి నేటర్ పోష్టులకు ఈ నెల 23న జరుగవలసిన ఇంటర్వ్యూలు కూడా తాత్కాలికంగా వాయిదా వేయబడిందని ఆమె తెలిపారు. పై పోష్టులకు ధరఖాస్తు చేసుకున్న అభ్యర్ధుల పూర్తి వివరముల (అర్హులు మరియు అనర్హుల) జాబితాను తగు సమాచార నిమిత్తం డిస్ట్రిక్ట్ వెబ్ సైటు నందు పొందుపరచడమైనది. సదరు జాబితాను జిల్లా కలెక్టర్ వారి కార్యాలయం, సబ్– కలెక్టర్ వారి కార్యాలయం మరియు జిల్లా మహిళా మరియు శిశు సంక్షేమ మరియు సాధికారిత అధికారిణి వారి కార్యాలయముల నోటీస్ బోర్డు నందు అతికించడం జరిగిందనీ అభ్యర్ధుల యొక్క విద్యార్హత ఉత్తీర్ణతశ్రేణి మరియు పనిచేసిన అనుభవంలను పరిగణనలోకి తీసుకొని, మెరిట్ ఆధారంగా 1:3 నిష్పత్తిలో అభ్యర్ధులను ఇంటర్వ్యూకు పిలవడమైనది. సదరు జాబితానందు పేర్కొనిన వివరములను పరిశీలించి, అభ్యంతరములు ఉన్నచో సంబందిత ఆధారాలతో (ఒరిజినల్ సర్టిఫికెట్స్ తో) ఈ నెల 25 వ తేదీ సాయంత్రం 5.00 గంటల లోపు జిల్లా మహిళా మరియు శిశు సంక్షేమ మరియు సాధికారిత అధికారిణి వారి కార్యాలయం, తలారిసింగి, పాడేరు, అల్లూరి సీతా జిల్లా నందు సమర్పించి, సందేహాలను నివృత్తి చేసుకోవలెనని పిడి వివరించారు.

## బోర్నగూడెంలో మండలస్థాయి ఆటల పోటీలు ప్రారంభం




రాజవొమ్మంగి సెప్టెంబర్, 21, ప్రభాతవార్త

చేరుకుంపాలెం పంచాయితీ బోర్నగూడెం ఆశ్రమోన్నత పాఠశాలలో శనివారం మండల స్థాయి ఆటలు పోటీలు ప్రారంభమైనాయి. ప్రధానోపాధ్యాయులు రమేష్ బాబు అధ్యక్షతన స్కూల్.గేమ్స్ ఫెడరేషన్ పోటీలను మండల విద్యాధికారులు.కె.వి.వి సత్యనారాయణ దొర, టి.సూరయ్యరెడ్డి లు ప్రారంభించారు. మండలంలో గల అన్ని యాజమాన్య పాఠశాలలకు చెందిన 300 మంది విద్యార్ధినీ, విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొంటారని పి.డి.ధర్మరాజు తెలిపారు. ఈపోటీ ల్లో ఎన్నికైన విద్యార్థులు ఈనెల 23 నుండి 27 తేదీ వరకూ రంపచోడవరం లో జరిగే డివిజన్ స్థాయి పోటీల్లో పాల్గొంటారని పి.డి ధర్మరాజు వెల్లడించారు..ఈకార్యక్రమంలో హెచ్.యం.రమేష్ బాబు, యం.ఇ. ఓ లు కె.వి.వి.సత్యనారాయణ దొర, టి.సూరయ్యరెడ్డి, పి.డి ధర్మరాజు, అన్ని పాఠశాలలు పి.ఇ. టి.లు, పి.డి.లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## స్వచ్ఛతా హి సేవ కార్యక్రమంలో 2వ వార్డ్ కార్పొరేటర్ గాడు చిన్న కుమారి లక్ష్మి

### జోనల్ కమిషనర్ ప్రేమ ప్రసన్న వాణి





భీమునిపట్నం సెప్టెంబర్, 21 ప్రభాతవార్త

స్వచ్ఛతాహి సేవ 2024 కార్యక్రమంలో భాగంగా శనివారం 2వ వార్డు సత్యనారాయణపేటలో వార్డు కార్పొరేటర్, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ శ్రీ శ్రీమతి గాడు చిన్నికుమారి లక్ష్మి, భీమిలి జోనల్ కమీషనర్ ప్రేమ ప్రసన్న వాణి ల ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రజలందరూ ఈ కార్యక్రమం లో భాగస్వాములు కావాలని పరిసరాల పరిశుభ్రతే ఆరోగ్యానికి శ్రీరామరక్ష అని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం సీనియర్ నాయకులు శ్రీ గాడు అప్పలనాయుడు , వార్డు అధ్యక్షులు బడిగింటి నీలకంఠం , సెక్రటరీ పిట్టా వెంకట్రావు, జగన్నాధ గణేష్ రెడ్డి, చోడిపిల్లి సాయి జై శంకర్, వార్డు జనసేన అధ్యక్షులు నీలాపు శంకర్ రెడ్డి, పూతి రవి, చెట్ల గురుమూర్తి రెడ్డి, చిల్ల ఎర్రయ్య రెడ్డి, చిల్ల అప్పలరెడ్డి సార్, సరగడ గోపిరెడ్డి, జీరు ఈశ్వర్రావు, చిల్ల మణిరెడ్డి, దుంప శంకర్రావు, రిక్క సత్యవతి, నాళం నాగేశ్వర్రావు, చికెన్ సెంటర్ రాజు, జోగ సన్యాసిరావు, అలబాని కన్నా, ఊడికల సంతోష్,రాజు, ఎర్రిబాబు, రిక్క లక్ష్మణరావు, చేట్ల వెంకట్రావు, సచివాలయ సిబ్బంది, ద్వాక్రా మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో చురుగ్గా ' ఇది మంచి ప్రభుత్వం'



**కొయ్యూరు, సెప్టెంబర్, 21, ప్రభాతవార్త**

మండలంలోని పలు గ్రామాలలో స్థానిక కూటమి ప్రభుత్వ నేతలు, స్థానిక సచివాలయ సిబ్బందితో కలిసి 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమాలను చురుగ్గా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా శనివారం మండలంలోని డౌనూరులో టిడిపి నేత బోనంగి సత్య, పంచాయతీ కార్యదర్శి రేష్మ, సచివాలయ సిబ్బంది, అలాగే ఆడాకులలో సర్పంచ్ కురుపల్లి అప్పారావు, ఉప సర్పంచ్ కూనిశెట్టి రాంబాబు, అలాగే కొయ్యూరులో టిడిపి నేత సర్పంచ్ మాకాడ బాలరాజు, తోట దొరబాబు, బిజెపి నేత మేడిబోయిన చక్రరావు, మేడిబోయిన సత్తిబాబు, గాలి దేవుడు, ఏవో ఉమాదేవి, అలాగే పంచాయతీ కార్యదర్శి, సిబ్బంది, కొండ గోకిరిలో టిడిపి మహిళా నేత ఏలూరి రత్నం, సచివాలయ సిబ్బంది ఆధ్వర్యంలో, మరియు చింతలపూడిలో టిడిపి నేతలు కొర్రా రామమూర్తి, కొర్రు పుల్లయ్య, సచివాలయ సిబ్బంది అలాగే బట్టపనుకులలో టిడిపి నేతలు ఎస్.కోటేశ్వరరావు, ఉలం జయశ్రీ ఆధ్వర్యంలోనూ, నడింపాలెం లో సూపర్ సర్పంచ్ పనసల రాము, జంప వెంకటరమణ, మహిళా కార్యకర్త గాం రమాదేవి, నరేష్, రమణమూర్తి, రమేష్, గాంధీ, రాము, నూకరాజు తదితరుల ఆధ్వర్యంలో, బాలారంలో మాజీ జెడ్పిటిసి గాడి శ్రీరామ్మూర్తి తదితర టిడిపి శ్రేణులు, సచివాలయ సిబ్బంది ఆధ్వర్యంలో 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమాన్ని ఆడంబరంగా నిర్వహించారు.

## వందరోజుల పాలనలో ఒరగబెట్టిందేమిటో...?

కొయ్యూరు ఎంపిపి బడుగు రమేష్ ధ్వజం

**కొయ్యూరు, సెప్టెంబర్, 21, ప్రభాతవార్త**



సూపర్ సిక్స్,సూపర్ సెవెన్ అంటూ అబద్దపు హామీలతో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం వందరోజుల పాలనలో ఒరగబెట్టిందేమిటో? చెప్పాలని ఎంపీపీ బడుగు రమేష్ నిలదీశారు. శనివారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ – ఇచ్చిన హామీలను అమలు చేయకుండ గత ప్రభుత్వంపై బురదజల్లడం విడ్డూరంగా ఉందన్నారు. గత ఎన్నికల ప్రచారంలో ప్రస్తుత సీఎం చంద్రబాబు ఉచిత పంట బీమా అని ,నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి, సంవత్సరానికి లక్ష ఉద్యోగాలు, విద్యుత్, డీజిల్ పెట్రోల్ రేట్లు తగ్గింపు, అద్దంలాంటి రోడ్లు,ఉచిత ఇసుక,మెగా డీఎస్సీ అని అబద్ధపు హామీలిచ్చి గద్దెనెక్కారన్నారు. ప్రభుత్వ స్కూల్స్,ఆస్పత్రులు, వ్యవసాయ రంగాలను నిర్వీర్యం చేయడమే కాకుండా అధికారం చేపట్టిన నుండి ఇప్పటివరకు శాంతి భద్రతలను కాపాడడంలో చంద్రబాబు, పవన్ కళ్యాణ్ విఫలమయ్యారని ఎద్దేవా చేశారు. పైగా తమది మంచి ప్రభుత్వం అంటూ గ్రామ సచివాలయ సిబ్బందిని ఇంటింటికి వెళ్లి స్టిక్కర్లు అతికించమనడం విడ్డూరంగా ఉందన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే వాలంటీర్లకు నెలకు రూ.10వేలు ఇస్తానని హామీ ఇచ్చి, ఇప్పటివరకు వారిని పట్టించుకోకపోవడం మోసంకాదా? అని ప్రశ్నించారు. చంద్రబాబు ఆయన బృందం ఎన్నికల ప్రచారంలో ఎక్కడైనా పిల్లల కనిపిస్తే చాలు నీకు రూ.15 వేలు అంటూ, కనిపించిన ప్రతి మహిళకు నీకు రూ.18వేలు అంటూ మీకు సంతోషమా అని అడిగేవారని గుర్తు చేశారు. పెట్టుబడి సాయం రూ.20వేలు ఇస్తానని రైతులకు హామీ ఇచ్చి ఇంతవరకు ఇవ్వక పోవడంతో రైతులు రోడ్డున పడ్డారని కొయ్యూరు ఎంపిపి బడుగు రమేష్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇది మంచి ప్రభుత్వమా? అని ఆయన ప్రశ్నించారు.

## యోగాసనాలు సంపూర్ణ ఆరోగ్యానికి దోహదం: ఐటిడి ఏపిఓవి అభిషేక్

**పాడేరు, సెప్టెంబర్, 21, ప్రభాతవార్త**



యోగాసనాలు సంపూర్ణ ఆరోగ్యానికి దోహద పడతాయని ఐటిడి ఏ ప్రాజెక్టు అధికారి వి. అభిషేక్ అన్నారు. యోగా చేయడం వలన మానసికంగా, శారీరకంగా ధృడంగా ఉంటామని, వ్యాదులను నివారిస్తుందని పేర్కొన్నారు. గతనెల 31 నుండి ఈనెల 21 వ తేదీ వరకు స్థానిక తలారిసింగి ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాల మైదానంలో హుకుంపేట, పాడేరు, జి.మాడుగుల మండలాలకు చెందిన పి. ఇ.టిలకు, పి.డిలకు యోగాసనాల శిక్షణ అందించారు. ఐటిడిఏ సమావేశ మందిరంలో శనివారం నిర్వహించిన ముగింపు కార్యక్రమానికి ఐటిడిఏ పి. ఓ వి. అభిషేక్ ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. చింతపల్లి, కొయ్యూరు మండలాల వ్యాయామ ఉపాధ్యాయులకు చింతపల్లిలోను, అరకువ్యాలీ, అనంతగి, డుంబ్రిగుడ, పెదబయలు, ముంచంగిపుట్టు మండలాల ఉపాధ్యాయులకు యోగా శిక్షణ అందిస్తామన్నారు. సహాయ గిరిజన సంక్షేమాధికారి ఎల్. రజని మాట్లాడుతూ పి. ఓ వారి ఆదేశాల మేరకు యోగా శిక్షణా తరగతులు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ రోజుతో యోగాసనాలు ముగించకుండా కొనసాగించి, విద్యార్థులకు యోగాపై ఆసక్తిని పెంచాలన్నారు. ఆశ్రమ పాఠశాలలో ఉదయం ఐదు గంటలకే వ్యాయామ కార్యక్రమాలు ప్రారంభిస్తారన్నారు. యోగా సాధన చేయిండం వలన అలవడాయన్నారు. విద్యార్థులకు మంచి నడవడిక క్రమశిక్షణ అలవాడుతుందన్నారు. అనంతరం యోగా గురు పతంజలి శ్రీనివాసును, సహాయ గిరిజన సంక్షేమ అధికారి రజని ని వ్యాయామ ఉపాధ్యాయులు శాలువాలు కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో తలారిసింగి ఆ శ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామారావు, వ్యాయామ పిడిలు సింహచలం, రాజబాబు, పలువురు పిడిలు, వ్యాయామ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## వీధి రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన

**డుంబ్రిగుడ రూరల్ సెప్టెంబర్, 21, ప్రభాతవార్త**





సొవ్వా పంచాయతీ మాలివలస గ్రామంలో వీధి రోడ్డు నిర్మాణానికి శనివారం ఈశ్వరి ఎంపీపీ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గిరిజన గ్రామాల్లో వీధి రోడ్డు లేక వర్షాలతో వీధులన్నీ చిత్తడిగా మారాల్సిన దుస్థితి ఏర్పడేదని చెప్పారు. మురుగునీరు నిల్వతో వీధులలో దోమలు వృద్ధి చెంది వ్యాధుల బారిన గిరిజనులు పడాల్సిన పరిస్థితి నెలకొనేదని చెప్పారు. సీసీ రోడ్ల నిర్మాణాలకు ఊపు రావడంతో సొవ్వా పంచాయతీ పరిధిలో 10గ్రామాల్లో 1.20కోట్ల నిధులతో వీధి రోడ్ల నిర్మాణాలకు చర్యలు చేపట్టామన్నారు. దీన్ని గిరిజనులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచి సొయిత, ఎంపీటీసీ సభ్యుడు దేవదాసు, నాయకులు సింహాచలం, అశోక్, నర్సింగరావు, ఏఈఈ అజయ్, సర్పంచ్ సోయిత, వైసిపి సీనియర్ నాయకులు బాకా సింహచలం, అశోక్ కుమార్, సోషల్ మీడియా కన్వీనర్ నరసింహారావు, ఇంజనీరింగ్ అసిస్టెంట్ గోపాల్ కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## తియ్యగెడ్డ గ్రామంలో వైద్య శిబిరం



**పాడేరు, సెప్టెంబర్, 21, ప్రభాతవార్త**

అల్లూరి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. జమాల్ బాషా మరియు జిల్లా మలేరియా అధికారిణి యం. తులసి అదేశాలమేరకు ఈరోజు ప్రాధమిక ఆరోగ్య కేంద్రం మినుములూరు పరిధి తియ్యగెడ్డ గ్రామంలో వైద్య శిబిరం నిర్వహించడం జరిగిగిందని ఆరోగ్య విస్తరణ అధికారి గుల్లేలి సింహాద్రి తెలిపారు. ఇటీవల నమోదైన 3 మలేరియా కేసులను దృష్టిలో ఉంచుకుని తియ్యగెడ్డ గ్రామంలో ఐ.ఎస్.ఎస్ స్ప్రెయింగ్, ఫోకల్ స్ప్రెయింగ్ మరియు ఏంటిలార్వాల్ ఆపరేషన్స్ నిర్వహించమని సబ్ యూనిట్ అధికారి బి ధనుంజయ్ ను ఆదేశించడంతో శనివారం గ్రామంలోని సంబంధిత వైద్య సిబ్బంది , ఆశా కార్యకర్త ఆధ్వర్యంలో అన్ని ఇండ్లలో ఐ.ఎస్.ఎస్ స్ప్రెయింగ్, ఫోకల్ స్ప్రెయింగ్ మరియు ఏంటిలార్వాల్ ఆపరేషన్స్ నిర్వహించడం జరిగింది గ్రామంలో ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించి 28 మందికి అనుమానిత రక్తనమూనాలు సేకరించడం జరిగింది. జ్వర లక్షణాలు గల 5 మందికి ఆర్.డి.టి నిర్వహించగా సాధారణ జ్వరాలుగా గుర్తించి మందులను అందించడం జరిగింది. గ్రామంలో మలేరియా, డెంగ్యూ, డయేరియా ఇతర వ్యాధులు ప్రభలినపుడు వెంటనే వైద్య సిబ్బందికి తెలియజేయాలని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, కాచి చల్లార్చిన నీటినే త్రాగాలని, దోమతెరలను వాడాలని గ్రామస్తులకు సూచించారు. ఈ వైద్య శిబిరంలో ఆరోగ్య విస్తరణ ఆఫీకారి గుల్లేలి సింహాద్రి, సబ్ యూనిట్ అధికారి బి ధనుంజయ్, యం.టి.ఎస్ కె ప్రసాద్, , వైద్య సిబ్బంది కె.వి.వి.ఆర్ కె మూర్తి, కె భీమన్న దొర మరియు ఆశా కార్యకర్త పాల్గున్నారు.

## శ్రమదానంతో పరిశుభ్రతను నిర్వహించాలి

**డుంబ్రిగుడ రూరల్ సెప్టెంబర్, 21, ప్రభాతవాం**



:గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో ప్రతి మూడో వారంలో శ్రమదానంతో పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించాలని టి దబ్ల్యూ ఓ మల్లికార్జునరావు తెలిపారు. శనివారమైన స్థానికు విలేకరులతో మాట్లాడుతూ పాడేరు ఐటీడీఏ పీఒ అభిషేక్ ఆదేశాల మేరకు ఆశ్రమ పాఠశాలల్లో శ్రమదానంతో పరిసరాలను శుభ్రం చేయించే బాధ్యత యాజమాన్యం చూసుకోవాలన్నారు. మధ్యాహ్న భోజనం అనంతరం 1:30గంటల గంటల నుంచి సాయంత్రం వరకు పాఠశాల పరిసరాల ప్రాంగణంలో శుభ్రం చేయాల్సి ఉంటుందని, ఆయాలు మరుగుదొడ్ల శుభ్రత, వంట వర్కర్లు వంట పాత్రల శుభ్రం చేయాలని, ఆయా కార్యక్రమాల నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

## ప్రజా పోరాటలతోనే ఏజెన్సీ ప్రాంతాల్లో అభివృద్ధి

**పాడేరు, సెప్టెంబర్, 21, ప్రభాతవార్త**





ఏజెన్సీ ప్రాంతాల్లో ప్రజా పోరాటలతోనే అభివృధి సాధ్యమని సి.పి.ఎం పార్టీ జిల్లా కార్యదర్శి పి అప్పల నరస అన్నారు. పాడేరు సి.పి ఎం పార్టీ జిల్లా కార్యాలయం లో పాడేరు జోనల్ వర్క్ షాప్ అనంతరం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎల్.సుందరరావు, ఎస్. హైమ వతి, మండల నాయకులు డి.బొజ్జన్న తో కలిసి విలేఖర్ల సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి పి అప్పల నరస మాట్లాడుతూ పార్టీ శాఖ, మండల,జిల్లా మహాసభల షెడ్యూల్లు ను ప్రకటించారు. అక్టోబర్ 25 నాటికి మండల, శాఖ కమిటీ మహాభాలు పూర్తి చేసుకొని డిసెంబర్2నుండి 5 వ తేదీవరకు పాడేరు లో పార్టీ జిల్లా మహాసభ నిర్వహిస్తామని తెలిపారు. ఏజెన్సీ ప్రాంతాల్లో నెలకొన్న స్థానిక సమస్యలు పరిష్కారానికి ప్రజా పోరాటాలు ఉదృతం చేస్తామని చెప్పారు. వైసిపి నేతలను ఎంఎల్ఏ,ఎంపీ గా ఆదివాసీలు ఎన్నుకుంటే శాసన సభ సమావేశాన్ని బోయ్ కట్ చేయడం వల్ల ఆదివాసీ తెగల సమస్యలపై ప్రాతినిధ్యం లేకుండా పోయిందని అన్నారు. 100 రోజుల నూతన ప్రభుత్వం పాలన మిశ్రమంగా ఉందని సుపర్ సిక్స్ అమలు చేయడం లో ఆదివాసీ తెగలకు ఇచ్చిన జి. ఓ నెంబరు 3 రిజర్వేషన్ పునరుద్దరణ పై ముఖ్యమంత్రిగా మౌనం పాటించడం తో ప్రజల్లో అలజడి మొదలైందాని,ఇప్పటికీ ఆదివాసీ డిఎస్సీ పై ప్రభుత్వం ప్రకటించకపోవడం తో ఐ.సి డి.ఎస్ వంటి శాఖల్లో స్థానికేతరులకు ఉద్యోగ అవకాశాలు ఇస్తున్నారని అన్నారు. ఈ క్రమంలోనే ఏజెన్సీ ప్రాంతాల్లో ఉన్న సమస్యలపై సి.పి.ఎం పార్టీ విశేషమైన కృషి చేసిందని, ఎన్నికల్లో కూడ సి.పి ఎం పార్టీ నీ ఆదరించారని, ఏజెన్సీ ప్రాంతాల్లో సి.పి.ఎం పార్టీ రాజకీయ ప్రత్యామ్నాయ శక్తిగా ఎదుగుతుందని అన్నారు. పార్టీ జిల్లా మహాసభ నిర్వహణ సందర్భంగా ఆదివాసీ సంస్కృతి కళలు ప్రదర్శన తో పాటు డిసెంబర్ 4 న పాడేరు లో బహిరంగ సభ నిర్వహిస్తామనిలి, పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాస రావు తో పాటు జాతీయ నాయకులు పాల్గొంటారని తెలిపారు.


## జీవీఎంసీ క్రికెట్ జట్టు ఘన విజయం

**విశాఖపట్నం,సెప్టెంబర్, 21, ప్రభాతవార్త**



విశాఖ నగరం లో గల జింక్ మైదానంలో జరిగిన తొలి క్రికెట్ మ్యాచ్ లో జీవీఎంసీ జట్టు ఘనవిజయం సాధించిందని జీవీఎంసీ స్పోర్ట్స్ డైరెక్టర్ (ఇన్ చార్జ్) రాజు తెలిపారు. జింక్ మైదానంలో శనివారం జరిగిన వి.డి.సి.ఏ ఇన్స్టిట్యూషన్ పూల్ "సి" గ్రూప్ మ్యాచ్లో జీవీఎంసీ క్రికెట్ జట్టు నాలుగు వికెట్ల తేడాతో హెచ్.పి.సి.ఎల్ జట్టుపై ఘన విజయం సాధించిందని, మొదటిగా బ్యాటింగ్ చేసిన హెచ్ పి సిఎల్ జట్టు 18 ఓవర్లలో 117 పరుగులు చేసి ఆల్ అవుట్ కాగా, హెచ్.పి.సి.ఎల్ తరపున వివేక్ 41 పరుగులు చేశారని, జీవీఎంసీ తరపున త్రినాథ్ 3, సునంద 2, ప్రకాష్, సుబ్రహ్మణ్యం, అనిల్ తలోక ఒక వికెట్ సాధించారని, అనంతరం బ్యాటింగ్ కు దిగిన జీవీఎంసీ జట్టు 18.4 ఓవర్లలో కేవలం 6 వికెట్లు నష్టానికి 118 పరుగులతో ఘన విజయం సాధించిందని, జీవీఎంసీ తరపున నరేష్ 61 పరుగులు చేశారని, జీవీఎంసీ జట్టు విజయానికి ముఖ్య పాత్ర పోషించిన త్రినాథ్, సునంద, ల అద్భుతంగా బ్యాటింగ్ ప్రతిభ చూపిన నరేష్, జీవీఎంసీ క్రికెట్ జట్టు టీం మేనేజర్ సన్యాసిరావు(సన్నీ)లను జీవీఎంసీ కమిషనర్ డాక్టర్ పి.సంపత్ కుమార్, అదనపు కమిషనర్ డివి రమణమూర్తి అభినందించి మరిన్ని విజయాలు జివిఎంసికి అందించాలని వారిని ప్రోత్సహించడమైనదని స్పోర్ట్స్ డైరెక్టర్ తెలియజేశారు.

## విడివికె ఉత్పత్తులు చేయడానికి హాబ్‌లు ఏర్పాటు



**పాడేరు, సెప్టెంబర్, 21, ప్రభాతవార్త**

మూడు లేదా నాలుగు వన్ ధన్ వికాస కేంద్రాలను అనుసంధానం చేస్తూ విడివికె హబ్లను ఏర్పాటు చేస్తామని ఐటిడి ఏ పి ఓ వి. అభిషేక్ వెల్లడించారు. వెలుగు అధికారులు, ఎపిఎంలతో వన్ ధన్ వికాస కేంద్రాల నిర్వహణ, వన్ ధన్ వికాస కేంద్రాల సభ్యులకు అందించిన శిక్షణలు, ఉత్పత్తులు, భవన నిర్మాణాలు, మౌలిక యంత్ర పరికరాలపై శనివారం ఐటిడిఏ వీడియో కాన్ఫరెన్స్ హాలులో సమీక్షా సమావేశం నిర్వహించారు. భవనాలు, యంత్ర పరికరాలు ఉన్న విడివికెలు ఉత్పత్తులు ప్రారంభించాలని చెప్పారు. గిరిజన ఉత్పత్తుల సేకరణ కేంద్రాలలో ఇద్దరు సమన్వయకర్తలను నియమించి రికార్డులను సక్రమంగా నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశంలో ఐటిడి ఏ సహాయ ప్రాజెక్టు అధికారులు వి.ఎస్. ప్రభాకర రావు, ఎం. వెంకటేశ్వర్రావు, డి. ఆర్. డి. ఏ పి.డి.వి.మురళి, 11 మండలాల ఏరియా కో ఆర్డినేటర్లు, వెలుగు ఏపియంలు, సబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో పాడేరు పోలీస్ స్టేషన్ కానిస్టేబుల్ శ్యామ్ మృతి



**పాడేరు, సెప్టెంబర్, 21, ప్రభాతవార్త**

పాడేరు పోలీస్ స్టేషన్ లో 'హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న కంట శ్యామ్ గుండెపోటుతో శనివారం పాడేరు జిల్లా ఆస్పత్రిలో మృతిచెందారు.స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ శ్యామ్ కు గుండె నొప్పి రావడం తో తోటి ఉద్యోగులు హుటా హుటిన ఆస్పత్రికి తరలించిన ప్రాణాలు దక్కలేదు.మృతి చెందిన కానిస్టేబుల్ అరకు స్వగ్రామం కాగా పాడేరు స్టేషన్ లో రెండేళ్లుగా హెడ్ సి గా విధులు నిర్వహిస్తున్నారు.

## కూటమి ప్రభుత్వానికి 100 రోజులు

ఇది మంచి ప్రభుత్వం ప్రచార కార్యక్రమంలో సనపల వరప్రసాద్

**మాధవధార, సెప్టెంబర్, 21,ప్రభాతవార్త**



కూటమి ప్రభుత్వానికి నేటితో 100రోజులు పూర్తయిన సందర్భంగా 50వ వార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు,విశాఖ పార్లమెంట్ నియోజకవర్గం అధికార ప్రతినిధి సనపల వరప్రసాద్ అన్నారు.కూటమి ప్రభుత్వం ఏర్పడి 100రోజులు పూర్తి కావడంతో 50వ వార్డులో వార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సనపల వరప్రసాద్ ఆధ్వర్యంలో ఇది మంచి ప్రభుత్వం ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శనివారం నాడు తెన్నేటి నగర్,మాధవధార,మర్రిపాలెం ప్రాంతంలో ఇంటింటా ప్రచారం నిర్వహించి మంచి ప్రభుత్వం కరపత్రాలను ప్రతిఒకరికి చేశారు.ఈ సందర్భంగా వరప్రసాద్ మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని వర్గాలకు ఉపయోగపడే మంచి ప్రభుత్వమని,ఈ ప్రభుత్వంలో ప్రజలు హాయిగా జీవిస్తున్నారని,గత వైసీపీ ప్రభుత్వంతో పోల్చుకుంటే తమ ప్రభుత్వం ఎన్నో రెట్లు మేలన్నారు.పింఛనదారులకు వెయ్యి రూపాయలు పెంచడానికి వైసీపీ నాలుగు సంవత్సరాలు పట్టించుకున్నారు.అదే తమ ప్రభుత్వంలో ఒకేసారి రూ.వెయ్యి పెంచడంతో పాటు ప్రభుత్వం మాట ఇచ్చినప్పటి నుంచి రూ.4వేలు పింఛను ఇచ్చిన ఘనత ఎక్కడా లేదన్నారు. నిరుద్యోగ యువతకు 16,437 ఉపాధ్యాయ నియామకాలకు మెగా డీఎస్సీకి చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.భాగంగా టీడీపీ ప్రభుత్వం వంద రోజుల్లో ఏమి చేసింది, భవిష్యత్తులో ఏమేమి హామీలు నెరవేర్చబోతోంది అనే విషయాలను ఇంటింటికీ వివరించారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది,కార్యకర్తలు పెంటకోట శ్రీనివాస్,ఉపాధ్యక్షులు సనపల రాము,వప్పల గౌరీ,సంబాల నాగరాజు,సతీష్,అప్పలనాయుడు, రామారావు,రామరాజు,చంద్రశేఖర్ రాజు, ఉదయగిరి వెంకట గిరి,జనసేన,బీజేపి పాల్గొన్నారు.

## న్యాయ విచారణకు ఎందుకవెనకాడుతున్నారు



వైఎస్ఆర్సిపి "అల్లూరి" జిల్లా అధ్యక్షులు కొట్టగుళ్ళి భాగ్యలక్ష్మి :

**పాడేరు, సెప్టెంబర్, 21, ప్రభాతవార్త**

కలియుగ దైవం తిరుపతి తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామివారి ప్రసాదంలో అపచారం జరిగితే న్యాయ విచారణకు ఎందుకు ఆదేశించడం లేదని పాడేరు మాజీ ఎమ్మెల్యే,వైఎస్ఆర్సిపి "అల్లూరి" జిల్లా అధ్యక్షులు కొట్టగుళ్ళి భాగ్యలక్ష్మి ప్రశ్నించారు. జగన్మోహన్ రెడ్డి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికి, ప్రధానమంత్రికి ఈ విషయంపై లేఖ రాస్తారని న్యాయవిచారణ చేయాలని కోరతారని చెబుతుంటే అధికారంలో ఉన్న ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఎందుకు మాట్లాడటం లేదని ఆమెప్రశ్నించారు. కావాలనే వైయస్సార్ కాంగ్రెస్ పై తప్పుడు ప్రచారం చేసి పబ్బం గడుపుకోవాలని చంద్రబాబు చూస్తున్నారన్నారు. వెంకటేశ్వర స్వామి దగ్గర తప్పు చేసిన వారు ఎవరైనా శిక్షఅనుభవించాల్సిందేనన్నారు. న్యాయ విచారణ చేపట్టి బాధ్యులను శిక్షించాలని ఆ దిశగా చర్యలు తీసుకొని టీటీడీ పవిత్రతను హిందువుల మనోభావాలను కాపాడాలని కోరారు. వై వి సుబ్బారెడ్డి గాని, కరుణాకర రెడ్డి గాని తిరుమల తిరుపతి దేవస్థానానికి చైర్మన్ గా ఉన్నపుడు, 2019 నుంచి 2024 వరకు వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వంలో వెంకటేశ్వర స్వామికి తయారు చేసే ప్రసాదం అంత ఆర్గానిక్ పద్ధతిలో తయారు చేశారని చెప్పారు. స్వామివారి విషయంలో తప్పు జరగడానికి వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం గాని జగన్మోహన్ రెడ్డి గాని వై వి సుబ్బారెడ్డి గాని కరుణాకర్ రెడ్డి గాని ఎప్పుడు అంగీకరించలేదన్నారు. ఇది ఈరోజు ఏర్పడ్డ మీ వ్యవస్థ కాదని ఎప్పటినుంచో సనాతన ధర్మంలో ఏ పద్ధతులు అయితే పాటించాలో ఆ పద్ధతులనే పాటించి ప్రసాదాలను తయారు చేశారన్నారు. ఏనాడూ టిటిడి ప్రమాణాలను ఉల్లంఘించి ప్రసాదం తయారు చేసిన సందర్భం లేదన్నారు. చంద్రబాబు చేసిన తప్పుడు ఆరోపణలతో ప్రపంచవ్యాప్తంగా ఉన్న వెంకటేశ్వర స్వామి భక్తుల మనోభావాలను దెబ్బతిన్నాయన్నారు. భక్తుల మనోభావాలను కాపాడాలంటే కచ్చితంగా న్యాయవిచారణ చేపట్టాల్సిందేనని భాగ్యలక్ష్మి డిమాండ్ చేశారు

## ప్రభుత్వ కార్యాలయాల్లో గ్రీన్ కార్యక్రమం

**మాకవరపాలెం సెప్టెంబర్, 21, ప్రభాతవార్త**



మండల కేంద్రంలో మాకవరపాలెంలో మండల రెవెన్యూ కార్యాలయం మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో అధికారులు కార్యాలయాల సిబ్బంది స్వచ్ఛ హీ సేవా కార్యక్రమం చేపట్టారు. ఈ మేరకు శనివారం రెవెన్యూ కార్యాలయంలో తాసిల్దార్ ప్రసాదరావు మండల పరిషత్ కార్యాలయ సముదాయంలో ఎంపీడీవో సీతామహాలక్ష్మి ఆధ్వర్యంలో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం చేపట్టారు. మండల స్థాయి అధికారులతో పాటు కార్యాలయాల సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా తాసిల్దార్ ప్రసాదరావు మాట్లాడుతూ కార్యాలయంలో పనిచేసే సిబ్బంది కార్యాలయాన్ని అంత గృహంలో భావించి ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలన్నారు. దీనివలన కార్యాలయానికి పనిమీద వచ్చే ప్రజలతోపాటు సిబ్బందికి సైతం ఆహ్లాదకరమైన వాతావరణం ఉంటుందన్నారు. ఎంపీడీవో సీత మహాలక్ష్మి మండల పరిషత్ కార్యాలయంలో ఇబ్బందితో కలిసి శుభ్రం చేసే కార్యక్రమంలో పాల్గొన్నారు.

## అన్నా క్యాంటీన్ ప్రారంభోత్సవం సందర్భంగా నా వంతు అంటున్న నాగోతి నాగమణి

**భీమునిపట్నం సెప్టెంబర్, 21 ప్రభాతవార్త**



భీమిలి నియోజకవర్గం లో 2024 ఎలక్షన్లో ఇండిపెండెంట్ గా పోటీ చేసిన నాగోతి నాగమణి కూటమి ప్రభుత్వం గెలుపొందిన తరువాత టిడిపి పార్టీలో చేరడం జరిగింది. ఇప్పుడు భీమిలి శాసనసభ్యులు ఘంటా శ్రీనివాసరావు చేతుల మీదుగా అన్నక్యాంటీన్ ప్రారంభోత్సవాలు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకురాలు నాగోతి నాగమణి నా వంతు సహాయం అంటూ భీమిలి శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు చేతికి అందజేసారు.

## ఆసుపత్రి ఆవరణలో స్వచ్ఛత హీ సేవ

**నక్కపల్లి, సెప్టెంబర్, 21, ప్రభాతవార్త**



నక్కపల్లి 50 పడకల ఆసుపత్రిలో స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో భాగంగా ఆసుపత్రి వైద్యులు సిబ్బంది శనివారం ఆసుపత్రిలో ఉన్న పిచ్చి మొక్కలను చెత్తాచెదారాన్ని తొలగించి శుభ్రం చేశారు .సూపరెంట్ తో పాటు పలు వైద్యులు మాజీ ఆసుపత్రి కమిటీ చైర్మన్ కొప్పిశెట్టి వెంకటేష్, ఆస్పత్రి సిబ్బంది ,ఇమామ్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

జి.ఒ 117 రద్దు చేసి ఒకే విద్యా విధానాన్ని తీసుకురావాలి:

## ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ చిరంజీవికి వినతి

**పాడేరు, సెప్టెంబర్, 21, ప్రభాతవార్త**

అల్లూరి జిల్లా ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా శాఖ పక్షాన జీ . ఓ నెంబరు 3 పునరుద్ధరించ చేయాలి లేదా ప్రత్యామ్నాయ ఆర్డినెన్సు తీసుకు రావాలని ఉత్తరాంధ్ర పట్టభద్రుల శాసనమండలి సభ్యులు వేపాడ చిరంజీవి కి వినతి పత్రాన్ని అందించి విద్యా రంగ ఉపాధ్యాయ సమస్యలు ఆయన జి . ఒ 117 రద్దు చేసి ఒకే విద్యా విధానాన్ని తీసుకువచ్చి విద్యా రంగాన్ని పూర్వ వైభవాన్ని తీసుకురావాలని ఆగ కోరడం జరిగింది. దానికి ఆయన ప్రభుత్వ దృష్టికి తో చర్చించి సానుకూలంగా నిర్ణయం తీసుకునే ఆ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీటీఫ్ రాష్ట్ర పూర్వ కార్యదర్శి పి. వెంకటపతి రాజు జిల్లా అధ్యక్షులు రావుల జగన్ మోహనరావు, ఉపాధ్యాయులు శ్యాంసుందర్,మొస్సిశ్రీనివాస , ఎ.రామచంద్రుడు,టి. కళ్యాణి, కె.నాగరాజు,ఆదినారాయణ,రాజేశ్వరి,ఎం ఎస్ ఎన్ పదాల తదితర ఉపాధ్యాయలు పాల్గొన్నారు

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో "పరిమితులు లేని శాంతి" అంశం పై వ్యాసరచన పోటీలు

**గాజువాక, సెప్టెంబర్, 20, ప్రభాతవార్త**



లయన్స్ క్లబ్ విశాఖపట్నం గాజువాక ఆధ్వర్యంలో ప్రపంచ శాంతి దినోత్సవం సందర్భంగా 11-13 సంవత్సరాల వయస్సు గల విద్యార్థులకు లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ చే స్పాన్సర్ చేసిన వార్షిక కళా పోటీని లయన్స్ క్లబ్ విశాఖపట్నం గాజువాక నిర్వహించింది. ఈ సంవత్సరం థీమ్ "పరిమితులు లేని శాంతి " ఈ పోటీ యువత తమ శాంతి దృక్పథాలను వ్యక్తీకరించడానికి ప్రోత్సహించడం కళ, సృజనాత్మకత ద్వారా ప్రపంచాన్ని ప్రేరేపించడం లక్ష్యంగా పెట్టుకుంది. పోటీలను అధ్యక్షులు సత్యాల కోటేశ్వరరావు, కార్యదర్శి పాలిశెట్టి లక్ష్మణ్, కోశాధికారి బలిజాడ సత్యనారాయణ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎంఎస్ఎన్ మూర్తి విద్యార్థులనుద్దేశించి శాంతి గురించి ప్రసంగించారు. ఈ కార్యక్రమములోగౌరవ సభ్యులు సున్నా శ్రీనివాస్ ,అచ్యుత్ రావు , కోసూరి జగదీష్ , మోహన్ దాస్ పోవాకొర్ పాల్గొన్నారు.

## నరసింగపల్లిలో పిడుగు పడి రెండు గేదెలు మృతి



పిడుగుపాటుకు షాక్ లో భార్యాభర్తలు

**కసింకోట, సెప్టెంబర్, 21, ప్రభాతవార్త**

పిడుగుపాటుకు రెండు పాడి గేదెలు చనిపోగా భార్య భర్తలు షాక్ లోకి వెళ్లిపోయిన సంఘటన శనివారం నరసన్నపల్లెలో చోటుచేసుకుంది. రెవిన్యూ ఇన్స్పెక్టర్ రమేష్, నర్సంపల్లి వీఆర్వో రాంబాబు అందించిన వివరాల ఇలా ఉన్నాయి. శనివారం మూడు గంటలకు చింతలపాలెం గ్రామానికి చెందిన రాయి చిన్నప్పలు, బుడిరెడ్డి దుర్గ నాయుడు జయ కు చెందిన కల్లాలు నర్సింగపల్లిలో ఉన్నాయి. ఎప్పటిలాగే ఎదవ మధ్యాహ్నం భోజనం సమయంలో కల్లాల వద్ద గేదెలను కట్టి భోజనానికి ఉపక్రమించగా అదే సమయంలో పిడుగు పడి రాయి చిన్నప్పలు కు చెందిన ఒక గేదె, బుడిరెడ్డి దుర్గ నాయుడు కు చెందిన ఒక గేదె చనిపోయాయి. అక్కడే ఉన్న బుడిరెడ్డి దుర్గ నాయుడు తనకు భార్య చేయి పట్టుకొని ఉండగా పిడుగు పడటంతో భార్యభర్తలు ఇద్దరు శాకులోకి వెళ్లిపోయారు. విషయం తెలుసుకున్న స్థానికులు అనకాపల్లి ఎన్టీఆర్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యులు వైద్యం అందించగా భార్యాభర్తలిద్దరూ ప్రాణాపాయం నుండి తప్పించుకున్నారు. విషయం తెలుసుకున్న రెవెన్యూ ఇన్స్పెక్టర్ రమేష్, వీఆర్వో రాంబాబు ఎన్టీఆర్ ఆసుపత్రికి వెళ్లి బాధితులను పరామర్శించి జరిగిన సంఘటన గురించి ఉన్నత అధికారులకు తెలియపరిచారు.

## కసింకోట పోలీస్ స్టేషన్లో స్వచ్ఛతాహి సేవా కార్యక్రమం



**కసింకోట సెప్టెంబర్, 21, ప్రభాతవార్త**

స్వచ్ఛతాహి సేవా కార్యక్రమంలో భాగంగా శనివారం కసింకోట పోలీస్ స్టేషన్లో సీఐ అల్లు స్వామి నాయుడు ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్, పోలీస్ స్టేషన్ ఆవరణలో తమ సిబ్బందితో అంతా శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న పిఆర్టియు ఉపాధ్యాయ సంఘం నేతలు

చికిత్స పొందుతున్న చట్టాపల్లి వరద బాధితులకు ఆర్థిక భరోసా

**గూడెం కొత్తవీధి, సెప్టెంబర్, 21, ప్రభాతవార్త**



మండలంలోని గాలికొండ పంచాయితీ చట్టాపల్లి గ్రామంలో కొండ చరియలు విరిగి భారీ వరద ఉధృతానికి ఇళ్ళు కొట్టుకుపోయి విషాదం నింపిన ఘటన అందరిని కలచివేస్తుంది.మానవీయ కోణంలో కనీస ఆర్థిక భరోసా కల్పించాలనే తపన కొందరిలో మొదలైంది. ఇప్పటికే ఉపాధ్యాయ సంఘాలు నేతలు మానవతా మంది దాతలు ముందుకొచ్చి తమకు తోచిన సహాయాన్ని అందించారు.అదే బాటలో చేయి కలిపిన అల్లూరి సీతారామరాజు జిల్లా పి ఆర్ టి యు ప్రాంత ఉపాధ్యాయులు ముందుకొచ్చి గాయాల పాలై ప్రస్తుతం విశాఖ కేజీహెచ్ లో చికిత్స పొందుతున్న బాధితులకు భరోసాగా నిలిచారు. పి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు యు వి గిరి, మెడికల్ కాలేజ్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ లక్ష్మణరావు, పి ఆర్ టి యు స్టేట్ కౌన్సిలర్ దామోదరావు తమ బృందంతో కేజీహెచ్ నందు చికిత్స పొందుతున్న 27 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించారు. ధైర్యంగా ఉండాలని తామంతా ఉన్నామని ఎటువంటి అవసరం వచ్చిన తమను సంప్రదించాలని భరోసాను కల్పిస్తూ మానవత్వం చాటుకున్నారు.కొయ్యూరు, జికెవీధి ప్రాంతాల నుండి అనారోగ్యం పాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మాడల కళ్యాణి, కొర్ర అపి అనే విద్యార్థులను పరామర్శించి కొంత ఆర్థిక సహాయాన్ని అందించారు.మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరారు. జికెవీధి మండల గౌరవ అధ్యక్షులు గొలుగొరి వెంకటరమణ, ప్రధాన కార్యదర్శి కిల్లో వసంత్ కుమార్, జిల్లా పి ఆర్ టి యు మీడియా ఇంచార్జ్ సరభ కుమార్, భగత్ రామ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా లక్ష ఉండ్రాల మహా యజ్ఞం



**గాజువాక, సెప్టెంబర్, 20, ప్రభాతవార్త**

జీవీఎంసీ 87వ వార్డు పరిధి కణితి కళింగ వీధి రామాలయంలో కళింగ యూత్ ఆధ్వర్యంలో శ్రీశ్రీశ్రీ సిద్ధి వినాయక విగ్రహం వద్ద సంకట హరచతుర్దశి సందర్భంగా లక్ష ఉండ్రాళ్ల నైవేద్య మహాయజ్ఞం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం కుంకుమ,పంచామృతాభిషేకాలు పూజలను కణితి గ్రామ పెద్దలు కమిటీ సభ్యులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సాగి విజయరామరాజు, ప్రగడ వేణుబాబు,బోడ్డ గోవింద, దుగ్గపు దానప్పలు, ప్రగడ శ్రీనివాసరావు,ప్రగడ శంకర్రావు, బొడ్డ సన్యాసిరావు ,గున్న రామారావు, దాకా సత్తిబాబు, దాక వర కృష్ణ,ప్రగడ అప్పలనాయుడు, పూడి శ్రీనివాస, కెవి నారాయణ,కళింగ యూత్ సభ్యులు, అధిక సంఖ్యలో మహిళలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## దివిస్ ఆధ్వర్యంలో స్వచ్ఛత హీ సేవ కార్యక్రమం

**భీమునిపట్నం సెప్టెంబర్, 21 ప్రభాతవార్త**



స్వచ్ఛభారత్ మిషన్ 10వ వార్షికోత్సవం సందర్భంగా దివిస్ చిప్పాడ యూనిట్ శనివారం తమ వంతు భాగంగా కంపెనీ డైరెక్టర్ ఎస్.దేవేందర్ రావు, వైస్ ప్రెసిడెంట్ ఎల్ వి. రమణ సహ ఉద్యోగులందరూ స్వభావ స్వచ్ఛత, సంస్కార స్వచ్ఛత అనే నినాదంతో స్వచ్ఛత హీ సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ఎస్.దేవేందర్ రావు, మాట్లాడుతూ ప్రతి పౌరుడులో పరిశుభ్రతను సహజమైన అలవాటుగా మరియు ప్రధాన సామాజిక విలువగా మార్చటం లక్ష్యంగా పెట్టుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జనరల్ మేనేజర్స్ వైఎస్ కోటేశ్వరరావు ,ఈ రామకృష్ణ సీనియర్ మేనేజర్ ఈ. ప్రసాదు , దివిస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మూడవ శుక్రవారం ఆశ్రమం పాఠశాలలో శ్రమదానంతో పారిశుధ్య పనులు



**పాడేరు, సెప్టెంబర్, 21, ప్రభాతవార్త**

ఐటీడీఏ పరిధిలోని అన్ని అవసరం పాఠశాలలో మూడో శుక్రవారం పరిశు భ్రత కార్యక్రమాలు నిర్వహించాలని ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి వి .అభిషేక్ ఆదేశించారు. శుక్రవారం హుకుంపేట మండల కేంద్రంలో ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమం పాఠశాల 1లో శ్రమదానం తో పరిశుద్ధ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని గిరిజన సంక్షేమమాత్రం పాఠశాలలో శ్రమదానంతో పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు. అదేవిధంగా విద్యార్థుల దుస్తులను ఆదివారం వేడి నీటితో ఉతికించాలని స్పష్టం చేశారు. పాఠశాల విద్యార్థులు ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని స్పష్టం చేశారు. విద్యార్థులకు ఆరోగ్య సమస్యలు తలెత్తితే వెంటనే దగ్గరలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించి వైద్యం అందించాలన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూను సక్రమంగా అమలు చేయాలని సూచించారు. విద్యార్థుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఉపేక్షించమని హెచ్చరించారు. అనంతరం ఆశ్రమ పాఠశాలలో మొక్కలు నాటారు. అదేవిధంగా వంటలను, ఆహార పదార్థాలను పరిశీలించారు. విద్యార్థులకు రుచికరమైన పోషకాహారాన్ని అందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సహాయ గిరిజన సంక్షేమ అధికారి ఎల్ రజిని, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## ఆర్థిక సంక్షోభంలోనూ సంక్షేమం- అభివృద్ధికి రెక్కలు తొడిగిన ఎన్డీఏ ప్రభుత్వం

మాజీ ఎంపీపీ సాగిన బాలరాజు

**గూడెం కొత్తవీధి, సెప్టెంబర్, 21, ప్రభాతవార్త**



ఆర్థిక సంక్షోభంలోనూ సంక్షేమ అభివృద్ధికి ఎన్డీఏ ప్రభుత్వం రెక్కలు తొడిగిందని మాజీ ఎంపీపీ సాగిన బాలరాజు అన్నారు. శనివారం దామనపల్లి పంచాయితీలో సిగినాపల్లి, సిగినాపల్లి రాంనగర్ కాలనీ, లింగవరం గ్రామాలలో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి 100 రోజులు పూర్తయిన సందర్భంగా ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. సంక్షోభంలోనూ రాష్ట్ర ప్రభుత్వం అందించినటువంటి సంక్షేమం అభివృద్ధి గురించి ప్రజలకు వివరించారు.అలాగే నిరుద్యోగ యువతకు అండగా ఉంటూ మేగా డీఎస్సీలో నిరుద్యోగ యువతకు ఉపాధ్యాయుల పోస్టుల భర్తీ చేపట్టటం అభినందనీయమని ఆయన అన్నారు. కూటమి నాయకులు అధికారులు ప్రభుత్వం యొక్క విధివిధానాలను వివరిస్తూ ప్రతి నెల ఒకటవ తారీఖున ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు వేయడం జరుగుతుందని, గత ప్రభుత్వ హయాంలో జీతాలు ఎప్పుడు పడతాయో తెలియని స్థితిలో ఉండేదని వివరించారు. పేదవాని ఆకలి తీర్చేందుకు అన్నా క్యాంటీన్లు, పింఛన్ ఒకేసారి 1000 రూపాయలు పెంచుతూ 4000 రూపాయలు పంపిణీ చేయడం, ప్రభుత్వం ఏర్పడిన మొదటి నెల పింఛన్దారులకు ఒక్కొక్కరికి ఏడు వేల చొప్పున పంపిణీ చేయడం ప్రభుత్వ గొప్పతనమన్నారు. పంచాయతీల అభివృద్ధికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రత్యేక దృష్టి పెట్టడం గర్వకారణమని వివరిస్తూ ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం యొక్క విధి విధానాలను వివరించే స్టిక్కర్లను అంటించారు.ఈ కార్యక్రమంలో పర్యవేక్షణ అధికారి ఇరిగేషన్ జేఈ నాగరాణి ,కూటమి నాయకులు సాగిన లక్ష్మణరావు, సాగిన రామమూర్తి వెంకటేశ్వర్లు,సచివాలయం సిబ్బంది డిజిటల్ అసిస్టెంట్ శేఖర్, వెల్ఫర్ అసిస్టెంట్ గౌరీ శంకర్ పాత్రుడు, ఇంజనీరింగ్ అసిస్టెంట్ యుగంధర్, వెటర్నరీ అసిస్టెంట్ బాలయ్య, సర్వేయర్ బుజ్జిబాబు, అగ్రికల్చర్ అసిస్టెంట్ జోసెఫ్, వి ఆర్ పి సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

## వరిలో చీడపీడల నివారణకు "బ్రహ్మాస్త్రం" తయారీ విధానం



**గొలుగొండ సెప్టెంబర్, 21 ప్రభాతవార్త**

వరిలో పంటను ఆశించే చీడపీడలను నివారించేందుకు "బ్రహ్మాస్త్రం" రసాయనమందు తయారీ విధానం పై కొత్త ఎల్లవరంలో వ్యవసాయ శాఖ కార్యక్రమం చేపట్టింది. ఈ రసాయనం తయారీకి రైతు సేవాకేంద్రం దగ్గర శనివారం ప్రకృతి వ్యవసాయం సాగు విధానంపై అవగాహన కల్పిస్తూ 5రకాల ఆకులు తో (వేప, కానుగ, జామ, బొప్పాయి, సీతాఫలం )బ్రహ్మాస్త్రం కాషాయం తయారు చేశారు. ఈ రసాయనం వరి పొలంలో వచ్చే రసం పీల్చు పురుగులు, పచ్చపురుగులు, గొంగళి పురుగులు నివారణకు తోడ్పడుతుందని వివరించారు. ఈ కాషాయం ఎకరానికి 3లీటర్స్ 200లీటర్స్ నీటిలో కలుపుకొని పొలంలో పిచికారి చేయాలన్నారు. ఈ కార్యక్రమం లో డివిజన్ ఎంటీ శివకుమార్, మాస్టర్ ట్రైనర్ కె వరలక్ష్మి, ఐ సి ఆర్ పి పార్వతి, ఎర్రయ్యమ్మ, గంగ, శాంతికుమారి, రైతులు పాల్గొన్నారు.

## గర్భిణీలు, బాలింతలు,పిల్లలలో రక్తహీనత నివారణకు చర్యలు చేపట్టాలి.

**మాకవరపాలెం సెప్టెంబర్, 21 ప్రభాతవార్త**



: పిల్లలు గర్భిణీలు బాలింతలలో రక్తహీనతకు కలవకుండా వైద్య సిబ్బంది పూర్తి స్థాయి చర్యలు చేపట్టాలని అనకాపల్లి జిల్లా టాస్క్ ఫోర్స్ టీం అధికారి లూసీ కార్డియా ఆదేశించారు. ఈ మేరకు శనివారం మండల కేంద్రం మాకవరపాలెం సచివాలయ పరిధిలోని ఆరోగ్య కేంద్రంలో అందుతున్న వైద్య సేవలను టీం సభ్యులు పరిశీలించారు.ఈ సందర్భంగా ఈ సందర్భంగా టీం లీడర్ లూసీ కార్డియా మాట్లాడుతూ బాలింతలు పిల్లలు గర్భిణీ మహిళలు ఏ ఒక్కరూ రక్తహీనతతో మృతి చెందకూడదని దీనికి అవసరమైన చర్యలు వైద్య సిబ్బంది తీసుకోవాలని ఆమె సూచించారు. ప్రతి ఒక్కరికి రక్త పరీక్షలు నిర్వహించి రక్తహీనత ఉన్న వారిని ముందుగా గుర్తించాలన్నారు. అంగనవాడి కేంద్రాలలో గర్భిణీలకు బాలింతలకు చేసే పౌష్టికాహారం ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. సచివాలయ పరిధిలో ఏర్పాటు చేసిన విలేజ్ హెల్త్ క్లినిక్ సెంటర్లలో వైద్య సిబ్బంది ప్రజలకు అవసరమైన సేవలు అందించాలన్నారు. ఈ సందర్భంగా టాస్క్ ఫోర్స్ బృంద సభ్యులు విలేజ్ హెల్త్ క్లినిక్ సంబంధించిన రికార్డులను తనిఖీ చేశారు. ప్రస్తుత కురుస్తున్న వర్షాలు కారణంగా వ్యాధులు ప్రభలే అవకాశం ఉందని ఆరోగ్య సిబ్బంది గ్రామాల్లో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు జిల్లా గణాంక అధికారి ఏ. రామచంద్రరావు డి పి హెచ్ ఎన్ నాగమణి వైద్యాధికారి సీత సీనియర్ ఆరోగ్య ప్రేక్షకులు నాగమణి పిహెచ్ఎన్ సత్యవతి హెచ్ వి మేరీ ఫ్లోరెన్స్ హెల్త్ సూపర్వైజర్ ప్రభాకర్ ఎంఎల్ హెచ్పి లు ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## నక్కపల్లిలో టిడిపి ఇంటింటికి ఇది మంచి ప్రభుత్వం



**నక్కపల్లి, సెప్టెంబర్, 21, ప్రభాతవార్త**

ఇది మంచి ప్రభుత్వం 100 రోజుల పాలనలో చంద్రబాబు ప్రతిభ అంటూ ఇంటింటికి టిడిపి నాయకులు మండలంలోని అన్ని గ్రామాల్లో శుక్రవారం ఘనంగా ప్రచారం నిర్వహించారు. రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనితమ్మ నాయకత్వంలో టిడిపి మండల శాఖ నాయకులు కొప్పిశెట్టి బుజ్జి, బిజెపి మండల శాఖ అధ్యక్షులు కోసూరు శ్రీనివాసరావు ,జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి బోడపాటి శివ దత్తు ల ఆధ్వర్యంలో నక్కపల్లి చేనేత కాలనీ లో పార్టీ శ్రేణులు అధికారులతో కలిసి చేసిన అభివృద్ధి కార్యక్రమాలను తెలియజేస్తూ గోడపై స్టిక్కర్లు అంటించి జనసేన పార్టీ పట్టణ అధ్యక్షుడు కోసూరి నాని బాబు మిత్రబృందం కలసి ప్రచారం నిర్వహించారు..


## 23న నక్కపల్లిలో ఏపీఐఐసీ స్థలాలకు సంబంధించి ప్రత్యేక గ్రీవెన్స్ తాసిల్దార్ అంబేద్కర్

**నక్కపల్లి, సెప్టెంబర్, 21, ప్రభాతవార్త**

, సెప్టెంబర్21) : జిల్లాలో నక్కపల్లి మండలం లో ఏపీఐఐసీ స్థలాలకు సంబంధించి ప్రత్యేక గ్రీవెన్స్ ఈ నెల 23న నక్కపల్లి తాసిల్దార్ కార్యాలయంలో నిర్వహించనున్నట్లు తాసిల్దార్ అంబేద్కర్ శనివారం తెలిపారు . జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఆర్డిఓ జయరాం ఈనెల 23న ఉదయం 10-00 గంటలకు నిర్వాసితుల నుంచి వినతుల స్వీకరించడం జరుగుతుందని ఇది నక్కపల్లిలో ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఏపీఐఐసీ స్థలాలకు సంబంధించి ప్రత్యేక గ్రీవెన్స్ ఏర్పాటు చేశామని, భూమిసేకరణలో నేటి వరకు నష్టపరిహారం అందని రైతులు వారి వద్ద ఉన్న పూర్తి డాక్యుమెంట్ ఆధారాలతో హాజరు కావాలని తాసిల్దార్ కోరారు. సోమవారం ఉదయం 10-00 గంటల నుండి, జెడ్.ఎమ్.,ఏపీఐఐసీ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, ఈ కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు.


## కూటమి ప్రభుత్వం ద్వారానే అభివృద్ధి సాధ్యం: మాజీ మంత్రికిడారి శ్రావణ్ కుమార్

**పాడేరు, సెప్టెంబర్, 21, ప్రభాతవార్త**



అల్లూరి జిల్లా అరకు నియోజక వర్గం హుకుంపేట మండలం గూడ పంచాయతీ లో గూడ సర్పంచ్ జ్ఞాన ప్రకాష్ ఆధ్వర్యం లో జరిగిన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం లో పాల్గొన్న మాజీ మంత్రి అరకు పార్లమెంట్ అధ్యక్షులు కిడారి శ్రావణ్ కుమార్. ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో ఇంటింటికీ కి వెళ్లి స్టికర్లు అంటింస్తూ ఇది మంచి ప్రభుత్వాం కూటమి ప్రభుత్వం అంటూ నినాదలు చేస్తూ, ప్రభుత్వం వంద రోజుల్లో చేసిన మంచి పనులను ప్రజలకు మాజీ మంత్రి శ్రావణ్ కుమార్ వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి అరకు పార్లమెంట్ అధ్యక్షులు కిడారి శ్రావణ్ కుమార్ తో పాటు మండల తహశీల్దార్ మండల పరిషత్ డెవలప్మెంట్ అధికారి పంచాయతీ రాజ్ జేఈఈ, పంచాయతీ సచివాలయం సిబ్బంది మరియు మండల అధ్యక్షుడు తులసీరావు ప్రధాన కార్యదర్శి సూర్యకాంతం మాజీ జి సి సి చైర్మన్ లక్ష్మణుడు స్టేట్ ఎస్టీ సెల్ కార్యదర్శి సుబ్బారావు హుకుంపేట ఎంపీటీసీ కొమ్మ రమ బాకూరు సర్పంచ్ వెంకట రమణ రాజు శోభకోట సర్పంచ్ శశిభూషణ్ నాయుడు అందిభా సర్పంచ్ సత్యనారాయణ దారేల సర్పంచ్ పాండు రంగ స్వామి పాల్గొన్నారు.


## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురజాడ జయంతి



**నర్సీపట్నం సెప్టెంబర్, 21, ప్రభాతవార్త**

రాబోయే పరిణామాల్ని ముందుగా ఊహించిన గొప్ప దార్శనికుడు గురజాడ అప్పారావు అని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం(ఐద్వా) జిల్లా నాయకులు ఎల్.గౌరీ. కేవి. సూర్యసభ కొనియాడారు. స్థానిక ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో శనివారం జరిగిన గురజాడ అప్పారావు. 162 వ జయంతి కార్యక్రమంలో వారు మాట్లాడారు. బాల్య వివాహాలకు వ్యతిరేకంగా అనాడే పోరాడిన గొప్ప వ్యక్తి గురజాడ అన్నారు. అనంతరం జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకుడు కె. త్రిమూర్తులు మాట్లాడుతూ గురజాడ అప్పారావు ఆనాడు సమాజంలో జరుగుతున్న మూఢ నమ్మకాలకు, సనాతన భావాలకు వ్యతిరేకంగా తన కళాన్ని తన గళాన్ని వినిపించారన్నారు. అనంతరం ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు జి.గీతాకృష్ణ మాట్లాడుతూ విద్యార్థులపై జరుగుతున్న లైంగిక వేధింపులను ఎస్ఎఫ్ఐ తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు. అనంతరం కళాశాల లెక్చరర్ వందన సమర్పణ చేశారు. ఈ కార్యక్రమంలో 300 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

## నీట్ పీజీ పరీక్షల్లో సత్తా చాటిన పల్లవి



**ఆనందపురం సెప్టెంబర్21, ప్రభాతవార్త** నీట్ పీజీ పరీక్షల్లో ఆనందపురం మండలం, గంభీరం పంచాయతీ, కల్లివాని పాలెం గ్రామానికి చెందిన దెక్కత లోక పల్లవి ఆల్ ఇండియా స్థాయిలో 24128 ర్యాంక్ , ఆంధ్రప్రదేశ్ రాష్ట్రస్థాయిలో 602 ర్యాంకు సాధించింది. ఈ మేరకు ఆంధ్ర మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్ సీటు సాధించింది. దీంతో గ్రామస్తులు ఆమెకు అభినందనలు తెలిపారు. తల్లి తండ్రులు దెక్కత అప్పల గురువులు, అరుణకుమారి కష్టపడి చదివి ఉత్తమ ఫలితాలతో రాణించిందని చెప్పారు. ఉత్తమ ర్యాంక్ సాధించిన లోక పల్లవి మాట్లాడుతూ తల్లి దండ్రులు, ఉపాధ్యాయులు ప్రోత్సాహం వలనే తాను సీటు సంపాదించానన్నారు.

## అభివృద్ధిని ఆపితే సర్పంచ్‌లనైనా ఉపేక్షించం : మంత్రి



మక్కువ, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త :

సంక్షోభంలోనూ సంక్షేమం అందించడం అది ఒక చంద్రబాబునాయుడుకి సాధ్యమని మండలంలో శనివారం గోపాలపురం గ్రామంలో ఇది మంచి ప్రభుత్వంలో కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి సంధ్యారాణి అన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్ళి వంద రోజుల్లో కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ, ప్రజల సమస్యలు తెలుసుకున్న మంత్రి అనంతరం ప్రజల నుంచి వినతి పత్రాలు స్వీకరించి వాటిని వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ ఇది మంచి ప్రభుత్వం మంచి మనసునన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే అనేక సంక్షేమ పథకాలు అమలు చేసి, అనేక సంస్కరణలు చేపట్టి ఇది మంచి మనసునన ప్రభుత్వం అని నిరూపించబడిందన్నారు. అవ్వా తాతలకు పించన్ నాలుగు వేలు, దివ్యాంగులకు ఆరు వేలు ఇస్తున్నారన్నారు. రాష్ట్రంలో లక్షల మందికి ఆకలి తీరుస్తున్న అన్న క్యాంటీన్, నిరుద్యోగ యువత భవిష్యత్‌పై వెలుగు సంతకం, మెగా డిఎస్సీ ఉచిత ఇసుక, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దుతో ప్రజలు ఆస్తుల భద్రతకు భరోసా కల్పించారని మంత్రి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఫారెస్టు అధికారి పార్టీ అధ్యక్షుడు జి.వేణుగోపాలరావు, సీనియర్ నాయకులు ఎం.ప్రసాద్‌రావునాయుడు, సాలూరు నియోజకవర్గ జనసేన సమన్వయకర్త గేదెల రిషివర్ధన్, తహశీల్దార్ షేక్ ఇబ్రహీం, ఎంపిడివో సూర్యనారాయణ, మండల అధికారులు కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## పర్యావరణ హితమైన దీపావళి జరుపుకుందాం : సిఐ



రామభద్రపురం, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త :

వచ్చే నెలలో రాబోతున్న దీపావళి పండుగను పర్యావరణ హితంగా బాంబులు, మందుగుండు లేకుండా దీపా వెలుగులో జరుపుకోవడానికి ప్రయత్నిద్దామని ఆ దిశగా ప్రజల్లో అవగాహన కల్పించడం జరుగుతుందని బొబ్బిలి రూరల్ సిఐ కె.నారాయణరావు అన్నారు. శనివారం ఉదయం ఆయన పోలీస్టేషన్‌లో ఎస్.ఐ వెలమల ప్రసాద్‌తో కలిసి విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనుమతులు లేకుండా మందుగుండు తయారు చేసిన అక్రమంగా రవాణా చేసిన ఇళ్లల్లో నిల్వ చేసిన వారిపై తగు చర్యలు తీసుకుంటామని దొరికితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఉన్నతాధికారులు ఆదేశాలతో పేకాట, జూదం వంటి వాటిపై దాడులు జరుపతున్నామని గ్రామాల్లో బెల్ట్‌షాపులు నిరోదానికి కృషి చేస్తున్నామని ఎంతటి వారైనా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## మరిపిల్లి మహిళా ఎంపిటిసిపై దాడి అమానుషం



సాలూరు, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త :

మండలంలోని మరిపిల్లి గ్రామంలో మహిళ్యా ఎంపిటిసి జన్ని సీతమ్మపై మొన్న జరిగిన దాడి అమానుషమని విచారణ జరిపి బాధ్యులైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదివాసీ గిరిజన సంఘం నాయకులు డిమాండ్ చేశారు. శనివారం ఉదయం ఆ గ్రామానికి వెళ్ళి మహిళ ఎంపిటిసిని విమర్శించారు. అనంతరం సీదరపు అప్పారావు మాట్లాడుతూ గిరిజన మహిళ ప్రజా ప్రతినిధి అని చూడకుండా కులంపేరుతో తట్టి, ఆడి చేసిన వారిపై విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మళ్ళీ ఇటువంటి ఘటనలు జరగకుండా చూడాలని కోరారు. అంతే కాకుండా విచారణ పేరుతో నిర్లక్ష్యం చేయడం సరికాదని బాదిత కుటుంబానికి రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. ఆదివాసి గిరిజన సంఘం మండల అధ్యక్షుడు కార్యదర్శులు వి.సుందర్రావు, గెమ్మల జానకిరావు, తాండి గాసి, జన్ని ఈశ్వరరావు, జిల్లా నాయకులు మర్రి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి రెజ్లింగ్ పోటీలకు కాపు శంబాం విద్యార్థులు



గరివిడి, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త :

రాష్ట్రస్థాయి రెజ్లింగ్ పోటీలకు మండలంలోని కాపు శంభాం ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికయ్యారు. పాఠశాలకు చెందిన రఘు మండల అనూష, ఇప్పిలలి జెనీలియా, పొన్నాడ భవానీ రాష్ట్రస్థాయి రెజ్లింగ్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపా ధ్యాయులు డి.రాము తెలిపారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో కొండ వెలగాడలో జరిగిన జిల్లాస్థాయి పోటీల్లో కాపుశంభాం, విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జిల్లాస్థాయి విజేతలుగా నిలిచి రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించారు. తమ పాఠశాల విద్యార్థులు జిల్లాస్థాయిలో అగ్ర గణ్యులుగా నిలిచి రాష్ట్ర పోటీలకు ఎంపి కవడం పట్ల పాఠశాల హెచ్ఎం రాముతో పాటు మాజీ ఎంపిపి పైల బలరాం, కాపు శంబాం పిఎసిఎస్ అధ్యక్షుడు లెంక శ్రీరాములునాయుడు, సర్పంచ్ లెంక సుశీల, ప్రాదేశిక సభ్యులు టోంపల సంజీవ, పాఠశాల కమిటీ చైర్మన్ రామకృష్ణ అభినందించారు.

## ఇది ప్రజా ప్రభుత్వం : ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి



కురుపాం, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త :

తెలుగుదేశంపార్టీ ప్రజా ప్రభుత్వమని పేదల పాలిట పెన్నిదని కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి అన్నారు. శనివారం కురుపాం మండలం కిచ్చాడ గ్రామంలో జరిగిన ఇది మంచి ప్రభుత్వం అనే కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అన్ని వర్గాల అభివృద్ధి ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రభుత్వం పని చేస్తుందని ఆమె పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విశిష్టంగా ప్రవేశ పెట్టిన ఇది మంచి ప్రభుత్వ కార్యక్రమంలో భాగంగా కురుపాం మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎస్.అప్పారావు అధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆమె ఇంటింటికీ వెళ్ళి వంద రోజుల ప్రభుత్వ కార్యక్రమాలపై ప్రజలకు వివరించారు. స్టిక్కర్లను అంటించారు. ఈ కార్యక్రమంలో ఇవోపిఆర్డి రమేష్, తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ కొండయ్య, పార్టీ మీడియా ప్రతినిధి సురేష్ చంద్రమౌళి, కర్రి శ్రీను, రమణమూర్తి, ఆకుల రమేష, నాయకులు కార్యకర్తలు, పంచాయతీ కార్యదర్శి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## జీవో నెంబర్ 85ను రద్దు చేయాలి



పార్వతీపురం, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త :

జీవో నెంబర్ 85ను రద్దు చేయాలని పిహెచ్‌సి వైద్యులు సంఘం జిల్లా కార్యదర్శి డాక్టర్ వినోద్ కుమార్ అన్నారు. శనివారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో పిహెచ్‌సి వైద్య సిబ్బందితో కలిసి నిరసన తెలియజేశారు. శనివారం ఉదయం జిల్లా పిహెచ్‌సి వైద్య అధికారులతో కలిసి పెద్ద ఎత్తున కార్యాలయం ముందు నోటికి నల్ల రిబ్బన్లు కట్టుకుని శాంతియుతంగా నిరసన తెలియజేశారు. అనంతరం డాక్టర్ వినోద్‌కుమార్ మాట్లాడుతూ పిజి వైద్య విద్యలో ఇన్ సర్వీస్ కోటాను కుదిస్తూ జారీ చేసిన 85 జీవోను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. వైద్య ఆరోగ్యశాఖకు తమ హక్కులను కాపాడుకోవడమే లక్ష్యంగా జీవో నెంబర్ 85ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. తమకు కనీస వేతనాలు పర్సెంటేజీలు అలవెన్స్ వంటి ముఖ్యమైన సమస్యలపై ప్రభుత్వం హామీ వెంటనే ఇవ్వాలని అన్నారు. గిరిజన ప్రాంతాల్లో విధులు నిర్వహించే వైద్యులకు అలవెన్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే తమ జీవో నెంబర్ 85ను రద్దు చేసే వరకు తమ పోరాటం కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మన్యం జిల్లా వివిధ పిహెచ్‌సి వైద్యాధికారులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో రెడ్ బుక్ పాలన : మాజీ ఎమ్మెల్యే బొత్స



గజపతినగరం, సెప్టెంబరు 21 ప్రభాతవార్త :

రాష్ట్రంలో ప్రస్తుతం నారా లోకేష్ రచించిన రెడ్ బుక్ పాలన సాగుతోందని, అరాచకం రాజ్యమేలుతున్న దని మాజీ ఎంఎల్ఏ వైసిపి నాయకుడు బొత్స అప్పలనర్సయ్య విమర్శించారు. శనివారం ఆయన స్థానిక పార్టీకార్యాలయంలో విలేకర్లతో మాట్లాడారు. లోకేష్ తన రెడ్ బుక్ పాలన అమలుచేస్తూ వైసిపి శ్రేణులపై దాడులకు దిగుతున్నారని అన్నారు. వంద రోజుల కూటమి పాలన అట్టర్ ఫ్లాప్ అయిందని అన్నారు. వంద రోజుల్లో ఏమి సాధించారని సంబరాలు చేసుకుంటున్నారని ఆయన ప్రశ్నించారు ఇది మంచి ప్రభుత్వం అంటూ వాళ్లకు వాళ్లే డబ్బా కొట్టుకోవడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు. తమ తప్పులను కప్పిపుచ్చుకునేందుకు చంద్రబాబు సరి కొత్త డ్రామాకు తెరలేపారని అన్నారు ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను అమలు చేయకుండా ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నంలో భాగమే ఈ డ్రామా కార్యక్రమం అని అన్నారు. డైవర్షన్ పాలిటిక్స్ చేయడంలో చంద్రబాబు దిట్టని అన్నారు విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ దిశగా చర్యలు జరుగుతుంటే, ఈ కూటమి ప్రభుత్వం ఏమిచేస్తున్నదని ఆయన నిలదీశారు. ఈ విషయాన్ని పక్కదారి పట్టించేందుకు తిరుపతి లడ్డు అంశాన్ని తెరపైకి తెచ్చి చంద్రబాబు రాజకీయాలకు పాల్పడుతున్నారని అన్నారు చంద్రబాబుకు దమ్ముంటే లడ్డు కల్తీ అంశంపై సిబిఐ గాని, సిట్టింగ్ జడ్జి తో గాని విచారణజరిపించాలని సవాల్ విసిరారు. ప్రభుత్వ అసమర్థత వల్లనే విజయవాడ ను వరద ముప్పు వాటిల్లిందని అన్నారు. ప్రభుత్వ బాధ్యతారాహిత్యం వల్ల 60మంది ప్రాణాలు కోల్పోయారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి గార తవుడు, మాజీ పిఎంసి చైర్మన్ వేమలి ముత్యాల నాయుడు, మాజీ ఎంపిపి కంది తిరుపతినాయుడు, పిఎసిఎస్ అధ్యక్షుడు కరణం ఆదినారాయణ, వైసిపి నాయకులు బెల్లాన త్రినాథరావు, పైడిపునాయుడు, మండల సురేష్, కర్రి రాములునాయుడు, నానాజీ, నారాయణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## ఇది ప్రజా సంక్షేమ ప్రభుత్వం : ఎమ్మెల్యే కోళ్ల



శృంగవరపుకోట, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త :

కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమ ప్రభుత్వమని ఎమ్మెల్యే కోళ్ళ లలితకుమారి తెలిపారు. శనివారం ఎస్.కోట నియోజకవర్గంలోని జామి మండలం కలగడ గ్రామంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి వంద రోజులు అయిన సందర్భంగా ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కోళ్ల పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలో నిలిచిపోయిన అభివృద్ధిని తిరిగి పునరుద్దరించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో ప్రణాళికలు రూపుదిద్దుకుంటున్నాని తెలిపారు. ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం ప్రకటించిన హామీలన్నీ పక్కగా అమలు జరుగుతాయన్నారు. అనంతరం గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించి ప్రభుత్వం సంక్షేమ అభివృద్ధి పనులకు సంబందించి ప్రజలకు వివరించి కూటమి ప్రభుత్వం స్టిక్కర్లను ఇంటింటికి అతికించారు. స్వచ్ఛతే సేవా కార్యక్రమంలో భాగంగా మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో జామి మాజీ జడ్పీటీసీ బండారు పెదబాబు, మండల మాజీ పార్టీ అధ్యక్షుడు ఎర్నానాఉడు, మండల ప్రదాన కార్యదర్శి వర్రి రమణ, టీడీపీ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మంచి ప్రభుత్వానికి ప్రజల ఆశీస్సులు ఎప్పుడూ ఉంటాయి



దత్తిరాజేరు, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త :

ఇది మంచి ప్రభుత్వం ఎందుకంటే అధికారం లోకి వచ్చిన వంద రోజుల్లోనే ఎన్నో కార్యక్రమాలు అమలు చేసి ప్రజలు సంక్షత్రానికి పాటుపడంది. సంక్షోభంలో ఉన్న రాష్ట్రాన్ని సంక్షేమం సాధించి అభివృద్ధికి రెక్కల తొడగి ఇది మంచి ప్రభుత్వమని ప్రజలు చెప్పుకుంటున్నారని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. ఇది మంచి ప్రభుత్వమని కారక్రమాన్ని శనివారం దత్తిలో నిర్వహించారు. ముందుగా వెంకటేశ్వరస్వామి ఆలయానికి వెళ్ళి స్వామి వారిని దర్శించుకుని ఇంటింటికి వెళ్ళి ఇది మంచి ప్రభుత్వం స్టిక్కర్లు గోడకు అంటించారు. ఈ సందర్భంగా సభలో ఆయన మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి వచ్చి వంద రోజుల్లో దత్తిరాజేరు మండలానికి ఉపాధి హామీ నిధులు ద్వారా ఏడు కోట్ల 15 లక్షల రూపాలు వివిధ పనుల ద్వారా మంజూరు చేశానన్నారు. దతి నుంచి దత్తిరాజేరు వరకు రెండు కోట్లతో మెటల్ రోడ్డు మంజూరు చేశానని దత్తి నుంచి బోజరాజుపురంవరకు రెండు కోట్లతో మెటల్ రోడ్డు మంజూరు చేశానన్నారు. మా గ్రామానికి మిని రిజర్వాయర్ కావాలని ఏడు ఎకరాలు ప్రభుత్వ భూమి ఉందని ఆ భూమిని నిరుపేదలకు పట్టాలు మంజూరు చయాలని స్థానిక టీడీపీ నాయకులు బోడసింగి సత్తబాబు మంత్రిని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు చప్ప చంద్రశేఖర్‌గోపాల్‌రాజు, బిజెపి జిల్లా అధక్షురాలు రెడ్డి పావని, జనసేన నియోజకవర్గం అధ్యక్షుడు మర్రాపు సురేష్, వైస్ ఎంపిపి పెద్దింటి మోహన్, మండల ప్రదాన కార్యదర్శి మిత్తిరెడ్డి ఈశ్వరరావు, సర్పంచ్ వరలహమ్మ, ఎంపిడివో తహశీల్దార్ వివిధ శాఖాధికారులు పాల్గొన్నారు.

### హిందువుల మనోభావాలను దెబ్బతీసిన

## మాజీ సీఎం జగన్మోహన్‌రెడ్డి క్షమాపణ చెప్పాలి



లక్కవరపుకోట, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త :

వైసిపి అధినేత మాజీ సీఎం జగన్మోహన్‌రెడ్డి శ్రీవారి భక్తులకు క్షమాపణలు చెప్పాలని ఎస్.కోట నియోజకవర్గ ఎమ్మెల్యే, మాజీ టీటీడీ బోర్డు మెంబర్ కోళ్ళ లలితకుమారి డిమాండ్ చేశారు. లక్కవరపు కోటలో గల తన కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడుతూ పరమ పవిత్రమైన తిరుపతిలో ఘోర అపచారానికి పాల్పడిన నీచులు ఎవంటి వారినైనా కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. కోట్లాఇ మంది హిందువుల మత విశ్వాసాలకు సంబందించిన వ్యవహారమని హిందువులు ఆరాధించే ఆధ్మాత్మిక పవిత్రతు సామూహికంగా ఉల్లంఘించడం ద్వారా హిందువులు మనోభావాలు దెబ్బతీశారని జంతువుల కొవ్వు చేప నూనె పామాయిల్ పంది మాంసంతో తయారు చేసిన నెయ్యిను ప్రసాదంలో ఉపయోగించారన్నారు. లడ్డును ప్రసాదాన్ని పవిత్రమైన ఆశీర్వాదంగా బావించే అసంఖ్యామైన భక్తులు మనోభావాలను ఇది లోతుగా గాయపరిచింద న్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశంపార్టీ సీనియర్ నాయకులు శ్రీనాద్ పెదబాబు, ఎస్.కోట మండల పార్టీ అధ్యక్షుడు జి.ఎస్.నాయుడు, క్లస్టర్ ఇన్‌చార్జి ఇందుకూరి శ్రీనారు, విశాఖ పార్లమెంటు తెలుగు యువత ఉపాధ్యక్షుడు లెంక శ్రీను, తెలుగుదేశంపార్టీ నాయకులు, కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

## అర్హులపై వేటు.. అనర్హులకు చోటు..!

మెరకముడిదాం, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త :

మండలంలో గత ప్రభుత్వ తప్పిదం వల్ల పింఛన్లు అర్హులకు మొండి చేయి చూపుతూ అనర్హులకు చోటు కల్పించడం జరిగింది. నూతన ప్రభుత్వం ఏర్పడిన తరువాత పింఛన్ పంపిణీలో అక్టోబర్ నుంచి అర్హులకు ఇవ్వడం జరుగుతుందని సాక్షాత్తూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అనడంతో పింఛన్ కోసం ఎదురుచూస్తున్న ఆశావహుల్లో ఆనందానికి అవదులు లేకుండా ఉంది. గత ప్రభుత్వం తప్పిదం పట్ల తప్పుడు ఆదార్ కార్డులు సృష్టించుకున్న వాళ్లకి అర్హులు కానప్పటికీ పింఛన్ మంజూరు చేయడం జరిగింది. దీనికి మచ్చుతునే కొండలవారి పంచాయతీ మధుర గ్రామమైన బాడాంలో సొంత అనదమ్ముల్లో ఆదార్ కార్డు తప్పుగా సృష్టించడం వల్ల తమ్ముడికి పింఛన్ వస్తే అన్నకు పింఛన్ రాలే. గత ప్రభుత్వంలో ఆదార్ సెంటర్లు మేనేజ్ చేసుకుని తప్పుడు ఆదార్ కార్డులు సృష్టించుకుని ఈ విధంగా లబ్దిపొందిన వారిని మండలంలో కొకొల్లలు. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత కూడా అనర్హులకు పింఛన్లు గత మూడు నెలల బట్టి అందుకున్నారు. అక్టోబర్ నుంచైనా అనర్హులపై వేటువేసి కల్పించాల్సిందగా మండల ప్రజానీకం కోరుతున్నారు.

## సింగిల్ యూజ్ ప్లాస్టిక్ అనర్థాలపై అవగాహన





విజయనగరం ,సెప్టెంబరు 21 ప్రభాతవార్త :

చింతలవలస లోని ఎంవిజిఆర్ ఇంజినీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆద్వర్యంలో స్వభ స్వచ్ఛత - సంస్కార్ స్వచ్ఛత కార్యక్రమంలో భాగంగా సింగిల్ యూనిట్ ప్లాస్టిక్ సేకరణ కార్యక్రమాన్ని విద్యార్థులు చేపట్టారు. చింతలవలస గ్రామంలో స్వచ్ఛంద సేవకులందరూ ర్యాలీ నిర్వహించారు. గ్రామస్తులకు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగం వల్ల కలిగే అనర్థాలను వివరించారు. ఈ ప్రచారాన్ని మరింత విజయవంతం చేసేందుకు ప్రతి వలంటీర్ తమ తరపున కనీసం 3 కిలోల సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను సేకరిస్తానని ప్రమాణం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్.రమేష్, ఎన్‌సిసి, ఎన్ఎస్ఎస్ యాంటీ ర్యాగింగ్ కమిటి కన్వీనర్ డాక్టర్ ఎం.అనిల్ ప్రకాష్, ఎన్ఎస్ఎస్ పిఓ ఎన్.షణ్ముఖరావు,వలంటీర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వ పాలనలో అన్నివర్గాలకు మంచి

### - ఎమ్మెల్యే లోకం నాగ మాధవి



నెల్లిమర్ల, సెప్టెంబరు 21 ప్రభాతవార్త :

రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వ పాలనలో అన్ని వర్గాల ప్రజలకు మంచి జరుగుతుందని ఎంఎల్ఏ లోకం నాగమాధవి అన్నారు. నగర పంచాయితీలోని 11వ వార్డులో ఆమె శనివారం పర్యటించారు. కూటమి ప్రభుత్వం గత వందరోజుల్లో అమలుచేసిన పథకాలు, సంక్షేమ కార్యక్రమాలు గురించి ప్రజలకు, ప్రధానంగా మహిళలకు వివరించారు. కార్యక్రమంలో భాగంగా ఇది మంచి ప్రభుత్వం స్టిక్కర్లను ఇంటింటికి పంపినీ చేయడంతో పాటు ఆమె స్వహస్తాలతో పలు ఇళ్లకు అతికించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత వంద రోజుల్లో కూటమి ప్రభుత్వం పలు పథకాలు విజయవంతంగా అమలు చేసి ప్రజలనుంచి మన్ననలు అందుకున్నారన్నారు. ప్రధానంగా ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం సామాజిక పించను సొమ్ము పెంపుదలను అమలు చేశారన్నారు. అలాగే నిరుద్యోగుల కోసం మెగా డిఎస్‌సిని అమలుచేస్తున్నారన్నారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను రద్దు చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నియోజక వర్గ ఇన్‌చార్జ్ కర్రోతు బంగార్రాజు, టిడిపి సీనియర్ నాయకుడు సువ్వాడ రవిశేఖర్, టిడిపి, జనసేన నాయకులు చనమల్లు వెంకటరమణ, కడగల ఆనంద్‌కుమార్,గేదెల రాజారావు లెంక అప్పలనాయుడు, రవ్వా నాని, ఎంఎం నాయుడు, అంబళ్ల అప్పలనాయుడు,అవనాపు సత్యనారాయణ, పాండ్రంకి మహాలక్ష్మి,జనా సంధ్యారాణి ,నల్లి బంగారుచంద్రశేఖర్, తుమ్ము వెంకట రమణ, సంచాన శ్రీనివాసరావు, జమ్ము నారాయణరావు,అప్పికొండ రవికుమార్,పలిశెట్టి దొరబాబు, నగర పంచాయితీ కమీషనర్ టివిఎస్ విశ్వేశ్వరరావు, సచివాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

## క్రీడా పోటీలకు బాలబాలికలు ఎంపిక



రామభద్రపురం, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త :

స్కూల్‌గేమ్స్ అండర్-14,17 బాలికల క్రీడా పోటీఉ ఎంపిక కోసం జడ్పీ స్కూల్‌లో సర్పంచ్ ఈశ్వర రావు, ఉప సర్పంచ్ చింతల రామకృష్ణ ప్రారంభించారు. ఈ క్రీడ ఎంపిక పోటీలకు మండలంలోని ఉన్నత పాఠశాలకు చెందిన సుమారు రెండు వందల మంది బాలబాలికలు హాజరయ్యారు. కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, చెస్. అథ్లెటిక్స్, యోగా, క్రీడా అంశాలలో క్రీడాకారులను ఎంపిక చేసే నియోజకవర్గ స్థాయి పంపించడం జరుగుతుందని మండల స్పోర్ట్ కోఆర్డినేటర్ వి.అప్పలనాయుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా బొబ్బిలి డివిజన్ ఉప విద్యాశాఖాధికారి మోహనరావు, రామభద్రపురం ఎంఇఒ ఎ.తిరుమలప్రసాద్, స్కూల్ కమిటీ చైర్మన్ గొర్లె అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.

# విజయనగరం పార్వతీపురం మన్యం వార్త

25 Glorious years

## ఘనంగా గురజాడ జయంతి వేడుకలు




విజయనగరం, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త ప్రతినిధి :

మహాకవి శ్రీ గురజాడ వెంకట అప్పారావు 102వ జయంతి వేడుకలు జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో నగరంలో శనివారం ఘనంగా జరిగాయి. గురజాడ వారి స్వగృహం వద్ద జరిగిన కార్యక్రమంలో వారి చిత్రపటం వద్ద జ్యోతి వెలిగించి రాష్ట్ర చిన్న మధ్య తరహా పరిశ్రమలు, సెర్ప్, ఎన్.ఆర్.ఐ వ్యవహారాల మంత్రి కొండపల్లి శ్రీనివాస్ జయంతి కార్యక్రమాలను ప్రారంభించారు. మంత్రి శ్రీనివాస్‌తో పాటు విజయనగరం ఎమ్మెల్యే అదితి గజపతిరాజు, ఎమ్మెల్సీ పి.సురేష్‌బాబు, జిల్లా కలెక్టర బి.అంబేద్కర్, జాయింట్ కలెక్టర ఎస్.సేతు మాదవన్, గురజాడ కుటుంబ సభ్యులు వెంకటేశ్వర ప్రసాద్, ఇందిర, లలిత, రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ చైర్మన్ కేసలి అప్పారావు, పలువు రాజకీయ పార్టీల ప్రతినిధులు, సాహితీ సంస్థల ప్రముఖులు, కళాకారులు జిల్లా అధికారులు పాల్గొని గురజాడ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అక్కడి నుంచి గురజాడ కూడలి వద్దకు ప్రదర్శనగా చేరుకుని ప్రముఖులంతా మహాకవి విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. రాజకీయ పార్టీ ప్రతినిధులు లోక్‌సత్తా రాష్ట్ర అద్యక్షుడు బీశెట్టి బాబ్జి, టీడీపీ జిల్లా అద్యక్షుడు కిమిడి నాగార్జున, ప్రదాన కార్యదర్శి పి.వి.పి.రాజు, బిఎపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు బి.శివప్రసాదరెడ్డి, సిపిఐ జిల్లా కార్యదర్శి కామేశ్వరరావు తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు. గురజాడ సాంస్కృతిక సమాఖ్య ప్రతినిధులు కాపుగంటి ప్రకాష్, డాక్టర్ ఎ.గోపాలరావు, సాహితీ ప్రముఖులు ఉక్కు రామకృష్ణ కన్యాశుల్కం కళాకారులు సూర్యలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

### ప్రభుత్వం ఏర్పడిన 100 రోజుల్లోనే

## అనేక సంక్షేమ, అభివృద్ధిని ప్రజలకు అందించాం

### నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశంలో మాజీ మంత్రి అశోక్ గజపతిరాజు

విజయనగరం, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త :

ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నాయ కత్వంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన వంద రోజుల్లో అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ప్రజలకు అందించడం జరిగిందని మాజీ మంత్రి, టీడీపీ పోటిల్ బ్యూరో సభ్యులు పూసపాటి అశోక్ గజపతిరాజు అన్నారు. శనివారం నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం పార్టీ కార్యాలయం అశోక్‌బంగ్లాలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలకు సమర్థవంతమైన నాయకత్వాన్ని అందిస్తూ ప్రజలకు సేవ చేయడమే పరిమావదిగా రాష్ట్రాన్ని నడిపిస్తున్న చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రాన్ని స్వర్ణంద్రప్రదేశ్‌గా మార్చుకుందామన్నారు. అదేవిధంగా విజయనగరం నియోజకవర్గంలో జిల్లాలో అభివృద్ధి పనులను ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియ జేయడమే మన బాధ్యత అన్నారు. ఈ సమావేశంలో పార్లమెంటు పార్టీ అధ్యక్షుడు నాగార్జున, విజయ నగరం ఎమ్మెల్యే పూసపాటి అదితి గజపతిరాజు, పట్టణ, మండల స్థాయి నాయకులు పాల్గొన్నారు.

## పేదోడికి కడుపునింపడమే ప్రభుత్వ ధ్యేయం

### - అన్నా క్యాంటీన్ ప్రారంబోత్సవంలో ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర



పార్వతీపురం, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త :

పేదోడికి కడుపునిండా అన్నం పెట్టడమే ప్రభుత్వ ధ్యేయమని శాసనసభ్యుడు బోనెల విజయ చంద్ర అన్నారు. శనివారం కలెక్టర్ కార్యాలయం సమీపంలో ఉన్న అన్న క్యాటీన్‌ను జిల్లా కలెక్టర ఎ.శ్యాప్రసాద్‌తో కలిసి ఎమ్మెల్యే విజయచంద్ర పున:ప్రారంభించారు. ఈ సందర్భంగా విజయ చంద్ర మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సూపర్‌సిక్స్ హామీలో భాగంగా కూటమి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే అన్న క్యాంటీన్‌లను రాష్ట్ర వ్యాప్తంగా పున: ప్రారంభిస్తామని హామీ ఇచ్చారన్నారు. ఇచ్చిన మాటను చంద్రబాబు నిలబెట్టుకున్నారన్నారు. విలువలతో కూడిన ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని, అహర్నిశలు ప్రజా సంక్షేమం కోసం ముఖ్యమంత్రి చంద్ర బాబునాయుడు పాటుపడుతున్నారన్నారు. గత ప్రభుత్వం పేదలకు పట్టిడన్నం పెట్టలేకపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఐదేళ్ళు స్వచ్ఛమైన నిష్పక్షపాతపమైన పాలన అందించి ప్రజల మన్ననలను అదుకుంటామని విజయచంద్ర అన్నారు. జిల్లా కలెక్టర ఎ.శ్యామ్‌ప్రసాద్ మాట్లాడుతూ బడుగు బలహీనవర్గాల అభివృద్ధి కోసం ప్రభుత్వం సంక్షేమ పథకాలను అందిస్తోందన్నారు. జిల్లా కేంద్రానికి పని మీద వచ్చే వారికి రిక్షా కార్మికులకు, కులవృత్తి వారి అభ్యున్నతికి జిల్లాలో అన్న క్యాంటీన్‌లను ప్రభుత్వం పున: ప్రారంభించడం శుభపరిణామమన్నారు. అనంతరం అన్న క్యాంటీన్‌కి వచ్చిన వారికి జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే భోజనం అందించారు. వారితో కలిసి కలెక్టర్, ఎమ్మెల్యే భోజనం చేశారు. ఈ కారక్రమంలో మున్సిపల్ కమిషనర్ కె.శ్రీనివాస, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## చీపురుపల్లి రేషన్ డీలర్ సంఘం అధ్యక్షునిగా రామారావు



చీపురుపల్లి, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త :

చీపురుపల్లి మండల రేషన్ డీలర్ అసోసియేషన్ మండలశాఖ అధ్యక్షుడిగా రుంకాన రామారావు ఏక గ్రీవంగా ఎన్నికయ్యారు. శనివారం చీపురుపల్లిలో మండల రేషన్ డీలర్ల సంఘం కార్యవర్గ ఎన్నిక నిర్వ హించారు. చీపురుపల్లి మండల రేషన్ డీలర్ల సంఘ ప్రస్తుత అధ్యక్షుడు గోపాల్‌నాయుడు ఆధ్వర్యంలో మండల కార్యవర్గ ఎన్నిక నిర్వహించారు. ఈ ఎన్నికల్లో చీపురుపల్లి మండల రెవెన్యూ డీలర్ అధ్యక్షుడిగా రుంకాన రామారావు గౌరవ ఆ్యక్షులుగా రాజగోపాల్‌నాయుడు, ఉపాధ్యక్షులుగా బి.అప్పలనరసయ్య, సెక్రటరీ జి.సావిత్రి, జాయెంట్ సెక్రటరీ బి.నాగమణి, కోశాధికారి పొట్నూనరు కామేశ్వరరావు, ఉప కోశాధికారి వారనాసి శ్రీనివాసరావులను మండల డీలర్లు ఏకగ్రీవగా ఎన్నుకున్నట్లు ఎన్నికల అధికారి గోపాల్‌నాయుడు తెలిపారు. చీపురుపల్లి మండల రేషన్ డీలర్ సంఘం అధ్యక్షుడిగా ఎన్నికైన రామారావును తహశీల్దార్ ఎస్.రాజారావు, సిఎస్‌డిటి రామారావు, రెవెన్యూ సిబ్బంది, డీలర్లు పలువురు రాజకీయ నాయకులు అభినందించారు.

## గురజాడ చరిత్రను ప్రతి విద్యార్థి తెలుసుకోవాలి

### - ప్రభుత్వ డైట్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్.టి.నాయుడు



నెల్లిమర్ల, సెప్టెంబరు 21 ప్రభాతవార్త :

మహాకవి గురజాడ చరిత్రను ప్రతి విద్యార్థి తెలుసుకోవాలని ఇక్కడి వేణుగోపాలపురం ప్రభుత్వ డైట్ ప్రిన్సిపాల్ డాక్టర్ నల్లా తిరుపతినాయుడు అన్నారు. డైట్ కళాశాలలో శనివారం గురజాడ 163వ జయంతి కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గురజాడ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ తిరుపతినాయుడు మాట్లాడుతూ గురజాడ మహిళాభ్యుదయం కోసంఎంతో కృషిచేశారని వివరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు కన్యాశుల్కం నాటకంలోని కొన్ని సన్నివేశాలను ప్రదర్శించారు. పలువురు గురజాడ గేయాలను ఆలపించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె.రామకృష్ణారావు, అద్యాపకులు పి.రవికుమార్, కె.సూర్యా రావు, మాత రామకృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

## స్పోర్ట్స్ మీట్‌లో డీవీఎల్ స్కూల్‌కు కాంస్య పతకం




శృంగవరపుకోట, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త :

సెంట్రల్‌బోర్డు ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ (సిబి ఎస్ఈ) నిర్వహిస్తున్న స్పోర్ట్స్ మీట్‌లో ఎస్.కోట మండలం భవానీ నగర్ డాక్టర్ వరలక్ష్మి పబ్లిక్ స్కూల్ విద్యార్థులు మంచి ప్రతిభను చాటారు తెలంగాణ రాష్ట్రం గద్వాల్‌లో ఇటీవల నిర్వహించిన అండర్-17 క్లస్టర్ సెవెన్ కబడ్డీ పోటీలలో డీవీఎల్ స్కూల్ విద్యార్థులు మూడోస్థానంలో నిలిచి కాంస్య పథకంతో పాటు ట్రోఫీని గెలుచుకున్నారు. ఈ సందర్భంగా స్కూల్ కరస్పాండెంట్ కొలపర్తి రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ కబడ్డీ పోటీలలో విద్యార్థులు తమ ప్రతిభను నిరూపించుకున్నారని స్కూల్ గౌరవాన్ని నిలబెట్టారని ఆయన తెలిపారు. అలాగే పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు గొర్లె రాము విద్యార్థులకు కబడ్డీ పోటీలకు తగిన శిక్షణ ఇచ్చారని కాంస్య పతకం గెలుపునకు ఆయన కూడా బాగస్వాములు అయ్యారని కొనియాడారు. అనంతరం కాంస్య పతకం గెలుచుకున్న విద్యార్థులను కరస్పాండెంట్ రాజేంద్రప్రసాద్ అదేవిధంగా ప్రిన్సిపాల్‌పై జానకిదేవి పలువురు పాధఆయయులు విద్యార్థులను అభినందించారు.

## నడుకూరులో 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమం



**వీరఘట్టం, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త :**
రాష్ట్రంలో ఎన్‌డిఏ కూటమి ప్రభుత్వం ఏర్పాటై వంద రోజులు పూర్తయిన సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ పాలనలో ప్రభుత్వం శ్రీకారం చుట్టిన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా శనివారం మండలంలోని నడుకూరు గ్రామపంచాయతీలో కూటమి నాయకులు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పంచాయతీ కార్యదర్శి మధు ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పథకాలను వివరించారు. ఒకేసారి వెయ్యి రూపాయలు పెంచడంతో పాటు ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం 4వేలు పింఛను ఇవ్వడం జరుగుతుందన్నారు. నిరుద్యోగ యువతకు 16,437 ఉపాధ్యాయ నియామకాలకు మెగా డిఎస్సీకి చర్యలు తీసుకోవడం రూ.5లకే ఆకలి తీర్చే అన్నా క్యాంటీన్లు పునఃప్రారంభం అయ్యాయన్నారు. అలాగే ప్రజల ఆందోళన తొలగించే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేశారని, రాబోయే రోజుల్లో ఉచిత గ్యాస్, మహిళలకు 1500 రూపాయలు, ఉచిత బస్ ప్రయాణం, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి అమలు చేయనున్నారని కూటమి నాయకులు ఇంటింటికి వెళ్లి వివరించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ వాలంటీర్ మత్స పుండరీకం గ్రామ పంచాయతీ వైస్ ప్రెసిడెంట్ ప్రతినిధి బత్తుల భాస్కరరావు, మాజీ ఎంపిటీసీ వైస్ చైర్మన్ వెలగాడ శ్రీనివాసరావు, యర్రాప్రగడ శ్రీనివాసరావు, వార్డు మెంబర్, తూముల ధనుంజయనాయుడు, వాన క్రాంతికుమార్, సచివాలయం ఉద్యోగులు, పంచాయతీ పరిధిలో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది, కూటమి కార్యకర్తలు, యువత తదితరులు పాల్గొన్నారు.

## మౌలిక వసతుల కల్పనకు రూ.20 వేలు విరాళం



**కంచిలి, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త :**
కంచిలికి చెందిన శ్రీసిద్ధి వినాయక పూజా కమిటీ గౌరవ సభ్యులు, స్టేట్‌బ్యాంక్ వీధి వాసులు వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా అన్నసమారాధన నిమిత్తం సమకూర్చిన ధనాన్ని దిక్కు లేని వయోవృద్ధులకు, అనాథలకు, నిరుపేద విద్యార్థులకు సేవలు అందిస్తున్న సీతయ్య ఫౌండేషన్ స్వచ్ఛంద సేవా సంస్థ సేవలకు తోడుగా చేయూతను అందించి సహాయం చేయాలనే సదుద్దేశ్యంతో ఆశ్రయం పొందుతున్న వయోవృద్ధులు, నిరుపేద విద్యార్థుల సేవార్థం అన్నదానం మరియు నూతన మౌలిక వసతుల కల్పన కొరకు శుక్రవారం రూ20వేలు విరాళంను సహాయంగా అందజేశారు. విరాళాన్ని అందజేసిన శ్రీ సిద్ధి వినాయక పూజాకమిటీ గౌరవ సభ్యులకు సీతయ్య ఫౌండేషన్ తరఫున నిర్వాహకులు గుల్ల మోహన్, రమేష్‌లు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## కర్లెమ్మ పంచాయతీలో 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమం



**కొత్తూరు, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త :**
మండల ప్రధాన వాణిజ్య కేంద్రమైన కొత్తూరుకు ఆనుకుని ఉన్న కర్లెమ్మ గ్రామపంచాయతీలో స్థానిక సర్పంచ్ లోతుగెడ్డ భగవాన్ దాసునాయుడు ఆధ్వర్యంలో శనివారం ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా కర్లెమ్మ గ్రామంలో ఇంటింటా కరపత్రాలు, స్టిక్కర్లు పంపిణీ చేస్తూ కూటమి ప్రభుత్వం ఏర్పడి 100 రోజులు పూర్తయిన సందర్భంగా కూటమి ప్రభుత్వం గడచిన వంద రోజుల పాలనను ఇంటింటికి వెళ్లి వివరించడం జరిగింది. కూటమి ప్రభుత్వం ఏర్పడి రాష్ట్రంలో వంద రోజుల్లో చేసిన అభివృద్ధి, సంక్షేమం పట్ల ప్రజలు సానుకూలంగా స్పందిస్తూ కూటమి ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నాయకత్వానికి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని తెలిపా నేతలు చెబుతున్నారు. రానున్న కాలంలో ఎన్నికల హామీలను శతశాతం అమలు చేసి రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమం రెండింటినీ సమానంగా పరుగులు పెట్టిస్తామని ప్రజలకు తెలిపారు నేతలు భరోసా ఇస్తున్నట్లు తెలుస్తోంది. కార్యక్రమంలో కర్లెమ్మ సర్పంచ్ లోతుగెడ్డ భగవాన్‌దాసునాయుడు, వైస్ ప్రెసిడెంట్ మజ్జిరాజు సచివాలయ సెక్రటరీ రామనారాయణ, వార్డు సభ్యులు మునకాల సంతోష్, స్థానిక నాయకులు ఎద్దు కన్నంనాయుడు, కర్లెమ్మ మాజీ సర్పంచ్ వడాల వెంకటకృష్ణ, బోర శ్రీరాములు, ఎద్దు శ్రీనువాసనాయుడు, కాదారి వాసులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## హెచ్ఎన్ పేట, లింగూడులో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు



**సంతబొమ్మాళి, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త :**
మండలంలోని హనుమంతు నాయుడుపేట లింగూడు గ్రామ పంచాయతీల పరిధిలోని పలు గ్రామాల్లో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పంచాయతీ కార్యదర్శి అనిల్‌కుమార్ పెద్దఎత్తున పారిశుద్ధ్యం మెరుగు పరిచేందుకు చర్యలు చేపట్టారు. లింగూడు పంచాయతీ ఎం.సున్నాపల్లిలో రోడ్డు కిరువైపులా ఉన్న పెంటకుప్పలను జేసీబీతో తొలగించి ట్రాక్టర్ ద్వారా డంపింగ్ యార్డుకు తరలించారు. అలాగే హనుమంతునాయుడుపేట పంచాయతీలో కూడా పెంటకుప్పలు తొలగించారు. గ్రామాల్లో పారిశుద్ధ్య కార్మికులతో వీధులను శుభ్రపర్చి మురికి కాలువల్లో చెత్తను తొలగించారు. అలాగే బ్లీచింగ్ పౌడర్ చల్లారు. చెత్తను వీధుల్లో పారవేయవద్దని గ్రామస్తులకు కార్యదర్శి సూచించారు.

## హామీలు నెరవేర్చలేక వెంకన్నస్వామిపై రాజకీయాలు



**ఆమదాలవలస, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త :**
ఇచ్చిన హామీలు నెరవేర్చలేక సాక్షాత్తు తిరుమల వెంకటేశ్వర స్వామిపై రాజకీయాలు చేసి హామీల నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకు చంద్రబాబు, ఎల్లో మీడియా కలిసి పన్నిన కుట్ర అని వైకాపా ప్రచార విభాగం జోనల్ ఇన్‌చార్జ్ చింతాడ రవికుమార్ ధ్వజమెత్తారు. ఆమదాల వలస జగనన్న ప్రజా సేవా కార్యాలయంలో శనివారం విలేకర్ల సమావేశంలో రవికుమార్ మాట్లాడుతూ చంద్రబాబు 100రోజుల పాలన రాజకీయ కక్ష సాధింపు, హత్యలు, మహిళలపై అత్యాచారాలు, అక్రమాలు, దోపిడీలతో ఉంది తప్ప ప్రజలకు చేసిన మంచి ఏమి లేదని, ఇది ముంచే ప్రభుత్వమని రవికుమార్ అన్నారు. చంద్రబాబు తన రియల్ ఎస్టేట్ వ్యాపారం కోసం రాష్ట్ర సంపదను అంతా మునిగిపోయే అమరావతిలో పోస్తున్నారని, రాష్ట్ర ప్రజానీకం ఇప్పటికైనా వారి దుష్ట ఆలోచనలు, చంద్రబాబు, ఎల్లోమీడియా ఆటలను అర్థం చేసుకోవాలన్నారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌లు రాష్ట్రమంతా తిరిగి పేదలకు ఇచ్చిన హామీలు ఇప్పుడు ఏమయ్యాయని ప్రశ్నించారు. చంద్రబాబుకు ధైర్యం ఉంటే తిరుమల ప్రసాదం విషయంలో సుప్రీంకోర్టు సిటింగ్ జడ్జితో విచారణ జరిపించాలని, అప్పుడు నిజాలు బయటకు వస్తాయని రవికుమార్ అన్నారు. సమావేశంలో కొప్పల ఈశ్వరరావు, అన్నెపు కృష్ణ, రాఘవేంద్రరావు, రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలి



**కోటబొమ్మాళి, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త :**
మండలం మాసాహెబ్‌పేట పంచాయతీ కమలనాభపురం గ్రామంలో గల ఎర్రకొండను కొంత మంది ఆక్రమణదారులు ఆక్రమించి మొక్కలు నాటుకోవడంతో పాటు కంకర తీసి వాటిని విక్రయిస్తున్నారని శనివారం నిమ్మాడలో రాష్ట్ర వ్యవసాయశాఖా మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడుకు తన క్యాంపు కార్యాలయంలో గ్రామస్తులు ఫిర్యాదు చేశారు. గ్రామానికి చెందిన సర్వేన ఎంబర్ 173లో గల ఎర్ర కొండను కొంత మంది ఆక్రమణదారులు ఆక్రమించుకుని కంకర తీసి కొండను నాశనం చేస్తున్నారని, వారిపై చర్యలు తీసుకోవాలని రెవెన్యూ అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోలేదని మంత్రికి ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఆయన వెంటనే స్పందించి కొండను ఆక్రమించుకున్న వారిపై చర్యలు తీసుకుని ప్రభుత్వ స్థలాన్ని కాపాడాలని స్థానిక రెవెన్యూ అధికారులను ఆదేశించారు.

## విద్యార్థులకు స్కిల్ డెవలప్‌మెంట్‌పై అవగాహన



**వీరఘట్టం, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త :**
వీరఘట్టం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కిల్ డెవలప్‌మెంట్‌లో భాగంగా కుట్టుమిషన్‌పై ఇండస్ట్రియల్ విజిట్‌లో భాగంగా శనివారం ఒకేషనల్ ట్రైనర్ ఆర్.కుమారి ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఎన్.జె.స్కిల్ డెవలప్‌మెంట్ ప్రైవేటు లిమిటెడ్ ఆదేశాలతో స్థానిక కనోస సేవా సంస్థలో ఒకేషనల్ కోఆర్డినేటర్ ఎం.సుధాకర్ బట్లు అనుమతులతో అవగాహన సదస్సును నిర్వహించారు. ఇందులో కుట్టుమిషన్ ఏ విధంగా ఉపయోగించాలి, దుస్తులు ఏ విధంగా కుట్టాలి అలాగే కొలతలు, డిజైనింగ్ తదితర అంశాలపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు బి.సోంబరతో పాటు ఉపాధ్యాయులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ బడ్డీని తొలగించారు

### - వార్త ప్రభావం



**ఆముదాలవలస, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త :**
మున్సిపాలిటీలో వన్‌వే జంక్షన్‌లో అక్రమంగా నెలకొల్పిన బడ్డీని మున్సిపల్ అధికారులు శనివారం తొలగించారు. సెప్టెంబర్ 19వ తేదీన రాత్రికి రాత్రే వెలుస్తున్న బడ్డీలు.. చోద్యం చూస్తున్న మున్సిపల్ అధికారులు అన్న శీర్షికన వార్తలో కథనం ప్రచురించడంతో టౌన్ ప్లానింగ్ అధికారి హెచ్‌వి సత్యనారాయణ స్పందించారు. వన్‌వే జంక్షన్‌లో అక్రమంగా వెలుస్తున్న బడ్డీలను అధికారులు తొలగించడంతో పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ప్రధాన రహదారికి అనుసరించి అక్రమంగా బడ్డీలు ఏర్పాటు చేసి అటు వాహనదారులకు, ఇటు రైల్వే ప్రయాణీకులకు ఇబ్బందికరంగా మారడంతో చాలా మంది ప్రజలు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజల సమస్యలను గుర్తించి ప్రభాతవార్తలో కథనం రావడంతో మున్సిపల్ అధికారులు స్పందించి ఆ బడ్డీని రెవెన్యూ, పోలీసులు సహకారంతో తొలగించారు. ప్రజల సమస్యలను నిర్భయంగా రాసిన వార్త దినపత్రికకు పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా టిపిఎస్ హెచ్.వి.సత్యనారాయణ మాట్లాడుతూ మున్సిపాలిటీలో ఎవరైనా ప్రభుత్వ స్థలాల్లో అక్రమంగా బడ్డీలు గానీ, షాపులు గాని నిర్మిస్తే తొలగిస్తామని హెచ్చరించారు.

## కొళిగాంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు



**ఇచ్ఛాపురం, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త :**
కొళిగాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం నరేంద్రనాథ్ పట్నాయక్ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. జెమ్స్ ఆసుపత్రి సౌజన్యంతో నిర్వహించిన శిబిరాన్ని విద్యాకమిటీ చైర్మన్ శ్రీకాంత్ మహంతి ప్రారంభించారు. 225 మందికి పరీక్షలు నిర్వహించారు. 25 మందికి రిఫర్ చేశారు. 50మందికి ఉచితంగా ఈసీజీ చేశారు. మరో వంద మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, లక్ష్మణ్, ప్రణతి, ప్రకాష్, శ్రీదేవి, రేవతి, విజయలక్ష్మి, గాయత్రి, సంతోష్‌కుమార్, లోకేష్, చిన్నారావులు పాల్గొన్నారు. ఉపాధ్యాయులు నిలీప్‌పాడి, జ్యోతి, పద్మావతి, చంద్రవదన, దేవకి, వాణి, స్వప్నరాణి, అమిత్ బెహరా, శ్రీనివాస్ పూండి, కొరివి పాపారావు, శ్రీనివాస్, ఉప్పాడ పాపారావు, సోమేశ్వరరావు, భర్త పితాంబర్, తదితరులు సేవలందించారు.

## కూటమి ప్రభుత్వం మంచి ప్రభుత్వం : మద్దిల



**కంచిలి, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త :**
ఆంధ్రా రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన కూటమి ప్రభుత్వం మంచి ప్రభుత్వమని తెలుగుదేశం పార్టీ నాయకుడు మద్దిల భాస్కరరావు అన్నారు. శనివారం ప్రభుత్వ వైద్యశాల వెనుక బర్మా కాలనీలో ఇంటింటికి కూటమి ప్రభుత్వం వంద రోజుల్లో చేసిన మంచి పనులను తెలియజేశారు. అనంతరం కంచిలి 1 సిబ్బందితో కలిసి కూటమి ప్రభుత్వం స్టిక్కర్లను ఇంటింటికి అంటించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడు ఉపముఖ్యమంత్రిగా కొణిదెల పవన్‌కళ్యాణ్ అధికారం చేపట్టిన వెంటనే ఇచ్చిన హామీల్లో ఒక్కొక్కటి నెరవేర్చి మంచి ప్రభుత్వంగా ప్రజల నుంచి మన్ననలను పొందుతున్నారని అన్నారు. విజయవాడలో ఇటీవల జరిగిన వరదల్లో నారా చంద్రబాబునాయుడు అలుపెరగకుండా రేయింబవళ్లు కష్టపడి ప్రజలకు అనేక సేవలు అందించి మంచి నాయకుడిగా గుర్తింపు దక్కించుకున్నారని అన్నారు. కార్యక్రమంలో దుబ్బ రామయ్య, డొక్కరి దాలయ్య, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

### కాకరగూడ సర్పంచ్ ఆధ్వర్యంలో

## ప్రకృతి సేద్యంపై రైతులకు అవగాహన కార్యక్రమం



**కొత్తూరు, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త :**
అటవీ ప్రాంతంలో లభించే వనరులు ప్రకృతి సేద్యానికి అమృత ద్రావణాలుగా ఉపయోగపడతాయని ఎపిసిఎన్ఎఫ్ యూనిట్ ఇన్‌చార్జ్ జగన్ అన్నారు. మండలంలోని గిరిజన గ్రామం కాకరగూడలో స్థానిక సర్పంచ్ పెద్దింటి కృష్ణమూర్తి ఆధ్వర్యంలో ఏపీసిఎన్ఎఫ్ ప్రాజెక్ట్ సిబ్బంది, యూనిట్ ఇన్‌చార్జ్ జగన్ శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ అవగాహన కార్యక్రమంలో భాగంగా యూనిట్ ఇన్‌చార్జ్ జగన్, ఐసిఆర్‌పిఎస్ వెంకటరావులు రైతులతో మాట్లాడుతూ అటవీ ప్రాంతంలో లభించే అన్ని రకాల ఔషధ మొక్కలతో పంటకు హాని కలిగించే క్రిమి కీటకాలను మరియు తెగుళ్ల నివారణకు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. ఎటువంటి రసాయన పురుగు మందులు ఉపయోగించకుండా కషాయాలు, ద్రావణాలు మరియు అమృతాలు తయారీ మరియు వాటి ఉపయోగం గురించి రైతులకు సామూహికంగా అవగాహన కల్పించారు. అటవీ ప్రాంత నేలంతా ఎంతో సహజసిద్ధంగా ఉండడంతో పాటు సమర్థవంతమైనదని, పోషక విలువలు కలిగి ఉంటుందని తెలిపారు. దానిని రైతులు విచక్షణా రహితంగా రసాయన పురుగు మందులు వాడి వాటిని కలుషితం చేస్తున్నారని తద్వారా దాని ప్రభావం పర్యావరణంలో పెను మార్పులు సంభవిస్తున్నాయని రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనిట్ ఇన్‌చార్జ్ చిన్నమ్మి, ఐసిఆర్‌పిలు ఎస్.వెంకటరావు, ధనలక్ష్మి, రమణమ్మ, పూనమ్‌లతో సహా పలువురు ఆదర్శ రైతులు పాల్గొన్నారు.

## 16, 22వ వార్డుల్లో 'ఇది మంచి ప్రభుత్వం'



**ఇచ్ఛాపురం, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త :**
కూటమి ప్రభుత్వ పాలన వందేళ్లుపూర్తయినసందర్భంగా 16వ వార్డు మరియు 22వ వార్డుల్లో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. 22వ వార్డులో కౌన్సిలర్ కాళ్ల దిలీప్‌యాదవ్ ఇంటింటికి వెళ్లి స్టిక్కర్లు అంటించారు. కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది ఊర్వశి, కనకరత్నం, సుమిత్ర, కుమారి, రామ్మూర్తి, తదితరులు పాల్గొన్నారు. 16 వార్డులో వార్డు ఇన్‌చార్జ్ నాగరాజుపాత్రో ఆధ్వర్యంలో వంద రోజుల పాలనపై వివరించారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది ప్రియాంక, స్వాతి, ఎర్రమ్మ, గీతారాణి, వినోద్, హేమలత, బూత్‌కన్వీనర్ రవికుమార్ గౌడో, మట్ట రాజు, భైరవ నాయక్, తదితరులు పాల్గొన్నారు. 22వ వార్డులో జనసేన నాయకులు దాసరి రాజు వేరుగా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దాసరి శేఖర్, సచివాలయం సిబ్బంది కనకరత్నం, ఊర్వశి, సుమిత్ర, 21వ వార్డు ఇన్‌చార్జ్ ముడియా లక్ష్మణమూర్తి, 16వ వార్డు ఇన్‌చార్జ్ నాగరాజు పాల్గొన్నారు.

## విద్యుత్ సరఫరాకు అంతరాయం

**జలుమూరు, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త :**
ఆర్‌డిఎస్ఎస్ పనుల్లో భాగంగా 33/11 కెవి బుడితి సబ్‌స్టేషన్‌లో కొత్త బ్రేకర్ ఏర్పాటు నిమిత్తంలో భాగంగా ఈ నెల 23 సోమవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు బుడితి సబ్‌స్టేషన్ పరిధిలో ఉన్న ప్రాంతాలకు (అచ్యుతాపురం వాటర్ వర్క్స్, తిమడాం పర్లాం, అచ్యుతాపురం, శ్రీముఖలింగం తదితర గ్రామాలు) విద్యుత్ సరఫరా నిలిపి వేయబడునని, ప్రజలు సహకరించాలని టెక్కలి విద్యుత్‌శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి.శంకరరావు కోరారు.

## ప్రతి ఆడబిడ్డకు తొలి స్నేహితురాలు తల్లే..!


### - ఎమ్మెల్యే గౌతు శిరీష



**కాశీబుగ్గ, మందస, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త :**
ఆడపిల్లలపై గత కొద్దికాలంగా దాడులు పెరుగుతున్నాయని, వీటిని అరికట్టేందుకు పిల్లల పెంపకంలో తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష కోరారు. మందస మండలం కుంటికోట గ్రామంలోని కస్తూర్బాగాంధీ విద్యాలయంలో శనివారం గుడ్‌టచ్.. బ్యాడ్ టచ్ అనే అవగాహన కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. పెరుగుతున్న సాంకేతికతతో మంచీ ఉందని, చెడూ ఉందని... మంచిని తీసుకుని చెడును విస్మరించాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. బాలికలను టచ్ చేస్తే అది మంచిగా ఆలోచించా... లేక చెడు ఆలోచనలతో అనే విచక్షణ కలిగి ఉండాలన్నారు. దైనందిన జీవితంలో ఇటువంటి సంఘటనలు అనేకం ఎదురవుతుంటాయని, అటువంటి తరుణంలో తల్లి, పాఠశాలలోని మహిళా ఉపాధ్యాయురాలి దృష్టికి తీసుకెళ్తే వారు ఆ సమస్యకు పరిష్కారం చూపగలరని అభిప్రాయం వ్యక్తం చేశారు. ధైర్యంగా ఉన్ననాడే ప్రస్తుత తరుణంలో మహిళలు ముందుకెళ్లగలరని చెప్పారు. ప్రతి ఆడబిడ్డకు తొలి స్నేహితురాలు తల్లేనని మంచీచెడులను తప్పనిసరిగా తల్లితో పంచుకోవాలని కోరారు. ఇటీవల కాలంలో చిన్నచిన్న సమస్యలకు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, సమస్య ఎంతపెద్దదైనా దానికి ఓ పరిష్కారం ఉంటుందని మానసికంగా బలంగా ఉండి ఆ తరహా ఆలోచనల నుంచి బయటకు రావాలని కోరారు. బాలికల పట్ల ఎవరైనా తప్పుగా ప్రవర్తిస్తే ఆ తప్పును చెప్పకపోవడమే తొలి తప్పని వివరించారు. ఇటీవల కాలంలో మానసికంగా, శారీరకంగా మహిళలను హింసించే సంఘటనలు చూస్తున్నామని, దాన్నుంచి బయటపడాలంటే తల్లిదండ్రులు కూడా సాటివారితో సోదరభావంతో మెలిగేలా చూడాల్సిన ఆవశ్యకత ఉందన్నారు.

**గత ఐదేళ్లలో మహిళలపై లెక్కలేనన్ని దాడులు :**
గత వైసీపీ ప్రభుత్వ పాలనలో రాష్ట్రాన్ని గంజాయికి అడ్డాగా మార్చేయడంతో ఆ మత్తులో జోగుతూ మహిళలపై పలు అకృత్యాలకు పాల్పడిన సందర్భాలున్నాయని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఎక్కువగా ఆంధ్రప్రదేశ్‌లో ఈ తరహా ఘటనలు నమోదైనట్లు గణాంకాలు చెబుతున్నాయన్నారు.

శ్రీకాకుళం వార్త



## హుదూద్ గృహ సముదాయాలను పరిశీలించిన ఎండి



**సంతబొమ్మాళి, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త :**
టెక్కలి నియోజకవర్గం పరిధిలోని హుదూద్ గృహ సముదాయాలను రాష్ట్ర గృహనిర్మాణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ రాజాబాబు శనివారం పరిశీలించారు. గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో నిర్మించిన ఈ భవనాలు లబ్ధిదారు లకు అందించక పోవడంతో శిథిలావస్థకు చేరుకు న్నాయి. ఈ మేరకు ప్రభుత్వం ఆదేశాల మేరకు ఎండి వాటి స్థితిగతులు పరిశీలించేందుకు సంతబొమ్మాళి, కోటబొమ్మాళి, టెక్కలిలో పరిశీలించారు. దాదాపు ఏడు సంవత్సరాల క్రితం సంతబొమ్మాళిలో 176, కోటబొమ్మాళిలో 192, టెక్కలిలో 168 ఇళ్ల నిర్మాణం ప్రభుత్వం చేపట్టింది. అయితే ఈ గృహ సముదాయాలు వినియోగం లేక పూర్తిగా పిచ్చి మొక్కలతో నిండిపోయాయి. వెంటనే జంగిల్ తొలగించి మరమ్మతుల కోసం ప్రణాళికలు తయారు చేయాలని అధికారులకు ఆయన ఆదేశించారు. ఆయన వెంట ఎస్‌ఈలు నాగభూషణం, శ్రీరామాచారి, పీడీ నగేష్, ఈఈ నర్సింగరావు, ఏఈ నర్సింగరావు, వాసు తదితరులు పాల్గొన్నారు.

## ఈదుపురంలో పోషణ మహోత్సవం



**ఇచ్ఛాపురం, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త :**
ఈదుపురం పంచాయతీ పరిధిలో గల అంగన్వాడీ కేంద్రాల్లో పోషణ మహోత్సవ కార్యక్రమం నిర్వహించారు. సర్పంచ్ నర్తు వరప్రసాద్, జెడ్పీటీసీ ఉప్పాడ నారాయణమ్మ, వైస్ ఎంపీపీ దువ్వు వివేకానందరెడ్డి గర్భిణీలకు, బాలింతలకు, చిన్నారు లకు పోషకాహారం అందజేశారు. ఈకార్యక్రమంలో నర్తు ఢిల్లీరావు, జుత్తు గణేష్, సుందరి, జ్యోతి, విమల, పార్వతి తదితరులు పాల్గొన్నారు.

## పేదల కోసమే టీడీపీ ప్రభుత్వం

### - జిల్లా మహిళా అధ్యక్షురాలు తమ్మినేని



**ఆమదాలవలస, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త :**
పేదల కోసమే టీడీపీ ప్రభుత్వం ఆవిర్భవించిందని జిల్లా టీడీపీ మహిళా అధ్యక్షురాలు తమ్మినేని సుజాత అన్నారు. శనివారం తొగరంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సుజాత హాజరయ్యారు. ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తోన్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. అనంతరం సుజాత మాట్లాడుతూ 40 సంవత్సరాల సుదీర్ఘ రాజకీయ చరిత్ర గల ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు నాలుగోసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించి రాష్ట్రాన్ని, సంక్షేమం, అభివృద్ధి పథంలోకి తీసుకుని వెళ్తున్నారని అన్నారు. ఇటీవల విజయవాడలో కురిసిన భారీ వర్షాలకు సంక్షోభంలోనూ ప్రజలకు సంక్షేమాన్ని అందించిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకే సాధ్యమని అన్నారు. పలు సంక్షేమాలు ప్రజలకు అందించి 100రోజుల్లోనే ఇది మంచి ప్రభుత్వం అనిపించుకుందని అన్నారు. పేదల కోసం రాష్ట్ర వ్యాప్తంగా కేవలం ఐదు రూపాయలకే ఆకలి తీర్చిన ఘనత టీడీపీదేనని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అమలు చేస్తారని వివరించారు. ఈ కార్యక్రమంలో మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## అధ్వాన్న రహదారిలో ఆటో బోల్తా



**సరుబుజ్జిలి, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త :**
మండల కేంద్రానికి కూతవేటు దూరంలో ఉన్న హిందుస్థాన్ పెట్రోల్ బంకు ఎదురుగా అలికాం-బత్తిలి ప్రధాన రహదారిపై ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా పెద్ద పెద్ద గోతులు అవ్వడంతో వాహన చోదకులు, ప్రయాణీకులు నానా ఇబ్బందులు పడుతున్నారు. శనివారం సాయంకాలం పడిన వర్షం వలన భారీ వాహనాలు, బస్సులు అనునిత్యం తిరగడంతో రహదారిలో పెద్ద పెద్ద గుంతలు ఏర్పడడంతో వాహన చోదకులు బిక్కుబిక్కుమంటూ ప్రయాణాలు చేయాల్సి వస్తోంది. శనివారం సాయంకాలం పడిన వర్షంతో రహదారిపైన పడిన గుంతలు కనిపించకపోవడంతో ఆటో అదుపు తప్పి బోల్తా పడింది. అది లగేజీ ఆటో కావడం ప్రయాణీకులు ఎవరు లేకపోవడంతో ప్రమాదం తప్పింది. ఈ రహదారి గుండా వాహనదారులు ప్రయాణం చేయాలంటే ప్రాణాలు అరచేతిలో పట్టుకుని ప్రయాణం చేయాల్సి వస్తోందని ప్రయాణీకులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఆ గుంతలు పూడ్చి వేయాలని స్థానికులు కోరుతున్నారు.

## స్వేచ్ఛ పట్టణమే లక్ష్యం



**ఆమదాలవలస, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త :**
భావి భారత మనుగడకై స్వేచ్ఛతే శ్వాసగా ప్రతి ఒక్కరూ అంకితం కావాలని యూనియన్ బ్యాంక్ ఎల్‌డి ఎం.సూర్యకిరణ్ అన్నారు. శనివారం మున్సిపాలిటీలో 3వ వార్డు ఊసవానిపేటలో కమ్యూనిటీ భవనములు యూనియన్ బ్యాంక్ సౌజన్యంతో డ్వాక్రా మహిళలతో మాట్లాడుతూ స్వేచ్ఛతను విస్మరిస్తే మానవ మనుగడే కనుమరుగయ్యే ప్రమాదం ఎదుర్కోవల్సి వస్తోందని అన్నారు. ప్రతి ఒక్కరూ విధిగా చెత్త నిర్వహణపై అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. స్వేచ్ఛా నిర్వహించి సమాజంలో అవగాహనకు యువత నిరంతర కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అనంతరం మానవహారం నిర్వహించి ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఎస్.టి స్వచ్ఛంద సంస్థ జిల్లా కోఆర్డినేటర్ హరినాధ్, చిగురుపల్లి వెంకటేష్ (చిన్ను), రామారావు, రవి, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

## రెండవసారి ఎమ్మెల్సీగా పోటీ చేయనున్న రఘువర్మ

**కంచిలి, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త :**
ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ పాకలపాటి రఘువర్మ రెండవసారి ఎమ్మెల్సీగా పోటీ చేయబోతున్నారు. ప్రచారంలో భాగంగా ఇచ్ఛాపురం నియోజకవర్గం నుంచి ఈశాన్యం నుంచి మూహూర్తం చేసి ప్రచారం ప్రారంభించారు. 1998 ఎంటిఎస్ టీచర్ల కోసం మాట్లాడడం జరిగింది.

## 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఎంజీఆర్



**పాతపట్నం, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త :**
కూటమి ప్రభుత్వం ఏర్పడి వంద రోజులు పూర్తయిన సందర్భంగా 2వరోజు పాతపట్నం నియోజకవర్గం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు మండలం దుబ్బపాడు గ్రామంలో జరుగుతున్న బహిరంగ సభలో పాల్గొని మాట్లాడారు. ఇప్పుడు మన కూటమి పార్టీలు అధికారంలోకి వచ్చిన వెంటనే వంద రోజుల్లోనే మన రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేకపోయినా దాదాపు 65 లక్షల మందికి పింఛన్లు అందిస్తున్నామని వితంతువులకు 4వేలు, వికలాంగులకు 6వేలు రూపాయలు వారి గడప వద్దకే వెళ్లి అందిస్తున్నామని వెల్లడించారు. అలాగే రాష్ట్రంలో ఉన్న నిరుద్యోగ యువతి యువకులకు మెగా డిఎస్సీ ద్వారా 16,400 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ ఇచ్చిందని త్వరలో కూటమి ప్రభుత్వం వారికి నియామకాలు చేపడుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రజల ఆస్తులు దోచుకోవడానికి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన ల్యాండ్ యాక్ట్ చట్టాన్ని రద్దు చేసి రాష్ట్ర ప్రజల ఆస్తులను కాపాడిన దీశాలి మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అని ముక్తకంఠంతో సభాముఖంగా వెల్లడించారు.

## మందుగుండు సామాగ్రితో ఇద్దరు వ్యక్తులు అరెస్టు



**వీరఘట్టం, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త :**
మండలంలోని తెట్టంగి గ్రామంలో ఎటువంటి అనుమతులు లేకుండా మందుగుండ సామాగ్రిని కలిగి వున్న ఇద్దరు వ్యక్తులను శనివారం అరెస్ట్ చేసినట్లు ఎస్సై జి.కళాధర్ విలేకర్లకు తెలిపారు. పోలీసులు జరిపిన ఆకస్మిక దాడుల్లో మందుగుండ సామాగ్రి అభ్యమైందని, వీటి విలువ సుమారు రూ.16,882 ఉంటుందని ఆయన తెలిపారు. వీటిని స్వాధీనం చేసుకుని ఇద్దరిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

22-9pg10exH.qxd OK:22-9pg10exH.qxd 1/1/02 6:32 AM Page 1



# బంగ్లాపై పట్టు బిగిస్తున్న భారత్



## మూడో రోజు టెస్ట్‌కు 356 రన్స్ ఆధిక్యం

**న్యూఢిల్లీ:** బాంగ్లాదేశ్ జట్టుపై స్వంత గడ్డ మీద టీమిండియా పట్టు బిగుస్తోంది. భారత్-బంగ్లాదేశ్ మధ్య జరుగుతున్న టెస్టు మ్యాచ్ మూడో రోజు ఆట ముగిసింది. చెన్నై వేదిక జరుగుతున్న ఈ టెస్టు మ్యాచ్ మూడో రోజు శనివారం ఆట ముగిసే సరికి టీమిండియా ఇంకా 356 పరుగుల ఆధిక్యంలో కొనసాగుతోంది. 515 పరుగుల భారీ లక్ష్యంతో సెకండ్ ఇన్నింగ్స్‌లో బరిలోకి దిగిన బంగ్లాదేశ్ జట్టు శనివారం ఆట ముగిసేటప్పటికి 4 వికెట్ల నష్టంతో 158 పరుగులుతో నిలిచింది. నజ్ముల్ షాంటో 51 పరుగులతోను, షకిబ్ అల్ హసన్ 5 పరుగులతో క్రీజులో ఉన్నాయి. భారీ లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన బంగ్లా ఇన్నింగ్స్‌ను ధీటుగా ఆరంభించింది. ఓపెనర్లు జకీర్ హసన్ 33 పరుగులు, షాద్‌మన్ ఇస్లామ్ 35 పరుగులతో 16 ఓవర్లలోనే స్కోరును 60 దాటించారు. ఈ దశలో ఫేస్ స్టార్ బుమ్రా టీమిండియాకు బ్రేక్ ఇచ్చాడు. 16.2 ఓవర్ వద్ద జకీర్‌ను ఔట్ చేశాడు. డిఫెన్స్ ఆడోతే స్లిప్‌లోకి వెళ్లిన బంతి జైస్వాల్ అద్భుతంగా క్యాచ్ పట్టుకున్నాడు. ఇక మరో ఓపెనర్ ఇస్లామ్‌ను అశ్విన్ పెవిలియన్ పంపాడు. మోమినుల్ హక్ 13 పరుగులు, ముష్ఫికర్ రహీమ్ 13 పరుగులు చేసేటప్పటకి ఈ ఇద్దర్నీ అశ్విన్ క్రీజులో కుదురుకోకముందే ఔట్ చేశాడు. మొత్తంగా స్పిన మాంత్రికుడు రవిచంద్రన్ అశ్విన్ 3 వికెట్లు, పేసర్ జస్ప్రిత్ బుమ్రా 1 వికెట్ దక్కించుకున్నారు. అంతకు ముందు సెకండ్ ఇన్నింగ్స్‌లో టీమిండియా ఓవర్‌నైట్‌స్కోర్ 3 వికెట్ల నష్టానికి 81 పరుగులుతో బ్యాటింగ్ కొనసాగించింది. యంగ్ బ్యాటర్లు తొలి సెషన్ నుంచే ఎటాకింగ్ గేమ్ ఆడారు. ఫలితంగా స్కోరు బోర్డు పరుగులు పెట్టింది. ఈ క్రమంలోనే యంగ్ బ్యాటర్ శుభ్‌మన్ గిల్ 119 పరుగులతో సెంచరీ సాధించగా, రిషబ్ పంత్ 109 పరులు చేసి శతకాలతో ఇరువురు అదరగొట్టారు. సెంచరీ తర్వాత పంత్ క్యాచౌట్‌గా వెనుదిరిగాడు. అలాగే కేఎల్ రాహుల్ 22 పరుగులు చేశాడు. ఇక 4 వికెట్ల నష్టానికి 287 పరుగుల వద్ద టీమిండియా ఇన్నింగ్స్ డిక్లేర్డ్ చేసింది. సెకండ్ ఇన్నింగ్స్‌లో బంగ్లాదేశ్ బౌలర్లలో హసన్ మిరాజ్ 2 వికెట్లు, నహిద్ రానా, తస్కిన్ అహ్మద్ తలో వికెట్ దక్కించుకున్నారు.



## న్యూజిలాండ్, శ్రీలంక మధ్య..
# తొలి టెస్ట్ మ్యాచ్‌కు బ్రేక్

**న్యూఢిల్లీ:** శ్రీలంక, న్యూజిలాండ్ జట్ల మధ్య జరుగుతున్న తొలి టెస్ట్ మ్యాచ్‌కు బ్రేక్ పడింది. తొలి మూడు రోజులు ఈ మ్యాచ్‌లు జరగ్గా, నాలుగో రోజు ఈ ఇరు జట్లకు విశ్రాంతినిచ్చారు. దేశంలో అధ్యక్ష పదవికి ఎన్నికలు జరుగుతున్న కారణంగా శనివారం నాడు జరగాల్సిన నాల్గవ రోజు మ్యాచ్ జరగకుండా వాయిదా పడింది. ఈ సిరీస్‌లో భాగంగా తొలి టెస్ట్ ఈ నెల 18వ తేదీ నుండి 23వ తేదీ వరకూ జరుగుతుందని శ్రీలంక క్రికెట్ బోర్డు ఇప్పటికే అధికారికంగా ప్రకటించింది. ఇందులో బాగంగా తొలి మూడు రోజల పాటు న్యూజిలాండ్, శ్రీలంక జట్ల మధ్య మ్యాచ్‌లు జరిగాయి. తదుపరి మ్యాచ్ 21వ తేదీన జరగాల్సి ఉండగా, దానికి బ్రేక్ వేసింది. ఆ తర్వాత 22, 23 తేదీల్లో యదావిధిగా మ్యాచ్‌లు కొనసాగనున్నాయి. ఇక రెండో టెస్టు ఐదు రోజుల్లోనే జరుగుతుంది. చివరిదైన రెండో టెస్టు ఈ నెల 26వ తేదీన ప్రారంభం కానుంది. ఈ టెస్టు మ్యాచ్ విషయానికి వస్తే మొదట బ్యాటింగ్ చేసిన శ్రీలంక 305 పరుగుల ఆధిక్యాన్ని సంపాదించింది. రెండో ఇన్నింగ్స్‌లో శ్రీలంక 4 వికెట్ల నష్టానికి 237 పరుగల వద్ద ఈ నెల 22వ తేదీన బ్యాటింగ్ కొనసాగిస్తుంది. ప్రస్తుతం శ్రీలంక రెండో ఇన్నింగ్స్‌లో 202 పరుగుల ఆధిక్యంలో ఉంది. కాగా ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసిసి) నిర్వహిస్తున్న వరల్డ్ ఛాంపియన్ షిప్-2024లో భాగంగా న్యూజిలాండ్, శ్రీలంక జట్లకు ప్రస్తుతం ఈ సిరీస్ కీలకంగా మారనుంది. టెస్టు మ్యాచ్ ఆరు రోజులు జరగడం ఇదేతొలిసారి కాదు. ఇంగ్లండ్‌లో అనేక మ్యాచ్‌లు ఆరు రోజుల పాటు జరిగాయి.

## చెస్ ఒలింపియాడ్‌లో భారత్‌కు అన్నీ డ్రాలే
### అజేయంగా పురుషుల జట్టు

**న్యూఢిల్లీ:** ప్రతిష్టాత్మక చెస్ ఒలింపియాడ్‌లో భారత్ పురుషుల జట్టు అజేయంగా సాగుతోంది. ఉజ్బెకిస్తాన్‌తో జరిగిన తొమ్మిదో రౌండ్ గేమ్‌ను భారత్ పురుషుల జట్టు 2-2తో టై చేసుకుంది. ఈ పోరులో బరిలోకి దిగిన నలుగురు ఆటగాళ్లకూడా తమ గేమ్‌లను డ్రా చేసుకున్నారు. ఈ టోర్నీమెంట్‌లో వరుసగా ఎదురులేని విజయాలతో దూసుకువెళుతున్న భారత్‌ను నిలువరించిన జట్లుగా ఉజ్బెకిస్తాన్ నిలిచింది. దొమ్మరాజు గుకేశ్, నొదిర్బెక్ అబ్దుసత్తొరోవ్‌తోను, ప్రజ్ఞానంద జవొచర్ సిందరొవ్‌తోను, విదిత్ గుజరాతి జకొంగిర్ వదోవ్‌తోను, ఇరిగేశి అర్జున్ షంసిద్దిన్‌తోను తమ గేమ్‌లను డ్రా చేసుకున్నారు. 9 రౌండ్లు ముగిసే సరికి భారత్ 17 పాయింట్లతో అగ్రస్థానంలో ఉంది. కాగా మహిళల విభాగంలో తొమ్మిదో రౌండ్‌లో భారత్ బృందం 2-2తో అమెరికా జట్టుతో టై చేసుకుంది. మూడు మ్యాచ్‌లు ముగిసిన తర్వాత 2-1తో అమెరికా ఆధిక్యంలో నిలిచింది. ఈ దశలో వంతిక అగర్వాల్ వేసినఎత్తులు భారత్‌ను పై ఎత్తుకు చేర్చింది. తప్పక గెలవాల్సిన నాలుగో మ్యాచ్‌లో ఆమె ఇరినా క్రెశ్‌ను ఓడించి 2-2తో స్కోరును సమం చేసుకోవడంతో భారత్ మహిళల జట్టు ఊపిరి పీల్చుకుంది.

# తొలి వన్డే సిరీస్ అఫ్ఘాన్ కైవసం



## దక్షిణాఫ్రికాపై 2-0తో క్లీన్‌స్వీప్

**న్యూఢిల్లీ:** ఆఫ్ఘనిస్థాన్ జట్టు చరిత్ర సృష్టించింది. అద్భుతమైన ప్రదర్శనతో అగ్రశ్రేణి జట్టు దక్షిణాఫ్రికాకు అనూహ్య రీతిలో షాక్ ఇచ్చింది. దక్షిణాఫ్రికా జట్టుపై వరుసగా రెండో వన్డేలోనూ విజయం సాధించింది. షార్జా వేదికగా జరిగిన ఈ మ్యాచ్‌లో ఇంకో వన్డే మిగిలి ఉండగానే ప్రత్యర్థి జట్టుపై 2-0తో అఫ్ఘాన్ సిరీస్‌ను కైవసం చేసుకుంది. దీంతో తొలిసారి ఆ జట్టు వన్డే సిరీస్‌ను దక్కించుకున్నట్లైంది. ఇక అఫ్ఘాన్ ప్లేయర్లు బ్యాటింగ్, బౌలింగ్ రెండింటిలోనూ అద్భుత ప్రదర్శన చేశారు. దీంతో 177 పరుగుల తేడాతో సఫారీ జట్టు ఓటమిని చవిచూసింది. షార్జాలో జరిగిన రెండో వన్డేలో టాస్ గెలిచిన అఫ్ఘాన్ మొదట బ్యాటింగ్‌కు దిగింది. నిర్ణీత 50 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి 311 పరుగులు చేసింది. ఓపెనర్ రహ్మనుల్లా గుర్బాజ్ 105 పరుగులు చేసి సెంచరీతో ఆకట్టుకున్నాడు. అజ్మతుల్లా ఓమర్ జాయ్ 86 పరుగులు, రహ్మత్ షా 50 పరుగులతో రాణించారు. దీంతో ఆఫ్గనిస్థాన్ భారీ స్కోర్ చేయగలిగింది. అనంతరం 312 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన దక్షిణాఫ్రికా ప్రారంభంలోనే వరుసగా వికెట్లను కోల్పోయింది. నిర్ణీత 34.2 ఓవర్లలో కేవలం 134 పరుగులు మాత్రమే చేసి ఆటౌట్ అయింది. దక్షిణాఫ్రికా తరఫున కెప్టెన్ టెంబ బావుమా ఒక్కడే 38 పరుగులు చేసి ఫర్వాలేదనిపించాడు. ఆఫ్గనిస్థాన్ బౌలర్లలో రషీద్ ఖాన్ 5 వికెట్లతో అద్భుత ప్రదర్శన చేశాడు. ఖరోటే 4 వికెట్లతో రాణించాడు. ఈ మ్యాచ్‌లో అద్భుతంగా రాణించిన రషీద్ ఖాన్‌కు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కింది. ఇక దక్షిణాఫ్రికాతో మొదటి మ్యాచ్‌కు దూరమైన ఆఫ్గనిస్థాన్ స్టార్ ప్లేయర్ రషీద్ ఖాన్ రెండో మ్యాచ్ బరిలోకి దిగి 5 వికెట్లు తీశాడు. ఇక మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో భాగంగా చివరివన్డే షార్జావేదికగా ఆదివారం జరగనుంది.

## చైనా వరల్డ్ టూర్ క్వార్టర్ ఫైనల్లో మాళవిక ఓటమి



**న్యూఢిల్లీ:** చైనా ఓపెన్ వరల్డ్ టూర్ సూపర్-1000 బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌లో భారత్ పోరాటం ముగిసింది. మహిళల విభాగంలో ముందంజ వేసిన ఏకైక భారత్ ఆశాకిరణం యవ షట్లర్ మాళవిక బన్సోద్‌కు క్వార్టర్ ఫైనల్స్‌లో చుక్కెదురైంది. జపాన్ స్టార్, నాల్గో సీడ్ ఆకానె యామిగుచి ధాటికి మాళవిక నిలువలేకపోయింది. చాంగ్జౌలో జరిగిన మహిళ సింగిల్స్ క్వార్టర్స్ ఫైనల్లో మాళవిక 10-21, 16-21తో ప్రపంచ ఐదో ర్యాంకర్ యామగుచి జోరుకు వరుస గేమ్‌లలో పరాజయం పాలైంది. బన్సోద్‌పై యామగుచికి వరుసగా ఇది మూడో విజయం కావడం గమనార్హం. ఈ టోర్నీలో మిగిలిన భారత్ షట్లర్లు తొలి దశలోనే ఇంటిదారి పట్టారు. ఇక పురుషుల సింగిల్స్‌లో కిరణ్ జార్జ్, ప్రియాన్షు రజావత్, మహిళల ఈవెంట్‌లో ఆకర్షి కశ్యప్, సామియా ఇమాద్‌లు తొలి రౌండ్ పోటీల్లోనే చైనా ఓపెన్ వరల్డ్ టూర్ టోర్నమెంట్ నుండి నిష్క్రమించారు. అలాగే మహిళల డబుల్స్‌లో పుల్లెల గాయత్రి-ట్రెసా జాలీ, మిక్స్‌డ్ డబుల్స్‌లో సిక్కిరెడ్డి-సుమితన జోడీలు కూడా తొలి రౌండ్ అడ్డంకిని దాటలేకపోయారు. కేవలం మాళిక మాత్రమే పలు దశలను అధిక మించి క్వార్టర్ ఫైనల్స్‌కు చేరినా చివరకు ఓటమి పాలైంది.

# ఉల్లిపాయలు, బంగాళాదుంప ఉత్పత్తిలో క్షీణత

**ముంబై, సెప్టెంబరు 21:** భారతదేశంలో కీలక ప్రాంతాల్లో దిగుబడితగ్గడం వల్ల 2023-24లో ఉల్లిపాయల ఉత్పత్తి 19.76శాతం తగ్గి 24.24 మిలియన్ టన్నులకు, బంగాళాదుంప ఉత్పత్తి 5.13శాతం తగ్గి 57.05 మిలియన్ టన్నులకు చేరుకోనుందని ప్రభుత్వం శనివారం విడుదల చేసిన మూడవ ముందస్తు అంచనాల్లో వెల్లడైంది. అలాగే భారత ఉద్యానవన ఉత్పత్తి 2023-24లో స్వల్పంగా 0.65శాతం తగ్గి 353.19 మిలియన్ టన్నులకు చేరుకుంటుందని డేటా తెలిపింది. అంతకుముందు జూన్ నెలలో విడుదల చేసిన 2023-24 రెండవ ముందస్తు అంచనా ప్రకారం మొత్తం ఉద్యాన పంటల ఉత్పత్తి 352.23 మిలియన్ టన్నులుగా అంచనా వేయగా, ఇప్పుడు స్వల్పంగా పెరిగింది. కూరగాయలైన వంకాయ, క్యాప్సికం ఉత్పత్తి కూడా తగ్గవచ్చు. వ్యక్తిగత పంట దిగుబడిలో హెచ్చుతగ్గులు ఉన్నప్పటికీ, మొత్తం కూరగాయల ఉత్పత్తి 205.80 మిలియన్ టన్నుల వద్ద స్థిరంగా ఉంటుందని అంచనా. అయితే టమాటోలు, క్యాబేజీలు, క్యాలీ ఫ్లవర్, టాపియోకా, సీసా పొట్లకాయ, గుమ్మడి కాయ, క్యారెట్, దోసకాయ, చేదు పొట్లకాయ, పర్వాల్, ఓక్రా ఉత్పత్తిలో గణనీయమైన పెరుగుదలను ప్రభుత్వ డేటా అంచనా వేసింది. పండ్ల ఉత్పత్తి కూడా 2.29శాతం వృద్ధి చెందుతుందని తెలిపింది. మామిడి, అరటి



పండ్ల ఉత్పత్తి సానుకూలంగా ఉండగా, ఆపిల్స్, తీపి నారింజ, జామ,దానిమ్మ పండ్ల క్షీణించవచ్చునిఅంచనా. ఇంకా తేనె,పూలు, తోటల పంటలు, సుగంధ ద్రవ్యాలు, ఔషధ మొక్కల ఉత్పత్తి గత సంవత్సరం తుది అంచనాల కంటే పెరుగుదలను నమోదు చేయవచ్చని ప్రభుత్వం అంచనా వేసింది.

# ఇన్వెస్టర్లకు ఎల్ఐసి గుడ్‌న్యూస్..



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 21:** ప్రస్తుతం మార్కెట్లలో పెట్టుబడి ట్రెండ్‌లను పరిశీలిస్తే, గడచిన కొన్నిత్రైమాసికాలుగా దేశంలో ప్రజలుతమ డబ్బును బ్యాంకుల్లో డిపాజిట్లుగా ఉండడం కంటే స్టాక్‌మార్కెట్లలో ఇన్వెస్ట్ చేయడం ఉత్తమంగా భావిస్తున్నారు. ఈ క్రమంలో చాలా మంది నేరుగా పెట్టుబడుల కంటే మ్యూచువల్ ఫండ్లను ఆశ్రయిస్తు న్న విషయం విదితమే. దీంతో చిన్న ఇన్వెస్టర్లను కూడా భాగస్వాములుగా చేసుకునేందుకు మ్యూచువల్ ఫండ్ సంస్థలు కొత్త ఆలోచనలతో ముందుకు వస్తున్నారు. ఎల్ఐసి మ్యూచువల్ ఫండ్ పెద్ద సంఖ్యలో పెట్టుబడిదారులను ఆకర్షించడానికి కనీస రోజువారీ సిప్ పెట్టుబడి పరిమితిని ప్రస్తుతం ఉన్న రూ.300ను రూ.100కి తగ్గించడాన్ని పరిశీలిస్తోంది. ఇదే క్రమంలో నెల వారీ కనీస సిప్ పెట్టుబడి మొత్తాన్ని రూ.వెయ్యి నుంచి రూ.200కి తగ్గించే ప్రణాళికలు ఉన్నాయి. వాస్తవానికి మైక్రో సిప్ ఇటీవల మార్కెట్లలో భారీగా గుర్తింపును పొందుతున్న విషయం విదితమే. దేశంలో ప్రతి చిన్న పెట్టుబడిదారుడికి కూడా మ్యూచువల్ ఫండ్ పెట్టుబడులకు ప్రాప్యతను మెరుగుపరచడం లక్ష్యంగా తాజా మార్పులు వస్తున్నాయి. రానున్న మూడేళ్లలో కనీస సిప్ మొత్తాన్ని తగ్గించడం వల్ల ఎక్కువ సంఖ్యలో భాగస్వాములుగా మారుతారని అంచనా వేయబడుతోంది. దీనిపై ఎల్ఐసి మ్యూచువల్ ఫండ్ మేనేజింగ్ డైరెక్టర్, సిఇఒ ఆర్‌కె ఝా మాట్లాడుతూ ఎఎంసి రిజిస్ట్రార్ కె ఫిన్‌టెక్ సర్వీస్‌తో కలిసి పనిచేస్తోందన్నారు. అలాగే కనీస రోజు వారీ, నెలవారీ సిప్ పరిమితిని రూ.100, రూ.200కి తగ్గించడానికి వచ్చే నెల ప్రారంభంలో అనుబంధాన్ని దాఖలు చేయనున్నట్లు ఆయనతెలిపారు. ఈ దశ ఈక్విటీ మార్కెట్ బూమ్ నుంచి ప్రయోజనం పొందని సమాజంలోని వర్గాలను చేరుకోవడానికి ఫండ్ హౌస్‌కి సహాయం చేస్తుందని అభిప్రాయపడ్డారు. ఫండ్ హౌస్ నిర్వహణ లో ఉన్న ఆస్తులను ఈ ఆర్థిక సంవత్సరం చివరి నాటికి రూ.35 వేల కోట్ల నుంచి రూ.65 వేల కోట్లకు, 2026 చివరినాటికి రూ.లక్ష కోట్లకు పెంచాలని లక్ష్యంగా పెట్టుకు న్నట్లు వెల్లడించారు. తాజా క్రెడిట్ డిఫాల్ట్ స్వాప్‌లు (సిడిఎస్) కొనుగోలు, అమ్మకం రెండింటికీ మ్యూచువల్ ఫండ్‌లను సెబి అనుమతించింది. కార్పొరేట్ బాండ్ మార్కెట్‌లో లిక్విడిటీని పెంచడం దీని లక్ష్యం. సిడిఎస్‌లో పాల్గొనేందుకు ఈ వెసులుబాటు మ్యూచువల్ ఫండ్స్‌కు అదనపు పెట్టుబడి ఉత్పత్తిగా ఉపయోగపడుతుందని సెబి సర్క్యులర్‌లో పేర్కొంది.

# అమెరికాలోనూ ఓయో సేవలు..



**ముంబై, సెప్టెంబర్ 21:** ప్రముఖ హాస్పిటాలిటీచైన్, దేశీయ యూనికార్న్ సంస్థ ఓయో అమెరికాలో తన కార్యకలాపాలను విస్తరించేందుకు సిద్ధమైంది. ఇందులో భాగంగా అమెరికాకు చెందిన ప్రముఖ లాడ్జింగ్ ఫ్రాంచైజీ, మోటల్ 6, స్టూడియో 6 బ్రాండ్లను నడుపుతున్న జీ6 హాస్పిటాలిటీ సంస్థను కొనుగోలు చేయనుంది. బ్లాక్ స్టోన్ రియల్ ఎస్టేట్ కంపెనీ నుంచి 525 మిలియన్ డాలర్లకు దీన్ని కొనుగోలు చేయనున్నట్లు ఓయో మాతృ సంస్థ శనివారం ప్రకటించింది. పూర్తి నగదు రూపంలో ఈ లావాదేవీ జరగనుంది. భారత్‌లోని ప్రధాన నగరాల్లో సేవలందిస్తున్న ఓయో, అమెరికాలో 2019లో అడుగుపెట్టింది. ప్రస్తుతం 35 రాష్ట్రాల్లో 320కిపైగా హోటళ్లను నిర్వహిస్తోంది. గతేడాది 100 హోటళ్లను చేర్చుకుంది. ఈ యేడాది మరో 250 హోటళ్లను తన పోర్ట్‌ఫోలియోలో చేర్చుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ నేపథ్యంలో మోటల్ 6, స్టూడియో 6 బ్రాండ్ల కొనుగోలు ఒప్పందం కుదుర్చుకున్నట్లు ఓయో ప్రకటించడం విశేషం. 2024 నాలుగో త్రైమాసికానికి కొనుగోలు పూర్తవుతుందని అంచనా వేస్తున్నట్లు ఓయో తెలిపింది. అంతర్జాతీయంగా ఓ స్టార్టప్ తన ఉనికి చాటుకోవడంలో ఈ కొనుగోలు కీలక మైలురాయిగా నిలుస్తుందని ఓయో ఇంటర్నేషనల్ సిఇఒ గౌతమ్ స్వరూప్ ఈ సందర్భంగా తెలిపారు. మోటల్ 6కు అమెరికాలో మంచి గుర్తింపు ఉందని పేర్కొన్నారు. ఓయోకున్న ఈ అనుభవంతో మరింత వృద్ధి సాధిస్తామని, వేరే సంస్థగానే దీన్ని కొనసాగిస్తామని పేర్కొన్నారు. మోటల్ 6 బ్రాండ్‌లో బ్లాక్ స్టోన్ రియల్ ఎస్టేట్ సంస్థ పెద్ద మొత్తంలో పెట్టుబటి పెట్టింది. అమెరికా, కెనడాలో మోటల్ 6కు సుమారు 1500కుపైగా హోటళ్లు ఉన్నాయి. మరోవైపు ఐపిఒ సన్నాహాల్లో ఉన్న వేళ ఓయో దీన్ని కొనుగోలు చేయడం విశేషం.

# వాణిజ్యం

# 10 లక్షల కోట్ల డాలర్ల ఆర్థిక వ్యవస్థగా భారత్

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 21:** భారతదేశ జిడిపి 2032 నాటికి 10 లక్షల కోట్ల డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మారడానికి సిద్ధపడుతుందని ఐడిబిఐ కేపిటల్ తన నివేదికలో తెలిపింది. ఈ నివేదిక ప్రకారం దేశ జిడిపి ప్రతి 18 నెలలకు ఒక లక్ష కోట్ల డాలర్లు జోడించడానికి సిద్ధంగా ఉందని, ఇదే ఊపుతో 2023 నాటికి 10 లక్షల కోట్ల డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మారడానికి అవకాశముంటుందని పేర్కొంది. మేక్ ఇన్ ఇండియా వంటి కీలక కార్యక్రమాలు దేశానికి సంబంధించిన తయారీ సామర్థ్యాలను పెంపొందించడమే కాకుండా భారత్‌ను 'గ్లోబల్ మాన్యుఫాక్చరింగ్ హబ్'గా ఉంచడంలో కీలకమైన పాత్ర పోషిస్తాయని నివేదిక పేర్కొంది. పారిశ్రామికోత్పత్తి సూచీలో అమెరికా, చైనా, జర్మనీ, దక్షిణ కొరియా, జపాన్ వంటి దేశాలను అధిగమించి తయారీ రంగలో అగ్రగామిగా ప్రపంచ ఆర్థిక వ్యవస్థలను భారత్ అధిగమిస్తుందని నివేదిక పేర్కొంది. నివేదిక ప్రకారం 2030 నాటికి జిడిపిలో 25శాతం ఎగుమతులు రెండు లక్షల కోట్ల డాలర్లకు చేరుకుంటాయని అంచనా వేసింది.




# రూ.3 వేల కోట్ల సమీకరణకు స్పైస్‌జెట్ ఆమోదం

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 21:** ప్రముఖ విమానయాన సంస్థ స్పైస్‌జెట్ నిధుల సమీకరణకు చేస్తున్న ప్రయత్నాల్లో ముందదుగుపడింది. అర్హత కలిగిన సంస్థాగత కొనుగోలు దారుల నుంచి రూ.3వేల కోట్ల నిధులను సేకరించడానికి ఒక్కో షేరుకు రూ.61.60 ఇష్యూ ధరతో 48.7 కోట్ల ఈక్విటీ షేర్లను జారీచేయడానికి స్పైస్‌జెట్ బోర్డు తాజాగా ఆమోదం తెలిపింది. ఈ సంస్థాగత పెట్టుబడిదారుల్లో సొసైటీ జెనరలే, మోర్గాన్ స్టాన్లీ ఆసియా, ఐటిఐ ఫండ్స్, గోల్డ్‌మన్ శాచ్, బిఎన్‌పి పారిబాస్, నోమురా సింగపూర్, జూపిటర్ గ్లోబల్ ఫండ్, టాటా మ్యూచువల్ ఫండ్, బంధన్ మ్యూచువల్ ఫండ్, 360 వన్, కాప్రి గ్లోబల్, వైట్ ఓక్, బోఫా సెక్యూరిటీస్ ఉన్నాయి. ఇలా సేకరించిన నిధులను కంపెనీ రుణాలు తీర్చడానికి, ఇతర అభివృద్ధి పనుల కోసం ఉపయోగించనుంది. సెప్టెంబర్ 15 నాటికి స్పైస్‌జెట్‌కు చట్టబద్ధమైన బకాయిలు రూ.601.5 కోట్లుగా ఉన్నాయి. ఈ మొత్తంలో రూ.297.5 కోట్లు మూలాధారం వద్ద పన్ను మినహాయించబడిన డిపాజిట్, రూ.156.4 కోట్లు ఉద్యోగుల ప్రావిడెంట్ ఫండ్ డిపాజిట్‌కు సంబంధించినవి, రూ.145.1 కోట్లు వస్తు సేవల పన్నుకి సంబంధించినవి ఉన్నాయి. విమానయాన రంగంలో సవాళ్లతో కూడిన మార్కెట్ పరిస్థితుల మధ్య సజావుగా కార్యకలాపాలు సాగించేందుకు స్పైస్‌జెట్ ప్రయత్నాలు చేస్తుంది.




# బ్లింకిట్-బిగ్‌బాస్కెట్‌ల మధ్య పోరు..

**వాషింగ్టన్, సెప్టెంబరు 21:** ప్రముఖ క్విక్ కామర్స్ ప్లాట్‌ఫామ్‌లైన్ బ్లింకిట్-బిగ్ బాస్కెట్‌లు ఐఫోన్ 16 విక్రయాలు ప్రారంభించాయి. ఎంపిక చేసిన ప్రాంతాల్లో 10 నిమిషాల్లోనే డెలివరీ అందిస్తున్నట్లు తెలిపాయి. దీంతో ఈ ప్లాట్‌ఫామ్‌ల మధ్య పోరు మొదలైందని సామాజిక మాధ్యమాల్లో వార్తలు వైరల్‌గా మారాయి. ఈ విషయానికి ఇరు కంపెనీల సిఇఒలు సెల్ఫీతో సమాధానం చెప్పారు. ఐఫోన్ 16 డెలివరీలతో క్విక్ కామర్స్ ప్లాట్‌ఫామ్‌లైన్ బిగ్ బాస్కెట్ వర్సెస్ బ్లింకిట్‌ల మధ్య పోరు మొదలైంది అని ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టారు. అంతే ఆ పోస్ట్ వైరల్‌గా మారింది. దీనిపై బ్లింకిట్ సిఇఒ ఆల్బిందర్ ధిండా స్పందించారు. బిగ్ బాస్కెట్ సిఇఒ హరి మీనన్‌తో కలిసి దిగిన ఫోటోను ఎక్స్ వేదికగా పంచుకున్నారు. ఏ యుద్ధం? అంటూ క్యాప్షన్ జోడించారు. మరో ఫోటోను హరి మీనన్ రీ ట్వీట్ చేస్తూ యుద్ధం కాదు, మేమిద్దరం ఎప్పటికీ మంచి స్నేహితులం అని రాసుకొచ్చారు. అంతే ఈ పోస్ట్ నెటిజన్లను ఆకర్షించింది. ఇద్దరి సిఇఒలస్నేహాన్ని కొనియాడుతూ కామెంట్లు చేస్తున్నారు. ఇదిలా ఉండగా ఇరు సంస్థలు క్విక్ కామర్స్ విభాగంలో రాణిస్తున్నాయి. మరోవైపు జెప్టో కూడా 10 నిమిషాల్లో ఐఫోన్ 16ను డెలివరీ చేసే సేవల్ని ప్రారంభించినట్లు ప్రకటించింది.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942-271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.